సత్యాన్వేషణ

(బైబిల్‌పై పరిశోధన)

సత్యాన్వేషి

అనిమెల (గ్రామం),

వీరపునాయుని పల్లె (మం),

కడప (జిల్లా).

పాఠకులకు గమనిక

ఇందులో ఇవ్వబడిన విషయాలు బైబిల్‌లో నుండి ప్రస్తావించడం జరిగినది. నూతన నిబంధన మరియు పాత నిబంధన రెండింటినుండి కూడా ప్రస్తావించడం, పరిశీలించడం, పరిశోధించడం జరిగినది.

- 6వ పేజీనుండి 28వ పేజీ వరకు పాత నిబంధన ఆధారంగా పరిశీలించడం జరిగినది. అయినను అవసరమనిపించిన చోట నూతన నిబంధనలోని వాక్యములను కూడా ఉటంకించడం జరిగినది.
- 29వ పేజీనుండి 85వ పేజీ వరకు నూతన నిబంధన ఆధారంగా పరిశీలించడం జరిగినది. అవసరమనిపించిన చోట పాత నిబంధనలోని వాక్యములను ఉటంకించడం జరిగినది.
- ఇందులో ఉటంకించిన బైబిల్ విషయాలు బైబిల్‌యందలి పుస్తకము పేరుతో పాటు అధ్యాయము మరియు వాక్యములను కూడా పేర్కొనడం జరిగినది.

ఉదాహరణ:- (మత్తయి 10/13,14) అని ఉటంకించిన యెడల దీనిని 'మత్తయి సువార్త పదవ అధ్యాయంలోని పదమూడు మరియు పదునాల్గవ వాక్యములు' గా అర్థం చేసుకొనగలరు.

ఉదాహరణ:- (మత్తయి 10/13-18) అని ఉటంకించిన యెడల దీనిని 'మత్తయి సువార్త పదవ అధ్యాయంలోని పదమూడవ వాక్యం నుండి పద్దెనిమిదవ వాక్యము వరకు' గా అర్థం చేసుకొనగలరు.

బైబిల్ నుండి ఉటంకించబడిన విషయాలు "   " ఈ విధంగా గుర్తుల మధ్య ఉటంకించబడిన యెడల, ఈ గుర్తుల మధ్య ఉన్న వాక్యాలు యథాతథంగా ఉటంకించినట్లుగా భావించగలరు.

బైబిల్ నుండి ఉటంకించబడిన విషయాలు " " ఈ గుర్తులు లేకుండా ఉటంకించిన యెడల, విషయం మాత్రమే సొంత వాక్యాలలో చెప్పబడినట్లుగా భావించాలి.

(పాఠకుల సౌలభ్యం కొరకు బైబిల్ నందలి పాత మరియు క్రొత్త నిబంధనల యందలి పుస్తకముల (గ్రంథముల) పట్టికను ప్రక్క పేజీలో ఇవ్వడం జరిగినది.)

//[illegible]//

[illegible]		[illegible]	
[illegible]	Genesis	[illegible]	Matthew
[illegible]	Exodus	[illegible]	Mark
[illegible]	Leviticus	[illegible]	Luke
[illegible]	Numbers	[illegible]	John
[illegible]	Deuteronomy	[illegible]	Acts
[illegible]	Joshua	[illegible]	Romans
[illegible]	Judges	[illegible]	1.Corinthians
[illegible]	Ruth	[illegible]	2.Corinthians
[illegible]	1.Samuel	[illegible]	Galatians
[illegible]	2.Samuel	[illegible]	Ephesians
[illegible]	1.Kings	[illegible]	Philippians
[illegible]	2.Kings	[illegible]	Colossins
[illegible]	1.Chronicles	[illegible]	1.Thessalonians
[illegible]	2.Chronicles	[illegible]	2.Thessalonians
[illegible]	Ezra	[illegible]	1.Timothy
[illegible]	Nehemiah	[illegible]	2.Timothy
[illegible]	Esther	[illegible]	Titus
[illegible]	Job	[illegible]	Philemon
[illegible]	Psalms	[illegible]	Hebrews
[illegible]	Proverbs	[illegible]	James
[illegible]	Ecclesiastes	[illegible]	1.Peter
[illegible]	Song of Songs	[illegible]	2.Peter
[illegible]	Isaiah	[illegible]	1.John
[illegible]	Jeremiah	[illegible]	2.John
[illegible]	Lamentations	[illegible]	3.John
[illegible]	Ezekiel	[illegible]	Jude
[illegible]	Daniel	[illegible]	The Revelation
[illegible]	Hosea		
[illegible]	Joel		
[illegible]	Amos		
[illegible]	Obadia		
[illegible]	Jonah		
[illegible]	Micah		
[illegible]	Nahum		
[illegible]	Habakkuk		
[illegible]	Zephaniah		
[illegible]	Haggai		
[illegible]	Zachariah		
[illegible]	Malachi		

[illegible]

[illegible]	[illegible]

(([illegible])) 6

[illegible] 6

[illegible] 11

[illegible] 13

[illegible] 14

[illegible] 14

[illegible] 16

[illegible] 17

[illegible] 21

[illegible] 22

[illegible] 24

[illegible] 25

(([illegible])) 29

[illegible] 29

[illegible] 37

[illegible] 41

[illegible] 65

[illegible] 79

[illegible] – 1 ([illegible]) 85

[illegible] – 2 ([illegible]) 88

[illegible] – 3 ([illegible]) 90

[illegible] – 4 ([illegible]) 91

★ ★ ★ ★ ★

ముందు మాట

నేను నమ్మిన దాన్నే ఇతరులూ నమ్మాలని కోరుకోను. నేను నమ్మినది ఆచరించే స్వేచ్ఛ నాకుండాలని నేను కోరుకున్నట్లే, ఇతరులకు కూడా స్వేచ్ఛ ఉండాలని నా ఆకాంక్ష.

ఎవరి నమ్మకాలు వారికి ఉండవచ్చు. నమ్మడం లేక నమ్మక పోవడం వ్యక్తిగత విషయం. ఎవరికీ ఇబ్బంది ఉండనవసరము లేదు. ప్రలోభాలు ఎరగా చూపి తాను విశ్వసించని విషయాన్ని ఇతరులను నమ్మించ ప్రయత్నించడం – – విష ప్రయోగం లాంటిది. క్రైస్తవ ప్రపంచీకరణలో భాగంగా మిషనరీలు చేస్తున్న పని ఇదే!! స్థానిక ప్రభుత్వాల అండ ఉంటే ఈ విషప్రయోగ వ్యాపారం మరింత విపరీతంగా సాగుతుంది!!

వలస పాలనకు పూర్వం దురాక్రమణల ద్వారా బలవంతంగా మతవ్యాప్తి చేసెడివారు. కాని – వలస పాలన కాలంలో తమ మత వ్యాప్తి కార్యక్రమంలో భాగంగా హిందుత్వాన్ని, హిందూగ్రంధాలను, హిందూ దేవుళ్ళను దూషించే ఉద్దేశ్యంతో మిషనరీలు హిందూ గ్రంధాల అధ్యయనం ప్రారంభించారు. కోటానుకోట్ల డాలర్లు ఖర్చుపెట్టి హిందూ ధర్మంపై దుష్ప్రచారాన్ని, అప్పటినుండి ఇప్పటివరకు కొనసాగిస్తూనే ఉన్నారు. వారి మత వ్యాప్తిలోని ప్రముఖ ఘట్టం హిందూ ధర్మాన్ని గురించి దుష్ప్రచారము చేయడం. తర్వాత విద్య, వైద్యం, సేవ పేరుతో ప్రలోభాలు చూపి మతమార్పిళ్లకు పాల్పడడం. ఇది చాపక్రింద నీరులా కొనసాగుతున్నది. వీరి వ్యూహాలు ఎప్పటికప్పుడు దేశ కాల పరిస్థితులకు అనుగుణంగా మారుతూ ఉంటాయి.

వీరు ఊహించుకున్న దేవుడు (బైబిల్‌లో లిఖింపబడిన దేవుడు) ఒక రౌడీషీటర్. ఇతరుల ఆరాధానాలయాలను అపవిత్రం చేయమని ఆదేశిస్తాడు! ధ్వంసం చేయమని ఆదేశిస్తాడు! విగ్రహాలను ధ్వంసం చేయమని, కాల్చివేయమని ఆదేశిస్తాడు! విగ్రహారాధకులను చంపమని ఆదేశిస్తాడు! తనను కాక ఇతర దేవతలను నమ్మినవారిని చంపేయమని ఆదేశిస్తాడు! వారి స్త్రీలను చెరపట్టమని చెప్తాడు! వారి పిల్లలను చంపమని ఆదేశిస్తాడు. పెళ్ళికాని ఆడపిల్లలపై అత్యాచారం చేయమని ఆదేశిస్తాడు! వారి పశుసంపదతోసహా అంతటినీ దోచుకోమని ఆదేశిస్తాడు.

యేసుక్రీస్తు కూడా .... దేవుడికుమారుడినని చెప్పుకుంటూ, తనను నమ్మినవారి పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో నమ్మినవారికి నిర్దేశించాడు. తనను నమ్మనివారిని నమ్మించేందుకు ఏమేమి చేయాలో నిర్దేశించాడు! నమ్మనివారి పట్ల ఏ విధంగా ప్రవర్తించాలో నిర్దేశించాడు! తాను నిర్దేశించిన విధంగా ప్రయత్నించిన (మతవ్యాప్తికి) వారికి ఫలితం ఏమిటో (శాశ్వత స్వర్గం) తెలియజేశాడు! క్రొత్తనిబంధనలో విగ్రహారాధన నీచమైనదిగా చెప్పబడింది. విగ్రహారాధనను వ్యభిచారముతో పోల్చబడమైనది. పాత నిబంధనలో కూడా ఇదే వివరణ. తమ మాట విననివారికి (అవిశ్వాసులకు) శాశ్వత నరకం చెప్పబడింది.

క్రైస్తవ మిషనరీలు చేస్తున్న పనులన్నీ యెహోవా యేసుక్రీస్తులు వీరికి ఆదేశించినవే! వీరి వ్యూహము ఏదయినా – పరమత ద్వేషమే క్రైస్తవం యొక్క పరమావధి! అన్యదేవతా దూషణే వీరి దైవారాధన! ఈ ద్వేషాగ్ని జ్వాలలు బైబిల్ నుండే ప్రజ్వరిల్లుతున్నాయి! ఇవే యెహోవా రోషాగ్ని జ్వాలలు! యేసుక్రీస్తు దురహంకార జ్వాలలు! అందుకే – క్రైస్తవులకు మతవ్యాప్తియే సువార్త ప్రకటన!! మతమార్పిళ్లే ప్రేమసందేశం!!

ఈ పుస్తక ఉద్దేశ్యం:

1. హిందువులకు క్రైస్తవ మూలాలను తెలియ జేయడం. బైబిల్ సత్యాలను తెలియజేయడం. మిషనరీల దుష్ప్రచారాన్ని, సిద్దాంత పరంగా ఎదుర్కొనేందుకు హిందువును చైతన్య పరచడం.
2. ఉన్నత స్థానాలనుండి బైబిల్‌లో ఉటంకించిన వాక్యాలనే వల్లెవేస్తూ, బైబిల్ అంటే ఇదే! – అని భ్రమించే క్రైస్తవులకు (విశ్వాసులకు) క్రైస్తవ నిజస్వరూపాన్ని తెలియజేయడం. సత్యాన్ని తెలియజేయడం.

(మిషనరీల కార్యకలాపాలు వారి వ్యక్తిగత ప్రవర్తన కాదు. బైబిల్‌నుండే వారికి ప్రేరణ లభిస్తున్నది. మిషనరీల మతోన్మాదానికి (మతవ్యాప్తికి) ప్రేరణనిస్తున్న సిద్దాంతాన్ని ఎదుర్కొన కుండా వ్యక్తులైన మిషనరీలతో పోరాడడం 'నేలవిడిచి సాము చేయడం' లాంటిది.)

★ ★ ★ ★ ★

(((పాత నిబంధన)))

దేవుడు (యెహోవా) 6 రోజులు సృష్టి నిర్మాణం చేశాడు. ఏడవ రోజు విశ్రాంతి తీసుకున్నాడు. కొంత కాలం పాటు జీవులు అభివృద్ధి చెందాయి. మనుష్యులు దుష్టులైపోయారట!! దేవుడికి కోపం వచ్చింది!! దేవుడు జలప్రళయం కలుగజేశాడు. నోవాహు దేవుడికి నచ్చిన వ్యక్తి. నోవాహు కుటుంబ సభ్యులను, మరియు ఒక్కొక్క జాతి జీవులలో ఒక మగ ఒక ఆడను మాత్రమే నావలో ఎక్కించి రక్షించాడు యెహోవా. మిగిలిన జీవులన్నింటినీ నాశనం చేశాడు.

నోవాహు ద్వారా మళ్ళీ మనుష్య జాతి అభివృద్ధి చెందింది. యూదుజాతి ప్రజలు దేవుడు మెచ్చిన, దేవుడికి నచ్చిన ప్రజలు. యూదుజాతికి రక్షకులుగా దేవుడిచేత ఎంపికచేయబడిన వారిలో నోవాహుతో పాటి అబ్రహాము, లాతు, మోషే, దావీదు, సాలొమోను, యెహోషువ, గిద్యోను మొదలగు వారు ఉన్నారు. వీరిలో కొందరు ప్రవక్తలు, కొందరు రాజులు, కొందరు న్యాయాధిపతులు. వీరే దేవుడికి ప్రజలకు మధ్య సందేశ వాహకులు. వీరి ద్వారానే దేవుడు తన ప్రజలకు ఆజ్ఞలు జారీ చేస్తాడు. అమలు జరిపిస్తాడు. వీరిది దైవ దత్తమైన అధికారం.

దేవుడి వ్యక్తిత్వం ఎటువంటిది? దేవుడు ఎంచుకున్న ప్రవక్తల రాజుల న్యాయాధిపతుల ప్రవర్తన, వ్యక్తిత్వం ఎటువంటిది? బైబిల్ యందు లిఖించబడిన వీరి జీవిత విశేషాల ఆధారంగా, వీరి బోధనల ఆధారంగా – వీరివ్యక్తిత్వం? వీరి సత్ప్రవర్తన? వీరి ఆదర్శం? వీరి శీలం? వీరి నీతి? . . . . మొదలగు విషయాలు విశ్లేషించడం జరిగింది.

పరిశుద్ధ గ్రంథంలో 'Holy Bible' *పరిశుద్ధత ఎంతో!? పాఠకులే న్యాయనిర్ణేతలు.*

((ఎవరిని ఆదర్శంగా తీసుకోవాలి?))

పాత నిబంధన గ్రంథంలోని ప్రవక్తలలో (క్రీస్తుకుపూర్వపు ప్రవక్తలు) సత్ప్రవర్తన ఎంత ఉంది? దేవుడు వారిని పరిపూర్ణులుగా భావించి వారిని తన ప్రవక్తలుగా నియమించాడు. వారు నిజంగా పరిపూర్ణులేనా? కనీసం సామాన్య మానవులకు ఉండే సద్గుణాలైనా వారిలో ఉన్నాయా? ప్రవక్త అంటే . . . దేవుని ప్రతినిధి. ప్రవక్త సమాజానికి ఆదర్శంగా ఉండాలి – అని, ఎవరైనా భావిస్తారు. ప్రవక్త, తాను చేసే ప్రతిపనినీ దైవాజ్ఞగా భావించి చేస్తాడని సమాజం భావిస్తుంది. ఆయా పనులను, బోధనలను సమాజం ఆదర్శంగా తీసుకుంటుంది. యేసుకు పూర్వం వచ్చిన ప్రవక్తలలో సత్ప్రవర్తన పాలు ఎంత? వారి వ్యక్తిగత జీవితంలోనూ, సామాజిక జీవితంలోనూ . . . ఎంత ఆదర్శప్రాయులుగా మెలిగారు? ఒక పరిశీలన –

(పాత నిబంధనలోని గొప్ప వ్యక్తులుగాను, ప్రవక్తలుగాను చెప్పబడిన వారు దాదాపు అందరూ, వారు చేసిన నేరాలకు ఘోరాలకు గాను చెరసాలల్లోనో లేక పిచ్చాసుపత్రుల్లోనో ఉండవలసినవారే!)

నోవాహు

నోవాహును, సత్ప్రవర్తనకు, నీతికి, భక్తిశ్రద్ధలకు మారుపేరుగా, ఆదర్శంగా (model) భావిస్తారు. ఆదాము తర్వాత చాలా కాలానికి జలప్రళయం సంభవించింది. ఆసమయంలో దేవుడికి నచ్చిన వ్యక్తి నోవాహు. నోవాహు దేవుడు చెప్పిన పద్ధతిలో, దేవుడి మార్గదర్శనంలో తన కుటుంబ సభ్యులతో సహా జల ప్రళయంలో నశించకుండా బయట పడ్డాడు. కాబట్టి నోవాహును మానవాళి యొక్క రెండవ జనకుడు ''ఉత్పత్తి కారకుడు'' (Second progenitor of mankind) గా భావిస్తారు. ఎందుకంటే, జలప్రళయం తర్వాత మానవులంతా ఆయన సంతానమే; ఆయన వంశాంకురాలే గనుక!

(పాతనిబంధన. ఆదికాండము 9/18-27) – నోవాహుకు ముగ్గురు కుమారులు. వారు 1.షేము 2.హాము 3.యాపెత. నోవాహు ద్రాక్షతోట వేసిన మొట్టమొదటి మానవుడు. ద్రాక్షతోట వేశాడు. ద్రాక్షసారా తయారు చేశాడు. పీకలదాకా త్రాగాడు. మత్తెక్కి ఒంటిమీద బట్ట లేకుండా పడిపోయాడు. తండ్రి నగ్నంగా, మత్తులో పడి ఉండడాన్ని రెండవకుమారుడైన హాము గమనించాడు. సహోదరులైన షేము, యాపెతలకు తెలియజేశాడు. ఆవిధంగా షేము, యాపెతలతో మత్తెక్కి నగ్నంగా పడిఉన్న తమ తండ్రి ఒంటిపై గౌరవంగా బట్టను కప్పించాడు. ఇందులో హాము తప్పేముంది? నోవాహు మత్తు దిగిపోయాక, హాముపై కోపగించాడు. హాముకు, కానాను అనే కుమారుడు కూడా ఉంటాడు! హాము మీద కోపంతో నోవాహు, హాముయొక్క కుమారుడైన కానానును మరియు కానాను సంతానాన్ని (ఇంకా పుట్టలేదు), శపించాడు. 'హాము యొక్క సహోదరులైన షేము యాపెతలకు, వారిసంతానానికి అతినీచమైన

దాసులుగా అయ్యేట్లు' గా శపించాడు. నోవాహు హాముయొక్క చర్యను తప్పుగా భావిస్తే, హామును శపించి ఉండాల్సింది!! హామును వదిలిపెట్టి, హాముయొక్క బిడ్డను . . . అబిడ్డయొక్క బిడ్డలను శపించడమేమిటి!? ఇప్పటి పాలస్తీనియులు కానాను సంతానమేనట! ఇలా పాలస్తీనియులకు యూదులకు మధ్య ఎడతెగని వైరం రగిల్చిన ఘనచరిత్ర నోవాహుది!

తాను త్రాగుబోతుగామారి, తప్పత్రాగి వళ్ళు మరచి నగ్నంగా పడి ఉండడం తప్పు . . . కాదా? 'అయ్యో పాపం తండ్రి . . . నగ్నంగా పడి ఉన్నాడని' – గౌరవంగా బట్ట కప్పేట్లు చేసిన హాముయొక్క చర్యలో తప్పేముంది? అలాగే హాము మీద కోపంతో, హాము యొక్క కుమారుడైన కానానును (స్వయాన తన మనుమడిని) శపించడంలోని ఔచిత్యమేమిటి? నోవాహు చేసిన తప్పుడు పనులు, ఆదర్శ ప్రవక్తలు చేయదగినవేనా? సమాజం వీరి ప్రవర్తనను అనుసరించవచ్చా?
ఇలాంటి త్రాగుబోతులేనా దేవుని ప్రవక్తలు? దేవుడికి ఇష్టమైన వారు వీరేనా? సమాజానికి ఆదర్శప్రాయులు వీరేనా? తండ్రులు ఇలాగే చేస్తే . . . . కుమారులు పడి ఉండాల్సిందేనా? పితామహులు ఇలాగే చేస్తే మనుమలు పడి ఉండాల్సిందేనా?

(దేవుడి విచక్షణా రాహిత్యం)

(పాతనిబంధన. ఆదికాండము 7,8 అధ్యాయాలు) – అసలు మనిషిని సృష్టించిన యెహోవా దేవుడే – 'మానవాళి దుష్టులై పోయారని' – మొత్తం మానవాళితో సహా జీవులన్నింటినీ జలప్రళయం ద్వారా నాశనంచేశాడు. మనుషులు దుష్టులైపోయారని అనుకున్నా!! పాపులయ్యారనుకున్నా!! మిగతా బుద్ధి జ్ఞానం లేని జీవులు ఏమి పాపం చేశాయి? వాటినెందుకు నాశనంచేయాలి? వాటిని అన్నింటినీ నశింపజేయ కారణమేమి? అలా నశింప జేసిన దేవుడికి విచక్షణ ఉందా?
తర్వాత జ్ఞానోదయం కలగడం!! ఇక 'ఇలా సమస్త జీవులను సంహరించే పని చెయ్యను' – అని నోవాహుతో ఒప్పందం కుదుర్చుకొనడం; అందుకు సూచనగా 'ఇంద్రధనుస్సును' సృష్టించి ఉంచడం– – – విచక్షణ కలిగిన మనిషి కూడా ఇలా చెయ్యడు. దేవుడు ఇలా చెయ్యడం ఏమిటి? నోవాహులాగే మత్తులోనే చేసి ఉండాలి!

యెహోవా (క్రైస్తవుల దేవుడి) లాంటివారి యొక్క ఇంటికి ఇరుగు పొరుగున ఉండడానికి ఎవరైనా ఇష్టపడతారా?

అబ్రహాము

యూదు జాతికి పితరుడిగా భావించబడే ప్రవక్త అబ్రహాము. తన భార్య ప్రోత్సాహంతో భార్య యొక్క దాసియైన హగరుతో వివాహేతరంగా లైంగిక సంపర్కం జరిపాడు. ఆమెకు కుమారుడు పుట్టిన తర్వాత, భార్య మాట విని, ఆ తల్లీ బిడ్డలను ఇద్దరినీ బెయేర్షెబా అరణ్యంలోనికి పంపించివేశాడు. ఇంతటి ఘోరమైన పనికి పాల్పడిన వాడు అబ్రహాము! అటువంటి నమ్మకద్రోహిని దేవుడు ప్రవక్తగా ఎంచుకున్నాడు! అలాంటి వారిని కూడా ప్రవక్తలుగా భావిస్తే, ఇక ప్రవక్తలు కాని వారెవరు!? (ఆదికాండము 16 మరియు 21 అధ్యాయాలు)

దేవుడు ఆజ్ఞాపించాడని, తన ఒక్కగానొక్క కుమారుడైన ఇస్సాకును, కేవలం తన సొంత ముక్తి కొరకు (వ్యక్తిగత స్వార్థం), దేవుడు దహన బలి ఇయ్యమన్నాడని చంపబూనాడు. నిజంగా ఏ సామాన్య మానవుడైన తండ్రి కూడా ఆ పనికి పూనుకోడు! తండ్రి కుమారుని కొరకు తన ప్రాణాలను ఇవ్వాల్సింది పోయి, తన ఔన్నత్యం కొరకు, తన సొంత ముక్తికొరకు, కుమారుని బలి ఇవ్వజూపడం కూడా – మంచి పనే అయితే, ఇక లోకంలో చెడ్డపని ఏముంది? (ఆదికాండము 22/1-12).

తన భార్యయైన 'శారా' అందకత్తెయని, ఆమెను తమ సొంతం చేసుకొనడానికై . . . తన ప్రాణాలను తీస్తారేమో! అని, ఒకమారు గెరారులో అక్కడి రాజు అబీమెలెకు (పా.ని:ఆదికాండము 20/11); తర్వాత ఇంకొకమారు ఐగుప్తులో అధిపతియైన ఫరోకు (పా.ని:ఆదికాండము 12/11-20), 'ఆమె (శారా) తన భార్యకాదు, సహోదరి', అని అబద్ధమాడటం; ఏ సామాన్య మానవుడు కూడా చేయనిపని!!

అబ్రహాంకు భార్యయొక్క శీలంకన్నా, తన ప్రాణాలపైన తీపే ఎక్కువ!! అలాంటివాడినా యెహూవా (దేవుడు) తన ప్రవక్తగా ఎంచుకొన్నది!? అసలు విషయం ఆయా రాజులకు తెలిశాక వారు అబ్రహాంను పిలిపించుకొని – 'అలా ఎందుకు చేశావు? అబద్ధమెందుకు ఆడావు?' అని అడిగి (ఒక సారి ఫరో; ఇంకొక సారి అబీమెలె) – శారాను తిరిగి అబ్రహాంకు అప్పగించారు. ఆ రాజులదే గొప్పమనసు!!
పిరికి తనంతో, తన ప్రాణాలపై తీపితో, భార్యను 'చెల్లెలు' అని చెప్పి ఇతరులకు అప్పగించిన వారు, దేవుడి దృష్టిలో ప్రవక్తలైతే!! అలాంటి పనులు చేసినవారు నీతిమంతులు అయితే!! వారి ప్రవర్తనే సత్ప్రవర్తన అయితే!! – ఇక అవినీతి ఏది? దుష్ప్రవర్తన ఏది?
ఇవేనా ప్రవక్తలకు ఉండవలసిన ప్రత్యేక లక్షణాలు!?

లాతు

(ఆదికాండము 19 వ అధ్యాయము)

స్వలింగ సంపర్కంలో ఓలలాడుతున్న . . . సోడోము, గొమఱ్ఱా పట్టణ వాసులకు నీతి బోధించడానికి పంపబడ్డాడు – లాతు. అక్కడి వారిని శిక్షించడానికి దేవుడు ఇద్దరు దేవదూతలను పంపించాడు. స్వలింగ సంపర్క రసికులైన ఆ పట్టణాల వాసులు దేవదూతలను కూడా వదిలేట్టు లేరు!! వారిని కూడా వెంబడించారు. దేవదూతలను . . . సోడోము గొమఱ్ఱా వాసుల నుండి రక్షించే ప్రయత్నం చేశాడు లాతు. ఇద్దరు దేవదూతలకు బదులుగా వారికి (స్వలింగ సంపర్కులకు)తన ఇద్దరు కూతుళ్ళను అప్పగించడానికి లాతు సిద్ధపడ్డాడు!!

దేవదూతలకు బదులుగా ఆ నీఛులకు తన కూతుళ్ళను అప్పగించబోవడం . . . . ఏమి సత్ప్రవర్తన!? ఆయన ఏమి నీతిపరుడు? దేవుని దూతలను రక్షించేందుకు అనే పవిత్రత ఆపాదించవచ్చు గాక!! దేవుని దూతలు తమను తాము రక్షించుకోలేరా!!

ఆ పట్టణాలపైన యెహూవా గంధకము, అగ్నిని కురిపించాడట!! అక్కడినుండి బయట పడే ప్రయత్నంలో లాతుభార్య వెనకకు చూడటంవలన (దేవదూతలు వద్దన్నారట), ఉప్పుస్తంభముగా (pillar of salt) మారిపోయిందట!!

ఇక మిగిలింది లాతు, ఆయన కూతుళ్ళు ఇద్దరు. వీరు ముగ్గురూ ఒక గుహలో ఉండసాగారు. నోవాహు లాగే లాతు కూడా త్రాగుబోతు! అందువలననే, వారు ఉంటున్న గుహలో పరపురుషులెవరూ లేనందున, లాతుయొక్క ఇద్దరు కూతుర్లు తండ్రికి తమ చేతులతో ద్రాక్షసారా సేవింపజేసి, తప్పత్రాగి మైకంలోఉన్న తమ తండ్రితో రోజుకు ఒక్కరు చొప్పున లైంగిక కార్యము జరిపి,. . . . ఇద్దరు కూతుర్లు తండ్రితోనే బిడ్డలను కన్నారు!! తండ్రి ఆ కూతుళ్ళను ఏమీ మందలించలేదు; సరికదా – తనవల్ల వారికి కలిగిన బిడ్డలను ఆయనే పెంచి పెద్దచేయడం . . . . . !?

ఏమిటి ఇందులో నైతికత?

లాతు త్రాగుడుకు అలవాటు పడడం వలననేగా ఇదంతా!?

కూతుర్ల చేతితో సారా స్వీకరించాడంటే . . . !! ఇంకేమైనా ఊహించవచ్చు. సారా మత్తులో ఉండగా చేసింది తప్పు అనడానికి వీలులేదా. . ? అదేనా దీని అర్థం? సారా మత్తులో ఉన్న తండ్రితో కూతుళ్ళు లైంగిక కార్యకలాపాలకు పాల్పడితే తప్పుకాదా!? పాపం కాదా!? ఏమిటి దీని అర్థం? ఈ విషయంలో దేవుడికి అభ్యంతరం లేదా?

ప్రవక్తలకు ఇలాంటి ప్రత్యేక లక్షణాలు, అర్హతలు ఉండాలా?

ఇలాంటి బలహీనతలున్న వారు దేవుని దృష్టిలో ప్రవక్తలైతే! ఇక – ప్రవక్తలు కాని వారిలో దేవుడు చూసిన దుర్గుణాలేమిటి?

పీకలదాకా సారా త్రాగి, మత్తెక్కి వళ్ళు తెలియకుండా పడిపోవడం . . . .!! అంతే గాక మత్తులో, తన సొంత కన్న కూతుళ్ళతోనే కామకేళి? సోడోము, గొమఱ్ఱా పట్టణాలవారి ప్రవర్తనతో పోల్చుకుంటే ఈయన (లాతు) గారి ప్రవర్తన ఇంకా నీఛమైనది కాదా!? 'స్వలింగ సంపర్కంకంటే కన్నకూతుళ్ళతో కామకేళి మంచిది', అని భావించాడా లాతు!?

''కానీ ఆమె ఎప్పుడు శయనించెనో, యెప్పుడు లేచిపోయెనో అతనికి తెలియదు.'' అని వ్రాయబడింది. అంటే . . . . ఎంత మత్తులో ఉన్నాడో అర్థం చేసుకోవచ్చు!!

దావీదు

మరణ శయ్యపై ఉన్న దావీదును, తొందరగా మరణించకుండా, ఆయనలో ఉష్ణము జనింపజేయడానికై (పా.ని: 1.రాజులు 1/1–4), అబీషగు అను కోమలాంగిని తెచ్చి దావీదును కౌగలింపజేశారట!! దావీదు యొక్క ఇంద్రియలోలత్వం ఎలాంటిదో గ్రహించవచ్చు . . . . !! అయినా ప్రాణాలు దక్కలేదట!!

గోలియత్ అనే రాక్షసిని చంపి యూదుల వీరుడు అయిపోయాడు. . . . దావీదు. తన మిద్దెపైనుండి ప్రక్క ఇంట్లో స్నానమాచరిస్తున్న, 'తన సైన్యములోని ఒక సైనికాధికారియైన ఊరియా కు భార్యయైన', బెత్షెబను అధికారదర్పంతో పిలిపించి ఆమెతో కామకేళి జరపడం . . . !? (పా.ని: 2.సమూయేలు 11/2–4) తన వద్ద పని చేయు ఒక సైనికాధికారి యొక్క భార్య అని తెలిసికూడా!!

(పా.ని: 2.సమూయేలు 11/14–17) – ఆమెను (ఊరియా భార్యను) సొంతం చేసుకొనుటకు, ఆమె భర్త ఊరియాను యుద్ధంలో చచ్చే విధంగా పన్నాగం పన్ని చంపించాడు!! ఇందులో ఎంత నైతికత ఉందో? రాబోయే రక్షకుడైన యేసుక్రీస్తుకే వంశకర్తగా వ్యవహరించబడే వాడు చేయదగిన పని ఇదియేనా!? ఇలాంటి వారు ప్రవక్తలైతే! ఇంకా ప్రవక్తలకు ఉండదగిన ముఖ్య లక్షణాలేమిటి?

అలా చేయడం (పా.ని: 2.సమూయేలు 12/16–18) పాపమని తర్వాత యెహూవా మందలించాడు! చేయవలసిన పరిహారమేమిటి? దావీదు వలన బెత్షెబాకు (ఊరియా భార్యకు) బిడ్డ కలిగాడు. దావీదు చేసిన పాపానికి పరిహారంగా ఆ భిడ్డను మొత్తి (కొట్టి) చంపడమా . . . . ? ''యెహూవా ఊరియా భార్య దావీదునకు కనిన బిడ్డను మొత్తినందున అది బహు జబ్బుపడెను.'' – (12/16).

తండ్రుల కాపాడేందుకు తండ్రుల పాపాలకు బిడ్డలను బలిపెట్టే సంస్కృతి !? ఇదేనా సత్ప్రవర్తన!! దేవుడే (యెహూవా) ఇలాంటి వాడైతే, ఇక ఆయన ఎంచుకున్న ప్రవక్తలు ఎలా ప్రవర్తిస్తారో!?

ఇలాంటివారి వంశంలోనేనా - లోకరక్షకుడైన యేసు క్రీస్తు జన్మిస్తాడని అనడం? యెహూవాకు, తన కుమారుని పంపించడానికి - దావీదుకంటే మంచివారు లేకపోయారా!?

రాజైన సౌలు యొక్క కుమార్తెయైన మీకాను పెళ్ళి చేసుకోవాలనుకున్నాడు దావీదు. సౌలు ఒక నిబంధనను (condition) విధించాడు. వంద మంది ఫిలిష్తీయుల యొక్క ముందోళ్ళు (సున్నతి చేయగా వచ్చిన శిశ్నాగ్ర భాగాలు) తెచ్చి ఇస్తే మీకాను దావీదుకు ఇచ్చి పెళ్ళి చేస్తాడట!! అందుకు సిద్ధమయ్యాడు దావీదు! రెండువందల మంది ఫిలిష్తీయులను చంపి, వారి ముందోళ్ళు తెచ్చి సౌలుకు అప్పగించాడు! (పా.ని: 1.సమూయేలు 18/25-27).

ఇలాంటి నిబంధన విధించిన సౌలు ఎలాంటివాడైనా! . . . . ఆ నిబంధనకు లోబడి రెండువందల మంది ప్రాణాల్ని తీసిన దావీదు ఎలాంటివాడో!? ఎంతటి క్రూరుడో, ఎంతటి స్వార్థపరుడో?

అమాయకులైన అమ్మోనీయులను కొల్లగొట్టి, వారి సొమ్ములను తీసికొని, వారిని ఇళ్ళనుండి బయటికి ఈడ్చి స్త్రీలు మరియు పిల్లలతో సహా అందరినీ రంపములతో కోయించి, ఇనుపదంతెలతో చీరించి, గొడ్డళ్ళతో నరికించి, ఇటుకల బట్టీలలో వేసి కాల్పించిన వాడు - దావీదు. (పా.ని: 1.దినవృత్తాంతములు 20/2,3; 2.సమూయేలు 12/31) ఈయన దేనికి ఆదర్శం? ఎవరికి ఆదర్శం?

మోయాబీయులను ఓడించాడు. పాడవున్న వారినందరినీ (మూడింట రెండు వంతుల మందిని) చంపాడు. వారి గుర్రాల యొక్క చీలమండ నరములను తెగవేయించాడు - దావీదు. (2.సమూయేలు 8/2-6).

నోరులేని పశువుల పట్ల (గుర్రాలు) ఇలాంటి హేయమైన, క్రూరమైన ఘోరాలకు పాల్పడిన దావీదు దైవాశీస్సులు గల వాడా? ఆదర్శ వంతుడా?

''దావీదు ఆ దేశస్థులను హతము చేసి మగవానినేమి, ఆడుదానినేమి, యెవరిని సజీవులుగా విడువక, గొర్రెలను ఎడ్లను గార్దభములను ఒంటెలను సర్వమును దోచుకొని తిరిగి ఆకీషు నొద్దకు వచ్చెను.'' (1.సమూయేలు 27/9).

దోపిడీలుచేసి, ఇతరుల ఆస్తిని సొంతము చేసుకొని, స్త్రీ శిషు వివక్ష లేకుండా అందరినీ హతమార్చిన కసాయి వాడైన దావీదు ఎవరికి ఆదర్శం!? చచ్చే ముందు కూడా ఇద్దరు వ్యక్తులను చంపించి, వారి రక్తాన్ని తన నడికట్టుకు పాదాలకు తలవెంట్రుకలకు పూయించుకున్న రక్త పిపాసియైన దావీదు (పా.ని: 1.రాజులు 2/5-10) ను ఆదర్శంగా తీసుకోవాలా?

మోషే

ఇశ్రాయిలీలను ఐగుప్తుల బానిసత్వం నుండి రక్షించేందుకు దేవుడు ఎంచుకున్న వ్యక్తి మోషే!?

మోషే ఆదేశాల మేరకే ఇశ్రాయిలీలు అమ్మోనీయుల నగరాలను వశం చేసికొని రాజును ఆయన కుమారులనే కాకుండా, ఆ ప్రజలను అందరినీ మరియు ఆపురమందలి స్త్రీ పురుషులను, పిల్లలను కూడా నిశ్శేషముగా చంపారు. (పా.ని: సంఖ్యాకాండము 21/25; ద్వితీయోపదేశ కాండము 2/34). ఈ నరసంహారానికి మోషే బాధ్యుడు.

ఇశ్రాయిలీయులు షిత్తములో (valley of Acacia) దిగి యుండినప్పుడు అక్కడి మోయాబు స్త్రీలతో వ్యభిచారము చేశారట!! అంతే గాకుండా ఆ స్త్రీల మాట విని వారి దేవతలకు నమస్కరించారట!! ఇందుకు గాను యెహోవా ఆజ్ఞాపించగా మోషే ఆ ఇశ్రాయిలీయుల నాయకుల నందరినీ యెహోవా సన్నిధిని సూర్యునికి ఎదురుగా తెచ్చి వారిని ఉరి తీశారట!? అంతే గాకుండా తెగులు సృష్టించి 24,000 ల మందిని చంపారట!? (పా.ని: సంఖ్యాకాండము 25/1-8). ఈ హత్యా కాండకు నాయకత్వం వహించింది మోషేనే కాదా!? ఈ నర సంహారానికి మోషే బాధ్యుడు కాడా? కారణం - జాత్యహంకారం కాదా?

మోషే ఆదేశాలమేరకు ఇశ్రాయిలీయులు మిద్యానీయుల పట్టణాన్ని పట్టుకొని - ''మిద్యానీయుల మగవారి నందరినీ చంపిరి. . . . . . మిద్యాను స్త్రీలను వారి పిల్లలను చెరపట్టుకొని వారి సమస్త పశువులను వారి గొర్రెమేకలను అన్నింటిని వారికి కలిగిన యాపత్తును దోచుకొనిరి. . . . '' (సంఖ్యాకాండము 31/7-9). ''మిద్యానీయుల పిల్లలలో ప్రతి మగవానిని, పురుష సంయోగము ఎరిగిన ప్రతిస్త్రీని చంపుడి. పురుష సంయోగము ఎరుగని ప్రతి ఆడుపిల్లను మీ నిమిత్తము బ్రతుకనీయుడి.'' అని మోషే (సంఖ్యాకాండము 31/17,18) ఆజ్ఞ. ఈ

ప్రకారము చేయడమైనది.

ఇంతటి ఘోర కలికి పాల్పడి, దోపిడీలు, దహనాలు, మానభంగాలు, స్త్రీ శిశు హత్యలకు ప్రోత్సహించిన మోషే ఒక గొప్ప ప్రవక్త యట!? అందుకు ప్రేరణ ఇచ్చిన యెహోవా ఒక దేవుడట!?

''మిద్యానీయులు ఇశ్రాయేలీయులకు చేసిన హింసకు ప్రతి హింస చేయుడి.'' అని (సంఖ్యాకాండము 31/1) అజ్ఞాపించిన వాడు దేవుడా? లేక – ఇశ్రాయిలీయుల ముఠా నాయకుడా!?

మోషే ఐగుప్తులో ఒక ఐగుప్తు వాడిని చంపేశాడు. శవాన్ని రహస్యంగా ఇసుకలో పాతిపెట్టాడు. (పా.ని: నిర్గమ కాండము 2/12). విషయం ప్రజలకు తెలిశాక అక్కడినుండి శిక్ష పడకుండా తప్పించుకొని పారిపోయి మిద్యాను దేశంలో తల దాచుకున్నాడు.(నిర్గమకాండము 2/15,16). మిద్యాను ప్రజలు ఆయనను ఆదరించారు. మిద్యాను యాజకుడు 'యిత్రో' తన కుమార్తెయైన సిప్పోరా ను కూడా ఇచ్చివివాహము చేశాడు. ఆమెకు మోషే వలన గెర్షోను అను కుమారుదు కూడా కలిగాడు.(నిర్గమకాండము 2/21).

కాని – మోషే, *తన ప్రజల మధ్య గొప్పవాడుగా ఎదిగాక;* కష్టకాలంలో తనను చేరదీసిన మిద్యానీయులను సర్వ నాశనం చేయడానికి (సంఖ్యాకాండము 31/7–9; 31/17,18) వెనుకాడలేదే!? తిన్నింటి వాసాలు ఎంచే ఇలాంటి వాడిని ఆదర్శంగా తీసుకోవాలా!?

యూదు సైన్యము మిద్యానీయులను ఓడించాక, తన దోపిడీలు హత్యాపరంపరలో భాగంగా – ''అప్పుడు మొషే . . . . . వారితో, మీరు ఆడువారి నందరిని బ్రతుక నిచ్చితిరా? . . . . . ఇశ్రాయేలీయుల చేత యెహోవామీద తిరుగుబాటు చేయించిన వారు వీరు కాదా? . . . . కాబట్టి మీరు పిల్లలలో ప్రతి మగ వానిని, పురుష సంయోగము ఎరిగిన ప్రతి స్త్రీని చంపుడి; పురుష సంయోగము ఎరుగని ప్రతి ఆడు పిల్లను మీ నిమిత్తము బ్రతుకనీయుము.'' అని (సంఖ్యాకాండము 31/13–18) అజ్ఞ ఇచ్చాడు.

మగ పిల్లలను చంపడం; తల్లులను చంపడం; ఆడపిల్లలపై అత్యాచారం చేయడం. చరిత్రలో ఇటువంటి ఆదేశాలు జారీ చేసిన వాడు, ఇంతటి క్రూరుడు, దుర్మార్గుడు ఇంకొకడు ఉంటాడా!?

ఒక బిడ్డ హత్యకు గురి కావడం – తాను కూడా ఆ క్రూరుల చేతిలో హతం కావడం – ఇంకొక కుమార్తె ఆ క్రూరుల చేతిలోనే అత్యాచారానికి గురి కావడం: ఏ తల్లియైనా తనను ఈ స్థితిలో తనను ఊహించు కోగలదా!?

తన తల్లి, తన సహోదరుడు క్రూరుల చేతిలో హతం కావడం – తాను కూడా ఆ క్రూరుల చేతిలో అత్యాచారానికి గురి కావడం: ఏ కుమార్తెయైనా ఈ స్థితిలో తనను ఊహించుకోగలదా!?

ఆ విధంగా ఆ దుర్మార్గులచే అత్యాచారానికి గురి కాబడిన ఆడపిల్లలు ముప్పది రెండువేల మంది యట!! (సంఖ్యాకాండము 31/35).

అనాగరికుడైన మనిషి తన యొక్క దుర్మార్గాన్ని, అశ్లీలతను, ఈర్షాద్వేషాలను – దేవుని పేరు పెట్టి వ్రాసి దేవునికి ఆపాదించిన అపవిత్ర పుస్తకమే బైబిల్. ఇది దేవుని వాక్యమెలా అవుతుంది?

ఇటువంటి న్యాయాన్ని ప్రతిపాదించేది ఒక ధర్మశాస్త్రమట!? ఈ ధర్మాన్ని ఏర్పరచిన వాడు ఒక దేవుడట!? ఈ ధర్మాన్ని అమలుచేసే మోషే ఒక ప్రవక్త యట!? దైవాశీస్సులు కలవాడట? ఈయన గారు కూడా ఆదర్శవంతుడేనా?

సొలొమోను

(పా.ని: 1.రాజులు 11వ అధ్యాయం)

ఏడు వందల మంది భార్యలు, మూడు వందల మంది ఉపపత్నులు (concubines) గల రాజైన సొలొమోను కూడా ఆదర్శప్రాయుడేనా!? ఇంత మందిని ఉంచుకున్నది తప్పుకాదట!? కాని – ఆ భార్యలు ఇతర దేవతల నారాధించే వారైనందున, ఆ భార్యలను ఆయన అనుసరించి బలులు ఇచ్చి విగ్రహారాధన చేశాడట!! ఆ విగ్రహారాధన మాత్రమే తప్పట? అటువంటి వారిని గాకుండా విశ్వాసులను చేసుకొని ఉంటే బాగుండేదట!!

(సొలొమోను ఇంద్రియలోలత అంతా 10 మరియు 11 అధ్యాయాలలో చూడవచ్చును)

ఇంత చేసినా . . . . . . సొలొమోను జ్ఞానియట!! (11/41)

ఇలాంటి ఇంద్రియ లోలురు కూడా జ్ఞానులు అయితే! ఇక అజ్ఞానులు ఎవరు?

యెహూషువ

యెహూషువ (Joshuva) – తన ప్రజల వెంటపెట్టుకొని యెరికో పట్టణాన్ని ముట్టడించి చేసిన కసాయి పని ఏమిటంటే! – ''వారు పురుషుల నేమి

స్త్రీలనేమి చిన్నపెద్దలందరిని యెద్దులను గొర్రెలను గాడిదలను ఆ పట్టణం లోనిసమస్తమును కత్తి వాత సంహరించిరి.'' (పా.ని: యెహూషువ 6/21).

స్త్రీలు, చిన్నపిల్లలతో సహా అందరినీ, యెద్దులను గొర్రెలను అన్నింటినీ కత్తివాత సంహరించి కసాయి చేష్టలకు పాల్పడిన యహూషువ కూడా యెహోవాదేవుడి దృష్టిలో మంచివాడే!? చేయించింది యెహోవా కాదా!?

ఆ విజయోత్సవం జరుపుకొనే కార్యక్రమంలో భాగంగా, ఒక బలిపీఠ నిర్మాణానికి గాను 12,000 ల మంది 'హాయి' నగరపు ప్రజలను (పిల్లలు స్త్రీలతో సహా) తన ఈటెకు బలిచేసిన (యెహూషువ 8/1-30) యెహూషువను ఆదర్శంగా తీసుకోవాలా!? ఇటువంటి కసాయి వారిని ఆదర్శంగా తీసుకుంటే లోకం ఏమై పోతుందో!?

యాకోబు

యాకోబు – తన అన్నయైన ఏశావును, గ్రుడ్డివాడైన తన తండ్రి ఇస్సాకును ఒక్కసారిగా మోసగించాడు!! (ఆదికాండము 27/1-27). అన్నను, తండ్రిని మోసగించిన వారిని కూడా గౌరవనీయులుగా, ఆదర్శవంతులుగా భావించాలా!?

గిద్యోను

యోవాషు (Joash) కుమారుడు గిద్యోను (Gideon). ఇశ్రాయిలీలను రక్షించడానికి దేవుడు ఎంచుకున్న వారిలో ఈయన కూడా ఒకడు.

''మిద్యానీయులకు కనబడకుండా రహస్యంగా గోధుమలను దుళ్ళగొట్టుచుండగా'' – దేవదూత వచ్చి ''పరాక్రమము గల బలాఢ్యుడా'' – అని పలకరిస్తుంది. (పా.ని:న్యాయాధిపతులు 8/11).

పరాక్రమము గలవాడు, బలాఢ్యుడు!! కాని – రహస్యంగా పని చేయుచున్నాడు!

అంతేకాదు – యెహోవా గిద్యోనుతో . . . . మిద్యానీయులను హతంచేయమని, అందుకు తన అండదండలు ఉంటాయని హామీ ఇచ్చాడు. (న్యాయాధిపతులు 6/16).

దేవతా స్థంభమును నరికి, ఆ కర్రతో దహన బలి అర్పించాల్సిందిగా యెహోవా గిద్యోనును ఆజ్ఞాపించాడు. (న్యాయాధిపతులు 6/25,26). ఆ వూరి వారికి, తన పితరుల కుటుంభానికి భయపడి . . . . రాత్రివేళ రహస్యంగా వెళ్ళి దేవతా స్థంభాన్ని నరికి ఆ కర్రతో దహనబలి అర్పించాడట!! (న్యాయాధిపతులు 6/27).

ఇప్పటి నవయుగ గిద్యోనులు చేస్తున్నది కూడా ఈ పనేగా!?

మిధ్యానీయులను చంపి, వారి బంగారమంతయు ఆభరణాలన్నియు దోపిడీ చేయించి, (న్యాయాధి పతులు 8/25,26) – ఆ బంగారంతో ఒక విగ్రహాన్ని చేయించుకొని తన పట్టణమైన ఒఫ్రా (Ophra) లో దానిని ఉంచాడట! (న్యాయాధిపతులు 8/26). అందువలన ఇశ్రాయేలీయులందరు అక్కడికి పోయి ఆ విగ్రహాన్ని పూజించారట! అందువలన వారు వ్యభిచారులై పోయారట!? (న్యాయాధి పతులు8/27).

గిద్యోను విగ్రహాన్ని చేయించడం వ్యభిచారమట!? ఆ విగ్రహాన్ని పూజించడం వ్యభిచారమట!?

అంతేకాదు – గిద్యోను అనేక మంది భార్యలను చేసుకున్నాడట! వారితో డెబ్బదిమంది కుమారులను కన్నారట! ఈ భార్యలు కాక, ఇంకా ఉపపత్నులు (లంజెలు) కూడా ఉన్నారట!! ఇలాంటి పని వ్యభిచారం కాదా? ఇలాంటి వారినుండి స్వీకరించదగిన ఆదర్శం ఏముందో?

బైబిల్‌లను ఉచితంగా ప్రపంచ వ్యాప్తంగా పంచిపెడుతున్న 'ది గిడియన్స్ ఇంటర్ నేషనల్' సంస్థ వారు గిద్యోను పేరును ఎందుకు పెట్టుకున్నారో!? గిద్యోనులాగా క్రైస్తవులు కాని వారినందరినీ చంపి (న్యాయాధిపతులు 8/25,26) వారి బంగారం దోచుకొని ఆ బంగారంతో యేసుక్రీస్తు విగ్రహాలను తయారుచేయించి ఊరూరా నెలకొల్పుదామనుకున్నారా!?

((యెహోవా (దేవుడి) చిత్త చాంచల్యం!!))

{Fickle minded Bible God}

1) (పా.ని: కీర్తనలు 139/7-10) యందు దేవుడిని సర్వవ్యాపి అని కీర్తించడం జరిగింది! కాని – (ఆదికాండము 3/8) ఆదాము ఆయన భార్య ఏదెను తోటలో దేవుడికి కన్పించకుండా చెట్ల మధ్యన దాగుకున్నారట! సర్వవ్యాపియైన దేవుడికి కన్పించకుండా దాగడం ఎలాగో!?

2) యెహోవా వీరుడు, శూరుడు; ఆయనకు సాధ్యమైనది ఏదియు లేదు (పా.ని: యిర్మియా 32/17) – అని యిర్మియా ప్రార్థించాడు. ''నేను సర్వశరీరులకు

దేవుడను. నాకు అసాధ్యమైనది ఉండునా.''? అని – (యిర్మియా 32/27) యెహోవా యిర్మియాతో చెప్పాడు. కాని –
యుద్ధభూమియందు యెహోవా యూదా వంశస్థులకు తోడై యున్నాడట!? దేవుడైన యెహోవాయే తమ పక్షాన ఉన్నా కూడా – ''మైదానమందు నివసించు వారికి ఇనుపరథములున్నందున వారిని వెళ్ళగొట్టలేక పోయారు.'' (పా.ని:న్యాయాధిపతులు 1/19) అని – చెప్పబడింది.

దేవుడి శక్తి ఇనుపరథములున్న వారిని ఏమీ చేయలేదా!? ఇనుపరథములు ఉన్న వారు యెహోవా కంటే శక్తివంతులా? వారు యెహోవా సృష్టి కాదా?

3) ''ఆయనయందు ఏ చెడుతనము లేదు.'' (కీర్తనలు 92/14) అని – కీర్తించబడింది.

''సర్వలోకమునకు తీర్పు తీర్చు వాడు న్యాయము చేయడా.''? (ఆదికాండము 18/25) అని చెప్పబడింది. కాని –

(నిర్గమకాండము 20/5) – ''నీ దేవుడనైన యెహోవానగు నేను రోషము గల దేవుడను.'' అని – దేవుడైన యెహోవా తన గురించి చెప్పాడు।

రోషాలు, ద్వేషాలు ఉన్నవారు న్యాయమెలా చేస్తారో!? అంతే కాదు. ఆ రోషముగల దేవుడు చేసే న్యాయంచూడండి –

(నిర్గమకాండము 20/5) – '' . . . . . . నన్ను ద్వేషించు వారి విషయంలో మూడు నాలుగు తరముల వరకు, తండ్రుల దోషమును కుమారులమీద రప్పింతును.''

తప్పులు తండ్రులవి! శిక్షలు కుమారులకు! ఇదేమిన్యాయం? ఇదేనా దేవుడి న్యాయం? ముఠా కక్షలు పెట్టుకున్న ముఠా నాయకుని లాగా మాట్లాడడం!! ఈ ప్రవర్తన దేవునికి తగినదేనా!?

కాని – ''కుమారుల దోషమును బట్టి తండ్రులకు మరణశిక్ష విధింపకూడదు. తండ్రుల దోషమును బట్టి కుమారులకు మరణశిక్ష విధింపకూడదు. ఎవని పాపము నిమిత్తము వాడే మరణ శిక్ష నొందును.'' – (ద్వితీయోపదేశకాండము 24/17).

ఇటు వంటి విరుద్ధ విషయాలు కూడా యెహోవాయేనా? యెహోవాకు చిత్త చాంచల్యమా!!

4) ''యెహోవా నియమించిన ధర్మశాస్త్రము యధార్థమైనది.'' ''యెహోవా శాసనము నమ్మదగినది.'' అని (కీర్తనలు 19/7) చెప్పబడినది.

''యెహోవా ఉపదేశములు నిర్దోషమైనవి.'' అని (కీర్తనలు 19/8) చెప్పబడినది. కాని –

''మీ మీదికి తెచ్చుటకై నేను కీడును కల్పించుచున్నాను. మీకు విరోధముగా ఒక యోచన చేయు చున్నాను.'' అని (యిర్మియా 18/11) యెహోవా స్వయంగా చెప్పుచున్నాడు.

కీడును కల్పించడం, విరోధంగా వ్యూహ రచన చేయడం కూడా – నమ్మదగిన దేవుడు చేసే పనేనా? ఇలాంటి దేవుడు నమ్మదగిన శాసనము చేయడమా? ఇలాంటివారి ఉపదేశములు నిర్దోషమైనవా!?

5) యెహోవా దేవుడు ''అబద్దమాడ జాలని'' దేవుడట!? (క్రొత్త నిబంధన: హెబ్రీయులకు 6/18).

కాని – యెహోవా దేవుడిని నమ్మిన యిర్మియా (యిర్మియా 4/10) – ''యెహోవా ప్రభువా, ... మీకు క్షేమము కలుగునని చెప్పి నిశ్చయముగా ఈ ప్రజలను యెరూషలేమును బహుగా మోసపుచ్చితివి.'' అని – వాపోయాడే!! *మాటయిచ్చి నిలుపుకోలేక పోవడం! అబద్ధమాడడం కాదా?*

''ప్రవక్త యొకడు మోసపోయి ఒక మాట చెప్పిన యెడల యెహోవానగు నేనే ఆ ప్రవక్తను మోసపుచ్చు వాడనై . . . . .'' అని యెహోవా తన (పా.ని:యెహెజ్కేలు 14/9) రోషాన్ని వెళ్ళగక్కాడు.

తను మోసపుచ్చే వాడైతే చాలదా!? అబద్ధమాడకుండా మోసపుచ్చుడం సాధ్యమా?

6) ''యెహోవా దయా దాక్షిణ్య పరుడు; దీర్ఘశాంతుడు; కృపాసమృద్ధి గలవాడు; ఆయన ఎల్లప్పుడు వ్యాజ్యమాడు వాడు కాడు; ఆయన నిత్యము కోపించువాడు కాడు.'' (కీర్తనలు 103/8,9).

పై లక్షణాలన్నీ యెహోవాలో ఉన్నాయా?

యెహోవా మోషేతో (పా.ని:సంఖ్యాకాండము25/4) – ''నీవు ప్రజల అధిపతుల నందరిని తోడుకొని, యెహోవా సన్నిధిని సూర్యునికి ఎదురుగా వారిని ఉరితీయుము. అప్పుడు యెహోవా కోపాగ్ని ఇశ్రాయేలు మీదనుండి తొలగి పోవును.'' అని ఆజ్ఞాపించాడు.

ఇదేనా దయాదాక్షిణ్యం, దీర్ఘశాంతము అంటే!? ఇటువంటి పనిని దయాదాక్షిణ్యం – అని అంటే!? ఇక దౌర్జన్యం, హింస అని వేటిని అనాలి? ఒక్కోసారి ఒక్కోమాట మాట్లాడడం చిత్తచాంచల్యం కాదా?

((యెహోవా (దేవుడి) పైశాచికత్వం!?))

లేవీయ జాతివారు ఒక బంగారు దూడను (golden calf) 'విగ్రహాన్ని' పూజించారట! అది వారు చేసిన నేరమట!! అందుకుగాను వారిని చంపాలా? - దయాదాక్షిణ్య పరుడు అయిన యెహోవా దేవుడు మోషే ద్వారా - "మీలో ప్రతివాడును తన కత్తిని తన నడుమున కట్టుకొని పాళెములో ద్వారమునుండి ద్వారమునకు వెళ్ళుచు(ప్రతి ఇంటికి), ప్రతివాడు తన సహోదరుని; ప్రతివాడు తన చెలికానిని; ప్రతివాడు తన పొరుగువానిని చంపవలెనని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడు." అని (పా.ని:నిర్గమకాండము 32/25-29) బంగారు దూడను పూజించినవారిని చంపమని ఆజ్ఞాపించాడు.

సహోదరులను చెలికాళ్ళను, పొరుగువారిని చంపమనడం, ఇలాంటిపనులు చేసిన యెహోవా దయాదాక్షిణ్య పరుడు ఎలా అవుతాడు!? శాంతి కాముకుడు ఎలా అవుతాడు? ఈ చిన్న విషయానికి మూడువేలమంది ఇశ్రాయిలీలు సామూహికంగా హత్య చేయబడ్డారు. ఈ హత్యలు చేయించింది యెహోవా దేవుడే!

మిధ్యానీయులు విగ్రహాలను పూజించారట! అందువలన యెహోవాదేవుడు మోషేకు - "మిద్యానీయులు తమ తంత్రములవలన మీకు బాధకులై యున్నారు; వారిని బాధపెట్టి హతము చేయుడి." అని (పా.ని: సంఖ్యాకాండము 25/16,17) ఆజ్ఞాపించాడు.

యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు వారు మిద్యానీయులతో యుద్ధము చేసి మగవారిని చంపి, స్త్రీలను, వారిపిల్లలను చెరపట్టి, వారి పశుసంపదను, సంపదను దోచుకున్నారు. (సంఖ్యాకాండము 31/7-12).

"నీ దేవుడైన యెహోవా నీకాజ్ఞాపించిన ప్రకారం వారిని నిర్మూలము చేయవలెను." అనియు, స్త్రీలను పిల్లలను చెరపట్టమని, సంపదను కొల్లగొట్టమని, ఆజ్ఞాపించాడు. (పా.ని: ద్వితీయోపదేశకాండము 20/10-18).

"యెహోవాకు మాత్రమే గాక వేరొక దేవునికి బలి అర్పించువాడు శాపగ్రస్తుడు." (పా.ని:నిర్గమ కాండము 22/20).

ఇతర మతాలను అనుసరిస్తే, ఇతర దేవతలను పూజిస్తే వారిని చంపడం పైశాచిక న్యాయం కాదా!? వలసపాలనకు ముందు క్రైస్తవులు ఇలానే *చేశేవారుగా!?* మారిన పరిస్థితుల కనుగుణంగా వ్యూహం మార్చుకొని ఇప్పుడు విశ్వాసము మరియు ప్రలోభాలు కలిపి మత వ్యాప్తికి సామ్రాజ్యవాద శ్వేతజాతి వారి అండదండలతో 'ప్రతివీధికి చర్చి, ప్రతిఇంటా బైబిల్, ప్రతిమెడలో సిలువ' నినాదముతో దేశాన్ని క్రైస్తవదేశంగా మార్చేందుకు శతవిధాలా ప్రయత్నిస్తున్నారు!!

మోషేను ఒక సత్రములో కలిసి, అతనిని చంపబోవడం (పా.ని: నిర్గమకాండము 4/24), యెహోవా యొక్క దయా దాక్షిణ్యాలకు నిరూపణ కాబోలు!!

ఐగుప్తు దేశపు జలములను, వారి నదులను, కాలువలను, చెరువులను, నీటి గుంటలను - అన్నింటిని రక్తంగా మర్చడం!! (నిర్గమకాండము 7/19).

ఐగుప్తు దేశములోని *దూళి అంతటిని పేలుగా మార్చి,* మనుషుల మీదను, జంతువుల మీదను *వ్యాపింపజేయడం!!* (నిర్గమకాండము 8/16,17).

ఐగుప్తు ప్రజలయొక్క *పశుసంపదనంతా తెగుళ్ళు కలుగజేసి చంపడం!!* (నిర్గమకాండము 9/3-6)

ఐగుప్తు దేశమందంతట *మనుష్యులమీదను, జంతువులమీదను పొక్కులు, పొక్కుదద్దురులను* పుట్టించడం, వ్యాధులు *పుట్టించడం!!* (నిర్గమకాండము 9/9).

ఐగుప్తు దేశంలో వడగండ్లు, పిడుగుల ద్వారా మనుష్యులను జంతువులను నశింపజేయడం, పొలములలోని ప్రతి చెట్టునూ విరగగొట్టడం!! (నిర్గమకాండము 9/22-25).

ఐగుప్తు దేశంలో వడగండ్లు పాడుచేయగా మిగిలిన పొలాలను పంటలను పాడుచేయడానికి మిడుతల దండును పంపించడం!! (నిర్గమకాండము 10/15).

ఇంటింటా మొదట *పుట్టిన బిడ్డల నందరినీ మృత్యువాత పడేయడం!!* (నిర్గమకాండము 11/5).

పశువుల తొలిపిల్లలను అన్నిటినీ హతం చేయడం!! (నిర్గమకాండము 12/29,30).

ఐగుప్తు సైన్యం లోని *గుర్రాలను ఉప్పెన సృష్టించి చంపడం!!* (నిర్గమకాండము 14/27,28).

ఇదంతా విపరీతము కాదా? యజమానుల తప్పులు ఉండవచ్చు!! వారిని శిక్షించవచ్చు!! కాని - దేవుడు పశువులను వ్యాధులు కలుగచేసి చంపడం, పిడుగులు పడేట్టు చేసి చంపడం, ఉప్పెన కలుగజేసి చంపడం, బొబ్బలు దద్దుర్లు కలుగజేసి చంపడం!? ఈ పనులలోని ఔచిత్యమేమిటి?

ఇదంతా కేవలం తన సొంత 'యూదు' ప్రజలకు అనుకూలంగా చేసిన దుష్కార్యాలు గావా? యెహోవాకు కూడా తన సొంత జనులు ఉన్నారు!! ఈయనగారు సర్వులకు దేవుడు!? సర్వ వ్యాపి!? దయాదాక్షిణ్య పరుడు!? శాంతి కాముకుడు!?

ఇవి దైవీ గుణాలా? లేక – పైశాచికత్వమా?

((నరబలి కోరే యెహోవా దేవుడు?))

(పా.ని: లేవియకాండము 27/28,29) – ". . . . . మనుష్యులలోగాని జంతువులలోగాని స్వాస్థ్యమైన పొలములలోగాని తనకు కలిగిన వాటన్నిటిలో దేనినైనను ఒకడు యెహోవాకు ప్రతిష్ఠించిన యెడల, ప్రతిష్ఠించిన దానిని అమ్మకూడదు; విడిపింపను కూడదు; ప్రతిష్ఠించిన సమస్తము యెహోవాకు అతి పరిశుద్ధముగా ఉండును. మనుష్యులు ప్రతిష్ఠించు వాటిలో దేనినైనను విడిపింపక హతము చేయవలెను."

(Leviticus 27/28,29) - "No one may sell or buy back what he has unconditionally dedicated to the Lord, whether it is a human being, an animal, or land. It belongs permanently to the lord. Not even a human being who has been unconditionally dedicated may be bought back; he must be put to death."

ఈవిధంగా యెహోవా దేవుడు మనుష్యబలి 'నరబలి' గురించి ఆజ్ఞలను విధివిధానాలను వెల్లడించాడు. మనుష్య బలికి ఆజ్ఞ ఇచ్చాడు. తనకు సమర్పించిన 'ప్రతిష్ఠించిన' మనుష్యుని కూడా తప్పక చంప వలసినదేనట!! ఆ సమర్పణ వెనుకకు తీసుకొనే అవకాశమే లేదట!!

యెహోవా దేవుడి ఆజ్ఞానుసారమే – దావీదు సౌలు యొక్క ఇద్దరు కుమారులను కరువు కాటకాల నివారణకై బలి ఇచ్చాడు. ఈ బలి తర్వాత దేశము కొరకు చేయబడిన విజ్ఞాపనమును దేవుడు అంగీకరించాడట!! (పా.ని: 2.సమూయేలు 21/1-14).

యెహోవా దేవుడి ఆజ్ఞానుసారమే – అబ్రహాము కూడా తన కుమారుడైన ఇస్సాకును బలి ఇయ్యడానికి సిద్ధమయ్యాడు!! (ఆదికాండము 22/2).

యెహోవా దేవుడు ఆజ్ఞాపించడం వలననే, యెఫ్తా తన కూతురును బలి ఇచ్చాడు!! (పా.ని: న్యాయాధిపతులు 11/22-35).

క్రైస్తవులు, యూదులు – పత్రం, పుష్పం, ఫలం, జలం ద్వారా దేవుడిని తృప్తి పరచలేరా? అలా సమర్పించినా కూడా మానవబలి కోరే దేవుడు తృప్తి పడతాడా? అబ్రహాముకు ఇచ్చిన ఆజ్ఞను వెనుకకు తీసుకున్నాకూడా, యెఫ్తాకు ఇచ్చిన ఆజ్ఞ విషయంలో వెనుకడుగు వేయలేదే!?

((పరిశుద్ధ గ్రంధమా? లేక – అపరిశుద్ధ గ్రంధమా?))

(బైబిల్‌లో పరిశుద్ధత, పవిత్రత ఎంత?)

బైబిల్‌లో అపవిత్రమైన కాముకమైన కథలు, నీఛ ప్రవృత్తిని తెలిపే కథలు చదివాక, బైబిల్‌ను పవిత్రంగా భావించగలరా?

సద్గుణ సంపన్నుడని చెప్పబడిన 'లాతు' తన ఇద్దరి కూతుళ్ళ చేతులతోనే సారా స్వీకరించి, వారితో కామకేళి సలిపి వారికి గర్భం గావించి, వారికి పుట్టిన బిడ్డలను తానే పెంచి పెద్దజేయడం!! (పా.ని: ఆదికాండము 19/30-38).

తండ్రి కుమారుడితో, "నీ చెయ్యి నా తొడ క్రింద ఉంచి నాయెడల . . . . . నమ్మకమును కనబరచుము." అని చెప్పడం!! (ఆదికాండము 47/29).

తొడలక్రింద చేయి పెట్టడమా? లేక – మర్మావయవాలను తాకడమా?

యెహోవాను నమ్ముకుంటే, "స్త్రీని ప్రధానము చేసికొందువు గాని వేరొకడు ఆమెను కూడును." అని (పా.ని: ద్వితీయోపదేశకాండము 28/30) చెప్పబడింది.

పెళ్ళి చేసుకున్నా పెళ్ళికుమార్తెను ఇతరులు అనుభవిస్తారట!!

సున్నిత స్వభావం, సభ్యత, సంస్కారం కలిగిన తల్లిదండ్రులెవరైనా ఇలాంటి విషయాలు పిల్లలు చదువ వలెనని అనుకుంటారా? ఇలాంటి విషయాలు బైబిల్‌లో కాకుండా, ఇంకెక్కడైనా ఉండి ఉంటే క్రైస్తవులు వాటిని ఖండించి ఉండేవారుకాదా? అపవిత్ర విషయాలుగా ముద్ర వేయరా?

"గాయము నొందిన వృషణములు గలవాడే గాని మర్మాంగము కోయబడిన వాడేగాని యెహోవా సమాజములో చేరకూడదు. కుండుడు యెహోవా సమాజములో చేరకూడదు." (ద్వితీయోపదేశ కాండము 23/1). "No man who has been castrated or whose penis has been cut off may be included among the Lord's people.)

దేవుని సమాజములో చేరాలంటే మర్మాంగాలు ముఖ్య అవసరమా?

"అప్పుడు అబ్రహాము . . . . . తన ఇంటి పెద్దదాసునితో నీచెయ్యి నా తొడక్రింద పెట్టుము." అని అన్నాడు అని (ఆదికాండము 24/2) చెప్పబడింది.

"ఆ దాసుడు తన యజమానుడగు అబ్రహాము తొడక్రింద తన చెయ్యి పెట్టి యీసంగతి విషయమై ప్రమాణం చేసెను." (ఆదికాండము

24/9).

ప్రమాణం చేసి ఏదైనా చెప్పేటపుడు - అవతలవారి తొడలక్రింద (మర్మావయవాల వద్ద) చెయ్యి పెట్టి ప్రమాణం చేయాలట!! ఇది ప్రమాణం చేసే పద్ధతి!

వాడిగల రాయి తీసుకొని అబ్రహాము తన కుమారుడికి సున్నతి చేయడం!! (పా.ని: నిర్గమకాండము4/25)

'మలము తినడం, మూత్రము త్రాగడం' - (పా.ని: యెషయా 36/12).

'అప్పలము, రొట్టెలు మనుష్య మలముతో కాల్చి భుజించడము' - (పా.ని: యెహెజ్కేలు 4/12).

పరిశుద్ధ దేవుడైతే యెహెజ్కేలును మనిషి మలముతో రొట్టె కాల్చి తినమని చెబుతాడా?

విశ్వ విధాతయైన దేవుడు - పవిత్రమైన గ్రంథం - సభ్యసమాజము వినలేని, వినకూడని అసభ్య పదజాలం!? ఎంతటి మతవిశ్వాసాలు కలిగిన తల్లిదండ్రులైనా ఈ విషయాలను వారి బిడ్డలకు ఏమని బోధిస్తారు?

యెహోవా దేవుడు నహూముతో పలికిన పలుకులు (పా.ని: నహూము 3/5,6) - ''. . . . . నేను నీకు విరోధినై యున్నాను. నీ చెంగులు నీ ముఖం మీదికెత్తి జనములకు నీ మానమును రాజ్యములకు నీ యావమానమును నేను బయలు పరతును. పదిమంది యెదుట నీ మీద మాలిన్యము వేసి నిన్ను అవమానపరతును.''

బట్టవిప్పి మానాన్ని తీయడం; మాలిన్యం మీదవేసి అవమాన పరచడం; ఇవి దేవుడు చేయదగ్గ కార్యములా? రోషము, అసూయ, ద్వేషము ప్రధానంగా ఉన్న దేవుళ్ళ ప్రవర్తన ఇంకెలా ఉంటుంది?

సియోను కుమార్తెలు గర్విష్ఠులైనందున వారిని దేవుడు - ''. . . . . . నడినెత్తి బోడి చేయును. యెహోవా వారి మానమును బయల్పరచును.'' (పా.ని: యెషయా 3/17). "The Lord will make bald the crown of the head of the daughters of Zion, and Jehovah will lay bare their secret parts."

అమ్మాయిలు గర్విష్ఠులైతే! వారి నడినెత్తి బోడి చేయాలా? వారి మానము (మర్మావయవాలు బయల్పరచడం) తీయాలా?

మానభంగాలు, అత్యాచారాలు చేసే వారి భాషకు, ఊహకు కూడా అందని విధంగా యెహోవా, - '' . . . . .పాత్రను చెక్కలు చేసి వాటితో నీ స్తనములను పెరుకు కొందువు; నేనే మాట ఇచ్చి యున్నాను. ఇదే ప్రభువైన యెహోవా వాక్కు.'' (పా.ని: యెహెజ్కేలు 23/34). ఎంతటి అశ్లీలతో?

యెహోవా తనను నమ్మని వారితో (పా.ని:మలాకీ 2/3) - ''మిమ్మును బట్టి విత్తనములు చెరిపివేతును. మీ ముఖముల మీద పేడ వేతును.'' అన్నాడు. తన అసభ్యతను ప్రదర్శించుకున్నాడు!!

ఇటువంటి అపవిత్ర వాక్యాలు, వ్యాఖ్యలు, అపవిత్ర విషయాలతో కూడిన గ్రంథం కూడా పరిశుద్ధ గ్రంథం అట!! ఇక అపరిశుద్ధం ఏది?

అబ్రహాముకు యెహోవా దేవుడికి మధ్య జరిగిన ఒప్పందం (నిబంధన)! - - -

అబ్రహామునకు యెహోవా దేవుడు ప్రత్యక్షమై - ''నాకును నీకును నీతరువాత నీ సంతతికిని మధ్య మీరు గైకొనవలసిన నా నిబంధన యేదనగా - మీలో ప్రతి మగవాడును సున్నతి పొందవలెను. అది నాకు నీకు మధ్య నున్న నిబధనకు సూచనగా ఉండును. మీరు మీ గోప్యాంగ చర్మమున సున్నతి పొందవలెను. . . . ఏనిమిది దినముల వయస్సు గలవాడు . . . మీ తరములలో ప్రతి మగవాడు మీలో సున్నతి పొందవలెను. . . . సున్నతి పొందని మగవాడు . . . తన జనములలో నుండి కొట్టివేయబడును.'' అని ఒప్పందం చేసుకుంటాడు. (ఆదికాండము 17/10-14).

ఈ నిబంధన అనుసరించి 99 ఏళ్ళ వయస్సులో ఉన్న అబ్రహాము, మరి 13 ఏళ్ళ వయస్సులో ఉన్న తన కుమారుడు (సేవకురాలు హగరు ద్వారా పుట్టిన) ఇష్మాయేలు ఒకే రోజు సున్నతి చేసుకున్నారట!!

రహస్యాంగాల వద్ద చెయ్యి పెట్టి ప్రమాణం చేయడం; ఒప్పందంలో భాగంగా రహస్యాంగపు అగ్రభాగాన్ని కోసుకోమనడం; - ఇటువంటి అసభ్య ఒప్పందాలు, అసభ్యకర ప్రమాణాల పద్ధతి ఇప్పటి తరంలో వారికి విధిస్తే, ఆ విధించిన వాడిని పిచ్చాసుపత్రికి తరలించరా? ఈ ఒప్పందంలో భాగంగానే యేసుక్రీస్తుకు కూడా ఎనిమిదవ రోజు సున్నతి చేశారు. ఈ నిబంధన కారణంగానే యూదులు మరియు ముస్లిములు ఇప్పటికీ సున్నతి చేసుకుంటున్నారు.

((విగ్రహారాధన నిర్మూలించండి!! యెహోవా పిలుపు!!))

“మీరు స్వాధీనపరచుకొనుటకు నీపితరుల దేవుడైన యెహోవా నీకిచ్చిన దేశమున మీరు భూమిమీద బ్రదుకు దినములన్నిటను మీరు అనుసరించి గైకొనవలసిన కట్టడలును, విధులును ఇవి। మీరు స్వాధీన పరచుకొనబోవు జనములు గొప్ప పర్వతముల మీదనేమి మెట్టల మీదనేమి పచ్చని చెట్లన్నిటి క్రింద నేమి, యెక్కడెక్కడనైతే తమ దేవతలను పూజించెనో, ఆ స్థలములన్నింటిని మీరు బొత్తిగా పాడు చేయవలెను. వారి బలి పీఠములను పడద్రోసి, వారి విగ్రహములను పడగొట్టి, వారి దేవతా స్తంభములను అగ్నితో కాల్చి, వారి దేవతల ప్రతిమలను కూలద్రోసి వాటి పేరులు అచ్చట లేకుండా నశింప జేయవలెను. వారు తమ దేవతలకు చేసినట్టు మీరు మీ దేవుడైన యెహోవాను గూర్చి చేయకూడదు.” (పా.ని:ద్వితీయోపదేశ కాండము 12/1-4).

“మీరు విగ్రహములను చేసికొనకూడదు. చెక్కిన ప్రతిమను గాని బొమ్మను గాని నిలువబెట్ట కూడదు. మీరు వాటికి సాగిల పడకూడదు.” (పా.ని: లేవీయకాండము 26/1).

“మీరు వ్యర్థమైన దేవతల తట్టు తిరగకూడదు. మీరు పోత విగ్రహములను చేసికొనకూడదు.” (పా.ని: లేవీయకాండము 19/4).

యే స్వరూపము కలిగిన విగ్రహమును చేసికొన కూడదట!! ఆకాశము పైపున ఉన్న సూర్య చంద్ర నక్షత్రాల వలన ఆకర్షితులయి వాటిని పూజింపకూడదట!! (పా.ని:ద్వితీయోపదేశకాండము 4/15-29).

అలా పూజించకూడదు. – “ఏలననగా నీ దేవుడైన యెహోవా దహించు అగ్నియు, రోషము గల దేవుడునై యున్నాడు.” (పా.ని:ద్వితీయోపదేశకాండము 4/24).

విగ్రహమును నిర్మించు వారందరు – “మాయ వంటి వారు; వారి కిష్టమైన (విగ్రహములు) నిష్ప్రయోజనములు; తామే అందుకు సాక్షులు; వారు గ్రహించువారు కారు; ఎరుగు వారు కారు, కనుక సిగ్గు పడరు; ఎందుకనగా పనికిరాని విగ్రహమును పోతపోసి దానిని దేవునిగా నిరూపించు వాడెవడు.” (పా.ని: యెషయా 44/9-10)

విగ్రహారాధకులపై యెహోవా దేవుడు మోషేకు ఇచ్చిన వాక్కు –“ . . . . ఇదిగో నేను నిజముగా మీ మీదికి ఖడ్గమును రప్పించి మీ ఉన్నత స్థలములను నాశనం చేసెదను. మీ బలిపీఠములు పాడైపోవును; సూర్యదేవతకు నిలిపిన స్థంభములు ఛిన్నాభిన్నములవును. మీ బొమ్మల యెదుట మీ జనములను నేను హతము చేసెదను.” (పా.ని: యెహెజ్కేలు 6/3,4). “ఈ కీడు వారికి చేసెదనని నేను చెప్పిన మాట వ్యర్థము కాదు.” (యెహెజ్కేలు 6/10).

ఒక్కొక్క సారి యెహోవా దేవుడే స్వయంగా విగ్రహారాధకుల విగ్రహాలను ఆరాధనాలయాలను ధ్వంసము చేస్తే; కొన్ని సార్లు మోషే వంటి తన ప్రవక్తల ద్వారా ఆదేశాలు ఇచ్చి ఆ పని చేయించాడు. ఇది విగ్రహారాధన విషయంలో యెహోవాదేవుడి (బైబిల్ దేవుడి) ప్రవర్తన.

(పా.ని.ద్వితీయోపదేశకాండము 13/6-11) –“ నీ తల్లి కుమారుడేగాని నీ సహోదరుడేగాని నీ కుమారుడేగాని నీ కుమార్తెయేగాని నీ కౌగిటి భార్యయేగాని నీ ప్రాణ స్నేహితుడేగాని, ...నీ చుట్టునుండు జనముల దేవతలలో నీవును నీ పితరులును ఎరుగని యితర దేవతలను పూజింతము రమ్మని రహస్యముగా నిన్ను ప్రేరేపించినయెడల. . . . . అవశ్యముగా వారిని చంపవలెను. చంపుటకు . . . . నీ చెయ్యి మొదట వారిమీద పడవలెను. రాళ్ళతో వారిని చావగొట్టవలెను.” అని సాక్షాత్తు యెహోవా (దేవుడు) తన ప్రజలకు నియమము విధించడమైనది.

క్రైస్తవుల దేవుడే తన ప్రజలకు, తనను తప్ప ఇంకెవరినైనా పూజించేవారిని ‘అన్నదమ్ములనైనా అక్కచెల్లెండ్రనైనా భార్యనైనా కుమారులనైనా కుమార్తెలనైనా ప్రాణస్నేహితులనైనా’ రాళ్ళతో కొట్టి చంపమని ఆదేశిస్తుంటే! ఇక ఆ ఆదేశాలను పాటించే క్రైస్తవులను నిందించడం సమంజసం కాదు.

మోషే, దావీదు, అబ్రహాము మొదలగువారు దేవుడి ఆజ్ఞను నెరవేర్చినవారే!

గమనిక:- (విగ్రహారాధకులపై వీరు చేసిన చారిత్రక నేరాలను ఘోరాలను వీరి చరిత్రలలో చూడవచ్చును. పా.ని. ఎవరిని ఆదర్శంగా తీసుకోవాలి అనే అంశాన్ని చూడండి.)

విగ్రహారాధన పోకిరీచేష్టయట!! (క్రొత్త నిబంధన సాక్షాలు)

“. . . . . . . దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి.” – అని పౌలు (రోమా 1/25) ఆవేదన వ్యక్తం చేశాడు.

సృష్టము అంటే – మనుష్యులు, పక్షులు, జంతువులు, పురుగులు – మొదలగువాటి ప్రతిమా రూపాలట!

యేసుక్రీస్తుది మనిషి రూపంకాదా!? ఆయన సృష్టించబడిన వాడు (సృష్టము) కాదా?

మరియమ్మ సృష్టము కాదా? సృష్టము నుండి ఆవిర్భవిస్తే సృష్టముగాక ఏమవుతుంది?

ప్రపంచమంతా వెలసిన సిలువలు - 'క్రీస్తు సిలువ వేసిన సిలువకు' ప్రతిమా రూపాలు కాదా? భారత దేశపు మిషనరీలు - మరియమ్మ విగ్రహాలకు పట్టుచీరలు, జాకెట్లు ధరింపజేయడం, పూలమాలలు వేయడం ఏమిటి!? విగ్రహారాధన కాదా? ఏసుక్రీస్తు నిలువెత్తు విగ్రహాలు (సిమెంటుతో చేసినవే కావచ్చు), వాటికి గోచీ ధరింపజేయడం? విగ్రహారాధన కాదా? మరియమ్మ బిడ్డను (బాలయేసును) ఎత్తుకొని ఉన్నట్లుగా చర్చిలముందు వెలసిన విగ్రహాలు, విగ్రహాలు కాదా? అది విగ్రహారాధన కాదా?

మిషనరీలు చేసే ఈ విగ్రహారాధన పోకిరిచేష్ట కాదా?

క్రొత్త నిబంధన విగ్రహారాధన విషయంలో ఏమంటున్నది?

(అపోస్తలులు 15/19-20; 17/16) - విగ్రహ సంబంధమైనది అపవిత్రమట!!

(అపోస్తలులు 17/18) - అన్య దేవతలు దెయ్యాలట!!

(అపోస్తలులు 10/14-22) - విగ్రహారాధనకు దూరంగా పారిపోవాలట!!

(ఎఫెసీయులకు పత్రిక 5/5) - విగ్రహారాధి క్రీస్తురాజ్యానికి హక్కుదారుడు కాడట!!

(1.పేతురు 4/3,4) - విగ్రహారాధన పోకిరీ చేష్టయట!!

(1.యోహాను 5/21) - ''చిన్నపిల్లలారా విగ్రహముల జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండుడి.''!!

(కొరింథీయులకు 8/1-13) - విగ్రహములకు అర్పించిన వాటిని తినవద్దట!!

(యోహాను ప్రకటనల గ్రంథం 9/20-21) - విగ్రహారాధకులపై కక్ష!!

విగ్రహారాధన గురించి ఇంతగా అసహ్యించుకుంటున్న క్రైస్తవులు చేసేదేమిటి?. . . ఇక్కడి క్రైస్తవులు తింటున్నది ఈదేశములో పండిన ఆహారధాన్యాలు కాదా! ఇక్కడి వ్యవసాయదారులు హిందువులు కాదా? పొలంలో ప్రతిపనినీ మొదలు పెట్టే ముందు వారు భూమాతకు పూజచేసిగానీ మొదలుపెట్టరు!! పంట పండిన తర్వాతకూడా, పండిన పంటను దేవతలకు అర్పించనిదే ఆ ధాన్యాన్ని వాడుకొనరు!! ముఖ్యగా సంక్రాంతి పండుగ రోజు - క్రొత్తపంటను దేవతలకు నైవేద్యంగా అర్పించి, వ్యవసాయంలో తమకు తోడ్పడిన పశువులకు కూడా తినిపించడం - ఆనవాయితీ!!

ఈదేశంలో క్రైస్తవులు తింటున్నది విగ్రహాలకు, ఇతరదేవతలకు అర్పించిన ఆహారంకాదా??

((సృష్టి ఎప్పుడు జరిగింది?))

బైబిల్‌లోని సమాచారం ఆధారంగా లెక్కవేస్తే ప్రపంచ సృష్టి క్రీస్తుకు నాలుగువేల సంవత్సరాల పూర్వం జరిగి ఉండాలి. దీనిపై 17వ శతాబ్దంలో వివాదం చెలరేగగా ఆర్చి భిషప్ ఆఫ్ ఐర్లండ్ అయిన రెవరెండ్ ఉషర్ గారు కలగజేసుకొని "Creation took place at 9.00 a.m. on 23rd October 4004 B.C. and one, who will say anything else about it will be considered a heretic." (క్రీ.పూ. 4004 అక్టోబర్ 23 ఉదయం 9.00 గంటలకు సృష్టి ప్రారంభమైంది. దీని గురించి ఇంకా ఏదైనా అనేవాడు అవిశ్వాసిగా పరిగణించబడును) అని 1664 సంవత్సరంలో ఘంటాకంఠంగా చాటారు. సృష్ట్యాది గురించి బైబిల్‌లో చెప్పినదే సరయిన చరిత్ర అని మాక్స్‌ముల్లర్ కూడా తన విశ్వాసాన్ని చాటుకున్నారు.

సృష్టిని గూర్చి ఈ బైబిల్ సత్యాన్ని క్రైస్తవ దేశాలలో తమ పిల్లలకు బోధించే జీవశాస్త్ర పుస్తకాలలో సిలబస్‌లో చేర్చి బోధిస్తున్నారా!?

(బైబిల్ సృష్టి కథలు - క్రైస్తవ కట్టు కథలు)

(మానవుని భాషకు అందేవి ఇంద్రియాలకు సంబంధించిన విషయాలే. మనస్సుకు కూడా ఒక పరిధి ఉంది. యెల్లలు లేని దేశ (space) కాలాలను (time) మనస్సు ఆలోచించలేదు. అటువంటి మనస్సుకు మాత్రమే పరిమితమైన భాషలో సృష్టిని గురించి, సృష్టి రహస్యాలను గురించి వ్యక్తము చేయడం అసంభవం. సృష్టి ఎప్పుడు జరిగింది? ఎందుకు జరిగింది? సృష్టికి మూలమేమిటి? మొదలగు విషయాలు ఎంత చెప్పినా, ఎవరు చెప్పినా, అవి చెప్పేవాడి మానసిక స్థాయిని మాత్రమే తెలియజేస్తాయి. ప్రతి జాతి, ప్రతి మతము తన సొంతదైన విధంగా సృష్టి గురించి వ్యాఖ్యానిస్తున్నది. దీనికి ఎవరికీ అభ్యంతరం ఉండనవసరములేదు. కాని - తమదే నిజమైన కథనము; తమకు దేవుడు స్వయంగా చెప్పాడు; అని చెపుతూ ఇతర మతాలను, వారి సిద్ధాంతాలను విమర్శించడం, ఇతరులను వారి మతాలను నిర్మూలించాలనుకోవడం ఘర్షణలకు క్రూసేడులకు, జీహాదులకు దారి తీస్తున్నది. ఇటువంటి క్రైస్తవ మిషనరీల దుష్ప్రచారాలకు బదులుగా, తమ సిద్ధాంతంలో ఎన్ని లోపాలున్నాయో ఎత్తి చూపే ప్రయత్నమే ఇది.)

పాత నిబంధన యందు ప్రపంచ సృష్టి గురించి రెండు వేర్వేరు కథనాలు పేర్కొనబడ్డాయి. మొదటి కథనం ప్రకారం దేవుడు ఆరు రోజులు శ్రమించి సృష్టి పూర్తి చేసి ఏడవ దినమందు విశ్రాంతి తీసుకున్నాడట!!

రెండవ కథనంలో మొదటి కథనాన్ని సమర్థిస్తూనే సృష్టి క్రమాన్ని ముందు వెనుకల చేసి చెప్పబడింది. అంతే కాకుండా, రోజువారీ సృష్టిక్రమము చెప్పబడలేదు.

ఈ రెండు కథనాలను పరిశీలిద్దాం - - - -

మొదటి కథనం (పా.ని:ఆదికాండము 1/1 నుండి 2/3 వరకు)

మొదటి రోజు:-(1/1-5) ''ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను. భూమి నిరాకారముగాను శూన్యముగాను ఉండెను; చీకటి అగాధ జలము పైన కమ్మియుండెను; దేవుని ఆత్మ జలముల పైన అల్లాడు చుండెను. దేవుడు - వెలుగు కమ్మని పలుకగా వెలుగు కలిగెను. వెలుగు మంచిదైనట్టు దేవుడు చూచెను; దేవుడు వెలుగును చీకటిని వేరుపరచెను. దేవుడు వెలుగునకు పగలనియు, చీకటికి రాత్రి అనియు పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఒక దినమాయెను.''

రెండవరోజు:-(1/6-8) ''మరియు దేవుడు - జలముల మధ్య నొక విశాలము కలిగి ఆ జలములను ఈ జలములను వేరుపరచును గాకని పలికెను. దేవుడు ఆ విశాలము చేసి విశాలము క్రింది జలములకు విశాలము మీది జలములను వేరు పరపగా ఆ ప్రకారమాయెను. దేవుడు ఆ విశాలమునకు ఆకాశము అని పేరు పెట్టెను. అస్తమయమును ఉదయమును కలుగగా రెండవ దినమాయెను.''

మూడవ రోజు:-(1/9-13) ''దేవుడు - ఆకాశము క్రిందనున్న జలము లొకచోటనే కూర్చబడి ఆరిన నేల కనబడును గాకని పలుకగా ఆ ప్రకారమాయెను. దేవుడు ఆరిన నేలకు భూమి అని పేరు పెట్టెను; జలరాశికి ఆయన సముద్రములని పేరు పెట్టెను; అది మంచిదని దేవుడు చూచెను. దేవుడు గడ్డిని విత్తనములు ఇచ్చు చెట్లను భూమిమీద తమ తమ జాతి ప్రకారము తమలో విత్తనములుగల ఫలమిచ్చు ఫలవృక్షములను భూమి మొలిపించుగాకని పలుకగా ఆ ప్రకారమాయెను. భూమి గడ్డిని తమ తమ జాతి ప్రకారము విత్తనములిచ్చు చెట్లను, తమతమ జాతి ప్రకారము తమలో విత్తనములుగల ఫలవృక్షములను మొలిపింపగా అది మంచిదని దేవుడు చూచెను. అస్తమయమును ఉదయమును కలుగగా మూడవ దినమాయెను.''

నాల్గవరోజు:-(1/14-19) ''దేవుడు - పగటిని రాత్రిని వేరుపరచునట్లు ఆకాశవిశాలమందు జ్యోతులు కలుగును గాకనియు, అవి సూచనలను కాలములను దిన సంవత్సరములను సూచించుటకై యుండు గాకనియు; భూమిమీద వెలుగిచ్చుటకు అవి ఆకాశ విశాలమందు జ్యోతులై యుండు గాకనియు పలికెను; ఆ ప్రకారమాయెను. దేవుడు ఆ రెండు గొప్ప జ్యోతులను, అనగా పగటిని ఏలుటకు పెద్ద జ్యోతిని రాత్రిని ఏలుటకు చిన్న జ్యోతిని నక్షత్రములను చేసెను. భూమిమీద వెలుగిచ్చుటకును, పగటిని రాత్రిని ఏలుటకును వెలుగును చీకటిని వేరుపరచుటకును దేవుడు ఆకాశ విశాలమందు వాటినుంచెను; అది మంచిదని దేవుడు చూచెను. అస్తమయమును ఉదయమును కలుగగా నాలుగవదినమాయెను.''

అయిదవ రోజు:-(1/20-23) ''దేవుడు జీవముకలిగి చలించువాటిని జలములు సమృద్ధిగా పుట్టించును గాకనియు, పక్షులు భూమిపైన ఆకాశ విశాలములో ఎగురును గాకనియు పలికెను. దేవుడు జలములలో వాటి వాటి జాతి ప్రకారము జలములు సమృద్ధిగా పుట్టించిన మహా మత్స్యములను, జీవముగలిగి చలించు వాటినన్నిటిని, దాని దాని జాతి ప్రకారము రెక్కలుగల ప్రతి పక్షిని సృజించెను. అది మంచిదని దేవుడు చూచెను. దేవుడు - మీరు ఫలించి అభివృద్ధి పొంది సముద్ర జలములలో నిండి యుండుడనియు, పక్షులు భూమిమీద విస్తరించును గాకనియు, వాటిని ఆశీర్వదించెను. అస్తమయమును ఉదయమును కలుగగా అయిదవ దినమాయెను.''

ఆరవ దినము:-(1/24-31) ''దేవుడు - వాటి వాటి జాతి ప్రకారము జీవముగల వాటిని, అనగా వాటి వాటి జాతి ప్రకారము పశువులను పురుగులను అడవి జంతువులను భూమి పుట్టించుగాకని పలికెను; అ ప్రకారమాయెను. దేవుడు ఆయా జాతుల ప్రకారము పశువులను, ఆయా జాతుల ప్రకారము నేలను ప్రాకు ప్రతి పురుగును చేసెను. అది మంచిదని దేవుడు చూచెను. దేవుడు - మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము; వారు సముద్రపు చేపలను ఆకాశ పక్షులను పశువులను సమస్త భూమిని భూమిమీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురుగాకనియు పలికెను. దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను; స్త్రీనిగాను పురుషునిగాను వారిని సృజించెను; దేవుడు వారిని ఆశీర్వదించెను; ఎట్లనగా - మీరు ఫలించి అభివృద్ధి పొంది విస్తరించి భూమిని నిండించి దానిని లోపరచుకొనుడి; సముద్రపు చేపలను ఆకాశపక్షులను భూమిమీద ప్రాకు ప్రపతి జీవిని ఏలుడని దేవుడు వారితో చెప్పెను. దేవుడు - ఇదిగో భూమిమీదనున్న విత్తనములిచ్చు ప్రతి చెట్టును విత్తనములిచ్చు వృక్షఫలముగల ప్రతి వృక్షమును మీకిచ్చి యున్నాను; అవి మీకాహారమగును. భూమిమీదనుండు జంతువులన్నింటికిని ఆకాశ ప్పక్షులన్నిటికిని భూమిమీద ప్రాకు సమస్త జీవులకును పచ్చని చెట్లన్నియు ఆహారమగునని పలికెను. ఆ ప్రకారమాయెను. దేవుడు తాను చేసినది యావత్తును చూచినప్పుడు అది చాలమంచిదిగ నుండెను. అస్తమయమును ఉదయమును కలుగగా ఆరవ దినమాయెను.''

ఏడవ దినము:-(2/1-3) ''ఆకాశమును భూమియు వాటిలోనున్న సమస్త సమూహమును సంపూర్తి చేయబడెను. దేవుడు తాను చేసిన తన పని యేడవదినములోగా సంపూర్తిచేసి, తాను చేసిన తన పని యంతటినుండి యేడవ దినమున విశ్రమించెను. కాబట్టి దేవుడు ఆ యేడవ దినమును ఆశీర్వదించి పరిశుద్ధపరచెను; ఏలయనగా దానిలో దేవుడు తాను చేసినట్టియు, సృజించి నట్టియు తన పని అంతటినుండి విశ్రమించెను.''

రెండవ కథనం (ఆదికాండము 2/4-25)

మొదటి కథనం తోటే కొనసాగింపు:- ఇందులో దినక్రమము చెప్పకుండా సృష్టి క్రమం చెప్పబడింది.

''దేవుడైన యెహోవా భూమిని ఆకాశమును చేసిన దినమందు భూమ్యాకాశములు సృజించబడినప్పుడు వాటి వాటి ఉత్పత్తిక్రమము ఇదే. అదివరకు పొలమందలి యే పొదయు భూమిమీద నుండలేదు. పొలమందలి యేచెట్టును మొలవలేదు; ఏలయనగా దేవుడైన యెహోవా భూమిమీద వాన కురిపించలేదు, నేలను సేద్యపరచుటకు నరుడులేడు. అయితే ఆవిరి భూమినుండి లేచి నేల అంతటిని తడిపెను. దేవుడైన యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వాని నాసికారంధ్రములలో జీవవాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను. దేవుడైన యెహోవా తూర్పున ఏదెనులో ఒక తోటవేసి తాను నిర్మించిన నరుని దానిలో ఉంచెను. మరియు దేవుడైన యెహోవా

చూపునకు రమ్యమైనదియు ఆహారమునకు మంచిదియునైన ప్రతి వృక్షమును, ఆ తోటమధ్యను జీవవృక్షమును, మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షమును నేలనుండి మొలిపించెను. మరియు ఆ తోటను తడుపుటకు ఏదెనులోనుండి ఒక నది బయలుదేరి అక్కడనుండి చీలిపోయి నాలుగు శాఖలాయెను. . . . . మరియు దేవుడైన యెహోవా నరుని తీసికొని ఏదెను తోటను సేద్యపరచుటకును దాని కాచుటకును దానిలో ఉంచెను. మరియు దేవుడైన యెహోవా – ఈ తోటలో నున్న ప్రతివృక్ష ఫలములను నీవు నిరభ్యంతరముగా తినవచ్చును; అయితే మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్ష ఫలములను తినకూడదు; నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవని నరుని కాజ్ఞాపించెను. మరియు దేవుడైన యెహోవా – నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదు; వానికి సాటియైన సహాయమును వానికొరకు చేయుదుననుకొనెను. దేవుడైన యెహోవా ప్రతి భూజంతువును ప్రతి ఆకాశపక్షిని నేలనుండి నిర్మించి, ఆదాము వాటికి ఏ పేరు పెట్టునో చూచుటకు అతని యొద్దకు వాటిని రప్పించెను. జీవముగల ప్రతిదానికి ఆదాము ఏ పేరు పెట్టెనో ఆ పేరు దానికి కలిగెను. అప్పుడు ఆదాము సమస్త పశువులకును ఆకాశ పక్షులకును సమస్త భూజంతువులకును పేరులు పెట్టెను. అయినను ఆదామునకు సాటియైన సహాయము అతనికి లేకపోయెను. అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చి వేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్క టెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదాము నొద్దకు తీసికొని వచ్చెను. అప్పుడు ఆదాము ఇట్లనెను – 'నాయెముక లలో ఒక యెముక, నామాంసములో మాంసము, ఇదినరునిలో నుండి తీయబడెను గనుక నారి అనబడును. కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరమైయుందురు.' అప్పుడు ఆదామును అతని భార్యయు వారిద్దరు దిగంబరులుగా నుండిరి; అయితే వారు సిగ్గు ఎరుగక యుండిరి.''

(ప్రపంచ సృష్టి గురించి రెండు కధనాలలో పరస్పర విరుద్ధ విషయాలు చోటు చేసుకున్నాయి. మొదట చెప్పబడిన ఏడురోజుల సృష్టి కధనాన్ని, రెండవ అధ్యాయంలో చెప్పబడిన సృష్టి క్రమాన్ని పోల్చి చూస్తే, రెండింటి మధ్య పొంతనలేని విషయాలు, పరస్పరవిరుద్ధ విషయాలు ఎన్నో ఉన్నాయి.)

మొదటి కధనాన్ని పరిశీలిద్దాం :–

మొదటి రోజు సృష్టిగా – ''దేవుడు భూమ్యాకాశములను సృజించెను.'' అని (పా.ని:ఆదికాండము 1/1) చెప్పబడింది. మూడవదినమున సృష్టిలో కూడా 'వేరుపరచబడిన జలములను ఇంకింపజేసి' ఆ నేలకు భూమి అని పేరు పెట్టడం !! భూమిని ఏర్పరచడం, పేరు పెట్టడం మూడవరోజు జరిగినట్లయితే! మొదటి రోజు సృష్టించిన భూమి విషయం ఏమిటి!? 'భూమి' అని దేనిని అన్నాడో!? అది ఇంకొక భూమియా?

ఆకాశమును కూడా రెండవరోజు పేర్పరచి, దానికి 'ఆకాశము' అని పేరు పెట్టాడు! మొదటిరోజు సృష్టించిన ఆకాశము విషయం ఏమిటి? అది ఇంకొక ఆకాశమా?

మొదటి దినము సృష్టిలో భాగంగా వెలుగును సృష్టించి, వెలుగును చీకటిని వేరుచేసి, వెలుగుకు పగలనియు చీకటికి రాత్రనియు నామకరణం చేసిన దేవుడు!! సూర్య చంద్రులను (పెద్దజ్యోతి చిన్న జ్యోతి) నాల్గవరోజు సృష్టించడం ఏమిటి!? పగటికి పెద్దజ్యోతిని (సూర్యుని) రాత్రికి చిన్నజ్యోతిని (చంద్రుని) ఏలుటకు నియమించడం!? మొదటి రోజు ఏర్పరచిన 'రాత్రి పగలు' సూర్య చంద్రులు లేకుండా ఎలా ఏర్పడ్డాయో!?

మొదట సర్వసృష్టినీ చేశాక, కడపటగా 'స్త్రీ పురుషులను' (ఆదాము హవ్వలను) సృష్టించాడు. మూడవరోజు మొక్కలను, వృక్షాలను, ఐదవరోజు పక్షులను జలచరాలను, ఆరవరోజు మొదటగా పశువులను పురుగులను అడవిజంతువులను చేశాక . . . . . నరులను 'తన పోలికన, స్త్రీ పురుషులను' (ఆదాము హవ్వలను) సృష్టించాడు. స్త్రీ పురుషులను ఇద్దరినీ (1/27) ఒకేసారి సృష్టించాడు.

మొదటి ఆరురోజులు అస్తమయము ఉదయము అయినట్లు పేర్కొనబడింది. యేడవదినము అస్తమయము ఉదయము లేవు!! సూర్యచంద్రులకు కూడా విశ్రాంతి కలుగజేశాడేమో!? యేడవదినము పనినుండి పైదొలగి విశ్రాంతి తీసుకున్నాడట!!

రెండవ కధనాన్ని పరిశీలిద్దాం: (పా.ని: ఆదికాండము 2/4 నుండి 2/25 వరకు)

రెండవ అధ్యాయంలో చెప్పబడిన కధనం ప్రకారం, సృష్టి ఆరు దినములు జరిగినట్లు చెప్పబడలేదు. దేవుడు విశ్రమించినట్లు చెప్పబడలేదు.

మొదటి అధ్యాయంలోని కధనంలో సృష్టిలో కడపటగా . . . . ఆరవదినం నరుని సృష్టించడం జరిగింది. కాని, రెండవ అధ్యాయంలోని కధనంలో నరుని మొదట్లోనే సృష్టించాడు! పురుషుని (ఆదామును) మాత్రమే 'నేలమంటితో' సృష్టించాడు. అటు తర్వాత వృక్ష జాలాన్ని సృష్టించాడు (2/17). అందులో భాగంగానే మంచిచెడ్డల తెలివినిచ్చు వృక్షమును కూడా సృష్టించాడు! ఆ వృక్ష ఫలాలను తినకూడదని నరునికి (ఆదాముకు) బోధించాడు. 'తింటే అదేరోజు చస్తావు' అని కూడా ఆజ్ఞాపించాడు!!

(మొదటి కధనంలో ఏదేను తోట గురించిగాని, తెలివినిచ్చు వృక్షం గురించిగాని లేదు.)

తర్వాత నరునికి (ఆదాముకు) సహాయంకొరకు జంతువులను పక్షులను 'నేలమంటినుండి' ఏర్పరచాడు. ఆ జంతువులకు పక్షులకు ఆదాముచేత పేర్లు పెట్టించాడు. జంతువులు పక్షులు ఆదాముకు సరిగా సహాయపడలేదని గ్రహించాడు. సృష్టి నిర్మాణంలో ఆఖరుగా ఆదాము ప్రక్కటెముకనుండి (2/22) స్త్రీని నిర్మించాడు. వారికి పెళ్ళి చేయలేదు. కాని, ఆదాముకు ఆ స్త్రీ 'భార్యగా' చెప్పబడింది! పెళ్ళి గాకుండానే భార్య!!

(ఈ రెండవ కధనంలో 'జలములు వేరుచేసి భూమి ఆకాశాలను ఏర్పరచడం', 'సూర్యచంద్రులను సృష్టించడం' చెప్పలేదు. జలచరాలను సృష్టించడము కూడా లేదు.)

క్రైస్తవ సృష్టిపై ధర్మ సందేహాలు?

రెండు అధ్యాయాలలోని సృష్టి గురించిన రెండు కధనాలలో ఉదయించే ధర్మసందేహాలు.

1. భూమ్యాకాశాలు మొదటిరోజు సృష్టించబడ్డాయా? లేక – ఆకాశము రెండవరోజున . . . భూమి మూడవరోజున సృష్టించబడ్డాయా?

2. దేవుడు సూర్యచంద్రులను (వెలుగు) మొదటిరోజు సృష్టించాడా? లేక – నాల్గవ దినమా?

3.పగలు, రాత్రి మొదటిరోజు ఏర్పరచబడ్డాయా? లేక – నాల్గవ దినమా?

4. సూర్యచంద్రులు లేకుండా మొదటి మూడు దినములు అస్తమయం, ఉదయం ఎలా అయింది? ఏది ఉదయించింది? ఏది అస్తమించింది?

5. మొదటి రోజు సృష్టించిన భూమి, మూడవ రోజు ఏర్పరచబడిన భూమి వేర్వేరా? లేక – ఒకటేనా? ఎన్ని సార్లు భూమిని సృష్టించాడు?

6. సూర్య చంద్రులను నాల్గవరోజు సృష్టించిన దేవుడు . . . మూడవ దినానే వృక్షరాశిని ఎలాసృష్టించాడు? సూర్యుడు లేకుండా వృక్షరాశి (జీవులేవైనా) మనగలుగుతుందా?

7. నాల్గవ రోజు సూర్యుని చంద్రుని సృష్టించిన దేవుడు . . . . మొదటి మూడు దినములను ఎలా లెక్కించాడో?

8. మొదటే స్త్రీపురుషులను ఇద్దరినీ (ఆదాము హవ్వలను) ఒకే సారి (1/27) సృష్టంచాడా? లేక – మొదట ఆదామును 'పురుషుని'(2/7), తర్వాత ఆదాము యొక్క ప్రక్కటెముకతో హవ్వను 'స్త్రీని' (2/22) సృష్టించాడా?

9. ఆదామును నేలమంటితో నిర్మించాడా (2/7)? లేక – ఎలాంటి ఆధారం లేకుండా స్త్రీ పురుషుల నిద్దరినీ సూన్యము నుండి సృష్టించాడా (1/27)?

10. పక్షులను, జంతువులను నేలమంటితో సృష్టించాడా (2/19)? లేక – సూన్యమునుండి సృష్టించాడా (1/20; 1/24,25)?

11. దేవుడు సృష్టి చేశాక అలసిపోయాడా – లేదా? అలసి పోకుంటే విశ్రమించడం (2/3) ఎందుకు?

12. ఏడవ దినమున అస్తమయమును ఉదయమును (2/3) కాలేదా? అలాగయితే, వారమునకు ఏడు పగళ్ళు ఆరు రాత్రులు ఉండాలి – కదా? శనివారం రోజు అస్తమయం కాకూడదు!! ఏడవ దినమున 24 గంటల పగటి సమయమా? లేక – 12 గంటల పగటి సమయమా?

13. ''దేవుని ఆత్మ అగాధ జలములపైన అల్లాడు చుండెను.'' – (1/1) అంటే !! దేవుని ఆత్మ భౌతిక రూపంలో ఉండేదా? భౌతిక రూపం అయితే – సృష్టికి ముందు ఆ దేవుని ఆత్మ ఎలా ఉండేది? ఎక్కడ ఉండేది? ఆ జలములు ఎక్కడ ఉండేవి? భూమి నిరాకారంగా ఉండేదట!! జలములు ఏ ఆధారము లేకుండా ఉండేవా?

14. మొదటి అధ్యాయంలో చెప్పబడిన సృష్టి మరియు రెండవ అధ్యాయంలో చెప్పబడిన సృష్టి వేర్వేరు సృష్టి క్రమాలా? లేక – ప్రస్తుతమున్న సృష్టేనా?

15. ముందు జంతువులను పక్షులను సృష్టించి, తర్వాత వాటిని ఏలుటకై (1/28) మానవుని సృష్టించాడా? లేక – ముందు నరుని సృష్టించి (2/7), తర్వాత ఆ నరుడు ఒంటరిగా నుండుట మంచిది కాదని, ఆ నరునికి సహాయంగా ఉండడానికై పశు పక్షి జాతులను (2/18) సృష్టించాడా?

16. మనిషి కొరకు పశుపక్షాదులను (2/18) సృష్టించాడా? లేక – పశుపక్షాదుల కొరకై మనిషిని (1/28) సృష్టించాడా?

17. స్త్రీ పురుషులను ఇద్దరినీ ఒకేసారి (1/27) సృష్టించాడా ? లేక – పురుషునికి పశుపక్షాదులు సహాయపడక పోవడం వలన, వాడికి సహాయం కొరకై తర్వాత వాడి ప్రక్కటెముకతోనే స్త్రీని (2/22) నిర్మించాడా?

18. 'ఆదియందు' అంటే అర్థం ఏమిటి? సృష్టికి అదే సమయాన్ని దేవుడు ఎందుకు ఎంచుకున్నాదు? అంతకు ముందు దేవుడు ఏమి చేసెడి వాడు?

19. అప్పటికే దేవునితో గొడవపడి దేవునికి దూరమై, దేవుడి సృష్టియైన ఏదేను తోటలో ఆదాము హవ్వలముందు సర్పరూపంలో ప్రత్యక్షమై, వారిని తప్పుదోవ పట్టించిన సాతాను, సృష్టికి ముందు ఎక్కడ ఉండేవాడు? దేవుడు సాతానును ఎక్కడ ఉంచాడు? ఏ స్థలంలో కట్టి ఉంచాడు? సృష్టి లేనపుడు ఆ స్థలం (అగాధం) ఎక్కడ ఉండేది?

20. ఏడు రోజుల సృష్టిలో సాతాను గురించి గాని, సాతానును ఉంచిన అగాధమును (bottomless pit) గురించి గాని, సర్పము గురించి గాని – చెప్పలేదే? సాతాను ఉదంతం సృష్టికి పూర్వం జరిగిందా? లేక – దేవుడి మానస సందోహమా?

21. ఆదాము చర్మపు రంగు ఏది? ఆది దంపతులు తెల్లవారైతే! నల్ల జాతులెలా ఉద్భవించాయి? ఆది దంపతులు నల్లవారైతే! తెల్ల జాతులెలా ఉద్భవించాయి?

22. ఆదాము హవ్వలు ఏ భాషలు మాట్లాడేవారు? వారి భాష ఏది?

23. మనమందరము ఆదాము హవ్వల వారసులము అయితే! శారీరకంగా జాతుల, తెగల వైవిద్యం ఎందుకు ఉంది? వివిధ భాషలు ఎందుకు ఉన్నాయి?

24. మానవజాతి అంతా ఆదాము హవ్వల వారసులే అయితే! వివిధ రక్త గణాలు (blood groups) ఎందుకు ఉన్నాయి? ఎలా వచ్చాయి? వివిధ రక్త గణాలు ఉండాలంటే ఒకటికంటే ఎక్కువ ఆదిమానవ జంటలు ఉండి ఉండాలి కదా?

25. ఆదామును దేవుడు తన స్వరూపమందు, తన పోలికతో చేసి ఉంటే! (1/26,27) దేవుడికున్న గుణాలన్నీ ఆదాముకు ఎందుకు లేవో? ఆదాము సాతాను చేతిలో ఎలా మోసపోయాడో? సాతాను చేతిలో నిజానికి మోసపోయింది దేవుడే కాదా?

26. దేవుడు ఆదామును నిషిద్ధ ఫలం తినవద్దన్నాడు. తింటే (2/17) ' ఆదినమున నిశ్చితంగా చచ్చెదవు' అని ఆజ్ఞాపించాడు!! కాని – ఆదాము 930 సంవత్సరములు (ఆదికాండము 5/5) బ్రతికాడే!? దేవుడు అబద్ధం చెప్పాడా? ''ఆ పండు తింటే మీరు దేవతలవలె ఉందురు.'' – అని సాతాను చెప్పింది (ఆదికాండము 3/5) నిజమేగా? దేవుడు కూడా అవిషయం, ''మంచి చెడ్డలు ఎరుగునట్లు ఆదాము మనలో ఒకని వంటివాడాయెను''– అని (ఆదికాండము 3/22) ఒప్పుకున్నాడుగా? దేవుడు ఆదాముతోనే అబద్ధం ఆడాడే? ఆదాము కూడా తనవలె జ్ఞాని కావడం దేవునికి ఇష్టం లేదా? మనిషి పట్ల దేవునికి ఈర్ష ఉన్నట్లేగా?

27. విచక్షణా జ్ఞానాన్ని ఇచ్చే ఫలము తినడం పాపమా? ఇప్పుడు క్రైస్తవులకు ఉన్న జ్ఞానము – ఆదాము హవ్వ జ్ఞానఫలం తినడం వలనే కదా!? ఆదాము హవ్వ పండు తిన్నందు వలన వచ్చిన జ్ఞానమే కదా – క్రైస్తవులు వ్యాపారసరళిలో నిర్వహిస్తున్న విద్యాసంస్థల్లో బోధిస్తున్నది, హాస్పిటళ్ళలో వైద్యం చేస్తున్నది ? దీనికి క్రైస్తవులు సాతానుకు ఋణపడి ఉన్నరా? లేక – వీటన్నిటినీ మూసేసుకుంటారా? దేవుని నమ్మేవారైతే వీరి సంస్థల నన్నింటినీ మూసివేయాలి!?

((దేవుడి యొక్క పది ఆజ్ఞలు))

ఆజ్ఞలలో సారమెంత?

పాతనిబంధన యందు మూడు చోట్ల దేవుడియొక్క పది ఆజ్ఞలు ఉన్నాయి. మొదటి పది ఆజ్ఞలు నిర్గమకాండము 20వ అధ్యాయమునందు; రెండవ పది ఆజ్ఞలు నిర్గమకాండము 34వ అధ్యాయము నందు; మూడవ పది ఆజ్ఞలు ద్వితీయోపదేశకాండము 5వ అధ్యాయము నందు – ఇవ్వబడ్డాయి.

మొదటి ఆజ్ఞ –

''నేను తప్ప వేరొక దేవుడు నీకు ఉండకూడదు.'' "You shall have no other gods before me."

మొదటి ఆజ్ఞ ద్వారా అర్థమయ్యే విషయం ఏమిటి? ఇతర మతాలు కూడా ఉన్నాయి – అని అంగీకరించినట్లే!! కాని – ఇతరమతాల ఉనికి ఉండకూడదు; వాటి ఉనికిని తుడిచి పెట్టాలి; అని ఈ ఆజ్ఞ యొక్క సారాంశం!

రెండవ ఆజ్ఞ –

''పైన ఆకాశమందే గాని, క్రింది భూమి యందేగాని, భూమిక్రింద నీళ్ళయందేగాని యుండు దేని రూపమునయినను నీవు చేసికొనకూడదు. వాటికి సాగిల పడకూడదు. వాటిని పూజింప కూడదు. ఏలయనగా నీ దేవుడైన యెహోవానగు నేను రోషముగల దేవుడను; నన్ను ద్వేషించు వారి విషయంలో మూడు నాలుగు తరములవరకు, తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించును.''

ఈ రెండవ ఆజ్ఞ మనిషియొక్క శిల్పకళ, పోటోగ్రఫి, చిత్రలేఖనం వంటి కళలను నిషేదిస్తున్నది. దేవుడు తనను తానే రోషము గల వాడినని, తనను తప్ప ఇక దేనిని పూజించినా ఓర్వలేనని, తాను ఓర్వలేని వాడినని, ఇతర దేవతలనుపూజిస్తే తనకు అసూయ అని, తాను అసూయా పరుడినని, తెలియజేశాడు. అసూయ, ఓర్వలేనితనం, రోషము . . . దేవుడి యొక్క లక్షణాలైతే! ఆ దేవుడి అనుయాయులకు ఇక వేరే బుద్దులు ఎలా వస్తాయి!? మన దేశంలో క్రైస్తవుల ప్రవర్తన చూస్తే అర్థం కాదా!!

క్రైస్తవులు చిత్రలేఖనం, పోటోగ్రఫిల విషయంలో దేవుడి ఆజ్ఞలు పాటిస్తున్నారా!?

అంతేకాదు – 'తండ్రుల దోషాలకు కుమారులకు, వారి కుమారులకు (మనుమలకు) కూడా శిక్ష విధిస్తాడట'!! ఇదెక్కడి న్యాయం?

మూడవ ఆజ్ఞ –

''నీ దేవుడైన యెహోవా నామమును వ్యర్థముగా నుచ్చరింప కూడదు; యెహోవా తన నామమును వ్యర్థముగా నుచ్చరింపువానిని నిర్దోషిగా ఎంచడు.''

దేవుడికి సంబంధం లేకున్నా . . . పాదర్‌లు , బిషప్పులు కూడా చీటికి మాటికి దేవుడి నామమును ఉచ్చరించడం సర్వ సాధారణ విషయము గాదా!!

(మొదటి మూడు ఆజ్ఞలు దేవుడికి సంబంధించినవే! మనిషికి సంబంధించినవి కావు)

నాల్గవ ఆజ్ఞ – 'విశ్రాంతి దినమును పరిశుద్దముగా ఆచరించుటకు' ఇచ్చిన ఆజ్ఞ.

విశ్రాంతి దినం ఎందుకు పాటించాలో?

- దేవుడు ఆరు దినములు శ్రమించి సృష్టి చేశాడట! ఏడవ దినమున విశ్రాంతి తీసుకున్నాడట! అందుకే మనిషి కూడా విశ్రాంతి దినం పాటించాలట! (నిర్గమకాండము 20/11).

- తన ప్రజలను ఐగుప్తు దేశపు బానిసత్వం నుండి యెహోవా బాహుబలం చేత విడిపించాడట!! అందుకు గాను విశ్రాంతి దినం పాటించాలట!! (ద్వితీయోపదేశకాండము 5/12-15).

విశ్రాంతి దినమునకు కారణం సరిగ్గా చెప్పలేదు!! దేవుడు విశ్రాంతి తీసుకున్నాడనా? లేక – తన ప్రజలను బానిసత్వం నుండి విడిపించాడనా? దేనికొరకు విశ్రాంతి దినం? ఈ విశ్రాంతి దినాన్ని ఎవరు పాటిస్తున్నారో!?

అయిదవ ఆజ్ఞ – 'తల్లి దండ్రులను గౌరవించడం'.

''. . . . . . నీవు దీర్ఘాయుష్మంతుడవగునట్లు నీ తండ్రిని నీతల్లిని సన్మానించుము''

తల్లి దండ్రులను గౌరవించడం వలన దీర్ఘాయుష్షు లభిస్తుందట!! దీర్ఘాయుష్షు కొరకే అయితే స్వార్థం కాదా? తల్లి దండ్రుల పట్ల బాధ్యత లేదా? తన సొంత దీర్ఘాయుష్షు కొరకేనా?

దేవుడి ముందే దేవుడు సృష్టించిన ఆదాము, – నరునిలోనుండి తీయబడెను గనుక ''. . . పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి తన భార్యను హత్తుకొనును; వారు ఏక శరీరులై యుందురు.'' – అని (పా.ని: ఆదికాండము 2/24) ప్రకటించాడే!!

ఆదామును దేవుడు ఎందుకు మందలించలేదో? తల్లీ తండ్రీ లేని ఆదాముకు ఆ స్పురణ ఎందుకు వచ్చిందో? ఇంకా ఆదాముకు దేవుడు పెళ్లికూడా చేయలేదే?

ఆరవ ఆజ్ఞ – "నరహత్య చేయకూడదు."

చూడడానికి ఈ ఆజ్ఞ బాగా అనిపించినా! యెహోవా దేవుడు ఎన్ని సార్లు నరులను చంపే ఆజ్ఞ ఇవ్వలేదు!? "ప్రతివాడు తన సహోదరుని, ప్రతివాడు తన చెలికానిని, ప్రతివాడు తన పొరుగు వానిని చంపవలెనని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా సెలవిచ్చుచున్నాడు." అని మోషే (నిర్గమకాండము 32/27) దేవుడి ఆజ్ఞను తెలియజేయలేదా?

లేవీయులు బంగారు దూడను పూజించినందుకు యెహోవా ఆజ్ఞ మేరకు 3000ల మంది ఇశ్రాయేలీయులు సామూహికంగా హత్య చేయబడ్డారే!! తన ఆజ్ఞను తానే ఉల్లంఘిస్తే ఇక పాటించేదెవరు?

ఏడవ ఆజ్ఞ – "వ్యభిచరించ కూడదు."

(పా.ని:హూషేయ1/2) – ". . . . . నీవు పోయి వ్యభిచారము చేయు స్త్రీని పెండ్లాడి, వ్యభిచారము వలన పుట్టిన పిల్లలను తీసుకొనుము." అని యెహోవా హోషేయాకు ఆజ్ఞ ఇచ్చాడు. "Go, take unto thee a wife of whoredoms, and children of whoredoms, for the land is entirely given up to whoredom. . . ."

వ్యభిచారులనే కాదు; వ్యభిచారమువలన పుట్టిన పిల్లను కూడా (పెంచి పోషించడానికి కాదు) వ్యభిచారానికి వాడుకోమంటున్నాడు!! ఇది కూడా దేవుని ఆజ్ఞయే!!

ఏనిమిదవ ఆజ్ఞ – "దొంగిలించ కూడదు"

(నిర్గమకాండము 3/21-22) –"మీరు వెళ్ళునపుడు వట్టి చేతులతో వెళ్ళరు. . . " అని అంటూ 'ఐగుప్తీయులను దోచుకొమ్మని' తన ప్రజలకు ఆజ్ఞ ఇచ్చాడు యెహోవా దేవుడు. ఇది కూడా దేవుడి ఆజ్ఞయే!! ఇలాంటి ఆజ్ఞలు ఎన్నో!!

తొమ్మిదవ ఆజ్ఞ – "నీ పొరుగువాని మీద అబద్ధ సాక్ష్యం పలుకకూడదు."

ఒక అబద్దాలకోరును తన ప్రవక్తగా ఎంచుకున్నాడు యెహోవా!!

(పా.ని: 2.దిన వృత్తాంతములు 18/19-22) – ". . . . . నేను బయలుదేరి అతని ప్రవక్తలందరి నోటను అబద్ధములాడు ఆత్మగా ఉందునని చెప్పగా యెహోవా . . . . పోయి ఆ ప్రకారముగా చేయుమని సెలవిచ్చెను. యెహోవా నీ ప్రవక్తలగు వీరినోట అబద్ధములాడు ఆత్మను ఉంచి యున్నాడు . . . . ."

అబద్ధములాడు ఆత్మను ప్రవక్తల నోట యెహోవా దేవుడే ఉంచుచుండగా!! అబద్దములాడవద్దని చెప్పడం లోని ఔచిత్యం!?

పదవ ఆజ్ఞ – "నీ పొరుగు వాని యిల్లు ఆశింపకూడదు."

(ద్వితీయోపదేశకాండము 20/10-17) -యెహోవా యూదులను తమ ఇరుగు పొరుగు వారి ఆస్తి పాస్తులనే గాక సర్వాన్ని కొల్లగొట్టి సొంతం చేసుకోమని ఆనతిచ్చాడు!?

అంతేగాక ఈ పదవ ఆజ్ఞయందు (ద్వితీయోపదేశకాండము 5/21) – "నీ పొరుగువాని భార్యను ఆశింపకూడదు; . . . . . వాని దాసునైనను, వాని దాసినైనను వాని యెద్దునైనను వాని గాడిదనైనను . . . . . ఆశింపకూడదు."

ఎద్దులకు, గాడిదలకు, బానిసలకు, భార్యలకు ఎలాంటి తేడా చూపలేదు. భార్యలకు ఇచ్చే స్థానము ఏది? వారు ఎద్దులతోటి, గాడిదలతోటి, బానిసలతోటి స్థానానికే అర్హులా!?

((జలప్రళయ గాథ))

జల ప్రళయానికి కారణమేమి?

(పా.ని:ఆదికాండము 6/2) దేవుని కుమారులు (దేవునికి ఎంతమంది కుమారులో?) నరుల కుమార్తెలతో పెళ్ళి చేసుకున్నారట! ఆ విధంగా దేవునికుమారులు (ఆదికాండము 6/4) నరుల కుమార్తెలతో పోయినపుడు వారికి పిల్లలను కన్నారట! ఆ విషయం నరుల యొక్క చెడ్డపనియట! (ఆదికాండము 6/6) తాను భూమిమీద నరులను సృష్టించినందుకు సంతాపము నొందాడట!! హృదయములో నొచ్చు కున్నాడట!

అందుకని యెహోవా దేవుడు – "నేను సృజించిన నరులును, నరులతో కూడ జంతువులును పురుగులును, ఆకాశపక్ష్యాదులును, భూమిమీద నుండకుండా తుడిచి వేయుదును."– అని (ఆదికాండము 6/7) తలంచుకున్నాడట!!

జలప్రళయం సృష్టించి సమస్త జీవజాలాన్ని నశింపజేశాక నోవాహు ఇచ్చిన దహనబలి యొక్క సువాసన ఆఘ్రాణించి – "ఇక మీదట నరులను బట్టి భూమిని మరల శపించను; ఎందుకనగా నరుల హృదయాలోచన వారి బాల్యమునుండి చెడ్డది. నేనిప్పుడు చేసిన ప్రకారముగా ఇకను సమస్త జీవులను సంహరింపను." – అని (ఆదికాండము 8/21) నోవాహుతొ చెప్పెను. అంతేకాదు ఆమేరకు – "సమస్త శరీరులు ప్రవాహ జలముల వలన ఇకను లయపరచ బడరు; భూమిని నాశనము

చేయుటకు ఇకను జల ప్రవాహము కలుగదు.''- అని (ఆదికాండము 9/8-11) నిబంధన 'హామీ' జీవులతో స్థిరపరచాడు.

ఆ నిబంధనకు గుర్తుగా తన ధనుస్సును (rainbow) ఉంచాడట!! అది దేవుడికి భూమికి మధ్య నిబంధనకు గుర్తుగా ఉంటుందట!! (ఆదికాండము 9/11-14).

సందేహాలు: దేవుని కుమారులు భూమిమీదకు ఎందుకు వచ్చారు? యేసుక్రీస్తు కాకుండా దేవునికి ఎంతమంది కుమారులు? దేవుని కుమారులు భూమిమీదకు ఎందుకు వచ్చారు? దేవుడు వారిని భూమిమీదికి ఎందుకు అనుమతించాడు? దానికి నరులకుమార్తెలను నిందించడం దేనికి? దేవుని కుమారులే నరుల కుమార్తెల వద్దకు వచ్చారు! కాని - నరుల కుమార్తెలు దేవునికుమారుల వద్దకువెళ్ళలేదే? ఒకవేళ, దేవుడి కుమారులు నరుల కుమార్తెలను కూడడం నరుల తప్పు అనుకున్నా!? నరులు చెడ్డవారు అనుకున్నా!? వారితోపాటు జంతువులను, పక్షులను, పురుగులను కూడా భూమిమీదనుండి జలప్రళయం సృష్టించి తుడిచి పెట్టడంలోని ఔచిత్యమేమిటి? అంతా చేశాక 'ఇక మీదట ఇలా చేయను' అని ఒప్పందము కుదుర్చుకొనడం!? ఇదేమి పైశాచికానందం!? ఇది శాడిజం కాదా?

జలప్రళయ గాథలో విషయ విరోధాలు

జలప్రళయం సమయంలో ఒక్కోజాతి జీవులు ఎన్నెన్ని రక్షించబడ్డాయి?

నోవాహుకు యెహోవా దేవుడు - ''పవిత్ర జంతువులలో ప్రతి జాతి పోతులు ఏడును, పెంటులు ఏడును, పవిత్రములు కాని జంతువులలో ప్రతిజాతి పోతును, పెంటియు రెండును; ఆకాశ పక్షులలో ప్రతిజాతి మగవి యేడును, ఆడువి యేడును, నీవు భూమి అంతటిమీద సంతతిని జీవముతో కాపాడునట్లు నీయొద్ద ఉంచుకొనుము.'' - అని (ఆదికాండము 7/2) ఆజ్ఞాపించాడు.

పైని తెలిపిన వాక్యములో, పవిత్రమైన జంతువులలో ఏడుజతల చొప్పున, పవిత్రములు కాని వాటిలో జతచొప్పున (ఒక్కొక్క జాతిలో) నోవాహు యొక్క ఓడలోనికి ఎక్కించినట్లు చెప్పబడింది.

(ఆదికాండము 7/8,9) ప్రకారం - ''దేవుడు నోవాహునకు ఆజ్ఞాపించిన ప్రకారము పవిత్ర జంతువులలోను, అపవిత్ర జంతువులలోను, పక్షులలోను, నేలను ప్రాకు వాటన్నిటిలోను మగది, ఆడుది జత జతలుగా ఓడలోనున్న నోవాహు నొద్దకు చేరెను.'' - అని చెప్పబడింది.

(ఆదికాండము 7/15,16) ప్రకారం - ''జీవాత్మ గల సమస్త శరీరులలో రెండేసి రెండేసి ఓడలోనున్న నోవాహు నొద్ద ప్రవేశించెను. ప్రవేశించిన వన్నియు దేవుడు అతని కాజ్ఞాపించిన ప్రకారము సమస్త శరీరులలో మగదియు, ఆడుదియు ప్రవేశించెను; అప్పుడు యెహోవా ఓడలో అతని మూసివేసెను.'' - అని చెప్పబడింది.

యెహోవా దేవుడు నోవాహుతో - '' నీతోకూడా వీటిని బ్రతికించి యుంచుకొనుటకు సమస్త జీవులలో . . . . ప్రతిజాతిలోనివి రెండేసి చొప్పున నీవు ఓడలోనికి తేవలెను. వాటిలో మగదియు, ఆడుదియు నుండవలెను. . . . . నీవు వాటిని బ్రతికించి యుంచుకొనుటకై . . . . . . ప్రతిజాతిలో రెండేసి చొప్పున నీయొద్దకు వచ్చును.'' అని చెప్పెను.

మొదటి కథనంలో (7/2) పవిత్రమైన వాటిలో ఒక్కొక్క జాతిలో ఏడు మగ, ఏడు ఆడ వాటిని రక్షించినట్లు; ఆకాశపక్షులలో కూడా ఏడు మగ, ఏడు ఆడ వాటిని రక్షించినట్లు చెప్పబడింది!! రెండవ కథనంలో (7/8,9; 7/15,16; 6/19,20) అన్ని జీవులలో ఒక్కొక్క జాతిలో ఒక మగ ఒక ఆడను రక్షించినట్లు చెప్పబడింది. ఏది నిజం!? ఏ కథనాన్ని నమ్మాలి?

జలప్రళయం ఆగిపోయాక - (ఆదికాండము 9/20,21) ''నోవాహు యెహోవాకు బలిపీఠము కట్టి, పవిత్ర పశువులన్నింటిలోను పవిత్ర పక్షులన్నింటిలోను కొన్ని తీసుకొని ఆ పీఠము మీద దహనబలి అర్పించెను. అపుడు యెహోవా ఇంపయిన వాసన నాఘ్రాణించి . . . . '' - అని చెప్పబడింది.

బ్రతికించి యుంచుటకు అని, ఓడలోకి చేరదీసి, జలప్రళయం పూర్తి అయ్యాక వాటిని బలి ఇచ్చి కాల్చి ఆ వాసన ఆఘ్రాణించడం!? జాతికి ఒక్కొకటి చొప్పున రక్షించబడ్డాయి! ఆ జాతిలో ఉన్న ఒక్కగానొక్క దానిని రక్షించిన యెహోవా దేవుడికే బలి ఇస్తే, ఆ జాతి ఎలా అభివృద్ధి చెందాలి!? బలి ఇయ్యబడిన జాతి జీవులు ఇప్పుడు భూమిమీద లేవా!?

బైబిలును నీగ్రోల కొరకు వారి భాషలోకి తర్జుమా చేసిన నాటల్ బిషప్ (Bishop of Natal) అయిన బిషప్ కోలెన్స్ (Bishop Colense), ఇది కట్టుకథ అని ప్రజలముందే ఒప్పుకున్నాడు! వారికి విశ్వాసము లేని విషయాన్ని ఇతరులను నమ్మమని చెప్పడం ఏమిటి?

((బైబిల్‌లో స్త్రీ దుస్థితి!!))

స్త్రీ శాపగ్రస్తురాలు!! స్వేచ్ఛకు అనర్హురాలు!! (పాత నిబంధన సాక్షాలు)

సంస్థాగత, వ్యవస్థీకృత మతాలు స్త్రీ స్వేచ్ఛకు శత్రువులుగా ఉంటున్నాయి. క్రైస్తవ ప్రభావిత శ్వేతజాతి పశ్చిమ దేశాలలో స్త్రీలపట్ల ఆ మత విశ్వాసుల దృక్పదం బైబిల్ నందలి రెండు వాక్యాలు తెలియజేస్తాయి.

- హవ్వ జ్ఞాన ఫలాన్ని తిన్నందువల్ల యెహోవా హవ్వను – ''. . . . నీ ప్రయాసమును, నీ గర్భవేదనను నేను మిక్కిలి హెచ్చించెదను; వేదనతో పిల్లలు కందువు; నీ భర్త యెడల నీకు వాంఛ కలుగును; అతడు నిన్ను యేలును.'' అని శపించాడు. (ఆదికాండము 3/16)

- ఒక స్త్రీ గర్భవేదనను అనుభవిస్తుంటే ఆమెను శాపగ్రస్తజీవిగా భావించాలా!?

- ప్రసవ వేదనతో బాధపడుతుంటే ఆ స్త్రీని శాపగ్రస్త జీవిగా భావించాలా!?

- భర్త పట్ల వాంఛ కలిగితే, ఆ స్త్రీని శాపగ్రస్త స్త్రీగా భావించాలా!?

- మరి – పురుషుడికి స్రీ పట్ల వాంఛ కలగదా!? వాడి వాంఛ ఎవరి శాపమో!?

''స్త్రీలు మౌనముగా ఉండి సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. స్త్రీ మౌనముగా ఉండవలసినదే గాని ఉపదేశించుటకైనను, పురుషుని మీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను. మొదట ఆదామును తర్వాత హవ్వయును నిర్మింపబడిరి కాదా? మరియు ఆదాము మోసపరచ బడలేదు గాని స్త్రీ మోసపరచబడి, అపరాధములో పడెను.'' (క్రొ.ని: 1.తిమోతికి 2/11-14).

స్త్రీలు మౌనంగా ఉండాలి! విధేయతతో ఉండాలి! ఉపదేశించడానికి పనికిరాదు! పురుషుడికి స్త్రీ పైన పూర్తి అధికారముంది! స్త్రీకి పురుషుడి పట్ల విధేయతతో ఉండడం తప్ప – అధికారంలేదు!! హవ్వ మోసపరచబడిందట! కాని – ఆదాము మోసపరచబడలేదట!!

''ఒక స్త్రీ మగబిడ్డను కంటే యేడు దినములు పురిటాలై యుండవలెను. . . . . ఎనిమిదవ దినమున బిడ్డకు సున్నతి చేయవలెను. . . . ఆమె రక్తశుద్ధికొరకై ముప్పది మూడు దినములు పరిశుద్ధమైన దేనిని ముట్టకూడదు. . . . . ఆమె ఆడుపిల్లను కనిన యెడల రెండు వారములు పురిటాలై యుండవలెను. . . ఆమె రక్తశుద్ధి కొరకై అరువది యారు దినములు పరిశుద్ధమైన దానిని ముట్టకూడదు. . . . తర్వాత ఆమె దహన బలిగా ఒక యేడాది గొర్రెపిల్లను . . . పాపపరిహారార్థ బలిగా ఒక పావురపు పిల్లనైనను, తెల్ల గువ్వనైనను . . . . తీసుకొని రావలెను . . .'' – (పా.ని: లేవీయకాండము 12/1-6).

ఆడపిల్లను కనిన స్త్రీ మగపిల్లవాడిని కనిన స్త్రీకంటే రెట్టింపు అపరిశుద్ధు రాలైతుందా?

ఒక్కగానొక్క బైబిల్ వాక్యం – ''శకునము చెప్పుదానిని బ్రతుకనీయకూడదు.'' (పా.ని:నిర్గమకాండము 22/18). "Thou shall not suffer a witch to live." వేలాది మంది స్త్రీల హత్యలకు కారణమయింది.

"If a woman grows weary and at last dies from child bearing, it matters not. let her die from bearing. She is there to do it." Martin Luther.

మార్టిన్ లూథర్ ఇచ్చిన ప్రకటన చూడండి – 'ఒక స్త్రీ బిడ్డలను కని కని అలసి సొలసి చచ్చిపోయినా ఏమీ ఫరవాలేదట!! కని కని చావనీ!! స్త్రీ ఉన్నది కనడానికేనట!!'

బైబిల్ విశ్వాసుల దృష్టిలో మాతృత్వం ఒక శాపం!! కన్న తల్లి అయినా, ఒక విశ్వాసి అయిన కుమారుడి దృష్టిలో శాపగ్రస్తురాలే!! స్త్రీ మగవాడికి సంబంధించిన ఆస్థిగా భావించబడ్డది!!

క్రైస్తవ స్రీలు ఈనాడు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు గాను బైబిల్‌ను క్రైస్తవ విశ్వాసాలను ఎదిరించి పోరాడిన వారికి ఋణపడి ఉన్నారు గాని . . . . చర్చికి, బైబిల్‌కు కాదు.

జారత్వ పరీక్ష ఎలా చేయాలో చెప్పబడింది. (పా.ని: సంఖ్యాకాండము 5/13-31).

కన్యత్వ పరీక్ష ఎలా చేయాలో చెప్పబడింది. (పా.ని: ద్వితీయోపదేశకాండము 22/13-21).

ఒక స్త్రీపై పురుషుడు అత్యాచారానికి పాల్పడితే ఆస్త్రీ ఆ రేపిస్టునే (అత్యాచారము చేసిన వ్యక్తినే) పెళ్ళి చేసుకోవాలట. (పా.ని: ద్వితీయోపదేశకాండము 22/28,29).

స్త్రీల పట్ల బైబిల్ దృక్పదం గురించి తెలియజేసే సందర్భాలు, వాక్యాలు బైబిల్‌లో అనేకం ఉన్నాయి. స్త్రీలు గాని, స్త్రీలను గౌరవించెడు పురుషులు గాని స్త్రీ అణచివేతను ప్రోత్సహిస్తున్న ఇటువంటి మతాలను గౌరవించడం మానుకోవాలి!! లేకుంటే మాత్రుత్వాన్ని దూషించిన వారవుతారు।

స్త్రీలు చర్చిలో మాట్లాడరాదా? (క్రొత్త నిబంధన సాక్షాలు)

(1.కొరింథీయులకు 14/34,35) – "స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను; వారు లోబడి యుండవలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవులేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు ఏమైనను నేర్చుకొనగోరినయెడల, ఇంట తమ తమ భర్తల నడుగవలెను; సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము."

((1.తిమోతికి 2/11,12) –"స్త్రీలు మౌనముగా ఉండి, సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. స్త్రీ మౌనముగాఉండవలసినదేగాని, ఉపదేశించుటకైనను, పురుషుని మీద అధికారము చెలాయించుట కైనను, ఆమెకు సెలవియ్యను."   ......కాని.........

పౌలు (1.కొరింథీయులకు 11/5) నందు – స్త్రీలు తలమీద ముసుగు వేసికొనకుండా ప్రవచింపరాదు, ఉపదేశింపరాదు – అని చెప్పెను.   ....ఈ వాక్యము అర్థము...... తలమీద ముసుగు వేసికొని ప్రవచింప వచ్చును, ఉపదేశింపవచ్చును.
పై విధంగా పౌలు యొక్క పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలలో – ఏది పాటించదగినది.

స్త్రీ వివక్ష? (క్రొత్త నిబంధన సాక్షాలు)

(1.తిమోతి 2/13,14) – 'మొదట అదామును తర్వాత హవ్వయును నిర్మింప బడిరికదా? మరియు ఆదాము మోసపరచబడలేదుగాని, స్త్రీ (హవ్వ) మోసపరచబడి అపరాధములో పడెను."

(1.కొరింథీయులకు 11/7–9) – "పురుషుడైతే దేవుని పోలికయు మహిమయునై యున్నాడు గనుక తలమీద ముసుగు వేసికొనకూడదు గాని స్త్రీ పురుషుని మహిమయై యున్నది. ఏలయనగా స్త్రీ పురుషుని నుండి కలిగెనే గాని పురుషుడు స్త్రీ నుండి కలుగలేదు. మరియు స్త్రీ పురుషునికొరకే గాని పురుషుడు స్త్రీ కొరకు సృష్టింపబడలేదు." .... అందువలన స్త్రీ తలమీద ముసుగు తప్పనిసరిగా ధరించాలట!!   .....లేక..... (1.కొరింథీయులకు 11/6) తలవెండ్రుకలు కత్తిరించుకొనవలెనట!!

మానవ హక్కుల సంఘాలవారికి, మహిళా హక్కుల సంఘాలవారికి, హేతువాదులకు, జనవిజ్ఞానులకు ఇంతటి స్త్రీ వివక్ష పునికిపుచ్చుకున్న ఈవిషయాలు తెలియవా? లేక హిందూద్వేషముతో వారి కళ్లు మబ్బులు కమ్మాయా?

((వివిధాంశాలు))

ఆదాము హవ్వల కుమారులైన కయీను హేబెలు గాథ

(హేబెలు హత్యకు యెహోవాయే కారణం)

(పా.ని:ఆదికాండము 4/1–15)

ఆదాము హవ్వలకు ఇద్దరు కుమారులు. వారే కయీను, హేబెలు. అది కూడా వివాహం చేసుకోకుండా!? హేబెలు గొర్రెల కాపరి. కయీను భూమిని సేద్యము చేయువాడు.
కయీను పొలం పండించాడు. పంటలో కొంత భాగం యెహోవాకు తర్పణగా అర్పించాడు.
హేబెలు తన మందలోని తొలిచూలు పుట్టిన గొర్రెలలో బాగా క్రొవ్వు పట్టినవి కొన్ని అర్పించాడు.

కాని – కయీను అర్పించిన వాటిని దేవుడు తిరస్కరించాడు. సహజంగా, తమ్మునిముందు కయీను అవమానంతో ముఖం చిన్న బుచ్చుకున్నాడు. అప్పుడు యెహోవా కయీనుతో – "నీకు కోపమేల? ముఖము చిన్నబుచ్చుకొని యున్నావేమి? నీవు సత్క్రియ చేసిన యెడల తలనెత్తుకొనవా?" – (ఆదికాండము 4/6,7) అని మందలించాడు.

యెహోవాకు కయీను ఇవ్వగలిగింది, అర్పించగలిగింది – తను కష్టపడి పండించిన పంట. దానిని అర్పించడం సత్క్రియ కాదట!? మరి – కయీనుకు క్రొవ్వు పట్టిన పొట్టేళ్ళు ఎలా వస్తాయి? క్రొవ్విడిన మాంసము యెహోవాకు ఇష్టమట (పా.ని:లేవీయకాండము 8/14–21)!! అదే కావాలట!?

హేబెలు క్రొవ్వు పట్టిన పొట్టేళ్ళు తెస్తే స్వీకరించాడు! కయీను తెచ్చిన పండిన పంటను తిరస్కరించాడు! ఇలా తమ్ముని ముందు అన్న అర్పణను తిరస్కరించి, అవమానపరచి, వారి మధ్య వైమనస్యాలు కలుగజేశాడు యెహోవా! తత్ఫలితంగా పొలంలో పని చేసేటపుడు కయీను తన సహోదరుడైన హేబెలును చంపేశాడు!

దీని కంతటికీ కారణం యెహోవా!? అన్నదమ్ముల మధ్య వైమనస్యాలు కలుగజేశాడు యెహోవా. హేబెలు అర్పించిన క్రొవ్విన పొట్టేళ్ళు స్వీకరించాడు. కాని – హేబెలును తన అన్న చంపేటపుడు తను మెచ్చిన భక్తుడు, క్రొవ్విన పొట్టేళ్ళను సమర్పించిన భక్తుడు అయిన హేబెలును రక్షించలేదెందుకు!? కయీను చేసింది తప్పు. అందుకు కయీనుకు శిక్ష వేయాల్సింది పోయి 'కయీనును ఎవరైనా చంపితే, చంపినవారికి ఏడంతలు ప్రతిదండన కలుగును' – అని శపించాడు. (ఆదికాండము 4/15).

ఇదే విధంగా ఆదాము హవ్వలను సాతాను బారినుండి రక్షించడం దేవుడి బాధ్యత! అలా కాకుండా – సాతాను తన సృష్టిని (ఆదాము హవ్వలను) చెడగొట్టాడనుకుంటే, సాతానును శిక్షించి ఉండాలి! కాని రివర్స్‌లో ఆదాము హవ్వలనే శపించాడు(ఆదికాండము 3/1–21). ఇది చేతకాని తనమా? లేక –

మూర్ఖత్వమా?

జ్ఞానఫలాల వృక్షానికి పోవుమార్గమును కాచుటకు ఇటు అటు తిరుగుచున్న ఖడ్గ జ్వాలలను నిలబెట్టాడట! (ఆదికాండము 3/24). ఆ పని ముందే చేసి ఉంటే బాగుండేదిగా!?

యెహోవాకు ఆదాము హవ్వలమీద ఈర్ష్య కూడా ఉందా!?

సాతాను ప్రేరణతో జ్ఞానఫలము తిని జ్ఞానము వచ్చిన ఆదాము హవ్వలను చూచి దేవుడైన యెహోవా - ''ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో (దేవుడు కాక ఇంకా ఎవరున్నారో?) ఒకని వంటి వాడాయెను. కాబట్టి అతడు ఒకవేళ తన చెయ్యి చాచి జీవవృక్షఫలమును కూడ తీసికొని తిని నిరంతరము జీవించునేమో అని - దేవుడైన యెహోవా . . . . తోటలో నుండి అతని పంపివేసెను.''(ఆదికాండము 3/22,23).

సాతాను హవ్వకు చెప్పిన మాటయైన - ''మీరు వాటిని తిను దినమున మీ కన్నులు తెరవబడుననియు, మీరు మంచి చెడ్డలను ఎరిగిన వారై దేవతల వలె ఉందురనియు దేవునికి తెలియును.''(ఆదికాండము 3/5) నిజమేగా!? దేవుడి మాటల వలన (3/22,23) తెలియడంలేదా!?

దేవుడికి మనిషిపట్ల ఈర్ష్య గాక ఇంకేమిటి? మనిషికి కూడా జ్ఞానము వస్తుందని అసూయ కాదా? దేవుడు ఆదాముకు (ఆదికాండము 2/17) - '' . . . . . . నీవు వాటిని తిను దినమున నిశ్చయముగా చచ్చెదవు.'' - అని చెప్పిన మాట అసత్యము గాదా? పండు తిన్నాక కూడా ఆదాము 930 ఏళ్ళు బ్రతికాడే!? దేవుడు ఆదాముతోనే అబద్ధాలాడాడే!? ఎందుకు? యెహోవా అబద్ధాల దేవుడు కాదా? ఈర్ష్యా పరుడు కాదా?

కయీనుకు భార్య ఎక్కడిది? ఎవరు?

ఆది దంపతులైన ఆదాము హవ్వలకు ఇరువురు కుమారులు. వారిలో హేబెలు హత్యకు గురి అయ్యాక చాలా కాలానికి 'షేతు' అనే మరొక కుమారుడు జన్మించాడు. కయీను హేబెలును చంపగా అప్పటికి మిగిలినది ఆదిదంపతులు వారి కుమారుడు కయీను మాత్రమే!!

''కయీను తన భార్యను కూడినప్పుడు ఆమె గర్భవతియై హనోకును కనెను.'' - అని (ఆదికాండము 4/17) చెప్పబడింది.

ఆదిదంపతులకు ఆడపిల్లలు ఉన్న విషయం బైబిలులో చెప్పబడలేదు. ఉన్న నరులు 'ఆదాము, హవ్వ మరియు కయీను' మాత్రమే!! సృష్టిలో ఉన్న ఒక్కగా నొక్క స్త్రీ హవ్వ మాత్రమే! కయీను ఎవరిని వివాహం చేసుకున్నాడు? ఆదాముకు ఆడపిల్లలైనా ఉండి ఉంటే కయీను తన చెల్లెలినే వివాహం చేసుకున్నాడనుకొనే వీలుంది!? అంతేగాక -

''కయీను ఏదెనుకు తూర్పు దిక్కున నోదు దేశములోకి (మనుషులే లేకుండా దేశమెలా ఉందో?) వెళ్ళి కాపురముండెను.'' (ఆదికాండము 4/16) అని చెప్పబడింది.

నోదు దేశానికి కయీను వెంట భార్యగా ఎవరు వెళ్ళారు? కయీనుకు ఎవరిని పెళ్ళి చేశారు? సృష్టిలో ఉన్నది తన తల్లి మాత్రమే! ఇంకో స్త్రీ లేదు!! తన తల్లియే కొంతకాలం పాటు కుమారుడికి భార్యగా వెళ్ళి ఉండాలి!? లేదా జంతువులను పేటినైనా కయీనుకు పెళ్ళి చేసి ఉండాలి!! దేవుడు ఆది దంపతులుగా కనీసం రెండు జంటలనైనా పుట్టించి ఉంటే ఇలాంటి అక్రమ సంబంధాలు, పాతకాలు జరిగేవి కావుగా!?

బైబిలు దేవుడికి ఇందులో (తల్లి కుమారుడి సంబంధంలో) అభ్యంతరం లేదేమో!? లాతు, తన ఇద్దరు కూతుళ్ళతో కూడి సంతానం పొందినప్పుడు కూడా అందులో దేవుడికి అభ్యంతరము ఉన్నట్లు ఎక్కడా అనిపించలేదు!! కూతుళ్ళు తండ్రితో కూడి పిల్లలను కనడంలో లేని అభ్యంతరము - కుమారుడు తల్లితో కూడి సంతానము పొందడములో మాత్రం ఎందుకుంటుంది యెహోవాదేవుడికి!?

ఇశ్రాయేలీయులను లెక్కించమని దావీదును ప్రేరేపించిందెవరు?

- ''సాతాను ఇశ్రాయేలుకు విరోధముగా లేచి, ఇశ్రాయేలీయులను లెక్కించుటకు దావీదును ప్రేరేపించగా.'' అని (పా.ని: 1. దినవృత్తాంతములు 21/1) చెప్పబడింది.

- ''యెహోవా (దేవుడి) కోపము ఇశ్రాయేలీయుల మీద రగులుకొనగా ఆయన దావీదును వారి మీదికి ప్రేరేపణ చేసి - నీవు పోయి ఇశ్రాయేలు వారిని యూదా వారిని లెక్కించుమని అతనికి ఆజ్ఞ ఇచ్చెను.'' అని (పా.ని: 2.సమూయేలు 24/1) చెప్పబడింది.

ఇశ్రాయేలు వారిని లెక్కించుటకు దావీదును ప్రేరేపించినది సాతానా? లేక - యెహోవా దేవుడా? రెండూ నిజమయితే 'సాతాను', 'యెహోవా' - ఇరువురు కాదు! దేవుడినే 'సాతాను' అని కూడా పిలుస్తారు - అని భావించాలి!!

ఆవిధంగా లెక్కించినందుకు దావీదును గాని; ప్రేరేపించినందుకు సాతానును గాని; శిక్షించకుండా 70,000 ల మంది ఇశ్రాయేలీయులను హతమార్చాడు దేవుడు. (2.సమూయేలు 24/15).

ఆ భీభత్సం చూసి దావీదు దిగులు చెంది - ''పాపము చేసిన వాడను నేనే; దుర్మార్గముగా ప్రవర్తించిన వాడను నేనే; గొర్రెలవంటి వీరేమి చేసిరి? నన్నును, నా తండ్రి

యింటి వారిని శిక్షించుము.'' అని (2. సమూయేలు 24/17) యెహోవా దేవుడికే అడ్డు చెప్పాడు.

తప్పు చేసిన వారిని గాని, తప్పు ధైర్యంగా ఒప్పుకున్న వారిని గాని . . . . శిక్షించడం యెహోవా న్యాయ పద్ధతి కాదేమో!?

అవి మోషే వ్రాతలేనా?

బైబిలు యందు మోషే వ్రాసిన పుస్తకాలుగా చెప్పబడుతున్నవి ఆయన వ్రాసినవి కావు. ఎందుకనగా! మోషే వ్రాసి ఉంటే తన చావు, తన శవ ఖననం గురించి ఎలా వాటిలో వ్రాయ గలడు? అంతే గాక తన తర్వాత కాలానికి చెందిన వారి గురించి కూడా ఎలా వ్రాయ గలడు?

మోషే ఈ పుస్తకాలను వ్రాసి ఉంటే, ద్వితీయోపదేశకాండము (34/5-8)లో మోషే (తాను) మోయాబు దేశంలో మృతి చెందినట్లు, అక్కడే బెత్సయోరు యెదుట లోయలో పాతిపెట్టబడినట్లు ఎలా వ్రాసుకోగలడు?

తన మరణానికి ఇశ్రాయేలీయులు 'ముప్పది దినములు సంతాపము' చెందినట్లు ఎలావ్రాయడం? తనను తను - ''భూమిమీద నున్న వారందరిలో మిక్కిలి సాత్వికుడు'' అని సంఖ్యాకాండము (12/3) లో ఎలా చెప్పుకుంటాడు?

''యెహోవాను 'ముఖాముఖి' గా ఎరిగిన మోషే వంటి యింకొక ప్రవక్త ఇశ్రాయేలేయులలో ఇదివరకు పుట్టలేదు.'' అని (ద్వితీయోపదేశకాండము 34/12) తనను తానే (మోషే అని) పొగడుకోవడం కూడా ఎలా సాధ్యం!?

పై విషయాలను గమనిస్తే మోషే వ్రాసినట్లు చెప్పబడుతున్న పుస్తకాలు ఇంకెవరో వ్రాసి మోషేకు ఆపాదించి ఉండాలి!!

నపుంసకులు అవిటివారు యెహోవా సేవకు అర్హులు కారా!?

గుడ్డివారు, కుంటివారు, కాలు చేయి విరిగిన వారు, గూనివారు యెహోవా దేవుని పూజింపడానికి అనర్హులట!! (పా.ని: లేవీయకాండము 21/16-23).

''గాయము నొందిన వృషణములు గలవాడే గాని మర్మాంగము కోయబడిన వాడేగాని యెహోవా సమాజములో చేరకూడదు. వానికి పదియవ తరము వాడైనను యెహోవా సమాజములో చేరకూడదు.'' (పా.ని: ద్వితీ యోపదేశకాండము 23/1,2).

కుంటివి, గుడ్డివి, కాళ్ళువిరిగినవి అయిన పశు పక్షులు దేవుడికి బలి ఇవ్వరాదట!! విత్తులు నులిమినవి కూడా బలి ఇయ్యరాదట!! (పా.ని: 22/17-25).

కాని మరొకచోట - -

విశ్రాంతి దినమును పాటిస్తే చాలట!! నపుంసకులైనా కూడా యెహోవా సేవకు అర్హులేనట!! (పా.ని: యెషయా 56/3-5).

ఏది నియమం? ఏది ధర్మశాస్త్ర ఆదేశం? ఏది యెహోవా ఆదేశం? నపుంసకులు యెహోవా సేవకు అర్హులా - కాదా?

యేసుక్రీస్తు నపుంసకులకే దేవుడిరాజ్యంలో ప్రథమ స్థానం ఉంటుందని అంటాడేమిటి!?

''తల్లి గర్భము నుండి నపుంసకులుగా పుట్టిన వారు గలరు; మనుష్యుల వలన నపుంసకులుగా చేయబడిన నపుంసకులును గలరు; పరలోకరాజ్యము నిమిత్తము తమ్మును తామే నపుంసకులనుగా చేసికొనిన నపుంసకులును గలరు . . . .'' - అని యేసు (మత్తయి సువార్త 19/12) తన అంతరంగములోని మాటను బయట పెట్టాడు.

దేవుడు చెప్పిన మాట నిజమా? లేక - యేసుక్రీస్తు చెప్పిన మాట నిజమా?

అభ్యంగన తైలము, పరిమళ ద్రవ్యములపై పేటెంటు హక్కులు యెహోవావే!?

దేవుడు మోషేను సుగంధ ధూప సంభారము, మరియు అభ్యంగన తైలము తయారు చేసే విధానాన్ని బోధించాడు. అంతేకాదు - అటువంటివి తమకొరకై ఎవరైనా తయారుచేయ ప్రయత్నిస్తే మరణశిక్షకు కూడా ఆజ్ఞాపించాడు. (పా.ని:నిర్గమకాండము 30/22-38).

శ్వేత జాతివాడు ప్రస్తుత ప్రపంచంలో ప్రవేశపెట్టిన 'పేటెంటు హక్కుల' విధానం - యెహోవా దేవుడి నుండి స్వీకరించినదే కాబోలు!!

హేతువాదులకు, జనవిజ్ఞానులకు - ఇదుగో బైబిల్ విజ్ఞానం!

ఆకాశములో తూములు ఉంటాయి!? '' ఆకాశపు తూములు విప్పబడెను.'' (ఆదికాండము 7/11).

ఆకాశం చాలా గట్టిదైన పైకప్పు వంటిది!? దానిపై జలాశయాలు ఉంటాయి!? (ఆదికాండము1/8).

ఆకాశం ''పోతపోసిన అద్దమంత దట్టమైనది.'' (పా.ని:యోబు37/18). (strong and as a molten looking glass.).

భూమికి పునాదులు ఉన్నాయి!! ''భూమి యెన్నటికిని కదలకుండునట్లు ఆయన దానిని పునాదుల మీద స్థిరపరచెను.'' (పా.ని:కీర్తనలు 104/5).

భూమికి స్తంభములు ఉన్నాయి!! ''. . . . భూమి యొక్క స్తంభములు యెహోవా వశము.'' (పా.ని: 1.సమూయేలు 2/8).

భూమి నలుచతురస్రంగా ఉంది. భూమికి నాలుగు దిక్కులు ఉన్నాయి. ''. . . . . భూమి యొక్క నలుదిక్కులలో నలుగురు దేవదూతలు నిలిచి . . . .'' (క్రొ.ని:ప్రకటన 7/1).

ఇంద్ర ధనుస్సు ఎలా ఏర్పడిందంటే !! ఇంద్రధనుస్సును నోవాకు దేవుడికి మధ్య ఒప్పందానికి సూచనగా దేవుడు ఏర్పరచాడు!? (ఆదికాండము 9/13).

భాషలెలా ఏర్పడ్డాయో తెలుసా!?

మొదట్లో మనుష్యుల భాష ఒకటే ఉండేదట!! వారు బాబెలు గోపురాన్ని కట్టాక, పట్టణాన్ని కట్టకుండా నిరోధించడానికి, వారిలో ఒకని మాట ఒకడు అర్థం చేసుకొనకుండా వివిధ భాషలను యెహోవా దేవుడు పుట్టించాడట!?

> ''జనము ఒక్కటే; వారి కందరికి భాష ఒక్కటే ; వారు ఈ పని ఆరంభించి యున్నారు. ఇక మీదట వారు చేయదలచు ఏపని యైనను చేయకుండడానికి ఆటంకమేమియు నుండదు. గనుక మనము (దేవుడు కాక ఇంకా ఎవరో?) దిగిపోయి వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండ అక్కడి వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను. అలాగు యెహోవా అక్కడినుండి భూమి యందంతట వారిని చెదర గొట్టెను గనుక వారు ఆపట్టణమును కట్టుట మానిరి. దానికి బాబెలు అని పేరు పెట్టిరి; ఎందుకనగా అక్కడ యెహోవా భూజనులందరి భాషను తారుమారు చేసెను. . . . .''(ఆదికాండము 11/6-9).

మొదటిలో మనుష్య భాష ఒక్కటేనట!! అది ఏ భాషో? ఆదాము హవ్వలు ఏ భాష మాట్లాడే వారో!?

(((క్రొత్త నిబంధన)))

క్రొత్త నిబంధనలో ఒకే ఒక వ్యక్తి 'యేసుక్రీస్తు' (దేవుని కుమారుడు) యొక్క జీవిత విశేషాలు లిఖించ బడ్డాయి.

యేసుక్రీస్తు తన ప్రజలకిచ్చిన (యూదులకు) సందేశాలను, యేసు బోధనలను, యేసు జీవిత విశేషాలను . . . క్రొత్తనిబంధన ఆధారంగా విశ్లేషించడం జరిగింది.

క్రొత్త నిబంధన యందలి యేసు కార్యకలాపాలను, బోధనలను, యేసు శిష్యులు (అపోస్తలులు) చెప్పిన మాటలను విశ్లేషించడం జరిగింది. యేసు వ్యక్తిత్వం? యేసు ప్రవర్తన? యేసు నీతి? యేసు ఆదర్శం? . . . . . మొదలగు విషయాలపై క్రొత్త నిబంధన ఆధారంగా సత్యాన్వేషణ సాగింది. మిషనరీల మతవ్యాప్తికి ప్రేరణ ఎక్కడ నుండి లభిస్తున్నది? విగ్రహారాధన పట్ల, ఇతర మతాల పట్ల క్రైస్తవులకు అసహనం ఎందుకు?

((క్రొత్త నిబంధనలో సత్యమెంత?))

క్రొత్త నిబంధనలోని చారిత్రాత్మక విషయాలను గమనించినట్లయితే, అందులోని ముఖ్యసంఘటనలు, ముఖ్యంగా క్రీస్తుకు సంబంధించినవి, రెండు లేక మూడుసంవత్సరాల కాలానికి, ఒకే ఒక దేశానికి, ఇంకా దాదాపుగా ఒకేస్థలానికి మాత్రమే సంబంధించినవిగా కనిపిస్తాయి. అందులోనూ ముఖ్యవిషయాలపై పరస్పర విరుద్ధమైన, పొంతనలేని సమాచారం, ప్రకటనలు కనిపిస్తాయి.

ఒక కథలో పరస్పర సారూప్యమైన విషయాలు కొన్ని ఉన్నంతమాత్రాన, అటువంటి విషయాలను మాత్రమే లెక్కలోకి తీసుకొని దానిని నిజమని అనలేము. ముఖ్య సంఘటనలపై పరస్పర విరుద్ధమైన, పొంతనలేని విషయాలు ఉన్నట్లయితే, అది ఖచ్చితంగా అబద్ధమని, కల్పితమని నిరూపించబడుతుంది.

ఈ సువార్తలను కట్టుకథ అనడంకూడా సాధ్యంకాదు. ఇంత చారిత్రక పురుషుడి యొక్క వంశం గురించియైనా ఖచ్చితంగా చెప్పి ఉండాలి. తరువాత ఆయనగురించి కథలు అల్లినా వాటిని ప్రక్షిప్తాలుగా వర్ణించవచ్చు. కథలో కూడా ముఖ్య విషయాలలో పొంతన కనిపిస్తుంది. కానీ ముఖ్యవిషయాలలోనే సువార్తలమధ్య వైరుధ్యం కనిపిస్తుంది. అలాగే సత్యం ప్రపంచంలో ఎక్కడైనా ఒకటిగానే ఉంటుంది. సత్యం వివిధవ్యక్తుల ద్వారా చెప్పబడినందున పరస్పర విరుద్ధంగా ఉంటుందనుకోవడం అసాధ్యం. అలాగైతే సువార్తలు వ్రాసినారని చెప్పబడుతున్న అపోస్తలులు అసత్యవాదులు అయి ఉండాలి. లేకుంటే వారిపేరు మీద ఆపుస్తకాలు 'సువార్తలు' ఎవరైనా వ్రాసి చెలామణి చేసి ఉండాలి.

క్రొత్తనిబంధనలో 1.మత్తయి 2.మార్కు 3.లూకా 4.యోహాను, అనే నలుగురు వ్రాసినట్లుగా చెప్పబడిన నాలుగు క్రీస్తు చరిత్ర పుస్తకాలలో (వీటినే సువార్తలు అంటారు), విడివిడిగా వారిపేరుతో క్రీస్తు చరిత్ర వ్రాయబడింది. క్రొత్త నిబంధనలో సత్యమెంత ఉందో తెలుసుకోవాలంటే సువార్తలలోనే వెతకాలి. అందులోనే సత్యాన్వేషణ చేయాలి.

క్రీస్తు ఎవరి వంశానికి చెందినవాడు?

యోసేపుకు తండ్రి ఎవరు? యాకోబా? హేలీ నా?

మత్తయి సువార్త మొదటి అధ్యాయం యేసుక్రీస్తు వంశావళితో మొదలవు తుంది. లూకా సువార్త మూడవ అధ్యాయంలో కూడా ఏసుక్రీస్తు వంశావళి ఇవ్వబడింది. ఈ రెండింటియందలి ఏసు వంశావళి వివరాలు ఒకేవిధంగా

లేవు. మత్తయి సువార్త (1/6-16) లో, దావీదు మొదలుకొని మరియభర్త అయిన యోసేపు (యేసు తండ్రి), మరియు మరియకు పుట్టిన యేసు వరకు 28 తరాలుగా వంశావళి వ్రాయబడి ఉంది. అదేవిధంగా లూకా సువార్త (3/23-32) లో, యేసు మొదలుకొని యేసుయొక్క తండ్రిగా యెంచబడిన యోసేపు ద్వారా దావీదు వరకు 43 తరాలుగా వంశావళి వ్రాయబడింది. ఈ రెండు సువార్తలు పోల్చి చూసినట్లయితే, మనకు కనబడే పరస్పర విరుద్ధ విషయాలు 'సువార్తలు' ఇవి.

(మత్తయి 1/6-16) – ". . . . దావీదు సొలొమోనును కనెను సొలొమోను . . . . ను కనెను. . . . . .మత్తాను యాకోబును కనెను. యాకోబు మరియభర్తయైన యోసేపును కనెను, ఆమెయందు క్రీస్తు అనబడిన యేసు పుట్టెను." అని దావీదునుండి యేసు వరకు 28 తరాలుగా చెప్పబడింది.

(లూకా 3/23-32) – ". . . . . . . ఆయన (యేసు) యోసేపు కుమారుడని యెంచబడెను. యోసేపు హేలీకి, హేలీ మత్తతుకు . . . . మత్తతా నాతానుకు, నాతాను దావీదుకు పుట్టెను." అని యేసు మొదలుకొని దావీదువరకు (వెనుకకు) 43 తరాలుగా చెప్పబడింది.

యేసుక్రీస్తు వంశావళి విషయంలో మత్తయి, మరియు లూకా సువార్తలలోని వంశక్రమాలను తూలనాత్మక అధ్యయనం చేయడానికి, ఒకేచోట పట్టిక రూపంలో ఇవ్వడం జరిగింది. ప్రక్క పేజిలో చూడండి :-

మత్తయి ప్రకారం వంశావళి		లూకా ప్రకారం వంశావళి	
1.క్రీస్తు	23.యెహూషాపాతు	1.క్రీస్తు	23.నేరి
2.యోసేబు	24.ఆసా	2.యోసేపు	24.మెల్కీ
3.యాకోబు	25.అబీయా	3.హేలీ	25.అద్ది
4.మత్తాను	26.రెహబాము	4.మత్తతు	26.కోసాము
5.ఎలియాజరు	27.సొలొమోను	5.లేవి	27.ఎల్మదాము
6.ఎలీహూదు	28.దావీదు	6.మెల్కీ	28.ఏరు
7.ఆకీము		7.యన్న	29.యెహోషువ
8.సాదోకు		8.యోసేపు	30.ఎలీయెజెరు
9.అజోరు		9.మత్తతీయ	31.యోరీము
10.ఎల్యాకీము		10.ఆమోసు	32.మత్తతు
11.అబీహూదు		11.నాహోము	33.లేవి
12.జెరుబ్బాబెలు		12.ఎస్లి	34.షిమ్యోను
13.షయల్తీయేలు		13.నగ్గయి	35.యూదా
14.యెకొన్యా		14.మయతు	36.యోసేపు
15.యోషీయా		15.మత్తతీయ	37.యోనాము
16.ఆమోను		16.సిమియ	38.ఎల్యాకీము
17.మనష్షే		17.యోశేఖు	39.మెలెయా
18.హిజ్కియా		18.యోదా	40.మెన్నా
19.ఆహాజు		19.యోహన్న	41.మత్తతా
20.యోతాము		20.రేసా	42.నాతాను
21.ఉజ్జియా		21.జెరుబ్బాబెలు	43.దావీదు
22.యెహోరాము		22.షయల్తీయేలు	

పై వంశావళి పట్టిక పోల్చి చూస్తే:-

1) మత్తయి ప్రకారం మరియ భర్తయైన యోసేపుయొక్క తండ్రి యాకోబు.(క్రీస్తుకు పితామహుడు).

2)లూకా ప్రకారం మరియ భర్తయైన యోసేపు యొక్క తండ్రి హేలీ.(క్రీస్తుకు పితామహుడు).

3)మత్తయి ప్రకారం మరియభర్త యోసేపు- యాకోబుయొక్క కుమారుడు.

4)లూకా ప్రకారం మరియభర్త యోసేపు- హేలీ యొక్క కుమారుడు.

5)మత్తయి ప్రకారం క్రీస్తు దావీదుకుమారుడైన సొలొమోను సంతతివాడు.

6)లూకా ప్రకారం క్రీస్తు దావీదుకుమారుడైన నాతాను సంతతివాడు.

7)మత్తయి ప్రకారం దావీదునుండి యోసేపు వరకు 27 తరాలు. క్రీస్తును కలుపుకుంటే 28 తరాలు.

8)లూకా ప్రకారం దావీదునుండి యోసేబు వరకు 42 తరాలు. క్రీస్తును కలుపుకుంటే 43 తరాలు.

పైన పేర్కొన్నవి శారీరకమైన వంశక్రమంలోని విషయాలు. శారీరకమైన వంశక్రమంలోనే, పొంతనలేని, పరస్పర విరుద్ధవిషయాలు చెబితే, ఇక వారు చెప్పే 'దైవకుమారుడు' అనే పరలోక సంబంధమైన విషయం నిజమని ఎలా నమ్మాలి? అసలవి దైవసంబంధమైన సువార్తలా? లేక కట్టుకథలా? సువార్తలలో మత్తయి, లూకాలు చెప్పిన పైవిషయాలను గమనిస్తే, మత్తయి చెప్పింది నిజమైతే లూకా చెప్పింది అబద్ధం. లూకా చెప్పింది నిజమైతే మత్తయి చెప్పింది అబద్ధం. రెండూ నిజం కావడానికి వీలులేదు. కాబట్టి ఇద్దరూ అబద్ధాలు, కట్టుకథలు చెప్పినట్లు గ్రహించాలి. లేదా ఇద్దరూ వేర్వేరు క్రీస్తుల గురించి చెప్పి ఉండాలి.

మార్కు, యోహానులు తమ సువార్తల్లో వంశావళి విషయమై ఏమీ చెప్పలేదు. ఎందుకో? అసత్యాలతో ఆరంభమైన సువార్తల (యేసు చరిత్రలు)లో తరువాత విషయాలను సత్యాలని ఎలానమ్మగలం?

యేసుక్రీస్తు పరిశుద్ధాత్మ (Holy ghost) ద్వారా (మత్తయి సువార్త1/18,20; లూకా సువార్త1/35) దేవునికుమారుడిగా, మరియకు జన్మించినట్లయితే దావీదునుండి యోసేపువరకు వంశావళి వివరించవలసిన పని ఏముంది? యోసేపు మరియల దాంపత్యంలో జన్మించితేనే ఈ వంశావళి వర్తిస్తుంది. యోసేపుతో సంబంధంలేకుండా జన్మించినట్లయితే, యోసేపు వంశావళి ఏసుక్రీస్తుకు ఎలా వర్తిస్తుంది? తండ్రికి కొడుకుగాకుండా తాతకు (పితామహునికి) మనుమడు ఎలా అవుతాడు? యేసు తల్లియైన మరియకు, దావీదువంశానికి ఎలాంటి పూర్వపు సంబంధం లేదు. కాబట్టి యేసుక్రీస్తుకు దావీదువంశాన్ని ఆపాదించలేము.

ఒక అబద్దంతో మొదలెడితే దానిని కప్పిపుచ్చుకొనడానికి

మళ్ళీ అబద్దాలాడవ లసిందే !

సువార్తలు నాలుగింటిని పరిశీలిస్తే ముఖ్యమైన సంఘటనల వివరణల్లో, ఒక సువార్తలో చెప్పిన విషయాలపై మిగిలినవాటిలో ప్రస్తావనరాదు. ఎన్నో ముఖ్యవిషయాలపై పొంతనలేని పరస్పర వైరుధ్యవ్యాఖ్యలు, వర్ణణలు చోటుచేసుకున్నాయి. ఆవిధంగా – మత్తయి, మార్కు, లూకా, యోహాను– వ్రాసిన సువార్తలు నాలుగూ గమనిస్తే... అవి ఒకరికొకరు పరిచయంలేని వ్యక్తులు వ్రాసినవి, సంఘటనలకు ప్రత్యక్షసాక్షులు కానివారు వ్రాసినవి, తమతమ ఇష్టంవచ్చినట్లు వ్రాసుకున్న కట్టుకథలు...అనే విషయం స్పష్టమవుతుంది.

యేసు పరిచర్య (బోధన) ఎప్పుడు ప్రారంభించాడు?

బాప్తిస్మమిచ్చు యోహాను (మార్కు సువార్త 1/14) చెరపట్టబడిన తర్వాతనా?

లేక – బాప్తిస్మమిచ్చు యోహాను (యోహాను సువార్త 3/22-24) చెరపట్టబడక మునుపేనా?

యోహానును నమ్మాలా? – లేక – మార్కును నమ్మాలా?

ప్రసంగం కొండపైననా? లేక – కొండ క్రింద మైదానంలోనా?

కొండపై ప్రసంగం పేరుతో చెప్పబడుతున్న – ప్రఖ్యాతి చెందిన ప్రసంగం – కొండమీద ప్రసంగించాడని మత్తయి (5/8) ఉవాచ.

–కాదు– కొండమీద నుండి దిగివచ్చి, మైదానంలో ప్రసంగించాడని, లూకా (6/17) ఉవాచ.

మార్కు, యోహానులకు కొండ తెలియదు, ప్రసంగము తెలియదు. కొండమీదనా? మైదానంలోనా? ప్రసంగం నిజమని నమ్మాలంటే ఏది నిజమో తెలియాలి!! క్రైస్తవమిషనరీలు, తమ క్రూర కృత్యాలను మరుగుపరచుకోడానికై చీటికీ మాటికీ , గోరంతను కొండంతగా చేసి ఉటంకించే విషయం – కొండమీద ప్రసంగం. కొండమీద ప్రసంగం – కొండమీదనా . . . లేక . . . మైదానంలోనా – అనేవిషయాన్ని అటుంచితే – ప్రసంగవిషయాలలో సారం, 'నేతిబీరకాయలో నెయ్యి' వంటిదని, విచక్షణతో ఆలోచించే ఎవ్వరికైనా అర్థమవుతుంది.

పేతురు యేసును ఎరుగడా?

కోడి కూయక మునుపా? లేక – రెండు సార్లు కోడి కూయక మునుపా?

కోడి కూయకమునుపే 'యేసును నేనుఎరుగను' – అని పేతురు (మత్తయి 26/34) ముమ్మారు చెప్పాడా? ....లేక...

కోడి రెండు సార్లు కూయకమునుపే 'యేసును నేను ఎరుగను' – అని పేతురు ముమ్మారు (మార్కు సువార్త 14/30) చెప్పాడా? .....లేక.....

'యేసును నేను ఎరుగను' – అని కోడి కూయకమునుపే (యోహాను సువార్త 13/38) పేతురు ముమ్మారు చెప్పాడా? .....లేక....

'యేసును నేను ఎరుగను' – అని పేతురు ముమ్మారు చెప్పక మునుపే (లూకా సువార్త 22/34) కోడి కూయలేదా?

మత్తయి, లూకా, యోహానులు ఒక విధంగా చెబితే; మార్కు మరొక విధంగా చెప్పెను. ఇవన్నీ యేసు క్రీస్తు యొక్క అనుంగు శిష్యులు చెప్పిన విషయాలే !! ఎవరిది సువార్త ? ఎవరిది కువార్త ? ఎవరివి గాస్పెల్స్ ? ఎవరివి గాస్సిప్స్ ?

యేసును యూదా పట్టించాడా? లేక – యేసే లొంగి పోయాడా?

యూదా ద్రోహము చేయుచూ యేసును ఒకముద్దు పెట్టుకొనడం ద్వారా శత్రువులకు చూపించాడు – అని మార్కు(14/43-36), మత్తయి (26/49), లూకా (22/47,48) తమ సువార్తలు చెబుతున్నారు.

కాదు కాదు – 'యేసు సైనికులను చూడగానే, తనంతట తానే లొంగిపోయాడు' – అని యోహాను (18/3-12) సువార్త.

ఎవరిది నిజం? ఎవరిది అబద్ధం? వీరు ప్రత్యక్ష సాక్షులా? యేసు కథానిక రచయితలా?

యూదా వెండినాణాలు ఏమి చేశాడు?

దేవాలయంలో పారవేశాడా? పొలం కొన్నాడా?

యూదా ద్రోహానికి పాల్పడినందుకుగాను ఇయ్యబడిన ముప్పది వెండినాణాలను ఏమి చేశాడు?

ఆ వెండినాణాలను ప్రధానయాజకునికి తిరిగి ఇచ్చేశాడు; కాని, ఆయన తీసుకొననందున ఆ నాణాలను దేవాలయములో పారవేసి పోయి ఉరి పెట్టుకున్నాడు – అని మత్తయి (27/3-5) సువార్త.

కాదు కాదు ! – ఆ డబ్బులతో యూదా పొలంకొన్నాడు – అని లూకా (అపోస్తలులకార్యములు 1/1-18) సువార్త.

దేవాలయంలో పారవేశాడా? – లేక – పొలం కొన్నాడా? మత్తయిని నమ్మాలా? లేక – లూకాను నమ్మాలా?

యూదా ఎలా మరణించాడు?

ఉరి వేసుకున్నాడా? లేక – తలక్రిందులుగా పడి చచ్చాడా?

యూదా, తన తప్పు తెలుసుకొని, పాశ్చాత్తాపపడి – ప్రధానయాజకునికి తిరిగి ఇవ్వబోగా, ఆయన తీసుకొనడానికి తిరస్కరించాడట! కాని, యూదా ఆ వెండి నాణెములు దేవాలయములో పారవేసి, పోయి ఉరిపెట్టుకొన్నాడట! – ఇది మత్తయి (27/3-5) సువార్త.

ఇది అబద్ధమట!!

"యూదా ద్రోహమువలన సంపాదించిన రూకలనిచ్చి యొక పొలము కొనెను. అతడు తలక్రిందులుగా పడి నడిమికి బద్దలైనందున ఆతని ప్రేగులన్నియు బయటికి వచ్చెను............ ఆ పొలమును అకెల్దమ అనబడి యున్నది; దానికి రక్తభూమి అని అర్థము."– అని లూకా (అపోస్తలులు1/18,19) పేర్కొంటున్నాడు.

యూదా రూకలతో పొలం కొన్నాడా? లేక – దేవాలయంలో పారవేశాడా?

ఉరిపోసుకుని చచ్చాడా? లేక – తలక్రిందులుగా పడి నడిమికి బద్దలైనందున చచ్చాడా?

ఏది సత్యం – ఏది అసత్యం!? ఏది సువార్త – ఏది దుర్వార్త!?

ఫిలాతు ప్రశ్నలకు యేసు సమాధానం చెప్పాడా? లేక – మౌనంగా ఉన్నాడా?

ఫిలాతు ప్రశ్నలకు సమాధానం చెప్పడానికి యేసు తిరస్కరించాడట; మౌనంగా ఉన్నాడట! – ఇది మత్తయి (27/14) సువార్త. ఇది అసత్యమట!

ఫిలాతు ప్రశ్నలకు సమాధానంగా – తాను రాజునని! తనరాజ్యము ఇహసంబంధమైనది కాదని; సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు పుట్టితినని సమాధానం చెప్పాడట! – ఇది యోహాను (19/38) సువార్త.

ఎవరిని నమ్మాలి? ఎవరిని నమ్మకూడదు? ఎవరిమాటనిజం? మత్తయిదా? లేక – యోహానుదా?

సిలువను మోసిందెవరు? యేసు మోశాడా? లేక – సీమోను మోశాడా?

సిలువను కపాల స్థలమను చోటికి (గొల్గొతాకు) ఎవరు మోసుక వెళ్లారు?

– యేసు తనంతట తానే సిలువను మోసుకొని వెళ్లాడు – అని యోహాను (19/17) సువార్త!

– పల్లెటూరి నుండి వచ్చుచున్న కురేనీయుడైన సీమోను అనువాడు మోసుకొని వెళ్లాడు – అని లూకా (23/36), మార్కు (15/21), మత్తయి (27/32) సువార్తలు!

క్రైస్తవానికే చిహ్నంగా నిలిచిన సిలువను ఎవరు మోశారో ? సువార్త రచయితల మధ్యన ఏకాభిప్రాయం లేదు. ఎవరిది సత్యం? ఎవరిది అసత్యం? యేసు మోశాడా? లేక – సీమోను మోశాడా?

సిలువనెక్కించే ముందు యేసుకు(అపహాస్యంచేయడానికి) ఏ రంగు వస్త్రం తొడిగించారు?

ఊదారంగుదా? లేక - ఎర్రని రంగుదా?

- 'ఊదారంగు వస్త్రము తొడిగించారు'- అని మార్కు (15/17), యోహాను (19/2,3) సువార్తలు!
- 'ఎర్రని రంగు వస్త్రము తొడిగించారు'- అని మత్తయి (27/28,29) సువార్త!
- 'వస్త్రమేదీ తొడిగించిన సందర్భం లేదు'- అని లూకా (23/33) సువార్త!

ప్రత్యక్ష సాక్షులు చెప్పిన సత్యాలు ఇవి. ఎవరి రంగు వారు ఎంచుకున్నారు. ఎవరి కట్టుకథ వారిది. ఎవరిని నమ్మాలి? అందరినీ నమ్మాలా?

సిలువ వేయబోయేముందు త్రాగడానికి యేసుకు ఏమి ఇచ్చారు?

సిలువ వేయబోయేముందు ఆయనకు త్రాగడానికి ఏమి ఇచ్చారు? ఆయన పుచ్చుకోలేదట!!

- 'బోళము కలిపిన ద్రాక్షారసము (wine mixed withy a drug called myrrh) ఇచ్చారు'- అని మార్కు (15/23) సువార్త.
- 'చేదు కలిపిన ద్రాక్షారసము (wine mixed wity a bitter substance called gail) ఇచ్చారు'- అని మత్తయి (27/34) సువార్త.

ఇంత ఖచ్చితంగా విభేధిస్తున్నా . . .ఇద్దరివీ సువార్తలే!! ఇద్దరు చెప్పింది నిజమని నమ్మాల్సిందేనా?

క్రీస్తును సిలువవేసినపుడు ఆయనమీద వ్రాసి ఉంచిన లేఖనములో ఏమి వ్రాయబడింది?

ఈ విషయంపై నలుగురు అపోస్తలులు (సువార్త రచయితలు) నాలుగు విధాలుగా వివరించారు.

మత్తయి సువార్త (27/37):- "ఇతడు యూదుల రాజైన యేసు."[This is Jesus, the king of the Jews].

మార్కు సువార్త (15/26):- "యూదుల రాజైన యేసు." [The king of the Jews].

లూకా సువార్త (23/38):- "ఇతడు యూదులకు రాజు." [This is the king of the Jews].

యోహాను సువార్త (19/10):- "యూదుల రాజైన నజరేయుడగు యేసు." [Jesus of Nazareth, the king of the Jews].

ప్రత్యక్ష సాక్షులైతే ఇన్నివిధాలుగా వివరించే అవకాశంలేదు. ప్రజల్లో అప్పట్లో వ్యాపించిఉన్న వదంతుల ఆధారంగా ఈ నలుగురు వ్యక్తులు, నాలుగు రకాలుగా సువార్తల పేరుతో కట్టుకథలు అల్లినట్లుగా, స్పష్టమవుతున్నది. ఎవరో కాదు... స్వయాన శిష్యులమని చెప్పుకొనే వారు. 3 లేక 4 పదాలతో కూడుకున్న లేఖనాన్ని ఉన్నది ఉన్నట్లుగా, అందరూ కాకున్నా, ఏ ఇద్దరూ ఒకటిగా వ్రాయలేక పోయారంటే, వీరి మాటలను సువార్తలు అనవలెనా? ఇవి కట్టుకథలు కాక ఇంకేమిటి?

క్రీస్తును ఏ సమయానికి సిలువ వేశారు?

మూడవ గంటలోనా? లేక - ఆరవ గంట తర్వాతనా?

మార్కు సువార్త (15/14) ప్రకారం ఖచ్చితంగా మూడవ గంటలో [at the third hour] శిక్ష విధించా రట. అంటే ఉదయం 9 గంటలకు.

యోహాను సువార్త (19/14) ప్రకారం ఆరవ గంటవరకు [till about the 6th hour] శిక్ష విధించ లేదు. అంటే మధ్యాహ్నం 12 గంటల వరకు. మధ్యాహ్నం తర్వాతే శిక్ష వేసి ఉండాలి.

మత్తయి, లూకా ఇద్దరూ ఈ విషయంలో స్పష్టంగా చెప్పలేదు. ఎందుకనో? ఎవరిని నమ్మాలి? మార్కును నమ్మాలా? లేక, యోహానును నమ్మాలా? ఎవరు చెప్పింది నిజం? ఎవరు చెప్పింది అబద్ధం? ఇద్దరినీ నమ్మాలా? ఇది కట్టుకథకాక ఇంకేమిటి?

యేసు సిలువమీద మరణించేటపుడు పలికిన పలుకులు ఏవి?

యేసు సిలువమీద అంతిమ గడియల్లో అరచిన అరుపులు, పలికిన పలుకులు; తమ శిష్యులు, ప్రత్యక్ష సాక్షులు, సువార్తరచయితలు అయిన నలుగురు అపోస్తలులు చెప్పిన విధమిది.

మత్తయి సువార్త (27/46) ప్రకారం:- ఏసు " ఏలీ, ఏలీ, లామా సబక్తానీ " అని బిగ్గరగా కేక వేసెను. మత్తయి సువార్త (27/50): 'స్పాంజితో నీరు త్రాపిన తర్వాత ఏసు మరలా బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను'.

మార్కు సువార్త (15/34) ప్రకారం:- యేసు " ఎలోయీ, ఎలోయీ, లామా సబక్తానీ " అని బిగ్గరగా కేక వేసెను. మార్కు (15/37): స్పాంజితో నీరు త్రాపిన తర్వాత 'అంతట ఏసు గొప్ప కేక వేసి ప్రాణము విడిచెను'.

లూకా సువార్త (23/44-46) ప్రకారం:- యేసు గొప్ప శబ్దముతో కేకవేసి - 'తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నా' ననెను.

యోహాను సువార్త (19/30) ప్రకారం:- స్పాంజీ ద్వారా నీరు పుచ్చుకున్నాక ' సమాప్తమైనదని చెప్పి తల వంచి ఆత్మను అప్పగించెను'.

పైన ఉదహరించిన వారిలో, మత్తయి, మార్కు. . . . . ఇద్దరూ కూడా యేసు పలుకుల కు అర్థము – నాదేవా నాదేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి – అని చెప్పారు. మాటల యొక్క అర్థం ఎలా చెప్పినా, కనీసం, యేసు నోటి నుంచి వచ్చిన మాటలు, అరుపులు, పలుకులు, ఒకటిగా చెప్పబడలేదే! నలుగురూ నాలుగు విధాలుగా చెబుతున్నారు. స్పాంజీతో నీళ్ళు తాపినట్లు, అటుతర్వాత బిగ్గరగా కేకవేసినట్లు, చెప్పారు. చనిపోయేముందు నీరు ఆవిధంగా త్రాపడం ఒక ఆనవాయితీ కావచ్చు. లూకా, ఆ విషయం కూడా ప్రస్తావించలేదు.

ఆయన సిలువపైన పలికిన కడపలుకులు కూడా, నలుగురూ నాలుగు రకాలుగా చెప్పడం : ఇవేనా సువార్తలు? ఇవేనా దేవుని వాక్యాలు?

పైవిషయాలను గమనిస్తే సువార్త రచయితలు ఎవరైనా, ఏ కాలంలోని వారైనా, ప్రత్యక్షసాక్షులు మాత్రం కారని తెలుస్తున్నది.

అపోస్తలులు అనబడిన వారిలో, ఏసువెంట ఉండిఉంటే పేతురు [Peter] ఉండి ఉండాలి. కాని అతనిపై యేసు అనుయాయి అని, యేసుతో ఉన్నాడని నిందవేస్తే; మూడుసార్లు (మత్తయి సువార్త 26/69-74), నేనాయన నెరుగనని చెప్పి, కడకు శపించుకొనుటకును, ఒట్టు పెట్టుకొనుటకును కూడా వెనుకాడలేదు.

ఆవిధంగా, క్రీస్తు ప్రమాదంలో ఉన్నపుడు, కష్టసమయంలో ఉన్నపుడు క్రీస్తును గుర్తించకుండా, 'నేనాయననెరుగను' అని, క్రీస్తుతోటి పరిచయాన్నే నిరాకరించిన వ్యక్తి, తప్పుడు ప్రమాణం చేసినవ్యక్తి అయిన పేతురు చెప్పిన మాటలుకూడా సువార్తలో భాగంగానే నమ్మాలా?

పునరుత్థానమురోజు(మృతులలో నుండి లేచిన రోజు) యేసును చూడటానికి ఎవరెవరు వచ్చారు? ఏ సమయాన వచ్చారు?

మత్తయి సువార్త (28/1):-

ఏ సమయం?:- తెల్లవారుచుండగా వారములో మొదటిరోజు.

ఎవరెవరు?:- మగ్దలేని మరియయు, మరియొక మరియయు సమాధిని చూడవచ్చిరి.

మార్కు సువార్త (16/1-3):-

ఏ సమయం?:- సూర్యోదయమైనప్పుడు.

ఎవరెవరు?:- మగ్దలేని మరియ, యాకోబుతల్లియైన మరియ, సలోమేయు సమాధిని చూడవచ్చిరి.

లూకా సువార్త (24/1 ;24/10):-

ఏ సమయం?:- ఆదివారం తెల్లవారుచుండగా.

ఎవరెవరు?:- మగ్దలేని మరియయు, యోహన్నయు, యాకోబుతల్లియైన మరియయువారితో కూడా ఉన్న ఇతర స్త్రీలును.

యోహాను సువార్త (20/1):-

ఏ సమయం?:- ఆదివారం తెల్లవారుచుండగా.

ఎవరెవరు?:- మగ్దలేని మరియ, ఒకటే వచ్చిందట! 'పేతురు, ఇంకొకశిష్యుడు కొంచెం దూరంవరకు వచ్చి మళ్ళీ వెనక్కు వెళ్ళారట.

పైన పేర్కొన్న నలుగురు ప్రత్యక్షసాక్షుల సాక్షాలు ఆధారంగా ఏమని అర్థంచేసుకోవాలి? తెల్లవారుచుండగానా? చీకటిగా ఉన్నపుడా? సూర్యోదయమైనపుడా?

ఎందరు వెళ్ళారు? మత్తయి చెప్పినట్లుగా ఇద్దరా? మార్కు చెప్పినట్లుగా ముగ్గురా? లూకా చెప్పినట్లుగా ముగ్గరికంటే ఎక్కువమంది వెళ్ళారా? లేక, యోహాను చెప్పినట్లు ఒక్కరేనా?

అప్పట్లో మగ్దలేని మరియ పేరు అందరికీ బాగా తెలిసినపేరు కావచ్చు.(ఏసు మగ్దలేని మరియల మధ్య సంబంధాల గురించి ఎన్నో ఆరోపణలు ఉన్నాయి) అందువల్ల నలుగురు సువార్త రచయితలు, ఆమె పేరుతో మాత్రం ఏకీభవిస్తున్నారు. తమ కథనాలలో మిగిలిన పేర్లతో ఏకీభవించడంలేదు.

సమాధి వద్ద దేవదూతలు ఎందరు ఉన్నారు? ఎక్కడ ఉన్నారు?

ఒక్కరా? ఇద్దరా? బయటా? లోపలా?

మత్తయిసువార్త (28/2):- 'ఇదిగో ప్రభువు దూత పరలోకమునుండి దిగివచ్చి, రాయి పొర్లించి దానిమీద కూర్చుండెను; అప్పుడు మహాభూకంపము కలిగెను'.

మార్కు సువార్త (16/5,6):- 'అప్పుడు వారు సమాధిలో ప్రవేశించి, తెల్లని నిలువుటంగీ ధరించుకొని యున్న యొక పడుచువాడు కుడివైపున కూర్చుండుట చూచి మిగుల కలవరపడిరి'.

లూకా సువార్త (24/4):- 'ప్రకాశమానమైన వస్త్రములు ధరించిన యిద్దరు మనుష్యులు వారియొద్ద నిలువబడిరి'.

యోహాను సువార్త (20/12):- 'తెల్లని వస్త్రములు ధరించిన యిద్దరు దేవదూతలు యేసు దేహము ఉంచబడిన స్థలములో తలవైపున ఒకడును కాళ్ళవైపున ఒకడును కూర్చుండుట కనబడెను'.

పైన పేర్కొన్న నలుగురి మాటలు ఆలకించాక మనకు అర్థమయ్యేదిమిటి? దేవదూతలు ఒక్కరా, ఇద్దరా? లోపలా, బయటా? కాళ్ళవద్దనా, తలవద్దనా? కూర్చున్నారా, నిలుచున్నారా? మగదేవదూతలా, ఆడదేవదూతలా? పడుచువారా, ముసలివారా? ఈ ప్రశ్నలకు అపోస్తలుల జవాబులు, ఒక్కొక్కరివి ఒక్కోవిధంగా ఉన్నాయి.

కానీ ఈ సాక్ష్యాలే, సువార్తలకు ఆధారాలు; మార్చడానికి వీలులేని దేవుని వాక్యాల పేరుతో ప్రపంచంమీద ఇంతకాలంగా రుద్దబడుతున్న కట్టుకథలు.

పునరుత్థానము తర్వాత యేసు ఎవరెవరికి కనబడ్డాడు?

శిష్యులతో ఎక్కడ సమావేశమయ్యాడు?

మత్తయి కథనం ప్రకారం సమాధిద్వారంవద్ద (28/6-7) బండరాతిపై కూర్చున్న దేవదూత సూచనమేరకు... ఇద్దరు మరియలు శిష్యులకు (28/9,10) తెలియ జేయడానికి వెలుతూ ఉండగా, స్వయంగా యేసు వారికి కనిపించి -"నా సహోదరులు (శిష్యులు) గలిలయకు వెళ్ళాలి, అక్కడ నేను వారిని చూస్తాను"- అని తన శిష్యులకు చెప్పమని వారితో చెపుతాడు.

మత్తయి సువార్త (28/16): " పదనొకండు మంది శిష్యులు యేసు తమకు నిర్ణయించిన గలిలయ లోని కొండకు వెళ్ళిరి; వారు ఆయనను చూచి ఆయనకు మ్రొక్కిరి గాని, కొందరు సందేహించిరి." చెప్పిన ప్రకారం గలిలయలో కలిశారట!

యోహాను సువార్త (20/19) కథనం ఇంకో విధంగా ఉంది:- "ఆరోజుసాయంత్రం, శిష్యులు యూదులకు భయపడి తాము కూడియున్న ఇంటి తలుపులు మూసికొని యుండగా ఏసు వచ్చి వారి మధ్యన నిలిచి"-- ప్రత్యక్షమయ్యాడట.

లూకా (24/33-36) ఖచ్చితంగా- పదునొకొండుగురు శిష్యులకు మరియు వారితో కూడి యున్న వారికి, ఆసాయంత్రం యెరూసలేములో క్రీస్తు ప్రత్యక్షమయ్యాడట.

మార్కు కథనం (16/1-7) ప్రకారం - 'పదునొకండుమంది శిష్యులు గలిలయలో భోజనాని కి కూర్చున్నపుడు ఆయన వారికి ప్రత్యక్షమై, తాను లేచిన తర్వాత తన్ను చూచిన వారి మాట నమ్మనందున వారి హృదయకాఠిన్యము నిమిత్తము వారి గద్దించెను' - అని అంటాడు.

యేసు తన శిష్యులను గలిలయ కొండపై కలిశాడా? శిష్యులు యూదులకు భయపడి ఒక ఇంటిలో తలుపులు వేసికొని యుండగా, ముందుగా అనుకోకుండా, యెరూషలేములో వారిని కలిశాడా? ఏసు పునరుత్థానాన్ని నమ్మకుండా, గలిలయ కొండకు రమ్మన్నా రాకుండా యెరూషలేములో హాయిగా భోజనం చేస్తుండగా శిష్యులను ఏసు కలిశాడా? ఈ ప్రశ్నలకు ఎవరి సమాధానం వారిది. ఒకరి సాక్ష్యాన్ని ఇంకొకరు నాశనం చేసుకున్నారు. ఈవిధంగా, ఎలాచూసినా క్రీస్తు రహస్యంగానే తన శిష్యులను కలవడం జరిగింది.

పౌలు మాత్రమే (1.కొరింథీయులకు 15/6) - యేసు 'ఐదు వందలకు ఎక్కువైన సహోదరులకు ఒక్క సమయమందే కనబడెను'- అని చెప్పడం జరిగింది. ఆవిషయం పౌలు చెబుతున్నాడుగానీ, ఆ ఐదువందలమందిలోని వారు కాదు. అందరికీ కనబడ్డాక చివరిగా తనకు కనబడ్డాడట. పునరుత్థానం జరిగినప్పుడు, జరిగినట్లు చెప్పబడిన విషయాన్ని ఏ వ్యక్తి (పౌలు) నమ్మలేదో, ఆవ్యక్తే మనలను నమ్మమని చెప్పడం, అవివేకం కాక ఏమవుతుంది. ఒక వ్యక్తి, ఒక విషయమై తన అభిప్రాయాన్ని మార్చుకొనేందుకు కారణం ఉండవచ్చుగానీ, నిజాలను వెళ్ళడించేటపుడు, రెండువిధాలుగా చెబితే, నిజం అబద్దమై, అసంబద్ధమైపోతుంది.

స్వర్గారోహణ ఎక్కడనుండి?

యెరూసలేము నుండియా? బెతనియ నుండియా?

కడపటి వృత్తాంతమైన, క్రీస్తు స్వర్గారోహణ విషయంపై సువార్త రచయితలు ఏమంటున్నారు?

ఎలాగూ సశరీరంగా పరలోకమునకు (స్వర్గానికి) వెలుతున్నపుడు, యూదుల వలన ఏర్పడిన భయాందోళనలకు ఇక తావుండరాదు. ఈవిషయమే భవిష్యత్తులో శిష్యుల కార్యకలాపాలకు గట్టి నిదర్శనం కావాలి. అవిశ్వాసుల అనుమానాలు పటాపంచలు కావాలి. కేవలం కొద్ది మంది శిష్యులమధ్యలో చేసిన ప్రకటనలైనా, వాగ్దానాలైనా, గెలిలయకొండలో ఏదో ఒక మూల శిష్యులతో సమావేశం అయినా, లేక యెరూసలేములో తలుపులు వేసుకొని ఇంట్లో రహస్యంగా జరిగిన కూటమి అయినా, ప్రజలందరికీ నిదర్శనం కాజాలదు. కనీసం, శిలువ వేయబడినట్లు చెప్పబడుతున్నంతగా......ప్రజాసమక్షంలో అయినా స్వర్గారోహణ జరిగి ఉంటే, యూదులంతా క్రీస్తును విశ్వసించి, ఆనాడే క్రైస్తవులుగా మారి ఉండేవారు.

అక్కడి ప్రాంతపు యూదులు, ఇప్పటికీ క్రీస్తుకు సంబంధించిన నూతన నిబంధన కథనాలను, నమ్మడంలేదంటే, అందులో ఏదో నమ్మలేని విషయం ఉండాలి.

క్రొత్తనిబంధనలో, క్రీస్తు పరలోకారోహణ (స్వర్గారోహణ) విషయాన్ని గమనిస్తే:- మత్తయి యోహాను లు ఒక్క మాట కూడా చెప్పలేదు.

స్వర్గారోహణ నిజమైతే, ఇతర విషయాలను, మహిమలను సూక్ష్మాతిసూక్ష్మంగా, వారివారి ఇష్టమొచ్చినట్లు తమకథనాలలో వివరించిన మత్తయి, యోహాను ఇద్దరూ స్వర్గారోహణ గురించి ఎందుకు ప్రస్తావించలేదు?

మార్కు సువార్తరచయిత ఒకే ఒక్క మాటలో అంతటి స్వర్గారోహణ కథనాన్ని ముగిస్తాడు. లూకా కూడా తన కథనాన్ని ఒక్క మాటలో ముగిస్తాడు. మార్కు, లూకా ప్రత్యక్ష సాక్షులైన అపోస్తలులే కాబట్టి ఎక్కడ నుండి స్వర్గానికి వెళ్ళాడనే విషయం మీదనైనా, ఆవిషయం ప్రస్తావించిన వారిద్దరి మధ్యనైనా ఏకాభిప్రాయం ఉండాలి. భిన్న అభిప్రాయాలకు, భిన్న కథనాలకు అవకాశం ఉండరాదు.

మార్కు (16/14) కథనం ప్రకారం; పదనొకండు మంది శిష్యులు యెరూసలేములో భోజనమునకు కూర్చున్నపుడు, ఆయన (ఏసు) వారికి ప్రత్యక్షమైనట్లు చెప్పబడింది. విషయాన్ని కొనసాగిస్తూ, చిన్నపిల్లలు కథ ముగించినట్లుగా (16/19)-- ''ఈలాగు ప్రభువైన యేసు వారితో మాటలాడిన తర్వాత పరలోకమునకు చేర్చుకొనబడి, దేవుని కుడి పార్శ్వమున ఆశీనుడయ్యెను''--అని ముగిస్తాడు.

లూకా కథనం అందుకు భిన్నంగా ఉంది. క్రీస్తు స్వర్గారోహణం, బెతనియ నుండి జరిగిందట! లూకా (24/50,51)-''అయన బెతనియ వరకు వారిని తీసుకొనిపోయి చేతులెత్తి వారిని ఆశీర్వదించెను. వారిని ఆశీర్వదించుచుండగా, ఆయన వారిలో నుండి ప్రత్యేకింపబడి పరలోకమునకు ఆరోహణుడాయెను''--అని ముగిస్తాడు.

మార్కు ప్రకారం క్రీస్తు యెరూసలేము నుండి స్వర్గారోహణుడయ్యాడు.

లూకా ప్రకారం క్రీస్తు బెతనియ నుండి స్వర్గారోహణుడయ్యాడు.

సంఘటనలకు ప్రత్యక్ష సాక్షులైతే, ఇన్ని విభిన్నకథనాలకు తావివ్వరు. ప్రత్యక్ష సాక్షులే భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చితే, వారు చెప్పే విషయాలు సత్యాలని నమ్మడం ఎలా?

యేసు పుట్టుక, పునరుత్థానము, స్వర్గారోహణం .... క్రైస్తవ నమ్మకాలలో ముఖ్యమైనవి. అటువంటి ముఖ్యమైన స్వర్గారోహణ విషయంలో మత్తయి, యోహాను ఎందుకు మౌనం వహించారు? ఆవిషయం ప్రస్తావించిన లూకా, మార్కు ఇద్దరూ ఒకేఒక్క వాక్యంలో పరస్పర భిన్న కథనాలు వినిపించారేమిటి!? ఇక నమ్మమంటే ఎవరు చెప్పిన వాక్యాలు నమ్మాలి?

యేసు ఒక గాడిదనెక్కాడా? లేక రెండు గాడిదల నెక్కాడా?

''. . . . . . . నీ రాజు నీతిపరుడును రక్షణ గల వాడును దీనుడునై గాడిదను గాడిదపిల్లను ఎక్కి నీ వద్దకు వచ్చుచున్నాడు.'' – అని ధర్మశాస్త్రము (పా.ని: జెకర్యా 9/9) నందు చెప్పబడి యున్నది.

రెండుగాడిదల మీద ఎలా కూర్చుంటాడో!? ధర్మ శాస్త్ర ప్రకటన నెరవేరడానికట!! ధర్మశాస్త్రం కొరకైనా యేసు గాడిద ఎక్కాల్సిందేనా!?

– ఇశ్రాయేలుకు రాజుగా అభిషిక్తుడు కాబోయే వ్యక్తి కంచరగాడిదపై (mule) సవారీ అయి ఊరేగింపుగా తీసుకొని పోతారట!! అది ఆచారము. దావీదు యొక్క పుత్రుడైన సొలొమోనును కూడా కంచర గాడిద మీద ఎక్కించి గిహోనుకు తీసుకొనిపోయి అభిషిక్తుణ్ణి చేశారు. (పా.ని: 1.రాజులు 1/33,34).

క్రొత్తనిబంధన ఏమంటున్నది?

'' . . . . యేసు ఒక చిన్న గాడిదను కనుగొని దానిమీద కూర్చుండెను.'' అని యోహాను (12/15) తన సువార్తలో పేర్కొన్నాడు.

''శిష్యులు వెళ్ళి యేసు తమకు ఆజ్ఞాపించిన ప్రకారము చేసి, ఆ గాడిదను దాని పిల్లను తోలుకొని వచ్చి వాటిమీద తమ బట్టలు వేయగా ఆయన బట్టల మీద కూర్చుండెను.'' – అని మత్తయి (21/6,7) తన సువార్తలో పేర్కొన్నాడు.

''వారు ఆ గాడిద పిల్లను యేసు నొద్దకు తోలుకొనివచ్చి, తమ బట్టలు దానిపై వేయగా ఆయన దానిమీద కూర్చుండెను.'' – అని మార్కు (11/7) తన సువార్తలో పేర్కొన్నాడు.

''. . . . . వారు యేసు నొద్దకు దానిని తోలుకొని వచ్చి, ఆ గాడిద పిల్లమీద తమ బట్టలు వేసి, యేసును దానిమీద ఎక్కించి . . . . . '' – అని లూకా (19/35) తన సువార్తలో పేర్కొన్నాడు.

మార్కు, లూకా, యోహానులు – ముగ్గరూ, యేసు ఒక గాడిద పిల్లమీద ఎక్కినట్లు చెప్పారు. బహుశా ఈ ముగ్గురికీ పాతనిబంధనలో 'గాడిద మరియు గాదిదపిల్ల మీద ఎక్కి వస్తాడని' చెప్పబడిన విషయం తెలియదు కాబోలు!!

మత్తయి మాత్రం ధర్మశాస్త్ర నిరూపణ చేస్తూ – యేసు గాడిదను, గాడిదపిల్లను రెండింటినీ ఏకకాలంలో ఎక్కి సవారీ చేసినట్లు చెప్పాడు.

ఎవరిది సువార్త? ఎవరిది దుర్వార్త? ఎవరిది సత్యం? ఎవరిది అసత్యం?

మామూలు వ్యక్తులైతే ఒక గాడిదనే ఎక్కగలరు. కానీ యేసు అంతటివాడు కూడా ఒకేగాడిదను ఎక్కి సవారీ చేయడమేమిటి!? – అని భావించి రెండు గాడిదలు ఎక్కినట్లు చెప్పడం . . . . . హాస్యాస్పదం.

ఎన్ని దెయ్యాలు? ఎంతమందికి పట్టినవి?

ఇద్దరు వ్యక్తులకా? లేక – ఒకే వ్యక్తికా?

– ఇద్దరు వ్యక్తులకు దెయ్యాలు పట్టినవట! యేసు ఆ దెయ్యాలకు పందుల మందలోనికి వెళ్ళేటందుకు అనుమతి నిచ్చాడట! ఆ పందుల మందంతయు

సముద్రములోనికి పారిపోయి నీళ్ళలో పడి చచ్చిందట! - ఇది మత్తయి (8/28-34) సువార్త కథనం. కాని-

- ఒకే వ్యక్తికి అనేక దెయ్యాలు పట్టాయట! ఆ దెయ్యాలు పందులమందలోనికి వెళ్ళేటందుకు యేసు అనుమతి ఇచ్చాడట! ఆ పందుల మందంతయు సముద్రములోనికి పారిపోయి నీళ్ళలో పడి చచ్చిందట! - ఇది లూకా (8/26-39), మార్కు (5/1-20) సువార్తల కథనం.

ఈ పందులు దెయ్యాల కథ ఎవరినుండి విన్నారో!? - యేసు చరిత్రలో చేర్చారు.

యోహానుకు ఆ కథ ఎవరూ చెప్పినట్లులేదు. ఆయనకు ఆ కథ తెలియదు. మత్తయి, మార్కు, లూకాలు . . కనీసం ముందుగా మాట్లాడుకొని రాసి ఉంటే విషయ విరోధాలు ఉండివి కాదు.

ఒక వ్యక్తికి దయ్యాలు పట్టాయా? లేక - ఇద్దరు వ్యక్తులకు పట్టాయా? మత్తయి సువార్త నమ్మాలా? లేక - లూకా, మార్కు సువార్తలను నమ్మాలా? ఎవరిది సత్యం? ఎవరిది అసత్యం?

పైన వివరించినవి కొన్ని మాత్రమే!! అనేక విషయ విరోధాలతో కూడుకున్న ఇటువంటి కట్టుకథలు సువార్తలా? దైవ వాక్కులా? పాఠకులే న్యాయనిర్ణేతలు.

((దైవ వాక్కులా? లేక - సొంత కథలా?))

ఈ కథల్లో సువార్త ఏది? సత్యమేది? అసత్యమేది?

(అనగనగా ఒక దేశం. ఆ దేశంలో ఒకానొకడు. దేశంలో భయంకర భూకంపము వచ్చిందని చెపుతున్నాడు. ఆ ఒక్కడే ఆ విషయం చెపుతున్నాడు. ఇంకెవ్వరూ ఒక్క మాట కూడా చెప్పడం లేదు. నిజమైతే వారందరూ మౌనంగా ఎందుకుంటారు? ఆ భయంకర భూకంపం గురించి గాని, భూమి బ్రద్దలయిన విషయం గాని ఎవరి అనుభవాలు వారు వివరించి ఉండాలి! దేశంలో ఆ ఒక్కడూ తప్ప, ఇంకెవ్వరూ ఆ విషయం చెప్పడంలేదు. ఆ విషయం చెప్పినవాడి మానసిక స్థితి ఏమిటో!!)

ఇలాంటి కథలే క్రొత్తనిబంధనలో సువార్తకారులు (అపోస్తలులు) చెప్పినవి. ఎవరి కథలో వాళ్ళకు అంత స్వాతంత్ర్యము ఉంది. ఎవరి ఇతివృత్తము వారిది. ఎవరి కథ వారిది. కథలోని పాత్రలు సంఘటనలు పరస్పరం ప్రభావితం చేయబడడం జరిగింది. కాని - ఒకరి సువార్తతో ఇంకొకరిది పోల్చినపుడు అన్నీ పరస్పర వ్యతిరేక విషయాలే!! అన్నీ అస్పష్టతలే!!

వీటిలో ఏది సువార్తో! ఏది సత్యమో! ఏది అసత్యమో! పాఠకులే న్యాయనిర్ణేతలు.

మరియ నిష్కళంక, పవిత్ర గర్భము గురించి సువార్త రచయితలు ఏమంటున్నారు?

దేవదూత యోసేపుకు స్వప్నమందు ప్రత్యక్షమాయెనా? లేక - మరియకు మేల్కొని ఉండగా ప్రత్యక్షమాయెనా?

మరియ నిష్కళంకంగా పవిత్రంగా గర్భంధరించిన విషయం మార్కు, యోహానుల సువార్తలలో లేనేలేదు. మత్తయి, లూకాలు మాత్రం అవిషయాన్ని తమ సువార్తలలో పొంతనలేకుండా చెబుతారు.

మత్తయి సువార్త(1/20-21) ప్రకారం ఒకదేవదూత యోసేపుకు స్వప్నమందు ప్రత్యక్షమై అవిషయము చెప్పడం జరిగింది.

లూకా సువార్త(1/26-31) ప్రకారం ఒకదేవదూత మరియకు 'నిద్రలోకాకుండా' మేల్కొనిఉన్నపుడే ఆ విషయము చెప్పడం జరిగింది.

ఇందులో సందేహాలు.....! దేవదూత మరియకు చెప్పినవిషయం మత్తయికెందుకు తెలియదు? దేవదూత యోసేపుకు చెప్పినవిషయం లూకాకు ఎందుకు తెలియదు? మార్కు, యోహానులు ఆ విషయం ఎందుకు ప్రస్తావించలేదు? ఏసు జననంలోని ముఖ్యఘట్టం వారికి ప్రముఖవిషయంగా అనిపించలేదా? ఇది మొట్టమొదటి దైవీ సంఘటన. అంతేకాక మొట్టమొదటి పరలోకసంబంధమైన సంఘటన. ఈవిషయం మార్కు, యోహాను లకు అసలే తెలియదా? లేక, అది వారు నమ్మలేదా? వివాదాస్పదం అనిపించిందా? మత్తయి, లూకాలు చెప్పిన విషయాలు కూడా ఎవరి కట్టుకథ వారిది; ఎవరి అబద్ధాలు వారివి; ఇద్దరి కట్టుకథల్ని మనం జోడించి చూసుకొని నిజమని నమ్మాలా ? అటువంటి

కూడికలు, తీసివేతలు, మనంతట మనంగా చేసుకొని సువార్తలను దైవవాక్కులుగా గ్రహించాలా?

ఎవరి కథలో వాళ్ళకు అంతస్సూత్రము ఉంది. కాని – పోల్చి చూస్తే అస్పష్టతే! అసత్యాలే!

యేసుక్రీస్తు ఎక్కడ జన్మించాడో?

బెత్లెహేమును యేసుక్రీస్తు జన్మస్థలంగా మలచడం వెనుక ఉన్న బలమైన కారణం . . . పాతనిబంధన (మీకా 5/2) లో 'రక్షకుడు బెత్లెహేములో పుడతాడ' ని చెప్పడం. దీనికి అనుగుణంగా సువార్త రచయితలు తమతమ కథలను మలచుకున్నారు.

లూకా (రెండవ అధ్యాయము) కథనం ప్రకారం – మరియ నజరేతులో ఉండగానే గర్భం ధరించిందట! తర్వాత, కైసరు ఔగుస్తు [Ceasar Agustus] జనగణనకు ఆదేశించినందున, జనగణనలో వ్రాయబడుటకు బెత్లెహేముకు యోసేపు వెంట వెళ్ళిందట! అక్కడే ప్రసవించిందట!– ఇది లూకా వర్ణన.

మత్తయి (ఒకటవ అధ్యాయము) కథనం ప్రకారం – యేసు తల్లితండ్రులు బెత్లెహేములో ఉండగా, మరియ గర్భంధరించిందట! తర్వాత అక్కడే ప్రసవించిందట!– ఇది మత్తయి వర్ణన.

యోసేపు తనభార్యతో కలిసి నజరేతు నుండి బెత్లెహేము వెళ్ళడానికి, జనగణనను ఒక కారణంగా లూకా ప్రస్తావించాడు. జనగణన లేకుంటే, మరియ నజరేతులోనే ఉండిపోయేది. అక్కడే ప్రసవించేది. మత్తయి ఆ ప్రస్తావనే తేలేదు. మరియ గర్భంధరించడం, ప్రసవించడం– బెత్లెహేములోనే జరిగిందని మత్తయి వాదం.

యోహాను (7/41,42), మార్కు (1/9) ఇద్దరూ, – యేసు బెత్లెహేములో పుట్టినట్లుగా మాటవరుసకు అయినా ప్రస్తావించలేదు. నజరేతులోనే పుట్టినట్లుగానే సూచించే విధంగా ప్రస్తావించారు. వీరికి పాతనిబంధన విషయం తెలియదు కాబోలు!! తెలిసి ఉంటే ఈ విషయం పైన వీరెన్ని కట్టుకథలు అల్లేవాళ్ళో!!

ఎవరి ఇతివృత్తం వారిదైనప్పుడు కథల్లో పోలిక ఎందుకు ఉంటుంది?

జ్ఞానుల కథ నిజమా? గొర్రెల కాపరుల కథ నిజమా?

మత్తయి తన రెండవ అధ్యాయంలో (2/1-12): తూర్పుదేశపు జ్ఞానులు యెరూషలేముకు రావడము – ఆయన నక్షత్రమును చూచి ఆమార్గాన పూజింప వచ్చితిమని చెప్పి... యూదుల రాజుగా పుట్టిన వాడెక్కడ నున్నాడు... అని అడగడం – తను కూడా పూజింపడానికి వీలుగా తెలుసుకున్న విషయాన్ని, తనకు కూడా తెలియజేయమని హేరోదు ఆ జ్ఞానులతో చెప్పడం – జ్ఞానులకు నక్షత్రం మార్గదర్శనం చేయడం – జ్ఞానులు ఆ ఇంటిలోనికి వచ్చి తల్లియైన మరియను, ఆశిశువును (యేసును) దర్శించుకోవడం – తిరుగు ప్రయాణంలో వారు (జ్ఞానులు) హేరోదు నొద్దకు వెళ్ళవద్దని స్వప్నమందు దేవుని చేత వారికి బోధింపబడడం– అందువలన వారు మరొక మార్గాన వెళ్ళడం. . . సవివరంగా పేర్కొన్నాడు.

ప్రభువు దూత (మత్తయి సువార్త 2/13) స్వప్నమందు యోసేపునకు ప్రత్యక్షమై...హేరోదు నుంచి శిశువునకు ప్రమాదాన్ని తప్పించడానికి, శిశువును తీసుకొని ఐగుప్తునకు (ఈజిప్టు) పారిపొమ్మని చెప్పెను. . . . .ఈవిషయాలను మత్తయి ఒక్కడే ప్రస్తావించాడు. మరెవ్వరూ ప్రస్తావించలేదు.

లూకా తన రెండవ అధ్యాయంలో (2/8-18): ప్రభువు దూత పొలములో గొర్రెల కాచుకుంటున్న గొర్రెల కాపరులకు ప్రత్యక్షమై – క్రీస్తు జననం గురించి తెలియ జేసినట్లు – ఆ దూత పరలోక సైన్యసమూహంతో పరలోకమునకు వెళ్ళడాన్ని గొర్రెలకాపరులు చూచినట్లు –తర్వాత గొర్రెల కాపరులు బెత్లెహేము వరకు వెళ్ళి ఆ శిశువును దర్శించుకున్నట్లు – చూచిన తర్వాత, తాము చూచిన, వినిన విషయాన్ని గొర్రెలకాపరులు పలువురికి చెప్పినట్లు..... వివరంగా ప్రస్తావించాడు. . . .. .ఈవిషయాన్ని లూకా మాత్రమే ప్రస్తావించాడు. మరెవ్వరూ ప్రస్తావించలేదు.

జ్ఞానులకు ఒక నక్షత్రం మార్గదర్శనం చేయడం – మామూలు విషయం కాదు. దైవీ సంఘటన. ప్రభువు దూత హేరోదు దుష్టపన్నాగము గురించి, జ్ఞానులకు మరియు యోసేపుకు, ముందే తెలియజేయడం దైవీ సంఘటన. ఇంతటి దైవీ సంఘటనలు, మత్తయికి తప్ప, మిగిలిన సువార్త రచయితలకు ఎందుకు తెలియదు?

గొర్రెల కాపరులకు దేవ దూత ప్రత్యక్షం కావడం; పరలోక సైన్యాలతో కూడిన ఆ దేవదూత పరలోకానికి వెళ్ళడాన్ని ఆ గొర్రెలకాపరులు చూడడం ; సామాన్యవిషయాలు కాదు. దైవీ సంఘటనలు. ఇంతటి పరలోక ప్రాధాన్యత గల విషయాలు, లూకాకు తప్ప, మిగిలిన సువార్త రచయితలకు ఎందుకు తెలియదు?

ఇవి వారి ఊహాలోకాలలో జనించిన సంఘటనలు. వారివారి మస్తిష్కాలలో జనించినవి. ఒకరి ఊహలు ఇంకొకరికి ఎలా తెలుస్తుంది. ఎవరి ఇతివృత్తం వారిది!

మత్తయి ప్రకారం దేవదూత జ్ఞానులతో – హేరోదు వద్దకు వెళ్ళకుండా వేరే మార్గాన వెళ్ళమని చెప్పెను. అదే విధంగా హేరోదు నుంచి రక్షించుకోవడానికి, ఐగుప్తుకు పారి పొమ్మని యోసేపుకు చెప్పెను. (యేసు జనన విషయాన్ని రహస్యంగా ఉంచడం – దీని ఉద్దేశ్యం).

కాని, లూకా ప్రకారం – గొర్రెల కాపరులు, తాము చూచిన విషయాన్ని (ఏసు దర్శనం) జనులందరకూ తెలియ జేశారు. హేరోదుయొక్క ప్రస్తావన

లేదు! రహస్యం లేదు! ఐగుప్తుకు పారిపోయిన విషయం లేదు.

మత్తయి చెప్పిన విషయాలు లూకాకు తెలియవు. లూకా చెప్పిన విషయాలు మత్తయి కి తెలియదు. ఈ ఇద్దరు చెప్పిన విషయాలు మార్కుకు, యోహానుకు తెలియవు.

మత్తయిది స్వప్నలోకం : లూకాది ఊహాలోకం

దేవుడినుండి భూమిమీద దైవకార్య నిమిత్తమై ఎంచుకొనబడిన వారికి, సకాలములో సందేశాలు, హెచ్చరికలు, సూచనలు... అందించే విషయంలో దేవదూతల పాత్ర ముఖ్యమైనది. వీరే పరలోకదూతలు. ఇహలోకానికి సందేశవాహకులు. ఇటువంటి దేవదూతలు ఇచ్చిన సందేశాలు, హెచ్చరికలు, సూచనలు... అపోస్తలులకు అందరికీ తెలిసి ఉండాలి. కనీసం, సువార్త రచయితలకు నలుగురికీ అయినా తెలిసి ఉండాలి. వీరు చెప్పే విషయాలు ఏవైనా, నిజాలను బయట పెట్టడంలో ముక్తసరిగా ఉండాలి. ఈ విషయాలను పరిశీలించండి - - -

మత్తయి ఉటంకించిన దేవదూత ప్రతీసారి స్వప్నమందే దర్శనమిచ్చెను.

మత్తయి సువార్తలో:- (1/18-22) క్రీస్తు పుట్టుక గురించి యోసేపునకు దేవదూత స్వప్నమందు చెప్పెను - (2/12) హేరోదు వద్దకు వెళ్ళకుండా వేరుమార్గాన వెళ్ళమని తూర్పుదేశపు జ్ఞానులకు దేవదూత స్వప్నమందే చెప్పెను - (2/13) యోసేపుకు దేవదూత స్వప్నమందు అగుపడి, హేరోదు యేసును సంహరించవలెనని పన్నిన పన్నాగం తెలిపెను. శిశువును (యేసును), ఆయన తల్లిని తీసుకొని ఐగుప్తుకు పారిపొమ్మని చెప్పెను - (2/19-21) హేరోదు మరణించాక, ఐగుప్తులో ఉన్న యోసేపునకు దేవదూత స్వప్నమందు కనిపించి, తిరిగి ఇశ్రాయేలుకు వెళ్ళమని చెప్పెను - (2/22,23) ఇశ్రాయేలులో మళ్ళీ యోసేపు స్వప్నమందు దేవదూతచే బోధించబడి, అక్కడినుండి గలిలయ ప్రాంతంలోని నజరేతను ఊరికి వెళ్ళెను........ఈవిధంగా అన్నీ స్వప్న వృత్తాంతాలే !!

లూకాకు స్వప్న వృత్తాంతాలు రుచించినట్లు లేదు. లూకా సువార్తలో దేవదూత ప్రతీసారి, స్వప్నమునందు కాకుండా, మేల్కొని యున్నపుడే దర్శనమిచ్చెను.

లూకా సువార్తలో:- (1/8-23) యోహాను పుట్టుక విషయమై, ఆయన తండ్రి అయిన జెకర్యా మేల్కొని యుండగా, దేవదూత దర్శనమిచ్చి చెప్పెను - మరియ మేల్కొని ఉండగా, యేసు జననవిషయము దేవదూత ప్రత్యక్షమై చెప్పెను - (1/36-38) మరియ మేల్కొని ఉండగా దేవదూత ఆమెతో, యోహాను తల్లి అయిన ఎలీసబేతు యొక్క గర్భము గురించి చెప్పింది - (2/8-14) గొర్రెల కాపరులు మేల్కొని ఉండగా, దేవదూత వారికి ప్రత్యక్షమై యేసు జననం గురించి వారికి చెప్పెను. స్వప్నంలో ఒకసారి కూడా ప్రత్యక్షం కాలేదు.

మత్తయి కల్పిత దేవదూత స్వప్నంలో మాత్రమే అగుపించడం!! లూకా కల్పిత దేవదూత మేల్కొని ఉన్నపుడు మాత్రమే అగుపించడం!! వీళ్ళిద్దరికీ ఒకరికథనం ఇంకొకరికి తెలియదు. అంతేకాదు; వీళ్ళిద్దరి కథనాలు మార్కుకు మరియు యోహానుకు కూడా తెలియదు.......అందుకే హేరోదు యొక్క దుర్మార్గాలు; యోసేపు యేసును, మరియను తీసుకొని ఐగుప్తుకు పారిపోవడం; తిరిగి ఐగుప్తు నుండి ఇశ్రాయేలుకు రావడం; అక్కడనుండి మళ్ళీ నజరేతను ఊరికి వెళ్ళడం – మొదలగు విషయాలు మత్తయి మాత్రమే చెప్పాడు. గొర్రెల కాపరులు పరలోక సైన్యాలను చూడడం; గొర్రెల కాపరులు ఏసును దర్శించుకొనడం – వంటి విషయాలు లూకా మాత్రమే చెప్పాడు.

కట్టుకథలు అల్లడంలో ఎవరికి వారే సాటి. ఒకరితో ఒకరికి పోలిక లేదు. దేవదూత స్వప్నమందు ప్రత్యక్షం కావడం మత్తయి తన ఇతివృత్తంగా ఎంచుకున్నాడు. మేల్కొని ఉండగా దేవదూత ప్రత్యక్షం కావడం లూకా తన ఇతివృత్తంగా ఎంచుకున్నాడు.

హేరోదురాజు, బాలయేసును చంపించేందుకు ప్రయత్నించాడా?

హేరోదురాజు రెండేళ్ళ లోపు పిల్లలనందరినీ చంపించడం మత్తయి (2/16) మాత్రమే వివరిస్తాడు. మిగిలిన ముగ్గురూ ఆ విషయం ప్రస్తావించలేదు. ఆ సంఘటన నిజమే అయితే, అంత ఘోరకృత్యం ప్రజలందరికీ తెలియకుండా ఉండదు. ఈ రచయితలకు కూడా తెలిసి ఉండాలి. ఈ ఘోరకృత్యం ఏసు చరిత్రతో ముడివడిన ప్రముఖవిషయం. ఏసును చంపే ప్రయత్నంలో భాగంగానే, హేరోదురాజు రెండేళ్ళలోపు శిశువులందరి (మత్తయి సువార్త2/13) హత్యలకు పాల్పడ్డాడు. దానిని ప్రస్తావించకుండా ఉండడం అసాధ్యం. మత్తయి సువార్త(2/13) ప్రకారం ఏసు ఆ శిశువధ నుండి తప్పించబడ్డాడట!! ఎందుకంటే....ఒక దేవదూత మరియ, యోసేపులను ముందే హెచ్చరించిందట!! అందువలన వారు ఐగుప్తు (ఈజిప్టు) దేశానికి క్రీస్తును తీసుకొని పారిపోయారట!!

పైవిషయం నిజమైతే, జెకార్యాయొక్క భార్య, మరియ బంధువు అయిన ఎలీసబేతు యొక్క కుమారుడు యోహాను కూడా (లూకా సువార్త 1/13; 1/36; 1/57) రెండేళ్ళ లోపువాడే!! ఆ బాలుడెలా తప్పించుకున్నాడు? ప్రత్యక్ష సాక్షులనబడే ఈ నలుగురు ఏసు

చరిత్రకారులకు ఈ విషయం తెలియదా? మత్తయి కూడా ప్రస్తావించలేదు. యేసుక్రీస్తు విషయం మార్కు, లూకా, యోహానులకు పట్టలేదు. యోహాను విషయం మత్తయికి కూడా పట్టలేదు.

ప్రత్యక్ష సాక్షులు వీరేనా? ఇవి నిజమైన సంఘటనలేనా? ఒక విషయంపై నలుగురు కట్టుకథలు అల్లితే, వాటిని పోల్చిచూసినట్లయితే ఇలాంటి -పొంతనలేని విషయాలు, వైరుధ్యాలు, కూడికలు, తీసివేతలు – అసంఖ్యాకంగా ఉండటం సహజమే.

క్రీస్తును శిలువ వేసినపుడు అలౌకిక (దైవీ) సంఘటనలుజరిగాయా?

భూమి వణకిందా? బండలు బ్రద్దలయ్యాయా? సమాధులు తెరవబడ్డాయా?

క్రీస్తును శిలువ వేసినపుడు జరిగిన సంఘటనలపై అపోస్తలులు లిఖించిన విషయాలు పరిశీలిద్దాం:–

> మత్తయి (27/45) తన సువార్తలో– ‘‘మద్యాహ్నం (ఆరవ గంట) మొదలుకొని, మూడు గంటలవరకు ఆ దేశమంతట చీకటి కమ్మెను’’ అని అంటాడు. వివరాలను కొనసాగిస్తూ (27/50-53)– ‘‘యేసు మరలా బిగ్గరగా కేకవేసి ప్రాణము విడిచెను. అప్పుడు దేవాళయపు తెరపైనుండి క్రిందవరకు రెండుగా చెనిగెను; భూమి వణకెను; బండలు బ్రద్దలాయెను; సమాధులు తెరవబడెను. నిద్రించిన అనేకమంది పరిశుద్దుల (saints) శరీరములు లేచెను; వారు సమాధులలోనుండి బయటికి వచ్చి, ఆయన లేచిన తర్వాత పరిశుద్ధ పట్టణంలో [holy city] ప్రవేశించి అనేకులకు అగపడిరి’’ అని అంటాడు.

పైవిషయాలను మత్తయి అంత ధీమాగా వ్రాసినా, మిగిలిన రచయితలు– మార్కు, లూకా, యోహానులు ..... మత్తయి చెప్పిన విషయాలకు వత్తాసు పలకడంలేదు.

మత్తయి వ్రాసిన విషయాలు నిజంగా జరిగిన సంఘటనలే అయి ఉంటే! సువార్తలు వ్రాసిన అపోస్తలులు, ఆ సంఘటనలు జరిగిన కాలంలోని వారే అయితే! యేసుక్రీస్తుకు సమకాలీన చరిత్రకారులే అయి ఉంటే! – వారు ఆవిషయాలను ప్రస్తావించకపోవడం అసాధ్యము. ఎందుకంటే విషయాలు తక్కువ ప్రాధాన్యతగలవి కాదు.

భూమి కంపించి ఉంటే వీరందరు ప్రత్యక్షంగా చూచినవారే అయి ఉంటారు. అది తమకు తెలియదనే వీలులేదు. భూకంపంకంటే కూడా, సమాధులు తెరవబడడం; మృతులు సమాధులలోనుండి లేవడం; పట్టణంలో తిరగడం, ఇంకా ముఖ్యమైన విషయాలు. ఎందుకంటే భూకంపం ప్రకృతి సహజమే. కానీ సమాధులు తెరవబడడం లాంటివి ఆలౌకికమైనవి, దైవ సంబంధమైనవి. వారు ఎంచుకున్న సిద్ధాంతానికి తగినవి. వారి ప్రధాన విషయమైన, క్రీస్తు మహిమలకు, సూచనలకు సరిపోలినవి.

అవి నిజమే అయితే, వారందరూ తమసువార్త అధ్యాయాలలో ఎక్కువగా ఆ సంఘటనలనే ముక్తకంఠంతో, ఏకాభిప్రాయంతో వివరించి ఉండేవారు. అదీకూడా మత్తయి ఒక్కడే నాలుగు వాక్యలలో ముగించాడు. మిగిలిన వారందరూ ప్రస్తావించనేలేదు.

సమాధులలోనుండి మళ్ళీ బ్రతికివచ్చి పట్టణంలో సంచరించిన ఆ పరిశుద్దులు [SAINTS] ఎవరో? తర్వాత వారేమైనారో? వారిని చూచినవారెవరో?.... మత్తయి చెప్పి ఉండాలి. ఎందుకంటే తను వారిని చూచినట్లు చెప్పలేదు. వారు మగవారా? లేక ఆడవారా? వారు మునుపటి వారి గృహాలకు వెళ్ళారా? వారు తర్వాత భూమిమీదే ఉండిపోయారా? వారి మునుపటి వృత్తుల్లోనే స్థిరపడ్డారా? లేక మళ్ళీ సమాధుల్లోకి వెళ్ళి నిద్రపోయారా? నిజమైతే ఈ విషయాలన్నీ ప్రస్తావించి ఉండాల్సింది. వచ్చినవారు మోజెసో, జాషువానో, సామియేలో, దానియేలో, దావీదో అయితే వారిని చూచి యూదులంతా క్రైస్తవులుగా మారిపోయిఉండేవారు.

మత్తయి ఒక్కడే ఈ వృత్తాంతాన్ని తన కధకు జోడించుకున్నాడు. ఇది నిజం కాదు కాబట్టే మిగిలినవారు దీనిని వ్రాయలేకపోయారు. ఇది మత్తయి ఇతివృత్తం లోనిది మాత్రమే!

సమాధి వద్ద కాపలా ఉంచారా?

క్రీస్తు శిలువపై మరణించాక (మత్తయి సువార్త 27/62-66)-క్రీస్తును సమాధిలో ఉంచాక, (శిష్యులు క్రీస్తు శరీరాన్ని ఎత్తుకుపోకుండా) యూదులు ఫిలాతు వద్దకు వెళ్ళి అక్కడ గట్టి కాపలా ఉంచమని మొరపెట్టుకున్నట్లు; సమాధి ద్వారంవద్ద ఉంచబడిన పెద్దబండరాయి వద్ద మరీ భద్రంగా ఉండేవిధంగా బండరాయికి ముద్ర (seal) వేసి అక్కడ కాపలా ఊంచినట్లు, చెప్పబడింది.

కాని – మార్కు, లూకా, యోహానులు, ఈవిధమైన ఫిర్యాదు గురించిగానీ, (seal) ముద్ర వేయడం గురించిగానీ, కాపలా ఉంచడం గురించిగానీ చెప్పలేదు. అంతేగాక వారి ప్రకారం అక్కడ ఎవ్వరూ లేరు. ఇది ముఖ్యమైన విషయం. వీరెందుకు వ్రాయలేదు. ఇది సువార్తా? లేక – మత్తయి ఒక్కడి కట్టుకథా?

శవం కనబడుటలేదు?

మత్తయి తన సువార్తలో ఇతరులెవ్వరికీ తెలియని క్రొత్త (కట్టు) కథను తెలియజేశాడు.

శిష్యులు సమాధి వద్దకు వచ్చి వెళ్ళాక (మత్తయి సువార్త 28/11-15) - ''కావలివారిలో (సమాధివద్ద కాపలా ఉంచబడిన వారిలో) కొందరు పట్టణంలోనికి వచ్చి జరిగిన సంగతులన్నీ ప్రధాన యాజకులతో చెప్పిరి. కాబట్టి వారు పెద్దలతో కూడివచ్చి ఆలోచనచేసి ఆ సైనికులకు చాలాద్రవ్యమిచ్చి, మేము నిద్రపోవుచుండగా అతని శిష్యులు రాత్రివేళవచ్చి అతనిని ఎత్తుకొని పోయిరని మీరు చెప్పుడి - ఇది అధిపతి చెవిని పడినయెడల, మేమతనిని సమ్మతిపరచి, మీకేమీ తొందరకలుగకుండా (శిక్షలేకుండా; నిందలేకుండా) చేతుమని చెప్పిరి. అప్పుడు వారా ద్రవ్యమును తీసుకొని తమకు బోధింపబడిన ప్రకారం చేసిరి. ఆ మాట యూదులలో వ్యాపించి నేటివరకు ప్రసిద్ధమైయున్నది.''

పై కథనంలోని 'నేటి వరకు' (until this day) అనే మాట, మత్తయి సువార్తగా చెప్పబడినది. 'నేటి వరకు' అనేమాట.....సంఘటనకు, వివరణకు మధ్య చాలా సమయాంతరాన్ని... సూచిస్తున్నది. మన కాలంలోనే జరిగిన విషయాన్ని మనం ఆవిధంగా వ్యక్తంచేయడం అసంబద్ధం అవుతుంది. కొన్ని తరాల వెనుకటి విషయం చెప్పడానికి 'నేటివరకు' అనే పదం ఉపయోగిస్తాము. మత్తయి సువార్తలో జరిగినట్లు చెప్పబడిన విషయాలు, తర్వాత చాలాకాలానికి ఎవరో వ్రాసి మత్తయి పేరుతో ప్రచురించినట్లు స్పష్టమవుతున్నది.

జరిగిన విషయాన్ని వివరించుచూ.... ఎప్పుడు, ఎలా జరిగిందో! ఎవరు చేశారో! చెప్పుచూ, నేను నిద్రపోతుండగా జరిగింది కాబట్టి నాకావిషయం ఏమీతెలియదు....అని ఎవరైనా చెబితే, ఆసాక్షాన్ని ఎవరైనా నిజమైనదిగా స్వీకరించగలరా? నిద్రపోయేవాడికి ఏమీ తెలియదు. కాబట్టి, మేము నిద్రపోవుచుండగా ఎవరో ఎత్తుకెళ్ళారు... అని భటులే చెప్పి ఉండవచ్చు. కానీ అన్నీ వివరాలు; ఎవరు, ఎప్పుడు, ఏవిధంగా చేసిందీ చెబుతూ, నిద్రపోతుండగా జరిగిందనడం, పరస్పర విరుద్ధమైన మాటలు.

(మత్తయి మాత్రమే పైవిషయాన్ని చెబుతాడు. మిగిలిన వారికి ఈవిషయం తెలియదా? కట్టుకథలు ఎవరివి వారికేగాని, ఒకరివి ఇంకొకరికి స్ఫురించవు)

((యేసు అవతరణ ఆశయం ఏమిటి?))

యేసు, యేసు శిష్యుల 'ఆశయం!' 'ఆదర్శం!' 'సందేశం!' 'బోధన!' ఏమిటి?

యేసుక్రీస్తు పేరు చెప్పగానే కరుణామయుడని, త్యాగమూర్తియని, రక్షకుడని స్ఫురణకొస్తుంది. ఇది మిషనరీలు నిర్మాణం చేసిన వ్యక్తిత్వం. యేసు వ్యక్తిత్వం ఏమిటి? యేసు బోధనల సారమేమి? యేసు ఆశయమేమి? యేసు ఆదర్శమేమి? యేసు సందేశమేమి? - - - మొదలగు విషయాలు తెలుసుకొనడానికి క్రొత్త నిబంధనలోనే అన్వేషించాలి.

కన్య గర్భాన యేసు జననం?

''యేసుక్రీస్తు, శరీరమును బట్టి దావీదు సంతానముగా'' - వచ్చాడని పౌలు (రోమీయులకు 1/4,5) ఖచ్చితంగా చెప్పడంలేదా? అంత ఖచ్చితమైన (శారీరక) ఆధారాలున్నా, క్రైస్తవులు ఎందుకు - యేసుక్రీస్తును 'కన్య' మేరీ కుమారుడని నమ్ముతారు?

''అతని (దావీదు) సంతానము నుండి దేవుడు తన వాగ్దానము చొప్పున ఇశ్రాయేలు కొరకు రక్షకుడగు యేసును పుట్టించెను'' - అని లూకా (అపోస్తలులు 13/23) నొక్కి వక్కాణిస్తుండగా ఇంకా అనుమానం ఎందులకు?

దావీదు సంతానం - అని ఒకవైపు చెప్పుతూ, మళ్లీ కన్యమరియకు జన్మించాడనడం హాస్యాస్పదం. దేవుని ఏకైక కుమారుడు అనడం అంతకంటే హాస్యాస్పదం.

''మనుష్య కుమారుడు'' అనే పదాన్ని మత్తయి 17 సార్లు, మార్కు 12 సార్లు, లూకా 21 సార్లు, యోహాను 11 సార్లు. . . .

ఉపయోగించారు. ఇంతగా ఆధారాలున్నా – మరియను కన్య అని, యేసును దైవకుమారుడు అని – అనడం యేసు జననాన్ని అనవసర రాద్ధాంతం చెయ్యడమే !!

దావీదు సంతానంగా గుర్తిస్తే, యేసేపు సంపర్కంతో మరియకు జన్మించినట్లే! ఇకదేవుని కుమారుడెలా అవుతాడు? ఎందుకంటే యేసేపు (మరియ భర్త) మాత్రమే దావీదు వంశమువాడు. మరియకు దావీదు వంశముతో సంబంధము లేదు.

క్రీస్తు ఎందుకు అవతరించాడు?

క్రీస్తు శకం రెండవ శతాబ్దము వరకు క్రొత్త నిబంధన లేదు. జీసస్ అప్పట్లో 'ధర్మశాస్త్రం' అనే మాటలు, పాతనిబంధన గురించే మాట్లాడి ఉండాలి.
'బైబిల్' అంటే ఎక్కువ మంది క్రీస్తు చరిత్రతో కూడుకున్న క్రొత్తనిబంధననే ముఖ్యంగా లెక్కలోకి తీసుకుంటారు. క్రొత్తనిబంధనను మాత్రమే ఎక్కువగా పంచిపెడుతూ ఉంటారు. ఉటంకిస్తూ ఉంటారు. పాతనిబంధన లేకుండా, క్రొత్తనిబంధన 'సారహీనం' అనే విషయం వారికి తెలియదేమిటి?

క్రీస్తు మాటల్లో:-

(మత్తయి సువార్త 5/17) – ''ధర్మశాస్త్రమునైనను, ప్రవక్తలవచనములనైనను కొట్టివేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకేగానీ కొట్టివేయుటకు నేను రాలేదు.''

(ధర్మశాస్త్రాన్ని నెరవేర్చుటకే యేసు వచ్చాడట!)

(మత్తయి సువార్త 5/19) – మోషే ధర్మశాస్త్రాన్ని ఎవరు ఉల్లంఘించినా, ఇతర విషయాలు బోధించినా పరలోకములో అవ్యక్తి చాలా అల్పుడైపోతాడట!!

(మత్తయి సువార్త 5/18) – ''అకాశమును, భూమియు గతించిపోయిననే గాని ధర్మశాస్త్రమంతయు నెరవేరు వరకు దానినుండి ఒక పొల్లయినను ఒక సున్నయినను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.''

(లూకా సువార్త 16/17) – ''ధర్మశాస్త్రములో ఒక పొల్లయినా తప్పిపోవుటకంటె ఆకాశమును భూమియును గతించిపోవుటసులభము.''

(మార్కు సువార్త 13/31) – ''అకాశమును భూమియు గతించునుగాని నామాటలు గతింపవు.''

ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికే వచ్చాడట!!

యేసుక్రీస్తు ఇంత నొక్కివక్కాణిస్తుండగా, ఏ ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికి క్రీస్తు అవతరించాడో ఆ పాతనిబంధన లేకుండా, క్రొత్తనిబంధనమాత్రమే ప్రత్యేకంగా ముద్రించుకోవడం ఏమిటి? అది ధర్మశాస్త్ర ఉల్లంఘనకాదా?

శిష్యులేమంటున్నారో?

''అపవాది (సాతాను) యొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను.'' – అని యోహాను (1.యోహాను వ్రాసిన పత్రిక 3/8) అభిప్రాయం.

యేసుక్రీస్తు ఆవిర్భావం . . . సాతాను యొక్క ప్రభావాన్ని ఎదుర్కొనడానికేనట!!

సాతానును యేసు . . . ఏమి చేయగలిగాడో? సాతానుతో పోరాడే సైనికులా క్రైస్తవులు!! సాతానుతో పోరాటమే క్రైస్తవ ఉనికికి మూలాధారం!!
క్రీస్తు లేకున్నా క్రైస్తవం మనగలదేమోగాని. . సాతాను లేకుంటే క్రైస్తవం ఉనికే ఉండదు.

ఏలియా ఎవరో యేసుకు తెలియదా?

''. . . . రాబోవు ఏలియా యితడే.'' – అని యేసు (మత్తయి 11/14), బాప్తిస్మమిచ్చు యోహానును ఏలియాగా గుర్తించాడు.

కాని – యోహాను (యోహాను సువార్త 1/21) తాను 'ఏలియా' కాదని అన్నాడు.

తన రాకగురించి ముందే సందేశము తెచ్చి దారి సుగమము చేయడానికి వచ్చాడని చెప్పబడుతున్న వ్యక్తిని యేసు గుర్తుపట్టలేకపోవడమేమిటి?

బాప్తిస్మమిచ్చు యోహాను వేరు . . . . ప్రవక్త ఏలియా వేరు!! (పాత నిబంధన)

''. . . . . . నేను ప్రవక్తయగు ఏలియాను మీవద్దకు పంపుదును. నేను వచ్చి దేశమును శపింప కుండునట్లు, అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టును, పిల్లల హృదయములను తండ్రుల తట్టును తిప్పును.'' – అని పాతనిబంధన (మలాకీ 4/5,6) యందు చెప్పబడినది.

దేవుడు 'నేను వస్తాను' అని చెప్పాడు! తన కుమారుని పంపిస్తానని చెప్పలేదు. యేసు దేవుడా? లేక – దేవుని కుమారుడా?

పైవాక్యములోని ఏలియాను యోహానుతో పోల్చుకోవడానికి వీలులేదు. ఎందుకంటే ఏలియా హృదయాలను కలపడానికి వస్తాడట!! యోహాను అలాంటి పనులేమీ చేయలేదు.

యేసు మాత్రం . . దేవుని కుమారుడిగా ముద్ర వేసుకొని, తాను ప్రకటించిన కార్యాచరణ ప్రకారం విరోధము పెట్టడం, విభేదాలు కలిగించడంలో కృతకృత్యుడయ్యాడు. ఆ దిశగానే ఈనాటికీ ఆయన అనుచరులు ప్రపంచాన్ని నడిపిస్తున్నారు.

యేసు మహోన్నత ధ్యేయం ఏమిటి?

విరోధాలు పెట్టడమా? కుటుంబంలో సభ్యుల మధ్య చిచ్చు రేపడమా? విభేధాలు కలుగజేయడమా?

శత్రువును ప్రేమించమని చెప్పిన యేసు, తదనంతరం తన మహోన్నత కార్యం (glorious mission) ప్రకటించాడు.

"నేను భూమి మీదకు సమాధానమును పంప వచ్చితినని తలంచకుడి; ఖడ్గమునే గాని సమాధానమును (peace) పంపుటకు నేను రాలేదు. ఒక మనుష్యునికిని వాని తండ్రికిని, కుమార్తెకును ఆమె తల్లికిని, కోడలికిని ఆమె అత్తకును విరోధము పెట్టవచ్చితిని." – అని యేసు (మత్తయి 10/34,35) ప్రకటించాడు. "Do not think that I have come to bring peace to the world. No, I did not come to bring peace, but a sword. I came to set sons against their fathers, daughters against their mothers, daughters-in-law against their mothers-in-law."

" నేను భూమి మీద సమాధానము కలుగజేయ వచ్చితినని మీరు తలచుచున్నారా? కాదు; భేదమునే కలుగజేయ వచ్చితినని మీతో చెప్పుతున్నాను." – అని యేసు (లూకా 12/51) ప్రకటించాడు. "Do you suppose that I came to bring peace to the world? No, not peace, but division."

పైన పేర్కొన్న వాక్యాల ద్వారా యేసు తన ధ్యేయాన్ని స్పష్టంగా ప్రకటించాడు.

క్రీస్తు ధ్యేయం కుటుంబాల విచ్ఛిన్నం!!

తల్లిదండ్రులను విడిచి భార్యా దాసుడు అవడం మంచిదా?

యేసు తన కుటుంబ సభ్యులను నిర్లక్ష్యం చేయడమే గాక . . . . తన బోధనల ద్వారా ఇతరులకు కూడా వారి కుటుంబ సభ్యులను నిర్లక్ష్యం చేయమని బోధించడం లోని ఉద్దేశ్యం . . .!?

"నా నామము నిమిత్తము అన్నదమ్ములనైనను అక్కచెల్లెండ్రనైనను తండ్రినైనను తల్లినైనను పిల్లలనైనను భూములనైనను ఇండ్లనైనను విడిచిపెట్టిన ప్రతివాడును నూరు రెట్లు పొందును; ఇది గాక నిత్య జీవమును స్వతంత్రించుకొనును." – అని యేసు (మత్తయి 19/29; మార్కు 10/29,30; లూకా 18/29,30) ప్రకటించెను.

నిత్యజీవము (దేవుని రాజ్యము) అనే ఊహాజనిత లంచాన్ని చూపించి తన అనుయాయుల సంఖ్య పెంచుకోడానికి కుటుంబాలు విచ్ఛిన్నం కావాలని కోరుకొన్న యేసు, 'అసాంఘిక శక్తి' కాదా?

ఒకడు యేసుతో – "ఇదిగో నీతల్లియు నీసహోదరులును నీతో మాటలాడవలెనని వెలుపల నిలిచియున్నారు." – అని (మత్తయి 12/46,50; మార్కు 3/31–35; లూకా 8/20,21) చెప్పెను. అందుకు ఆయన తనతో ఈ సంగతి చెప్పిన వానిని చూచి – " నా తల్లి యెవరు? నా సహోదరులెవరు? అని చెప్పి, తన శిష్యుల వైపు చెయ్యి చాపి – ఇదిగో నా తల్లియు నా సహోదరులును; పరలోకమందున్న నా తండ్రి చిత్తము చొప్పున చేయువాడే నా సహోదరుడును, నా సహోదరియు, నా తల్లియు అనెను."

తనను కలవడానికి వచ్చిన సొంత తల్లిని, సహోదరులను కలవడానికి నిరాకరించిన వ్యక్తి సమాజానికిచ్చే సందేశమేమిటి!? మిషనరీలు 'ఆరోగ్యమాత' 'కరుణామాత' లాంటి పేర్లతో పిలిచే మరియమ్మను తన కుమారుడే కలవడానికి నిరాకరించాడే!?

"ఓ స్త్రీ నీతో నాకేమి పని?" అని తన తల్లితోనే మాట్లాడడానికి నిరాకరించాడే? " (యోహాను సువార్త 2/4) (What have I to do with thee, woman?" 'తల్లి' అని కూడా అనకుండా – ఓ 'స్త్రీ' అని అన్నాడు.

పరలోకరాజ్యము (ఊహాజనిత లంచం) కొరకై ఈ లోకంలో మనం మన తల్లి దండ్రులను, అన్నదమ్ములను, భార్యాబిడ్డలను, అక్కచెల్లెల్లను, – యేసు లాగానే నిర్లక్ష్యం చేయాలా? పరలోకరాజ్యమనే కల్పిత లంచం ఆశ చూపి, యేసు తన అనుయాయుల సంసార విచ్ఛిన్నాలకు దోహదం చెయ్యడం సబబా?

చనిపోయిన తన తండ్రి శవాన్ని పాతిపెట్టి రావడానికి, వెళ్లేందుకు అనుమతి కోరిన శిష్యునితో –"మృతులు తమ మృతులను పాతిపెట్టుకొననిమ్ము. నీవు వెళ్ళి దేవుని రాజ్యమును ప్రకటించుము." – అని యేసు (లూకా 9/59,60) ఆదేశిస్తాడు.

తన సొంత తల్లిదండ్రులనైనా, యేసుక్రీస్తు ఇలాగే చేసేవాడే కదా?

ఒక క్రైస్తవుడిగా ఉండాలంటే మనం యేసును, ఆయన బోధనలను అనుసరించాల్సిందేనా? వెంటనే కుటుంబాన్ని గాలికి వదిలేసి, బైబిలు చేత బుచ్చుకొని, దేవుని

రాజ్యము ప్రకటించుటకు వీధుల వెంట తిరగాల్సిందేనా?. . . . . . ఒకటి మాత్రం నిజం. ప్రపంచంలోని క్రైస్తవేతరులంతా తమ సంసారాలను వదులుకుంటే, తెల్లవారు తన ప్రపంచ (క్రైస్తవ) సామ్రాజ్యాన్ని నెలకొల్పుకోవడం సులభం. దేవుని రాజ్యము మాట దేవుడెరుగు! ప్రపంచమంతట తెల్లవాడి (క్రైస్తవ) రాజ్యం ప్రకటించడమే క్రైస్తవుడెరుగు!!

ధర్మశాస్త్రాన్ని అమలుపరచేట్లు చూడడమే యేసు ఉద్దేశ్యం!

ధర్మశాస్త్ర నిబంధన ఆచరణలోకి తెచ్చేందుకు యేసు దైవీ ప్రోత్సాహంతో ప్రయత్నించాడు!

''స్నేహితుని యందు నమ్మిక యుంచవద్దు. ముఖ్య స్నేహితుని నమ్ముకొనవద్దు. నీకౌగిటిలో పడుకొని యున్నదాని యెదుట నీ పెదవుల ద్వారంను కాపు పెట్టుము. కుమారుడు తండ్రిని నిర్లక్ష్యపెట్టుచున్నాడు; కుమార్తె తల్లిమీదికిని, కోడలు అత్తమీదికిని లేచెదరు; ఎవరి ఇంటి వారు వారికే విరోధులగుదురు.'' – అని ధర్మశాస్త్రం (పా.ని: మీకా 7/5,6) ప్రకటిస్తున్నది.

పైన పేర్కొనబడిన పాతనిబంధనలో చెప్పబడిన పరిణామాలను నిజం చేయడానికే యేసుక్రీస్తు అవతరించాడు. అందుకే యేసుకూడా అదే మూసలో మాట్లాడాడు:–

''నేను భూమి మీదికి సమాధానమును పంపవచ్చితినని తలంచకుడి; ఖడ్గమునే గాని సమాధానమును పంపుటకు నేను రాలేదు. ఒక మనుష్యునికిని వాని తండ్రికిని, కుమార్తెకును ఆమెతల్లికిని, కోడలికిని ఆమె అత్తకును విరోధము పెట్టవచ్చితిని. ఒక మనుష్యుని ఇంటివారే అతనికి శత్రువులగుదురు.'' – అని యేసు (మత్తయి 10/34-36) ప్రకటించాడు.

''నేను భూమిమీద అగ్ని వేయ వచ్చితిని, ... నేను భూమిమీద సమాధానము (peace) కలుగజేయ వచ్చితినని మీరు తలంచుచున్నారా? కాదు; భేదమునే కలుగజేయ వచ్చితినని మీతో చెప్పుచున్నాను. ఇప్పటినుండి ఒక ఇంటిలో అయిదుగురు వేరుపడి, ఇద్దరికి విరోధముగా ముగ్గురును, ముగ్గురికి విరోధముగా ఇద్దరును ఉందురు. తండ్రి కుమారునికిని, కుమారుడు తండ్రికిని, తల్లి కుమార్తెకును, కుమార్తె తల్లికిని, అత్త కోడలికిని, కోడలు అత్తకును విరోధులుగా ఉందురు.'' – అని (లూకా 12/49-53) యేసు ప్రకటించాడు.

ప్రస్తుత సమాజంలోని ఈర్ష్యా ద్వేషాలు, అశాంతి, అరాజకం . . . . యేసుక్రీస్తు ఆశయ సాధనలోనివేనా? వీటికి కారకుడు యేసుక్రీస్తేనట!! పైన పేర్కొన్న వాక్యాలలో యేసు 'నేనే కారకుడను' అని అంటున్నాడు!

క్రీస్తు చర్యలను ధర్మశాస్త్ర సమ్మతమైనవిగా ఆనవాళ్ళు చూపుతుండగా – ఇంకా క్రీస్తును 'కరుణామయుడు' అని అనడం దేనికి? క్రీస్తు ఒక సంఘ వ్యతిరేక వ్యక్తిగా అవతరించాడు!!

ప్రసంగం కొండపైననా? లేక – కొండ క్రింద మైదానంలోనా?

కొండపై ప్రసంగం పేరుతో చెప్పబడుతున్న – ప్రఖ్యాతి చెందిన ప్రసంగం – కొండమీద ప్రసంగించాడని మత్తయి (5/8) సువార్త!

కాదు – కొండమీద నుండి దిగివచ్చి, మైదానంలో ప్రసంగించాడని లూకా (6/17) సువార్త!

మార్కు, యోహానులకు కొండ తెలియదు, ప్రసంగము తెలియదు. కొండమీదనా? మైదానంలోనా? ప్రసంగం నిజమని నమ్మాలంటే ఏది నిజమో తెలియాలి!!

క్రైస్తవమిషనరీలు, తమ క్రూర కృత్యాలను మరుగుపరచుకోడానికై చీటికీ మాటికీ , గోరంతను కొండంతగా చేసి ఉటంకించే విషయం – కొండమీద ప్రసంగం. కొండమీద ప్రసంగం – కొండమీదనా . . . లేక . . . మైదానంలోనా – అనేవిషయాన్ని అటుంచితే – ప్రసంగవిషయాలలో సారం, 'నేతిబీరకాయలో నెయ్యి' వంటిదని, విచక్షణతో ఆలోచించే ఎవ్వరికైనా అర్థమవుతుంది.

(కొండమీద) ప్రసంగవిషయాలలో సారమెంత?

– ''ఆత్మ విషయమై దీనులైనవారు ధన్యులు; పరలోకరాజ్యము వారిది.'' – మత్తయి (5/3) సువార్త.

దీనులైన నిరక్షరాస్యులైన, అమాయకులైన జాలరులను తన అనుయాయులుగా మలుచుకొనడానికై యేసు వారికి చూపించిన లంచం పరలోకరాజ్యం. పరలోకరాజ్యములో ఊహాజనితరక్షణ.

– ''దుఃఖపడువారు ధన్యులు; వారు ఓదార్చబడుదురు.'' – మత్తయి (5/4) సువార్త.

ఇప్పటికీ కోట్లాది జనులు దుఃఖపడుతూనే ఉన్నారు. ఎప్పుడు ఓదార్చబడతారు? ఇప్పుడే గాదు – మిషనరీలు అధికారిక విచారణల (inquisition and

persecution) పేరుతో, చిత్రహింసలకు గురిచేసి, అగ్నిలో పడదోసి కాల్చి చంపినప్పుడుకూడా ఆ దుఃఖితులైనవారిని ఎవరు ఓదార్చారు?

– విశ్వాసులైన యజమానిని దుఃఖపెట్టవద్దని (హెబ్రీయులకు 13/17) – చెప్పారుగా!

– భయపడుతూ, వణకుతూ, కౄరులైన యజమానులకు కూడా సేవచేయమని (ఎఫెసీయులకు 6/5) చెప్పారే!! ఇంక ఓదార్చడం అంటే అదేనా!

దానవగుణం (రాక్షసప్రవృత్తి) గల జాతులు తమ ఖడ్గ బలంతో, కండకావరంతో దీనులను బానిసలుగా చేసి, వారి జీవితాలను మరింత దుఃఖమయం చేయడమే ఓదార్పా? దక్షిన ఆఫ్రికాలో నీగ్రోలపట్ల మిషనరీలు (క్రైస్తవులు) చేసింది వారిని ఓదార్చడమేనా? అమెరికాలో అక్కడి రెడ్ ఇండియన్స్‌ను మిషనరీలు సమూలంగా నాశనంచేయడం, వారిని ఓదార్చేపనేనా?

యూదులే దేవుని చేత ఎంచుకొనబడినవారు. యేసు కూడా యూదు అనుకూల సామ్రాజ్యానికై పోరాడిన వాడే! ఇక యూదులుకానివారైన దీనులు, దుఃఖితులు, బీదలకు యేసు సామ్రాజ్యంలో చోటెక్కడుంది?

– "నీ కుడికన్ను నిన్ను అభ్యంతర పెట్టిన యెడల దాని పెరికి నీయొద్దనుండి పారవేయుము; నీ దేహమంతయు నరకములో పడవేయబడకుండ నీ అవయవములలో నొకటి నశించుట నీకు ప్రయోజనకరముగాదా? నీ కుడిచెయ్యి నిన్ను అభ్యంతర పరచిన యెడల దాని నరికి నీ యొద్దనుండి పారవేయుము. నీ దేహమంతయు నరకములో పడకుండ నీ అవయవములలో ఒకటి నశించుట నీకు ప్రయోజనకరముగాదా." – అని యేసు ఉవాచ; మత్తయి (29/30) సువార్త.

ఇంద్రియనిగ్రహము బోధించడానికి బదులుగా, అవయవాలనే నరికి, పెరికి, పారేయమని సూచించడం!!?

ఇప్పటివరకు ఎంతమంది విశ్వాసులు తమకళ్లు పెరికి పారేశారు!? ఎంతమంది విశ్వాసులు తమ చేతులను నరికి పారేసుకున్నారు!? క్రీస్తు బోధనలను విశ్వాసులెవరూ పాటించలేదా? పాటించి ఉంటే ఈపాటికి విశ్వాసులంతా (క్రైస్తవులంతా) గ్రుడ్డివారుగా, అవిటివారుగా అయిపోయి ఉండాలి!

– " నేను మీతో చెప్పున దేమనగా దుష్టుని ఎదిరింపక, నిన్ను కుడి చెంపమీద కొట్టువాని వైపునకు ఎడమ చెంప కూడ త్రిప్పుము."– అని యేసు ఉవాచ; మత్తయి (5/39) సువార్త.

ఎడమ చెంప తర్వాత ఇంకేమి త్రిప్పాలి? ఈ బోధనల ద్వారా యేసు హింసను ప్రోత్సహించడం కాదా!? అధర్మాన్ని, అక్రమాన్ని ప్రోత్సహించడము కూడా మంచిపనియేనా?

– "నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి."– అని యేసు ఉవాచ; మత్తయి (5/44) సువార్త.

చెడుకు ప్రతిగా మంచి చేస్తే, మంచికి నువ్వు ఇయ్యబోయేదేమిటి? మంచికి మంచి చేస్తూ, చెడును న్యాయం పరిధిలో పరిశీలించడం మంచిదికాదా!!

విశ్వాసుల విషయం ప్రక్కన పెడదాం.– కనీసం యేసుక్రీస్తు తనజీవితంలో శత్రువులను ప్రేమించిం దెన్నడు? యేసు తన శత్రువులను ఘాటైన పదజాలంతో (white sepulchers; hypocrites; vipers) అని దూషించలేదా? యేసు కోపముతో ఊగిపోతూ తన శత్రువులను, తనను విశ్వసించని వారిని – 'అవివేకులారా'! 'అంధులారా'! (మత్తయి సువార్త 23/17) – అని గద్దించలేదా? 'సర్పసంతానమా'! 'చెడ్డవారలారా'! (మత్తయి సువార్త 12/34)– అని దూషించలేదా? 'సర్పములారా'! 'సర్పసంతానమా'! (మత్తయి సువార్త 23/33) – అని తూలనాడలేదా?

శత్రువులను ప్రేమించమని చెప్పడం; హింసించువారికొరకు ప్రార్థన చేయమని చెప్పడం వెనుక, ఒక ఉద్దేశ్యం ఉంది.

– "మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులును అలాగు చేయుచున్నారు గదా ." – యేసు ఉవాచ; మత్తయి (5/46) సువార్త;

పై వాక్యము గమనిస్తే విషయం బోధపడుతుంది. ఇది కేవలం యూదుల విషయంలో, తన జాతి వారైన యూదులకు చెప్పిన అంతర్గత నీతులు మాత్రమే. యూదుల సామ్రాజ్య నిర్మాణంలో భాగంగా (రోమనుల యొక్క బానిసత్వం నుండి బయటపడడానికి), తోటి యూదులను, వారు శత్రువులైనా హింసించువారైనా సహించుకోమని చెప్పడానికి, ఐకమత్యంగా ఉండమని చెప్పడానికి ఈ నియమాలు; నీతిబోధలు: తమలో తాము కక్షలు పెంచుకోకుండా సహనంతో ఉండమని చెప్పడానికే యేసు చెప్పిన మాటలు –'శత్రువును ప్రేమించడం'– 'హింసించేవారికొరకు ప్రార్థించడం'– వంటి నీతులు. యూదులుకానివారి విషయంలో కాదు. ఇంకా గమనించండి:–

– "తనకు తానే వ్యతిరేకముగా వేరుపడిన ప్రతిరాజ్యమును పాడైపోవును; తనకు తానే విరోధమైన యిల్లు కూలిపోవును."– అని యేసు ఉవాచ; లూకా (11/17) సువార్త. దీని అర్థం ఐకమత్యంగా ఉండమని యూదులకు చెప్పడం.

– "రేపటిని గూర్చి చింతింపకుడి."– అని యేసు ఉవాచ; మత్తయి (6/34) సువార్త. ఎందుకంటే:–

– "కాకుల సంగతి విచారించి చూడుడి. అవి విత్తవు, కోయవు, వాటికి గరిసె లేదు; కొట్టు లేదు. అయినను దేవుడు వాటిని పోషించుచున్నాడు; మీరు పక్షుల కంటే ఎంతో శ్రేష్ఠులు."– అని యేసు ఉవాచ; లూకా (12/24) సువార్త. కావున:–

– "ఈ హేతువు చేత మీరు – ఏమి తిందుమో, అని మీ ప్రాణమును గూర్చియైనను, ఏమి ధరించుకొందుమో, అని మీదేహమును గూర్చియైనను – చింతింపకుడి." – అని యేసు ఉవాచ; లూకా (12/22) సువార్త.

భవిష్యత్తు గురించి యోచన లేకుండా సరియైన జీవితం గడపడము సాధ్యమా? ఆరోగ్యం గురించి జాగ్రత్త లేకుండా ఏదంటే అది తినడం మంచిదా? క్రైస్తవులంతా అలాగే చేస్తారా!!?

"చీమలు బలములేని జీవులు; అయినను అవి వేసవిలో తమ ఆహారమును సిద్ధపరచుకొనును." అని దావీదు కుమారుడును ఇశ్రాయేలు రాజునైన సొలొమోను యొక్క సామిత (పా.ని: సామితెలు 30/25) యేసుక్రీస్తుకు తెలియదేమో!? పాతనిబంధన గురించి ఎన్నో విషయాలను ఉటంకించిన యేసుకు ఈ విషయం ఎందుకు తెలియదు?

కష్టించి పని చేయమని, తెలివిగా ధర్మబద్ధంగా ధనాన్ని కూడబెట్టి సద్వినియోగపరచుకోమని, ఇతరులపై ఆధారపడకుండ కష్టకాలానికై కొంతపొదుపు చేసుకోమని – యేసు చెప్పి ఉంటే బాగుండేదేమో!! భవిష్యత్ కొరకు కూడబెట్టుకొనే చిన్న జీవులైన చీమలు, ఇంకా ఉడుతలు, ఎలుగుబంట్లు మొదలైన జీవుల గురించి యేసుక్రీస్తుకు తెలియదేమో!?

ధనం ఆర్జించడం క్రైస్తవులకు చెల్లుతుందా? క్రైస్తవులు ధనం ఆర్జించవచ్చునా!? ఎందుకంటే:– "ఆత్మ విషయమై దీనులైన వారు ధన్యులు; పరలోక రాజ్యం వారిది."– అని యేసు (మత్తయి 5/3) బోధించారే!!

ధనవంతులలంతా తమ ఆస్తులను అమ్మి బీదలకు ఇచ్చేయమన్నారుగా!?

ప్రజల కష్టార్జితమైన సొమ్ము, పరోక్షంగా చర్చి ఆస్తిగా పరిగణింపబడుచున్నది. అలాంటి సొమ్మును అంతా జప్తు చేసి చర్చి ఆస్తులను అమ్మి బీదలకు ఇస్తే, తప్పు లేదుగా!? ఎందుకంటే యేసు ఆకాంక్ష అదేగదా!?

ఇలా చేస్తే నీవు క్రైస్తవుడివి కాదు

– రేపటి గురించి (భవిష్యత్) ఆలోచిస్తే నీవు క్రైస్తవుడివి కావు.– (మత్తయి సువార్త 6/34).

– ధనం కూడబెట్టుకుంటే (పొదుపుకూడా) నీవు క్రైస్తవుడివి కావు.– (మత్తయి సువార్త 6/19,20)

– ధనవంతుడివైతే నీవు క్రైస్తవుడివి కావు. నీ ఆస్తినంతా అమ్మి బీదలకియ్యకపోతే నీవు క్రైస్తవుడివి కాదు.– (మార్కు సువార్త 10/21-25)

– ఆహారము కొరకు కష్టపడి పనిచేస్తే నీవు క్రైస్తవుడివి కాదు.– (యోహాను సువార్త 6/27).

– బీదవాడివద్దనుండి ధనాన్ని తీసికొని కలిగిన షాహుకారుకు ఇయ్యవలెను. అలా చెయ్యకుంటే నీవు క్రైస్తవుడివి కాదు.–(లూకా సువార్త 19/23-26).
ఇది పెట్టుబడిదారీ విధానమే!!

– నీ సొత్తు ఎవడైనా (దొంగిలించడం) ఎత్తుకొని పోతే, దానిని వెనుకకు తీసుకుంటే నీవు క్రైస్తవుడివి కాదు.– (లూకా సువార్త 6/30).

– దుష్టుని, నిన్ను హింసించువాడిని, ఎదురించితే నీవు క్రైస్తవుడివి కాదు.–(మత్తయి సువార్త 5/39).

– దుష్టుడు నిన్ను కుడి చెంప మీద కొట్టితే, వానివైపునకు ఎడమ చెంప కూడా త్రిప్పకపోతే నీవు క్రైస్తవుడివి కాదు.– (మత్తయి సువార్త 5/39).

– నిన్ను అడిగిన వానికి ఇవ్వకపోయినా – లేక – నిన్ను అప్పు అడుగు వాని నుండి నీ ముఖం త్రిప్పుకున్నా నీవు క్రైస్తవుడివి కాదు.– (మత్తయి సువార్త 5/42).

– నీ మాట ఏ మాత్రం వినకున్నా, నీ దాసుని (సేవకుని; బానిసను) కొట్టకుంటే నీవు క్రైస్తవిడివి కాదు.– (లూకా సువార్త 12/47).

పై నియమాలను ఉల్లంఘించినవారు ఎవరూ క్రైస్తవులు కారు. పైగా తమ మీదికి తామే శిక్ష తెచ్చుకుందురు.

యేసుక్రీస్తు నిజమైన క్రీస్తేనా? ఎవరికొరకు అవతరించాడు?

(బాప్తిస్మమిచ్చు యోహాను యొక్క అనుమానం)

క్రీస్తు (రక్షకుడు) రాబోతున్నాడని ముందే ప్రకటించినవాడు – బాప్తిస్మమిచ్చు యోహాను. తర్వాత ఆయనకే అనుమానం వచ్చింది యేసుక్రీస్తు మీద – 'రక్షకుడు ఈయనా? కాదా? – అని!!

కొంతకాలం యేసును గమనించాక బాప్తిస్మమిచ్చు యోహానుకే అనుమానం వచ్చింది. తాను (యోహాను) రాబోవు క్రీస్తుగా (రక్షకుడు) ప్రకటించిన వ్యక్తి ఈయనయేనా? కాదా? అని సందేహము వచ్చింది.

జైలునుండే యోహాను తన శిష్యులతో యేసుకు – ''రాబోవు వాడవు నీవేనా, మేము మరియొకని కొరకు కనిపెట్ట వలెనా?'' – అని (మత్తయి 11/3) వర్తమానం పంపించాడు. "Are you he who is to come or shall we look for another."

యూదు పెద్దలకూ అదే అనుమానం!!

అప్పటికే చాలా కాలంగా రోమన్ పాలకుల బానిసత్వం క్రింద నలుగుతున్నారు యూదులు. తమను విడిపించడానికి, తమకు స్వేచ్ఛ కల్పించడానికి ఒక రక్షకుడు వస్తాడని ఎదురు చూస్తున్నారు. అప్పటికే వారు చాలామందిని 'రక్షకులు' అని నమ్మి మోసపోవడం జరిగింది. అందువలన యూదులు, 'నేను రక్షకుడను' అని ఎవరైనా చెప్పినాకూడా నమ్మే స్థితిలో లేరు. బాప్తిస్మమిచ్చు యోహాను కూడా, సామాన్యులలాగే యేసును కూడా అనుమానించాడు. గతంలో ఎంతోమంది 'మేమే రక్షకులం' అని ప్రజల ముందుకు రావడం; వారు రక్షించకపోగా, రోమన్ పాలకుల నిరంకుశత్వాన్ని పెంచడం జరిగింది. కానీ యేసు తన అద్భుతాల ద్వారా ఎంతో మందిని ఆకర్షించడం జరిగింది. అయినా ఇలాంటి క్రీస్తులను గతంలో చూడడం వలన యూదు పెద్దలు జాగ్రత్త పడ్డారు.

యూదు పెద్దలు సమావేశమయి – (యోహాను సువార్త 11/47-50) ''మనమేమి చేయుచున్నాము? ఈ మనుష్యుడు అనేకమైన సూచక క్రియలు చేయుచున్నాడే! మనమాయనను ఈలాగు చూచుచు ఊరకుండినయెడల అందరు ఆయన యందు విశ్వాసముంచెదరు; అప్పుడు రోమీయులు వచ్చి మన స్థలమును, మన జనమును ఆక్రమించు కొందురని చెప్పిరి.'' అప్పుడు ప్రధాన యాజకుడైన కయప, – ''మన జనమంతయు నశింపకుండునట్లు ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట మీకు ఉపయుక్తమని మీరు ఆలోచించుకొనరు.'' అని చెప్పెను. "What are we to do? For this man performs many signs. If we let him go on thus, everyone will believe in him, and the Romans will come and destroy our nation . . . . It is expedient . . . . that one man should die for the people, and that the whole nation should not perish."

యేసును ప్రత్యక్షంగా చూచిన యూదు పెద్దలకే యేసు మాటలపై సందేహము వచ్చింది. వారే రోమీయులకు యేసును అప్పగించడానికి సిద్ధమయ్యారు!!

ఇంటి గొర్రెల కొరకే తనను దేవుడు పంపించాడట! (యూదుల కొరకేనట!!)

యేసు తన ప్రజల దైవీ రక్షకుడిగా, తన పాత్ర పోషించడం ప్రారంభించాక, ప్రజలు కూడా ప్రథమంలో అలాగే స్వీకరించారు. అందుకే యేసు – ''ధర్మ శాస్త్రము నైనను ప్రవక్తల వచనములనైనను కొట్టివేయ వచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకేగాని కొట్టివేయుటకు నేను రాలేదు.'' – అని (మత్తయి 5/17) ప్రకటించాడు.

అంతేగాక కేవలం ఇంటివారైన నశించిన (యూదుల) వారికొరకే దేవుడు తనను పంపించాడని, ఇతరుల కొరకు కాదని –(మత్తయి సువార్త 15/24) ''ఇశ్రాయేలు ఇంటివారై నశించిన గొర్రెల యొద్దకేగాని మరిఎవరి యొద్దకును నేను పంపబడలేదు.'' నిర్మొహమాటంగా ప్రకటించాడు.

తన యొక్క పండ్రెండు మంది శిష్యులను (బోధకులు) పంపుచూ, వారినికూడా . . . . ఇశ్రాయేలు యందలి యూదులవద్దకు తప్ప ఇతరుల వద్దకు వెళ్ళవద్దని – (మత్తయి సువార్త 10/5,6. ''మీరు అన్యజనుల దారిలోనికి వెళ్ళకుడి, సమరయుల యే పట్టణములోనైనను ప్రవేశింపకుడి గాని, ఇశ్రాయేలు వంశములోని నశించిన గొర్రెల యొద్దకే వెళ్ళుడి.'') – ఆజ్ఞాపించాడు. అంతే కాదు – ''రక్షణ యూదులలో నుండియే కలుగు చున్నది.''– అని (యోహాను సువార్త 4/22) ప్రకటించాడు.

తన బోధనలు, తన మహత్తులు అన్నియు . . . . యూదులకే అనియు, యూదుల (బిడ్డల) రొట్టె కుక్కలకు (యూదేతరులు) వేయుట భావ్యముకాదని – (మత్తయి 15/26; మార్కు 7/27) ''పిల్లల రొట్టె తీసుకొని కుక్కపిల్లలకు వేయుట యుక్తము కాదు.'' స్పష్టము చేశాడు.

రక్షకుడిగా తను పోషించే పాత్రలో విఫలుడయ్యాక, తన అవతారం (పాత్ర) మార్చాడు.

యూదులు ఆయనను తిరస్కరించారు. ఆయనను – ''మేము వ్యభిచారము వలన పుట్టిన వారము కాము.'' – అని (యోహాను సువార్త 8/41) దెప్పిపొడిచారు.

అందుకు ఆయన కూడా తోటి యూదులను తిరస్కరించాడు. వారిని అపవాది (సాతాను) యొక్క సంతానంగా ప్రకటించాడు. – ''నేను దేవుని యొద్ద నుండి బయలుదేరి వచ్చి యున్నాను. నా యంతట నేనే వచ్చి యుండలేదు. ఆయన నన్ను పంపెను. మీరేల నా మాటలు గ్రహింపకున్నారు? మీరు నా బోధ విననేరకుండుట వలననే గదా? మీరు మీ తండ్రి యగు అపవాది సంబంధులు; మీ తండ్రి దురాశలు నెరవేర్చ గోరుచున్నారు.'' అంటూ (యోహాను 8/42), ఎవరిని రక్షించడానికి తాను వచ్చినట్లుగా చెప్పుకున్నాడో వారినే 'సాతాను సంతానం' అని తూలనాడాడు.

వారు (యూదులు) తనను తిరస్కరించు చున్నారు కావున, తన తండ్రియైన దేవుడు కూడా వారిని తిరస్కరించుచున్నాడట!! వారి విషయమై ఒక ఉపమానం కూడా చెప్పాడు. ॥ ఒక గృహస్థు ద్రాక్షతోట వేసి కౌలుకు ఇచ్చాడు. కౌలు పాలు కొరకు యజమాని మొదట సేవకులను, తర్వాత సొంతకుమారుని కౌలుదారు యొద్దకు పంపెను. కౌలు దారు వారందరికీ తిరగబడి హాని కలుగజేయగా – యజమాని తన తోట నుండి ఆ కౌలుదారులను తరిమివేసి, క్రొత్త వారికి ద్రాక్షతోట కౌలుకు ఇచ్చెను॥ – (మత్తయి సువార్త 21/33-41)॥

ఈ ఉపమానం ద్వారా యేసు – దేవుడు యూదులతో తన ఒప్పందం రద్దు చేసుకొని, తన కుమారుని నమ్మిన వారితో క్రొత్త ఒప్పందం కుదుర్చుకున్నట్లుగా – ప్రకటించాడు. ఇదే క్రొత్త నిబంధన. యూదులందరి కొరకై కాకుండా కేవలం, వారిలో తనను నమ్మినవారికొరకే – అని మొదలు పెట్టాడు. అప్పటినుండి తనను నమ్మిన వారు క్రైస్తవులు అయ్యారు. ఈ విధంగా యూదుల స్థానంలో క్రైస్తవులు 'దేవుడు ఎంచుకున్న ప్రజలు'గా వచ్చారు! యేసు 'యూదుల రక్షకుడి స్థానంనుండి దేవుడి ఒక్కగా నొక్క కుమారుడిగా' క్రొత్త అవతారం ఆరంభమయింది. దేవునికి మనిషికి మధ్యవర్తిగా రూపొందాడు.

(యూదు పెద్దలు ఊహించినదే నిజమైనది. క్రీస్తు తర్వాత కొద్ది కాలానికే – తమపై తిరగబడినందుకు గాను క్రీ.శ. 70వ సంవత్సరంలో రోమన్ జనరల్ టైటస్ 'Titus' దేవాలయాన్ని కాల్చి వేయించాడు. జెరూసలేము నగరాన్ని నేల మట్టం చేయించాడు. ఎంతోమంది –రోమను, క్రైస్తవ, ఇస్లాం – దురాక్రమణదారుల ఆధీనంలో 1900 సంవత్సరాల కాలం ఉన్నాక, ఎంతోకష్టంమీద యూదులు తమ పాలస్తీనాలో (ఇప్పటి ఇజ్రాయిల్) మళ్ళీ ఒక జాతిగాకూడి, ఒక దేశంగా పునర్నిర్మించుకున్నారు.)

ప్రపంచంలో (విశ్వాసి) క్రైస్తవుడే లేడా?

విశ్వాసులకు యేసు విధించిన విశ్వాస పరీక్షలు!!

(1) ''మీరు దేవునియందు విశ్వాసముంచుడి. ఎవడైననూ ఈ కొండను చూచి – నీవుఎత్తబడి సముద్రములో పడవేయబడుమని చెప్పి, తన మనస్సులో సందేహింపక తాను చెప్పినది జరుగునని నమ్మిన యెడల వాడు చెప్పినది జరుగునని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను.'' – అని యేసు (మార్కు 11/22,23) తన శిష్యుల యొక్క (విశ్వాసులయొక్క) విశ్వాసాలకు పరీక్ష విధించాడు.

(2) ''నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును. నమ్మినవారి వలన ఈ సూచక క్రియలు కనబడును; ఏవనగా– నా నామమున దయ్యములను వెళ్లగొట్టుదురు; క్రొత్త భాషలు మాటలాడుదురు; పాములను ఎత్తి పట్టుకొందురు; మరణకరమైనదేది త్రాగినను అదివారికి హాని చేయదు; రోగుల మీద చేతులుంచినప్పుడు వారు స్వస్థత నొందుదురని వారితో చెప్పెను.''– అని యేసు (మార్కు 16/16-18) తన శిష్యుల యొక్క, నమ్మినవారియొక్క విశ్వాసాలకు పరీక్ష విధించాడు.

(3) '' మీరు ఆవగింజంత విశ్వాసము గలవారైతే ఈ కంబళిచెట్టును చూచి – నీవు వేళ్లతో కూడ పెకలింపబడి సముద్రములో నాట బడుమని చెప్పునపుడు అది మీకు లోబడును.'' – అని యేసు (లూకా 17/6) విశ్వాసులతో తమ విశ్వాసాన్ని పరీక్షించుకోమని, పరీక్ష సూచించాడు.

(4)''మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల ఈ కొండను చూచి – ఇక్కడ నుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును; మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.'' – అని యేసు (మత్తయి 17/20,21) విశ్వాసులతో పలికెను.

ప్రపంచంలో క్రైస్తవుడనని చెప్పుకొనే వాడికెవడికైనా ఆవగింజంత విశ్వాసముందా? విశ్వాసులమని చెప్పుకొంటే చాలదు! విశ్వాసము ఉంటే . . . . ?

- కొండను కాకున్నా చిన్న బండరాయిని, తన విశ్వాస బలంతో, సముద్రంలో పడవేయగల క్రైస్తవ వీరుడెవ్వరో. . . ?
- మరణకరమైన క్రిమిసంహారిణిమందు సేవించి బ్రతుకగల విశ్వాసి ఎవ్వరో. . . ?
- రోగులమీద చేతులుంచి స్వస్థత పరచగల స్వస్థతా విశ్వాస వీరుడెవ్వరో. . . ? (పోపు, మదర్ థెరిస్సాలు కూడా ఆస్పత్రి పాలై ఆపరేషన్‌లకు గురైనారు)
- తన విశ్వాసంతో చెట్లను వేళ్లతో కూడా పెకలించి, సముద్రంలో నాటే విశ్వాస వీరుడెవ్వడో. . . .!?
- క్రొత్త భాషలు, నేర్చుకోకుండా మాట్లాడగల విశ్వాసి ఎవ్వరో. . . ?

ప్రపంచంలో ఏ క్రైస్తవునికైనా అలాంటి విశ్వాసము ఉన్నదా? ఆమాత్రం ఆవగింజంత విశ్వాసం లేకుండా, క్రైస్తవులమని చెప్పుకొనేందుకు . . . !?

నిజంగా క్రైస్తవులకు ఆవగింజంత విశ్వాసము ఉంటే – వారి విశ్వాసమూలముగా వచ్చిన శక్తులు ప్రదర్శిస్తే మానవాళి 24 గంటల్లో క్రైస్తవమయమై పోతుంది. వారి విశ్వాస శక్తులను ప్రదర్శించి అందరినీ విశ్వాసులుగా మార్చడానికి బదులుగా, ఇంకా పాపులు మిగిలి ఉన్నారు – అనడం . . . . . మైకులు పెట్టి 'పాపులారా' అని అరవడం. . . . . . వీధుల్లో మోకరిల్లి సువార్తలు వల్లించడం, నిష్ప్రయోజనం కాదా? విశ్వాసులెవరైనా పైన పేర్కొన్న యేసుక్రీస్తు ప్రతిపాదించిన విశ్వాస పరీక్షల్లో నెగ్గగలరా? అలా నెగ్గలేకపోతే – క్రైస్తవులమని చెప్పుకొనే వారు నిజానికి విశ్వాసులు కాకుండానైనా (అవిశ్వాసులు) ఉండాలి!! – లేకుంటే బైబిల్ అబద్ధమైనా కావాలి!!

విశ్వాసమును బట్టి గర్వించవచ్చా?...లేక... గర్వించకూడదా?

(రోమా 11/21) నందు పౌలు – విశ్వాసమును బట్టి గర్వించకూడదు. భయపడుము – అని చెప్పెను.

(రోమా 15/17) మరియు (2 కొరింథీయులకు 1/12) నందు, పౌలు తనవిశ్వాసము విషయమై పదేపదే గర్వించాడు.

పౌలు చెప్పింది పాటించాలా? ......లేక.... పౌలు చేసిందే అనుసరించాలా? ...లేక.. యేసు చెప్పింది అనుసరించాలా?

(లూకా సువార్త 18/9-14) – పాపినైన నన్ను కరుణించమని అడగడం, తామే నీతిమంతులమని, విశ్వాసం గురించి గర్వపడడంకంటే మంచిది – అని యేసు అభిప్రాయం.

ఎవరి అభిప్రాయం ఎలాఉన్నా, హిందువుల బస్తీలలోకి వెళ్ళి – పాపులారా – అని మైకుపెట్టి పిలిచి వారిదేవుళ్ళను, వారిఆచారాలను దూషించడమే మిషనరీల విశ్వాస వ్యక్తీకరణ!!

యేసు మహత్తులు! – అపోస్తలుల కట్టుకథలు?

– యేసు ఇద్దరికి గ్రుడ్డివారికి చూపు తెప్పించాడట! మత్తయి (9/27-31) కి తెలిసిన ఈ విషయం లూకా, మార్కు, యోహానులకు ఎందుకు తెలియదో?

– యేసు ఒక మూగవాడికి మాటలు తెప్పించాడట! మత్తయి (9/32-34) కి తెలిసిన ఈ విషయం లూకా, మార్కు, యోహానులకు ఎందుకు తెలియదో?

– యేసుయొక్క సమాధి వద్ద కావలివారిని ఉంచారట! మత్తయి (27/65; 28/4) ప్రస్తావించిన ఈ విషయం లూకా, మార్కు, యోహానులకు ఎందుకు తెలియదో?

– యేసు ఒక చెవుడుగల నత్తివానిని బాగు చేశాడట! మార్కు (7/31-37) కు తెలిసిన ఈ విషయం మత్తయి, లూకా, యోహానులకు ఎందుకు తెలియదో?

– బెత్సయిదాలో యేసు ఒక గ్రుడ్డివాడిని బాగుచేశాడట! మార్కు (8/22-26) కు తెలిసిన ఈవిషయం లూకా, మత్తయి, యోహానులకు ఎందుకు తెలియదో?

– జన్మించిన ఎనిమిదవ రోజున యేసుకు నామకరణం, సున్నతి చేశారట! లూకా (2/21) ప్రస్తావించిన ఈ విషయం మత్తయి, మార్కు, యోహానులకు ఎందుకు తెలియదో?

– శుద్దీకరణ జరిపించడానికి, బలిగా సమర్పించడానికి 'రెండు గువ్వల జతనైనను లేక పావురము పిల్లలనైనను' తీసుకొని, యేసును యెరూషలేము దేవాలయానికి తీసుకవెళ్ళారట! లూకా (2/22-24)ప్రస్తావించిన ఈ విషయం మత్తయి, మార్కు, యోహానులకు ఎందుకు తెలియదో?

– పంన్రెండేళ్ళ వయసులో యేసు యెరూషలేముకు పస్కాపండుగకు (passover festival) వెళ్ళడం; దేవాలయంలోనే ఉండిపోవడం; తప్పిపోయాడనుకొని యేసుకొరకు వెదకడం . . . . మొదలగు విషయాలన్నీ లూకా (12/41-52) మాత్రమే ప్రస్తావించాడు! మత్తయి, మార్కు, యోహానులకు ఈవిషయాలు ఎందుకు తెలియదో?

– యేసు ఒక విధవరాలి కొడుకైన 'నయీన' అనువాడిని, చనిపోయిన వాడిని తిరిగి బ్రతికించాడట! లూకా (7/11-17) కు తెలిసిన ఈ విషయం మత్తయి, మార్కు, యోహానులకు ఎందుకు తెలియదో?

– దెయ్యం పట్టి నడుము వంగి నడవలేని ఒక స్త్రీని విశ్రాంతి దినమున యేసు బాగుచేశాడట! లూకా (13/10-17) కు తెలిసిన ఈ విషయం మత్తయి, మార్కు, యోహానులకు ఎందుకు తెలియదో?

– జలోదరం గల ఒకనిని విశ్రాంతి దినమున యేసు బాగుచేశాడట! లూకా (14/1-6) కు తెలిసిన ఈ విషయం మత్తయి, మార్కు, యోహానులకు ఎందుకు తెలియదో?

– సమరయి, గలిలయల వద్ద పదిమంది కుష్ఠురోగులను యేసు బాగుచేశాడట! లూకా (17/11-19) కు తెలిసిన ఈ విషయం మత్తయి, మార్కు, యోహానులకు ఎందుకు తెలియదో?

– కానాలో యేసు ఒక వివాహానికి వెళ్ళి, అక్కడ నీటిని సారా (wine) గా మార్చాడట! (ద్రాక్షరసం కాదు. అది మత్తు కూడా ఇస్తుంది). యోహాను (2/10) 'ఇది యేసు చేసిన మొట్టమొదటి అద్భుతం', అని ప్రస్తావించిన ఈ విషయం మత్తయి, మార్కు, లూకా లకు ఎందుకు తెలియదో?

– కపెర్నహూములోని చావనున్న ఒక అధికారియొక్క పుత్రుడిని, గలిలయలోనుండే యేసు బాగుచేశాడట! యోహాను (4/46) 'ఇది యేసు చేసిన రెండవ అద్భుతం', అని ప్రస్తావించిన ఈ అద్భుతవిషయం మత్తయి, మార్కు, లూకా లకు ఎందుకు తెలియదో?

– విశ్రాంతి దినమున బేతెస్థ కోనేటివద్ద ఒక వ్యాధిగ్రస్తున్ని యేసు బాగుచేశాడట! యోహాను (5/1-18) ప్రస్తావించిన ఈ మూడవ అద్భుతం మత్తయి, మార్కు, లూకా లకు ఎందుకు తెలియదో? యూదులు యేసును చంపబూనిన మొదటి కారణం ఇదేనట!! ఈ విషయం కూడా తెలియదా?

– వ్యభిచారమందు పట్టుబడిన స్త్రీ ఉదంతం; 'మీలో పాపములేనివాడు మొట్టమొదట ఆమెమీద రాయి వేయవచ్చు', అని యేసు చెప్పాడట! యోహాను

NOTE:- 49 వ Page ఉండదు.

(8/1-11) ప్రస్తావించిన ఈ విషయం మత్తయి, మార్కు, లూకా లకు ఎందుకు తెలియదో?

- విశ్రాంతి దినమున పుట్టు గ్రుడ్డివాడిని బాగుచేశాడట! యోహాను (9వ అధ్యాయం) కు తెలిసిన ఈ విషయం మత్తయి, మార్కు, లూకా లకు ఎందుకు తెలియదో?

- బెతానిలో చనిపోయిన లాజరస్‌ను యేసు సజీవుడిగా లేపాడట! యోహాను (11వ అధ్యాయం) కు తెలిసిన ఈ విషయం మత్తయి, మార్కు, లూకా లకు ఎందుకు తెలియదో?

- యేసు శిష్యులయొక్క పాదాలు కడిగాడట! యోహాను (10/1-20) ప్రస్తావించిన ఈ విషయం మత్తయి, మార్కు, లూకా లకు ఎందుకు తెలియదో?

- యేసును, 'చనిపోయాడా లేదా?' - అని తెలుసుకోడానికి ఒక సైనికుడు ఈటెతో ప్రక్కటెముకల్లో పొడిచాడట! యోహాను (19/31-37) ప్రస్తావించిన ఈ విషయం మత్తయి, మార్కు, లూకా లకు ఎందుకు తెలియదో?

అంతా నాటకమే!! (యేసుసాక్షిగా)

మృతులలో నుండి లేచిన వాడు యేసు మాత్రమేకాదు; ఇంకా ఇద్దరు ఉన్నారు.

యేసు నయీనను ఒక ఊరి గవిని వద్ద తన తల్లికి ఒకే ఒక్క కుమారుడిగా ఉండి, చచ్చి స్మశానమునకు తీసుకొని పోబడుచున్న ఒకడిని బ్రతికించాడట - ఆ వార్త యాదయ చుట్టుపట్ల ప్రదేశమంతటను వ్యాపించిందని - లూకా (7/11-17) తన సువార్తలో సాక్షమిస్తున్నాడు.

బేతనియలో మార్త, మరియల సోదరుడైన లాజరును (చచ్చి నాలుగుదినములు సమాధిలో ఉండిన వాడిని), యేసు మళ్ళీ సజీవునిగా చేశాడట!! - ఇది యోహాను (11/1-26) తన సువార్తలో ఇస్తున్న సాక్ష్యము.

గమనిక:- యేసుకంటే ముందే, యేసు కళ్ళముందే మృతులలో నుండి లేచిన ఇద్దరి విషయం క్రైస్తవులెందుకు గుర్తుంచుకొనరు!?

కాని- వారంతా నిజంగా చావలేదట! యేసుక్రీస్తు మ్యాజిక్ చేశాడట! యేసు చెబుతున్న సత్యము - -!

''ఈ వ్యాధి మరణము కొరకు వచ్చినది కాదు గాని దేవుని కుమారుడు దాని వలన మహిమ పరచ బడునట్లు దేవుని మహిమ కొరకు వచ్చినది.'' - అని యేసు (యోహాను 11/14) తన మహిమల గురించి సాక్షమిస్తున్నాడు.

లాజరు చనిపోవడం ఒక నాటకం. - ఆ నాటకం దేవుని కుమారుడు గౌరవింపబడడానికేనట! అంటే లాజరు నిజంగా చనిపోలేదు!?

యేసు మాటలను యధార్థంగా భావించాలి. యేసు మాటలు యధార్థంగా భావిస్తే. . .! యేసును శిలువ వేయడం - పునరుత్థానం . . అన్నీ నాటకాలేనా? అన్నీ మ్యాజిక్‌లేనా? అవునని . . యేసుక్రీస్తే సాక్ష్యం!!

వ్యాధులు రావడం - కుంటివారు కావడం - గ్రుడ్డివారు కావడం - దెయ్యాలు పట్టడం. . . అన్నీ దేవుని కుమారుని మహిమపరచడానికే! - అయితే - - - ? సాతాను పుట్టుక కూడా తండ్రినో- లేక - కుమారుడినో మహిమపరచడానికేగా!

ఇక శతృవులు ఎవరు? - - రోగాలు, శతృవులు, స్వర్గం , పరలోకం, నరకం, జీవపునరుత్థానం, తీర్పు పునరుత్థానం అంతా - నాటకమేనా!?

యేసును ఆదర్శంగా తీసుకుంటే ప్రజాస్వామ్యం ఖూనీ!

యేసు మాటలను ఆదర్శంగా తీసుకుంటే శత్రువులను ప్రేమించడం దేవుడెరుగు. . . . !? నిరంతరం క్రొత్త శత్రువులు తయారవుతారు.

''నా పక్షమున నుండని వాడు నాకు విరోధి; నాతో కలిసి సమకూర్చని వాడు చెదరగొట్టువాడు.'' - అని యేసు (మత్తయి 12/30) తన విరోధులెవరో ప్రకటించాడు. "Anyone who is not for me is really against me; anyone who does not help me gather is really scattering."

''మనకు విరోధి కానివాడు మన పక్షముగానున్న వాడే.'' - అని యేసు (మార్కు 9/40) తన పక్షము వారెవ్వరో ప్రకటించాడు. ". . .for whoever is not against us is for us."

''నేను తమ్మును ఏలుటకు ఇష్టము లేని నాశత్రువులను ఇక్కడికి తీసుకొని వచ్చి నాయెదుట సంహరింపుడు.'' - అని యేసు (లూకా 19/27) ఒక ఉపమానం లోని పాత్ర ద్వారా తన మనోగతాన్ని వ్యక్తపరిచాడు. ". . . . as for those ememies of mine who did not want me to be their king, bring them here and kill them in my presence!"

''ఎవడైనను నాయందు నిలిచి యుండనియెడల వాడు(పనికిరాని) తీగెవలె బయట పారవేయబడి యెండిపోవును; మనుష్యులు అట్టివాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును.'' అని యేసు (యోహాను 15/6) తనను అనుసరించని వారియొక్క గతి యేమిటో తెలియజెప్పాడు. "Whoever does not remain in me is thrown out like a branch and dries up; such branches are gathered up and thrown into the fire, where they are burnt."

యేసు బోధనలు అక్షరసత్యాలుగా భావించి క్రైస్తవమూకలు ఘోరాలు, సంహరణలు, అగ్నిలో పడద్రోసి కాల్చివేయడాలు చేయలేదా!? జాతులను మొత్తంగా తుడిచిపెట్టలేదా? నాగరికతలనే నాశనం చేయలేదా? గ్రీకు వైభవానికి గ్రీకు నాగరికతకు పట్టిన గతి ఏమిటి? అమెరికాలో రెడ్ ఇండియన్లకు పట్టిన గతి ఏమిటి? దక్షిణాఫ్రికాలో నీగ్రోలపై వీరు చేసిన అమానుష కృత్యాలేమిటి? ఇంతగా ఘోరాలకు ప్రేరణనిచ్చిన యేసును కరుణామయుడు అని అనడం మానవత్వానికే మాయని మచ్చ!!

తన పక్షానలేని వారందరినీ విరోధులుగా నిర్ణయిస్తే - ఇక ప్రజాస్వామ్యం నిలుస్తుందా? హిట్లర్, ముస్సోలినీ మొదలగు వారు ఇటువంటి మనస్తత్వం ఉన్నవారే కాదా? బహుశా వారు యేసు బోధనలను ఆదర్శంగా గైకొన్నారేమో!?

యేసును ఆదర్శంగా తీసుకుంటే - స్నేహితులు దూరం , 'జీవితం శత్రువుల మయం!'

"నేను మీకు ఆజ్ఞాపించువాటిని చేసిన యెడల, మీరు నా స్నేహితులై యుందురు." - అని యేసు (యోహాను 15/14) తన మనోగతాన్ని బయట పెట్టాడు. "You are my friends if you do what I command you."

యేసు అనిన మాట ఏ స్నేహితునికైనా రుచిస్తుందా!? నీవు యేసు ఆజ్ఞలు పాటిస్తేనే, ఆయన యొక్క స్నేహితుడివి; లేకుంటే శత్రువువే!! అనునిత్యం తన ఆజ్ఞలు పాటించమని, తనకు విధేయుడై యుండమని, కోరేవాడికి . . . స్నేహితుడుగా ఉండడానికి ఎవరైనా ఇష్టపడతారా?

యేసును ఆదర్శంగా చేసుకుంటే, ఎవ్వరికీ స్నేహితులు ఉండరు. స్నేహం, అనే పదాన్ని నిఘంటువు లోనుండి తీసివేయవలసినదే!!

యేసు - దురహంకారి, నిరంకుశుడు!

తమ విశ్వాసులకు తప్ప ఇంకెవరికి రక్షణ (దేవుని రాజ్యము) లభించదు - అనే వాదన. . . . మత అసహనం, జాత్యహంకారం కాదా? అటువంటివాదన (క్రైస్తవము) సమస్త మానవాళి పాటించదగినదెలా అవుతుంది? మానవాళికి ఆదర్శమెలా అవుతుంది??

యేసు యూదేతరులను 'కుక్కలు' అనడం . . . మత దురహంకారం! జాత్యహంకారానికి పరాకాష్ట!!

నన్ను నమ్మని వానికి నరకయాతనలు!

తనను నమ్మక, అవిశ్వాసులుగా ఉన్న వారికి దేవుని రాజ్యము నుండి వెలుపలకు త్రోయబడి ఎటువంటి దుస్థితి ఏర్పరచ బడుతుందో? యేసు మాటల్లో - "మీరు వెలుపలకు త్రోయబడి", "ఏడ్చుచు పండ్లు కొరుకుదురు." - (లూకా 13/28)

నీవు నన్ను ఎరుగకుంటే నేనూ నిన్ను ఎరుగను!

అంతే గాక స్వర్గ ద్వారంవద్ద తను ఎవరి పక్షాన సాక్షం పలుకుతాడో? యేసు స్పష్టంగా చెప్పాడు - "మనుష్యుల ఎదుట ఎవడు నన్ను ఎరుగననునో వానిని పరలోకమందున్న నా తండ్రి యెదుట నేనును ఎరుగ నందును." - (మత్తయి 10/33). "If anyone publicly denies me, I will openly deny him before my father in heaven."

నన్ను నమ్మక పోతే శిక్షింప బడతారు!

అంతేకాదు, ఎవరెవరు రక్షింప బడతారో, ఎవరెవరు శిక్షింపబడతారో? యేసు స్పష్టంగా చెప్పాడు - "నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును; నమ్మని వారికి శిక్ష విధింప బడును." - (మార్కు 16/16).

దైవారాధన . . అంటే నా యందు విశ్వాసముంచుటయే!

దేవుని క్రియలు జరిపించుటకు ఏమి చేయవలెనని యేసును అడుగగా, యేసు - "ఆయన పంపిన వాని యందు మీరు విశ్వాసముంచుటయే దేవుని క్రియ." - అని (యోహాను 6/28,29) సమాధానం చెప్పాడు.

ఈ సమాధానంలో, యేసులో దాగియున్న హిట్లర్, ముస్సోలినీలు . . . .!! తనను నమ్మడమే దైవారాధనయట!

నా శత్రువులను నాయెదుటకు తెచ్చి సంహరింపుడు!

"మరియు నేను తమ్మును ఏలుటకు ఇష్టములేని నాశత్రువులను ఇక్కడికి తీసుకొని వచ్చి నాయెదుట సంహరింపుడు." - అని యేసు (లూకా 19/27) ఒక ఉపమానంద్వారా చెప్పిన ఈ మాటలు, యేసు యొక్క మూర్తీభవించిన నిరంకుశ మనస్తత్వానికి అద్దం పడుతున్నాయి.

నా యందు విశ్వాసముంచని వానికి శ్వాశ్వత నరకం!

" ఆయన యందు విశ్వాసముంచు వానికి తీర్పు తీర్చబడదు (శాశ్వత నరకం ఉండదు); విశ్వసింపని వాడు దేవుని అద్వితీయ నామమందు విశ్వాసముంచలేదు గనుక వానికి ఇంతకు మునుపే తీర్పు (శాశ్వత నరకం) తీర్చబడెను." - అని యేసు (యోహాను 3/18), తన యందు విశ్వాసముంచని వారికి శాశ్వత నరకాన్ని ప్రసాదించాడు.

నా పక్షం కాకుంటే నా విరోధివి!

యేసుకు శత్రువులను ప్రేమించే స్వభావం ఉందా? కరుణామయుడా! కానే కాదు. . . .

కరుణామయుడు అయితే – ''నా పక్షమున నుండని వాడు నాకు విరోధి.'' అని (మత్తయి 12/30) ఎందుకు అంటాడు?

పై విషయాలలో యేసు వ్యక్తిత్వం ఏమిటో స్పష్టంగా తెలియ వస్తున్నది!!

అధికారం అంతా నాకే ఇచ్చాడు. నా తండ్రిదేమీ లేదు!

దైవ దత్తమైన అధికార సిద్ధాంతానికి నాంది పలికిన యేసుక్రీస్తు!!

'పాపం' విషయమై తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికే ఇచ్చాడట!!

''తండ్రి ఎవనికిని తీర్పు తీర్చడు గాని; తండ్రిని ఘనపరచునట్లుగా అందరును కుమారుని ఘనపరచ వలెనని, తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించి యున్నాడు; కుమారుని ఘనపరచని వాడు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు.'' – అని యేసు (యోహాను 5/22,23) తన అధికార పరిధి గురించి ప్రకటించాడు.

తన తండ్రి శవానికి దహన సంస్కారాలు చేసి రావడానికి కూడా, శిష్యునికి అనుమతి నివ్వని యేసుక్రీస్తు!! తానుమాత్రం తండ్రి యొక్క తీర్పు తీర్చే సర్వాధికారము తన పరిధిలో ఉంచుకోడానికి . . . . ఎంత అధికారదాహమో!?

మళ్ళీ మాట మార్చాడు ఎందుకు? నేనెవరికినీ తీర్పు తీర్చను – అని అంటున్నాడు!!

''లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు.'' – అని యేసు (యోహాను 3/17) మాట మార్చాడు.

ఇంతటితో ఆగక – లోకాన్ని రక్షించుటకే వచ్చాను – అంటున్నాడు!

''నేను లోకమునకు తీర్పు తీర్చుటకు రాలేదు గాని లోకమును రక్షించుటకే వచ్చితిని.'' – అని యేసు (యోహాను 12/48) ప్రకటిస్తూ . . . . నామాట ప్రకారమే అంత్యదినమందు తీర్పు ఉంటుంది!!–అని తిరకాసు పెట్టాడు.

''నన్ను నిరాకరించి నామాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు; నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును.'' – అని యేసు (యోహాను 12/48) తన అధికారాన్ని గుర్తు చేస్తున్నాడు.

ఇలా ప్రతి విషయానికీ వెనుక తన అధికారాన్ని, అడుగడుగునా గుర్తు చేయడం అహంకారం కాక ఏమవుతుంది? ఇలాగా చీటికీ మాటికీ మాట మార్చేవారేనా నమ్మదగిన వారు? ఇలాంటి వారికి చిత్త చాంచల్యం అయినా ఉండాలి; లేకుంటే హృదయంలో ఏదో దురుద్దేశ్యం అయినా ఉండాలి!

నా తర్వాతే నా తండ్రి, ''యేసు తర్వాతే దేవుడు''

''నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రి వద్దకు రాడు.'' – అని యేసు (యోహాను 14/6) ప్రకటించాడు.

ఇక ప్రపంచములో దేవుని వద్దకు చేరుకొనే దారులన్నీ మూత పడ్డట్టే!! దేవుని పేరు మీద జరిగిన క్రూసేడులకు (మతయుద్ధాలకు) ఇటువంటి వారే కదా బాధ్యులు!! తండ్రి వద్దకు వెళ్లే దారికి తన అనుమతి మాత్రమే కాదు! తన ద్వారానే వెళ్లాలట! ఇలా అంతా తానే అయి ప్రవర్తించు వారే కదా నిరంకుశ పాలకులు! అంతా తన ద్వారానే ప్రపంచం నడవాలి – అనుకొనే వారు; అంతా తన మాట ప్రకారమే జరగాలి – అనుకొనే వారు, సమాజములో శాంతి స్థాపనకు ఏమి చేయూత నియ్యగలరు!?

బుద్ధుడు – ''స్వీయానుభవంతో నీవే తెలుసుకున్నాక నమ్ముము.'' – అని ప్రవచించాడు. "Be ye lamps unto yourselves." నేను చెప్పాననో, సాంప్రదాయమనో, ఏదో గ్రంథాలలో ఉందనో, నీ గురువు చెప్పాడనో నమ్మవద్దు. విన్నది, చదివినది . . . స్వీయానుభవంలో సత్యమని తెలిశాకే నమ్ముము – అని ప్రవచించాడు బుద్ధుడు. కాని –

యేసుక్రీస్తు, తనతో విభేదిస్తే శాశ్వత నరకం తప్పదు – అని అన్నాడు. వ్యక్తి స్వేచ్ఛ లేకుంటే . . స్వీయాను భవం ఎక్కడినుండి వస్తుంది!?

యేసుక్రీస్తు దౌర్జన్యం – గూండాయిజం!

యేసుక్రీస్తు యెరూషలేములోని దేవాలయంలో ప్రవేశించి, క్రయ విక్రయాలు జరిపే వారిని వెళ్లగొట్టి, రూకలు మార్చే వారి బల్లలను పడద్రోసి, గువ్వలమ్మే వారి పీఠాలను పడద్రోయడం, అక్కడి వ్యాపారస్థులను – దొంగలను అనడం ద్వారా, చట్టాన్ని తన చేతిలోకి తీసుకున్నట్లు కాదా? వారు చేసిన నేరమేమిటి? యేసుక్రీస్తును కూడా ఆ దేవాలయములోకి తీసుకెళ్ళి, ధర్మ శాస్త్రము ప్రకారము 'రెండు గువ్వలనైనను లేక రెండు పావురము పిల్లలనైనను' బలి ఇచ్చారు. ధర్మ శాస్త్రానుసారం జరిగే పూజాబలుల కొరకు వారు అక్కడ క్రయ విక్రయములు చేస్తున్నారు! ఇందులో వారి తప్పు ఏమిటి? వారిపై దౌర్జన్యము చేయడం యేసు యొక్క అహంకారం, గూండాయిజం కాదా!?

''యేసు దేవాలయంలో ప్రవేశించి క్రయ విక్రయములు చేయు వారినందరిని వెళ్ళగొట్టి, రూకలు మార్చు వారి బల్లలను గువ్వలమ్ము వారి పీఠములను పడద్రోసి – నా మందిరము ప్రార్థనా మందిరమనబడును – అని వ్రాయబడియున్నది, అయితే మీరు దానిని దొంగల గుహగా చేసెడివారనెను.'' – అని మత్తయి (21/12,13) తన సువార్తలో తెలియజేశాడు.

''యూదుల పస్కా పండుగ సమీపింపగా యేసు యెరూషలేమునకు వెళ్ళి, దేవాలయములో ఎడ్లను గొర్రెలను పావురములను అమ్మువారును, రూకలు మార్చు వారును కూర్చుండుట చూచి, త్రాళ్ళతో కొరడాలు చేసి, గొర్రెలను ఎడ్లనన్నిటిని దేవాలయములో నుండి తోలివేసి, రూకలు మార్చువారి రూకలు చల్లివేసి, వారి బల్లలు పడద్రోసి, పావురములు అమ్ము వారితో – వీటిని ఇక్కడ నుండి తీసికొని పోండి – నా తండ్రి యిల్లు వ్యాపారపు ఇల్లుగా చేయకూడదని చెప్పెను.'' – అని యోహాను (2/13-16) తన సువార్తలో తెలియజేశాడు.

(ఈ విషయమై – మార్కు 11/15-19; మరియు లూకా 19/45-48., కూడా చూడవచ్చును)

దౌర్జన్యం చేయమన్నది, భీభత్సం సృష్టించమన్నది ధర్మశాస్త్రమే!!

యేసు దేవాలయంలో నానా భీభత్సం (మత్తయి 21/12-17; మార్కు 11/15-19; లూకా19/45-48; యోహాను 2/13-22) సృష్టించాడు. అక్కడి వ్యాపారులను పారద్రోలాడు. వారి బల్లల్లను, పీఠములను పడద్రోశాడు. ఆటువంటి దౌర్జన్యకాండను కూడా పాతనిబంధన 'ధర్మశాస్త్రం' (పా.ని:యిర్మియా 7/11) యందలి ఒక వాక్యము ఆధారంగా సమర్థించుకుంటారు!!

యేసుక్రీస్తు ధర్మశాస్త్రం పేరు చెప్పి తన చర్యలను సమర్థించుకున్నాడు. క్రైస్తవులు యేసుక్రీస్తు పేరు చెప్పి తమ నేరాలను ఘోరాలను సమర్థించుకుంటున్నారు. మతోన్మాదంతో అమానుష కృత్యాలకు పాల్పడుతున్నారు!!

అమెరికాలో శ్వేతజాతివారు ప్రవేశించి, అక్కడి జాతీయులైన రెడ్ ఇండియన్లను చంపడంలో దేవుడు తమకు విజయాన్ని కలుగ జేసినందుకు, అమెరికన్లు ప్రతి ఏటా ఆ దినాన్ని దేవుడికి కృతజ్ఞతలు తెలిపే దినంగా (thanks giving day) జరుపు కుంటారు. ఇలాగా, ప్రతి భీభత్సాన్ని, దుర్మార్గాన్ని, దానవ కృత్యాన్ని, ధర్మశాస్త్రం పేర పవిత్రీకరించడం జరుగుతున్నది. దౌర్జన్యాలకు దుర్మార్గాలకు కూడా ధర్మశాస్త్రమే కారణము అవుతున్నది.

యేసు కరుణామయుడా లేక కఠినాత్ముడా?

చెట్టుకు పళ్లు కాయలేదు. అందుకు చెట్టును శపించడమేనా!? సామాన్య మానవులు కూడా అలా చేయరే!! చెట్టును శపించితే తన ఆకలి తీరుతుందా? సువార్తలు గమనించండి –

''ఉదయమందు పట్టణమునకు మరల వెళ్ళుచుండగా ఆయన ఆకలి గొనెను. అప్పుడు త్రోవ ప్రక్కన ఉన్న యొక అంజూరపు చెట్టును చూచి, దాని యొద్దకు రాగా, దాని యందు ఆకులు తప్ప మరేమియు కనబడలేదుగనక దానిని చూచి – ఇకమీదట ఎన్నటికిని నీవు కాపు కాయకుందువుగాక – అని చెప్పెను; తక్షణమే ఆ అంజూరపు చెట్టు ఎండిపోయెను. శిష్యులది చూచి ఆశ్చర్యపడి – అంజూరపు చెట్టు ఎంత త్వరగా ఎండిపోయెనని చెప్పుకొనిరి.'' – అని మత్తయి (21/18-22) తన సువార్తలో విస్తారంగా వర్ణించాడు.

''మరునాడు వారు బేతనియ నుండి వెళ్ళుచుండగా ఆయన ఆకలిగొని, ఆకులు గల ఒక అంజూరపు చెట్టును దూరమునుండి చూచి, దానిమీద ఏమైనను దొరకునేమో అని వచ్చెను. దాని యొద్దకు వచ్చి చూడగా, ఆకులు తప్ప మరేమియు కనబడలేదు; ఏలయనగా అది అంజూరపు పండ్ల కాలము కాదు. అందుకాయన – ఇక మీదట ఎన్నటికిని నీ పండ్లు ఎవరును తినకుందురు గాక – అని చెప్పెను; ఇది ఆయన శిష్యులు వినిరి.'' – అని మార్కు (11/12-14) తన సువార్తలో వర్ణించాడు.

అది అంజూరపు పండ్ల కాలము కాదు – అని యేసుక్రీస్తుకు తెలుసు. తెలిసి కూడా తన మహత్తుల ప్రదర్శన చేయాలన్న ఉద్దేశ్యంతో, శిష్యుల ముందు తన అహంకారాన్ని ఆ అంజూరపు చెట్టుపై ప్రదర్శించిన యేసుక్రీస్తు – కరుణామయుడెలా అవుతాడు? పండ్లు పండే కాలము

కాదని తెలిసినా – తనకు పండ్లను అందించలేదని, తన ఆకలి తీర్చలేదని, చెట్టును శపించిన యేసుక్రీస్తును – 'కరుణామయుడు' అని కీర్తిస్తే; ఇక దుర్మార్గునికి ఉండవలసిన లక్షణాలేవి? అహంకారము, అసహనము – కరుణామయుడి లక్షణాలు అయితే! సహనము, క్షమ – దుర్మార్గునికి ఉండ వలసిన లక్షణాలా?

చొక్కాను అమ్మి కత్తి కొనుక్కో! (యేసు సూచన)

– నీవు యేసు విశ్వాసివయితే!?

– నీదగ్గర కత్తిలేదా (దౌర్జన్యం చేయడానికి)!?

లేకుంటే వెంటనే నీ చొక్కాసైనా అమ్మి కత్తి కొనుక్కో! లేకుంటే నీవు క్రైస్తవుడివి కావు.

ఇది ఎందుకంటే – పాత నిబంధన (ధర్మశాస్త్రము) నెరవేరాలట!!

"కత్తి లేని వాడు తన బట్ట నమ్మి కత్తి కొనుక్కొనవలెను." – అని యేసు (లూకా 22/36) తన అనుయాయులకు సూచన ఇచ్చాడు. ఎందుకిలా అన్నాడో!?

". . . . . . అతిక్రమము చేయు వారిలో ఎంచబడిన వాడాయెను." – అని పాతనిబంధన (యెషయా 53/12) 'ధర్మశాస్త్రములో' వ్రాయబడి ఉందట! అది నెరవేరాలంటే యేసు ఈ విధంగా ప్రవర్తించాడట!

" . . . . . He shared the fate of evil men."

నేరస్థులందరూ ఇలాగే – ఏదో ఒక జోస్యం నెరవేరడానికే ఇలా చేశానని చెబితే, న్యాయమూర్తి వినాల్సిందేనా?

విశ్వాసులారా! . . . . కత్తి లేని వారు తమ బట్ట నమ్మి కత్తి కొనుక్కోండి! లేకుంటే మీరు క్రైస్తవులు కారు. .

ఇతరుల సొమ్మును అనుమతి లేకుండా వినియోగించుకోవచ్చా?

దొరికితే (దొంగ) ప్రభువు పేరు; లేకుంటే దొర!

తనకు వాహనంగా గాడిద అవసరం అయితే శిష్యులను పిలిచి – "మీఎదుట నున్న గ్రామమునకు వెళ్ళుడి; వెళ్ళగానే కట్టబడియున్న యొక గాడిదయు దానితోనున్న యొక గాడిదపిల్లయు మీకు కనబడును. వాటిని విప్పి నా యొద్దకు తోలుకొని రండి; ఎవడైనను మీతో ఏమైనను అనిన యెడల – అవి ప్రభువునకు కావలెనని చెప్పుము." – అని (మత్తయిసువార్త 21/1-3; మార్కుసువార్త 11/1-3; లూకాసువార్త 19/30,31) ఆజ్ఞాపించాడు.

ఇది దౌర్జన్యం కాక ఇంకేమవుతుంది?

ఇతరుల సొమ్ముపై అధికారమా!! ఇదేమి న్యాయం?

(మత్తయి 12/1-8) – శిష్యులు విశ్రాంతి దినాన ఇతరుల పొలాలలో అనుమతి లేకుండా కంకులు పీకి తింటూ ఉంటే – అటువంటి పనినికూడా ధర్మశాస్త్రం అనుమతి ఉందంటూ చెప్పడం!? అన్ని చెడుపనులను ధర్మశాస్త్రం పేరు చెప్పి సమర్థించుకోవడం!!

తాను, తన శిష్యులు ఆకలిగొన్నంత మాత్రాన ఇతరుల పంటచేలలో అనుమతి లేకుండా వెన్నులు త్రుంచడం . . . . . మంచిపనియా? ఆ చుట్టుప్రక్కలవారు – విశ్రాంతి దినమున ఇలాంటి పని ఎందుకు చేయుచున్నారు? అని – అడిగితే దానికి ఇంకొక సాకు!!. . . .అప్పుడెప్పుడో దావీదు అలాగే చేశాడట! అలాంటి పని మేము చేస్తే తప్పేంటి అనడం!?

అంతేగాదు – కొడవలితో కోయకుండా, ఇతరుల పొలాలలో వారి అనుమతి లేకుండా చేతితో లాగి వెన్నులు త్రుంచుకుంటే – తప్పు లేదట! (పా.ని: ద్వితీయోపదేశకాండము 23/25). ఇదెక్కడి న్యాయం?

తన జాతివారు మాత్రమే ప్రజలు! – అన్యులంతా కుక్కలా?

ఒక కనాను స్త్రీ (cananite woman) యేసు యొక్క ఘనకీర్తి తెలిసి, ఆయన వద్దకు వచ్చి :- " ప్రభువా, దావీదుకుమారుడా, నన్ను కరుణింపుము; నా కుమార్తె దెయ్యము పట్టి బహు బాధపడుతున్నది." – అని (మత్తయి 15/22) ప్రాధేయపడినప్పుడు, - - - - - యేసు క్రీస్తు "ఇశ్రాయేలు ఇంటివారైై నశించిన గొర్రెల యొద్దకే గాని మరి ఎవరి యొద్దకును నేను పంప బడలేదు." – అని (మత్తయి 15/24) సమాధానం ఇచ్చాడు. 'I was sent to help the Jews - the lost sheep os Israel - not the gentiles.'

కానీ ఆ స్త్రీ విడవకుండా కాళ్లావేళ్లా పడి ప్రాధేయ పడితే – " పిల్లల రొట్టె తీసికొని కుక్క పిల్లలకు వేయుట యుక్తము కాదు." – అని యేసు (మత్తయి 15/26) సమాధానం చెప్పాడు. 'It is not right to take the children's food and throw it to the dogs.'

యూదుల కొరకు మాత్రమే తను పంపబడినాడని చెప్పడంలో అభ్యంతరం లేకున్నా, . . . అన్యజనులను (యూదులు క్రైస్తవులు కానివారిని) కుక్కలు అని అనడం, వారిని అవమానించడం కాదా?? ఇలాగే ఇంకోచోట అన్యజనులను మేకలు అని అనడం జరిగింది.

రక్షకుడికి, కరుణామయుడికి తగిన ప్రవర్తనేనా ఇది!?

తెల్లవారి జాత్యహంకారం యేసుక్రీస్తుతోనే మొదలయిందా!

యేసు తన 12 మంది శిష్యులను పిలిచి వారికి కొన్ని శక్తులు, అధికారాలు ఇస్తూ, వారితో - " మీరు అన్యజనుల దారిలోనికి వెళ్లకుడి; సమరయుల యేపట్టణములోనైనను ప్రవేశింపకుడి. గాని - ఇశ్రాయేలు వంశంలోని నశించిన గొర్రెల యొద్దకే వెళ్లుడి." - అని (మత్తయి 10/5,6) ఆజ్ఞాపించాడు. 'Do not go to any gentile territory or any Samaritan towns. Instead, you are to go to the lost sheep of the people of Israel.'

ఇది తన జాతి (యూదు) పట్ల మాత్రమే చూపుతున్న పక్షపాత వైఖరి కాదా? అంతే కాదు -

"మీరు మీకు తెలియని దానిని ఆరాధించు వారు, మేము మాకు తెలిసిన దానిని ఆరాధించువారము; రక్షణ యూదులలో నుండియే కలుగు చున్నది." - అని యేసు (యోహాను 4/22), ఒక యూదుడుగా తమ ఔన్నత్యాన్ని అధికారికంగా వ్యక్తంచేశాడు.

ఇది జాత్యహంకారం కాదా? తెల్లజాతి, ఈనాటికి చూపుతున్న జాత్యహంకారం (white man's burden) యేసుక్రీస్తు నుండి జనించిందేగా!

యేసు అన్యజనులకు హెచ్చరికగా - తాను తీర్పుదినమున ప్రజలను, మేకలలో నుండి గొర్రెలను (అన్యజనులనుండి విశ్వాసులను) వేరు చేసి, గొర్రెలను కుడివైపున, మేకలను ఎడమవైపున ఉంచి, గొర్రెలను (విశ్వాసులను) దేవుని రాజ్యములోనికి ఆహ్వానిస్తాననియు . . . మేకలను (అన్యులను; అవిశ్వాసులను) నిత్యాగ్నిలో పాడదోస్తాననియు - తన నిర్ణయాన్ని (మత్తయి 25/32-41) తెలియ జేశాడు.

క్రీస్తు నోటి నుండి వెలువడిన ఈ మాటలు, యూదుల జాత్యహంకార సూచన కాదా? బైబిల్ యూదుల జాత్యహంకార గ్రంథం కాదా?

యేసు మాటలసారం ఏమిటి!? - మేకలు, గొర్రెలు కాలేరు; అనగా అన్యజనులు (యూదేతరులు) యూదులు కాలేరు. అందుకేగా , యూదులను యూదేతరుల నుండి జాగ్రత్తగా ఉండమని -

" అబద్ధ ప్రవక్తలను గూర్చి జాగ్రత్తపడుడి. వారు గొర్రెల చర్మములు వేసికొని మీయొద్దకు వత్తురు, కాని లోపల వారు క్రూరమైన తోడేళ్లు." - అని యేసు (మత్తయి 7/15) తన అనుయాయులను హెచ్చరించాడు.

అన్య జనులు యూదులు కాలేరని యేసుక్రీస్తు భావన. ముఖ్యంగా అన్యజనులలో ప్రవక్తలు రారు . . అని ఆయన అహంభావము.

అన్యజనులలో నుండి వచ్చే ప్రవక్తలను, ఎలా గుర్తు పట్టాలో . . . .తెలియజెపుతూ 'వారి ఫలముల వలన మీరు వారిని తెలిసికొందురు' - అని అంటూ, ఉదాహరణగా - " ముండ్ల పొదలలో ద్రాక్ష పండ్లనైనను, పల్లేరు చెట్లలో అంజూరపు పండ్లనైనను కోయుదురా?" - అని (మత్తయి 7/16) పలికాడు.

ఇంతకన్నా జాత్యహంకారం ఏముంది? ఇది జాత్యహంకారానికి పరాకాష్ఠ.

యేసునామమున, యూదేతరులు అద్భుతాలు చేయరాదా?

యేసు నామమున యూదులు అద్భుతాలు చేయవచ్చు! యేసు నామమున యూదేతరులు (అన్యజనులు) అద్భుతాలు చేస్తే ఏమౌతుంది? వారు కూడా యేసు నామముననే అద్భుతాలు చేశారు!! తీర్పుదినమున అద్భుతాలు చేసినటువంటి అన్యజనుల గతి ఏమిటి? వారికి యేసుక్రీస్తు రక్షణ కల్పించడా? కారణమేమి?

"ఆదినమందు (తీర్పుదినమందు) అనేకులు నన్ను చూచి - ప్రభువా, ప్రభువా, మేము నీనామమున ప్రవచింపలేదా? నీనామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీనామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు - నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నాయొద్దనుండి పొండని వారితో చెప్పుదును." - అని యేసు (మత్తయి 7/22,23) ప్రకటించాడు.

తనపేరు మీద చేసినప్పటికీ - అది ఎంతటి మంచి పని అయినా కూడా. . . . . యూదేతరులు (అన్యజనులు) చేస్తే, ఆమంచిపనులు, తీర్పు దినమునాడు అక్కరకు రావా? యూదేతరులు చేసిన మంచిపనులను యేసుక్రీస్తు గుర్తించడా?

యేసు జాత్యహంకారానికి ఇంతకంటే సాక్ష్యాలు కావాలా!?

"అక్కడ (నరకంలో) ఏడ్పును, పండ్లు కొరుకుటను ఉండును. కాగా పిలువ బడిన వారు అనేకులు, ఏర్పరచబడిన వారు కొందరే." - అని యేసు (మత్తయి 22/13,14) ప్రకటించాడు.

ఆ ఎంచుకొనబడిన వారు "కొందరే" ఎవ్వరు? ఆ కొందరు ఎంచుకొనబడిన వారు - 'క్రైస్తవులుగా మారిన యూదులు మాత్రమే' - కాదా?

యూదేతరులైన క్రైస్తవులకు దేవుని రాజ్యములో ప్రవేశం లేదా?

యేసు నిరంతరం, యూదుల గురించి, వారి రక్షణ గురించి, వారి క్షేమం గురించి . . . ఆలోచించేవాడు. సమాధిలోనుంచి లేచి బయటికి వచ్చాక కూడా (పునరుత్థానం), పేతురుతో - "నాగొర్రెలను మేపుము." - అని (యోహాను 21/15-17) మూడు సార్లు అంటాడు.

క్రీస్తును నమ్మినంత మాత్రాన రక్షణ లభించదు. యూదుడు అయి ఉంటూ, క్రీస్తును విశ్వసించాలి. యూదేతరులైన క్రైస్తవులకు దేవుని రాజ్యంలో ప్రవేశానికి అర్హత లెకుంటే - యూదేతర క్రైస్తవులు, క్రైస్తవస్వర్గం లోనికి ప్రవేశం కోరుకొని, క్రీస్తును నమ్ముకొనడం మూర్ఖత్వం కాదా? యూదేతర క్రైస్తవులు, క్రైస్తవస్వర్గానికి అనర్హులు. మిషనరీలు క్రీస్తు ప్రకటనలను త్రోసిపుచ్చి, యూదేతర క్రైస్తవులకు, అబద్ధపు వాగ్దానాలు ఎందుకు చేస్తున్నాయో!?

పేతురు - సాతానా? లేక - యేసుకు శిష్యుడా?

యేసు పేతురును నమ్మి, పేతురు తనను దేవునికుమారుడిగా ఒప్పుకున్నంతనే ఉబ్బితబ్బులై స్వర్గపుతాళాలు కూడా ఇవ్వడానికి సిద్ధపడ్డాడు. తన భవిష్యత్ కార్యక్రమానికి, చర్చికి పేతురును మూలాధారంగా చేసుకొనడానికి సిద్ధపడ్డాడు. పేతురును సర్వాధికారిగా చేయడానికి సిద్ధపడ్డాడు. (మత్తయి 16/13-19; మార్కు 8/27-30;లూకా 9/18-21).

క్లిష్ట సమయంలో తనతోటి సంబంధాన్నే నిరాకరించడానికి వెనుకాడని పేతురును, యేసులోని దైవత్వం గుర్తించలేక పోయింది!

స్వర్గపు తాళాలు ఇవ్వడానికైనా సిద్దమయిన యేసు, తన అభిప్రాయం మార్చుకొని - పేతురును - 'సాతానా నావెనుకకు పొమ్ము - నీవు నాకు అభ్యంతర కారణమై యున్నావు' - అని నిందించాడు.(మార్కు 8/33; మత్తయి 16/23)

అదే పేతురు యేసు విషయంలో - 'నేను ఆయనను ఎరుగను' - అని అబద్దము చెప్పాడు. (మత్తయి 26/34; మార్కు 14/30; లూకా 22/34; యోహాను 13/38).

పై విషయాలను గమనిస్తే - తోటి వ్యక్తిని సరైన అంచనా వేయక పోవడం మానవ తప్పిదమే! కావున ఆయనను మనుష్యకుమారుడు అనడమే సబబు. పేతురును, అందరికంటే ఎక్కువగా నమ్మడం సహజ మానవ తప్పిదం. కేవలం 'నీవు దేవుని కుమారుడవు', అన్నంతమాత్రాన, పొగడ్తకు లొంగి నమ్మడం, మానవ తప్పిదం.

సాతానే పేతురు రూపంలో వచ్చాడా?

"నీవు పేతురువు. ఈబండమీద నాసంఘమును (church), కట్టుదును." - అని యేసు ఉవాచ, మత్తయి (16/18) సువార్త.

పేతురును 'బండ' అన్నట్లయిన; 'బండ' పేతురుకు నిదర్శనమా లేక పేతురు యొక్క విశ్వాసానికి నిదర్శనమా?

పేతురుకు అంత ప్రాధాన్యతనిచ్చి ఉంటే పేతురును యేసు (మార్కు 8/33) - 'సాతానా, నావెనుకకు పొమ్ము; నీవు మనుషుల సంగతులు మనస్కరించుచున్నావు గాని, దేవుని సంగతులు మనస్కరింపకున్నావు' - అని గద్దించడం ఎందుకు?

ఒకసారి పేతురును సంఘానికి (church) పునాది అనడం! తర్వాత సాతానుగా గుర్తించడం!---- మొదట్లో యేసే పొరబడ్డాడు. పేతురు రూపంలో ఉన్న సాతానును గుర్తించలేక పోయాడు. పేతురు తన చర్య ద్వారా, సాతానుగా రుజువు చేసుకున్నాడు!

క్రీస్తు దెయ్యాలకు కూడా అనుకూలుడా?

క్రీస్తు దేవుడో - దేవుడి కుమారుడో అయితే - మనిషి నుండి దెయ్యాలను వెళ్ళగొట్టడంలో ఇబ్బంది లేదు. కాని దెయ్యాల మాటలు కూడా విని, వాటి కోరిక మేరకు పందుల మీదకు వాటిని పంపించి, అమాయకుల, బీదల యొక్క జీవనోపాధి అయిన పందులను చచ్చేట్టు చేయడం - ఎంతవరకు సమంజసం?? ఆ పందులు చచ్చాక వాటిమీద ఆధారపడి జీవనం సాగిస్తున్నవారి జీవనం ఎలాగో? దెయ్యాలకు కూడా క్రీస్తు అనుకూలంగా వ్యవహరిస్తాడా!? ఇక దెయ్యాలకు సాతానుతో అవసరమేముంది!?

దెయ్యములు పట్టిన ఇద్దరు మనుషులకు - "దూరమున గొప్ప పందుల మంద మేయుచుండగా, ఆ దయ్యములు - నీవు మమ్ములను వెళ్ళగొట్టిన యెడల ఆ పందుల మందలోనికి పోనిమ్మని ఆయనను వేడుకొనెను. ఆయన వాటిని పొమ్మనగా అవి ఆ మనుష్యులను వదలిపెట్టి ఆ పందులలోనికి పోయెను; ఇదిగో ఆ మందంతయు ప్రపాతము నుండి సముద్రములోనికి వడిగా పరుగెత్తుకొని పోయి నీళ్ళలో పడి చచ్చెను." - అని మత్తయి (8/30-32) తన సువార్తలో వివరించాడు.

ఈ విషయంగురించి ఇంకా లూకా (8/26-39) సువార్తలో కూడా చూడగలరు.

సాతాను యేసుయొక్క అనుచరుడేనా!?

(యోహాను సువార్త 13/26) - యేసు ఒక రొట్టెముక్క ముంచి యూదాకు ఇచ్చాడట! యూదా దానిని పుచ్చుకోగానే యూదాలోకి సాతాను ప్రవేశించాడట . . !!

యేసు చేతి రొట్టె ముక్కకు - సాతానుకు సంబంధం ఎమిటి? సాతాను ప్రవేశించేట్లుగా కూడా యేసు చేయగలడా?

". . . . . పండ్రెండు మంది శిష్యుల సంఖ్యలో చేరిన ఇస్కరియోతు అనబడిన యూదాలో సాతాను చేరెను." - అని లూకా (22/3) సువార్త.

తన శిష్యుడిలోనే సాతాను ప్రవేశిస్తుంటే యేసు ఏమి చేయగలిగాడు? ఏమీ చేయలేక పోయాడు - !! ఇతరులను సాతాను నుండి ఎంతమేరకు

రక్షించగలడు? - లేక - యేసు అనుమతితోనే సాతాను యూదాలో ప్రవేశించాడా?

"యేసును నేనెరుగను." - అని చెప్పిన పేతురులో కూడా సాతాను ప్రవేశించాడా!?

శిష్యులను పరీక్షించడానికి కూడా యేసు సాతానుయొక్క సహాయం తీసుకుంటాడా?

> యేసు పేతురుతో - "Simon, Simon! Listen! Satan has received permission to test all of you to seperate the good from the bad, ..." (లూకా సువార్త 22/31) అని అన్నాడు.

సాతాను పేతురును పరీక్షించడానికి ఎవరి పర్‌మిషన్ తీసుకున్నాడు? యేసుక్రీస్తు యొక్క పర్‌మిషన్ తీసుకున్నాడా? దీనిని బట్టి సాతాను కూడా యేసుక్రీస్తుతో కుమ్మక్కై నడుచుకుంటున్నట్లు తెలియదా?

పరలోకంలో గందరగోళం!

> " ఆదియందు వాక్యముండెను - వాక్యము దేవుని వద్ద యుండెను - వాక్యము దేవుడై యుండెను." - అని యోహాను (1/1) తన సువార్త మొదలు పెట్టాడు.

'వాక్యము' అంటే క్రీస్తు (1/14) అయితే - ఆదియందు కుమారుడుండెను (క్రీస్తు); కుమారుడు (క్రీస్తు) తండ్రి (దేవుడి) యొద్ద యుండెను; మరియు కుమారుడే (క్రీస్తే) తండ్రియై యుండెను - అని అర్థం చేసుకోవాలి.

ఇక్కడ కలిగే సందేహాలు:-

- తండ్రి కంటే ముందే కుమారుడెలా ఉండెను?
- తండ్రి యొద్దనే కుమారుడు ఎలా ఉండెను?
- కుమారుడే తండ్రిగా ఎలా అయి ఉండెను?

యేసు క్రీస్తు, మరియ గర్భాన జననం తర్వాత మాత్రమే దేవుని కుమారుడైనట్లయితే 'పితా, పుత్రా, పవిత్రాత్మ' భావన (trinity concept) తప్పు అవుతుంది.

తన జన్మకంటే ముందే క్రీస్తును దేవునికుమారుడు - అని అనడం ఎలా సాధ్యం? కుమారుడు కూడా తండ్రితోపాటే పుట్టే అవకాశం ఉందా? - లేక - తండ్రికంటే ముందే కుమారుడు పుట్టే అవకాశం ఉందా? క్రీస్తు ఒక తండ్రికి కుమారుడైతే, ఆ కుమారుడు మధ్యలో వచ్చినవాడు మాత్రమే! ఆ కుమారుడు లేకుండా ఉండిన సమయం కూడా ఉండాలి. తండ్రితో పాటే కుమారుడు ఉండడం ఊహించు కోవడం సాధ్యమా? ఈ గందరగోళంలో అర్థమయ్యే విషయం ఏమిటి?

క్రీస్తు కథలో అర్థమయ్యేది ఏమిటి!? - ఒక దేవుడు ఉన్నాడు. ఆ దేవుడు ఒక కుమారుని సృష్టించు కున్నాడు. ఎవడిమీదనో కోపమువచ్చి, తన కోపము చల్లార్చుకొనడానికి తన సొంత కుమారునే చంపుకొన్నాడు. 17వ శతాబ్దపు అమెరికా explorer అయిన Honton మాటల్లో - "This God who makes God die to appease God."

పరిశుద్ధాత్మ గొప్పనా; ఏసుక్రీస్తు గొప్పనా?

> "మనుష్యకుమారునికి విరోధముగా మాటలాడువానికి పాపక్షమాపణ కలదు గాని, పరిశుద్ధాత్మకు విరోధముగా మాటలాడువానికి ఈ యుగమందైనను రాబోవు యుగమందైనను పాపక్షమాపణలేదు." - అని యేసు ఉవాచ; మత్తయి (12/32) సువార్త.

తనను తనే మనుష్యకుమారుడు అని చెప్పుకున్నాడు యేసుక్రీస్తు. తనకు వ్యతిరేకంగా మాటలాడితే క్షమాపణ ఉందట! కాని పరిశుద్ధాత్మకు విరోధంగా మాట్లాడితే క్షమాపణ లేదట!

పరిశుద్ధాత్మ క్రీస్తుకంటే గొప్ప అయితే - క్రీస్తును అంటిపెట్టుకొని ఉండడం దేనికి? పరిశుద్ధాత్మనే ఆశ్రయించడం మేలుగా!! తనను తాను రక్షించుకోలేని క్రీస్తుకంటే గొప్పశక్తిగా, క్రీస్తుచేత చెప్పబడిన పరిశుద్ధాత్మ మేలుగా? ఇక క్రీస్తును వదిలిపెట్టవచ్చు - నిరభ్యంతరంగా!!

యేసు - యెహోవా కరుణామయులా?

క్రైస్తవులు యేసును కరుణామయుడు - అని అనుకున్నా కూడా .... యేసు తనంతట తానే - "నేను భూమిమీదికి సమాధానం పంపవచ్చితినని తలంచకుడి, ఖడ్గమునేగాని, సమాధానమును పంపుటకు నేను రాలేదు." - అని (మత్తయి సువార్త 10/34) చెప్పలేదా?

గత 2000 సంవత్సరాలుగా క్రీస్తు మాటలు నిజంకాలేదా? క్రైస్తవులు చేసిన క్రూసేడులు అన్నీ యేసు ఉద్దేశ్యం నెరవేరడానికే గాదా!?

ఒక క్షమాగుణము గల, కరుణామయుడైన దేవుడు 'యెహోవా' (forgiving and merciful God), ఎవరినైనా (అవిశ్వాసులనైనా; పాపులనైనా) నరకానికి ఎందుకు పంపాలి? స్వర్గంలోనే వీరికి కూడా స్థలం సృష్టించ వచ్చుగా? శాశ్వత నరకానికి (permanent) పంపడం కూడా కరుణా కటాక్షమే అంటారా?

యధా పితా – తధా పుత్రా (అసహనమే వారి ఊపిరి)!!

యేసుక్రీస్తు కూడా తన తండ్రి యెహోవా (దేవుడు) లాగే, అసహనమే ఆధారంగా తన అనుచరులను తయారు చేసుకున్నాడు. యేసు తండ్రి (యెహోవా) కూడా – ఇతరదేవతలు, ఆదేవతలను ఆరాధించేవారు అందరూ – నశించాలనే కోరేవాడు.

తండ్రి (యెహోవా) అసహనం!

"అతడు (పంపబడిన ప్రవక్త) నా నామమున చెప్పు నామాటలను వినని వానిని దానిని గూర్చి విచారణ చేసెదను. అంతేకాదు, ఏ ప్రవక్తయు అహంకారము పూని, నేను చెప్పుమని తనకు ఆజ్ఞాపించని మాటను నా నామమున చెప్పునో ఆ ప్రవక్తయును చావవలెను." – అని యెహోవా దేవుడు (పా.ని: ద్వితీయోపదేశ కాండము 18/19,20), తన అసహనాన్ని వ్యక్త పరిచాడు.

"He will speak in my name, and I will punish anyone who refuses to obey him. But if any prophet dares to speak a message in my name when I did not command him to do so, he must die for it, and so must any prophet who speaks in the name of other gods." - (Derteronomy 18/19,20).

యెహోవా ప్రవక్తను పంపిస్తాడు – ఆ ప్రవక్త చెప్పే మాటలు ప్రజలు నమ్మాలి – అలా వినని వారిని యెహోవా శిక్షిస్తాడట (విచారణ చేయుట)! – తన ఆజ్ఞ లేకుండా తన పేరుమీద బోధిస్తే ఆప్రవక్త కూడా చావాల్సిందేనట!! – అంతేకాదు, ఏ ప్రవక్త అయినా ఇతర దేవతల పేరుమీద బోధించినా చావాల్సిందేనట!

యేసుక్రీస్తు అసహనం!

తనతండ్రి (యెహోవా) వలెనే యేసుక్రీస్తు కూడా అసహనం బాటనే ఎంచుకున్నాడు. తన తండ్రి వలెనే ప్రత్యర్థులను సహించలేకపోయాడు.

"నాకు ముందు వచ్చిన వారందరు దొంగలును దోచుకొనే వారును అయి ఉన్నారు." – అని యేసు (యోహాను 10/8) ప్రకటించాడు. "All who came before me are thieves and robbers."

తనకు ప్రత్యర్థులు లేకుండా చేసుకొనే ప్రయత్నమే ఈ ప్రకటన ఉద్దేశ్యం!! అంతేకాదు – ఇకముందు ఎవరైనా ప్రత్యర్థులు తయారు కాకుండా . . . . . . ముందే అడ్డగించడం!

"అబద్ద ప్రవక్తలను గూర్చి జాగ్రత్త పడుడి. వారు గొర్రెల చర్మములు వేసికొని మీయొద్దకు వత్తురు; కాని లోపల వారు క్రూరమైన తోడేళ్ళు." – అని యేసు (మత్తయి 7/15),– 'భవిష్యత్తులో తనకు ఎవరూ పోటీ లేకుండా' – ప్రకటించాడు. "Beware of false prophets who come to you in sheep's clothing, but inwardly are ravenous wolves." అంతేకాదు –

"ఎవడును మిమ్మును మోసపరచకుండ చూచుకొనుడి. అనేకులు నా పేరిట వచ్చి – నేనే క్రీస్తునని చెప్పి పలువురిని మోసపరచెదరు." – అని యేసు (మత్తయి 24/4) ప్రకటించాడు. "Be on your guard, and do not let anyone deceive you. Many men, claiming to speak for me will come and say, 'I am the Messiah! and they will deceive many people."

తానే క్రీస్తునని చెప్పి ఎవడైనా తనతో పోటీ పడతాడేమోనని యేసు యొక్క అనుమానం. 'గుమ్మడి కాయల దొంగ భుజాలు తడుముకున్నట్లు'.

పైన ఉదహరించిన మాటల వెనుక ఆధ్యాత్మికం ఉందా? ఆధ్యాత్మికం పాలు ఏమో! కాని – అసహనం, రాజకీయం మాత్రం పుష్కలంగా ఉంది. తన రాజకీయ భవిష్యత్ గురించి మతి స్థిమితం కోల్పోయిన రాజకీయ నాయకులు అసహనంతో ఇలా మాట్లాడడం సహజం.

క్రైస్తవులు క్రీస్తును అవతార మూర్తిగా భావిస్తారు. అది ఏమో గాని – 'క్రైస్తవము అవతారం దాల్చిన అసహనం' అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. క్రీస్తు యొక్క అసహనమే క్రైస్తవులలో ప్రతిబింభించు చున్నది.

దేవుడు ఇతర దేవతలను, వారిని నమ్మిన వారిని నిందించడం మోషే ధర్మ శాస్త్రం (పాత నిబంధన) నుండే మొదలయింది. అలాగే – ఇతర ప్రవక్తలను నిందించడం యేసుక్రీస్తు నుండే మొదలయింది. ఇటువంటి అసహనమే క్రూసేడులకు, జీహాదులకు దారితీసింది. ఇప్పటికీ ప్రపంచాన్ని ఈ మతోన్మాదం కుదిపేస్తున్నది.

ఆత్మ స్తుతి – పరనింద

యేసు యోనా కంటే గొప్పవాడా? తనను తానే పొగడుకొనడంలో నేర్పరి యేసుక్రీస్తు! అందుకే:-

తాను 'యోనా కంటే గొప్పవాడి' నని (మత్తయి 12/41) పొగడుకున్నాడు. తను చేయబోవు ప్రక్రియ (మృతులలో నుండి లేచే ప్రక్రియ) ను, తనను యోనాతో పోల్చుకుంటూ :-

"యోనా మూడు రాత్రింబగళ్ళు తిమింగలము కడుపులో ఏలాగుండెనో ఆలాగు మనుష్య కుమారుడు మూడు రాత్రింబగళ్ళు భూగర్భములో ఉండును." – అని యేసు (మత్తయి 12/40) ప్రకటించాడు.

మూడు రాత్రులు, మూడు పగళ్ళు?

కాని యేసు తను చెప్పినట్లుగా మూడు పగళ్ళు మరియు మూడు రాత్రులు ఉండలేదు. ఒక పగలు రెండు రాత్రులు మాత్రమే సమాధిలో ఉండెను. దాదాపు 36 గంటలు మాత్రమే!! మూడు రాత్రులు మూడు పగళ్ళు అయితే 72 గంటలు సమయం అవుతుంది. యేసును శుక్రవారం రాత్రి సమాధిలో ఉంచారు. శనివారం పగలు మరియు రాత్రి ఉంచారు. ఆదివారం సూర్యోదయానికి పూర్వమే లేచాడు. శుక్రవారం రాత్రి = 12 గంటలు. శనివారం పగలు = 12 గంటలు. శనివారం రాత్రి = 12 గంటలు. మొత్తం కలిసి 36 గంటలు.

మూడు రాత్రులు మూడు పగళ్ళు – అనే మాట పట్టి అబద్ధం!!

పరనింద

''నాకు ముందు వచ్చిన వారందరు దొంగలును దోచుకొనువారునై యున్నారు.'' – అని (యోహాను 10/8) ప్రకటించిన యేసు, అదే మూసలో ఒక్కొక్కరి పేరుమీద:-

''ఇదిగో యోనా కంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు.'' – అని (మత్తయి 12/41), యోనాను కించపరచాడు.

'' . . . . . ఇదిగో సొలొమోను కంటె గొప్పవాడు ఇక్కడ ఉన్నాడు.'' – అని (మత్తయి12/42) సొలొమోనును కించపరచాడు.

తనకంటె ముందు వచ్చిన వారిని పనిగట్టుకొని కించపరచడంతో పాటి, తనను పొగడుకొనడం కూడా జరిగింది. ఆత్మస్తుతితోపాటే పరనింద కూడా ఉంటుంది. ఇది యేసు మనస్తత్వం!!

అంతేకాదు – యేసుక్రీస్తు చెప్పిన దాదాపు అన్ని ఉపమానాలు కూడా తనను తనయొక్క తండ్రి (యెహోవాను) ని ఘనపరచుటకు, తిరుగులేని విధంగా గౌరవించుటకు చెప్పబడినవే గాని, నీతులు చెప్పడానికి కాదు. యేసుక్రీస్తు దృష్టిలో నీతి అంటే తనను తనతండ్రిని ఘనపరచడమే నీతి!!

బానిసత్వాన్ని సమర్థించిన యేసుక్రీస్తు! (శిష్యులదీ అదే బాట!)

క్రీస్తు దేవుడికి విధేయుడై యుండాలి. మనిషి క్రీస్తుకు విధేయుడై యుండాలి. భార్య భర్తకు విధేయురాలై ఉండాలి. సేవకుడు యజమానికి విధేయుడై ఉండాలి. పౌరుడు ప్రభుత్వానికి విధేయుడై యుండాలి. పౌరుడు ఎవరైనా ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తే దేవుడిని వ్యతిరేకించిట్లే! అవిధేయత పాపము! అలాగే బానిసత్వం దైవేచ్ఛ! అందుకే బానిసలు యజమానికి విధేయులై యుండాలి! యజమాని హింసించినా సహించాలి!

దైవదత్తమైన అధికారానికి ఇవే ఉదాహరణలు:-

''తన యజమానుని చిత్తమెరిగి యుండియు సిద్ధపడక, అతని చిత్తముచొప్పున జరిగింపక ఉండు దాసునికి అనేకమైన దెబ్బలు తగులును.''– అని యేసు (లూకా 12/47) ఒక ఉపమానము రూపములో చెప్పడము జరిగింది.

ఈవిధంగా యేసు బానిసలను కొట్టేటందుకు యజమానులను ప్రోత్సహించాడు. అనేక ఉపమానాలలో, యేసుక్రీస్తు 'యజమాని బానిసలమధ్య సంబంధాన్ని' గూర్చి ప్రస్తావించినప్పటికీ, బానిసత్వాన్ని ఆయన ఎన్నడూ తప్పుపట్టలేదు; నిందించలేదు. అందుకే ఆయన శిష్యులు కూడా ఆయన బాటనే అనుసరించారు.

ఉదాహరణలు:-

'' ప్రతివాడును పై అధికారులకు లోబడి యుండవలెను; ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు. ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడియున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు. ఎదురించువారు తమమీదికి తామే శిక్ష తెచ్చుకొందురు.'' అని పౌలు (రోమా 13/1,2) తనదైన రీతిలో దైవదత్తమైన అధికారం గురించి, ఆవిధంగా బానిసలపై యజమాని అధికారాలను గురించి తెలియజేస్తున్నాడు.

శిక్షించినా కూడా బానిసలు యజమానిని ప్రేమించాల్సిందేనా!?

''పనివారలారా; మంచివారును సాత్వికులునైన వారికి మాత్రమే కాక, ముష్కరులైన మీయజమానులకును పూర్ణ భయముతో లోబడి యుండుడి.'' – అని పేతురు (1.పేతురు 2/18) ఉపదేశిస్తున్నాడు.

యజమాని కౄరుడైనా, బానిస ఆ కౄరత్వాన్ని సహించాల్సిందే!! ఎదురు తిరిగితే వాడు అవిశ్వాసి అయినట్లే!!

''మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడి యుండుడి.''– అని పేతురు (1.పేతురు 2/13) బానిసలపై దైవదత్తమైన అధికారము గురించి ప్రకటిస్తున్నాడు.

ప్రభువు నిమిత్తమై యజమాని యొక్క హింసను బానిస సహించాల్సిందే!! కౄరుడైన యజమానిని ఎదిరించినా కూడా, దేవుని నియమమును

ఎదిరించినట్లేనట!!

"మీపై నాయకులుగా ఉన్నవారు లెక్క ఒప్పు చెప్పవలసిన వారివలె మీ ఆత్మలను కాయుచున్నారు; వారు దుఃఖముతో ఆపని చేసిన యెడల మీకు నిష్ప్రయోజనము గనక, దుఃఖముతో కాక ఆనందముతో చేయునట్లు వారి మాట విని వారికి లోబడి యుండుడి." – అని పౌలు (హెబ్రీయులకు 13/17), బానిసత్వము పట్ల తన విశ్వాసాన్ని వెల్లడిస్తున్నాడు.

యజమానులు వారిని (బానిసలను) బానిసలుగా ఉంచుకున్నది, వారి ఆత్మలను రక్షించడానికేనట!!

వాళ్ల ఆత్మలను రక్షించే పని క్రీస్తు చర్చికి మరియు పోప్‌కు అప్పగిస్తే . . . . వారు ఆపనిని రాజులకు అప్పగించడం, ఆ రాజులు మరియు నాయకులు . . . క్రీస్తుపైనను పైనున్న దేవుడిపైననూ విశ్వాసం పెంచేటట్లు ప్రజలను (బానిసలను) నానా యాతనలకు గురిచేయడం, నిన్న మొన్నటిదాకా చారిత్రక సత్యం కాదా?? ఈనాడు కూడా భారత దేశపు మిషనరీ స్కూళ్లలో వీరు చేసే పనులు, పెట్టే యాతనలు, నిజంగా వీరు క్రీస్తు శిష్యులని నిరూపించుకుంటున్నారు.

" దాసులారా, యదార్థమైన హృదయము గల వారై భయముతోను వణకుతోను క్రీస్తునకు వలె, శరీర విషయమై మీయజమానులైన వారికి విధేయులై యుండుడి." – అని పౌలు (ఎఫెసీయులకు 6/5) బానిసలకు తెలియజేస్తున్నాడు.

ఔను కదా!! ఆత్మను క్రీస్తు చూసుకుంటాడు; శరీరమును యజమానికి అప్పగించండి – యజమాని చూసుకుంటాడు!! అంతేకాదు –

"మనుష్యులకు చేసినట్లు కాక, ప్రభువునకు చేసినట్లే యిష్టపూర్వకముగా సేవచేయుడి."– అని పౌలు (ఎఫెసీయులకు 6/7) బానిసలకు బోధిస్తున్నాడు.

బానిసలు యజమానులకు, భయంతోను వణకుతోను సేవచేయకపోతే, దేవుని నియమమును ఎదిరించినట్లే!!

"దేవుని నామమున ఆయన బోధయు దూషింప బడకుండునట్లు దాసత్వమను కాడిక్రింద ఉన్న వారందరును, తమ యజమానులు పూర్ణమైన ఘనతకు పాత్రులని యెంచవలెను."– అని పౌలు (1.తిమోతి 6/1) తెలియ జేశాడు. అంతేకాదు –

"విశ్వాసులైన యజమానులు గల దాసులు తమ యజమానులు సహోదరులని వారిని తృణీకరింపక, తమ సేవాఫలము పొందువారు విశ్వాసులును ప్రియులునై యున్నారని మరి యెక్కువగా వారికి సేవ చేయవలెను......" – అని పౌలు (1.తిమోతి 6/2) తెలియజేస్తున్నాడు.

బానిస బ్రతుకులు ఎలా ఉన్నా – బానిసలను ఉంచుకున్న వారు విశ్వాసులైనందున (క్రైస్తవులు) వారికి మరీ యెక్కువగా సేవ చేయాలట!! బానిసలను ఉంచుకొనే హక్కు కూడా విశ్వాసులకే ఉందా?

"దాసులారా, మనుష్యులను సంతోషపెట్టువారైనట్లు కంటికి కనబడవలెనని కాక, ప్రభువునకు భయపడుచు శుద్ధాంతఃకరణ గలవారై, శరీరమును బట్టి మీయజమానులైన వారికి అన్ని విషయములలో విధేయులై యుండుడి." – అని పౌలు, (కొలొస్సయులకు 3/22) బానిసలు యజమానుల పట్ల ఎలా విధేయతతో ఉండాలో. . . . . సూచించాడు.

పాతనిబంధనలో బానిసత్వాన్ని సమర్థించే విషయాలు కోకొల్లలు! ఉదాహరణకు:-

"నీవు హెబ్రీయుడైన దాసుని కొనిన యెడల వాడు ఆరు సంవత్సరములు దాసుడై యుండి యేడవ సంవత్సరమున ఏమియు ఇయ్యకయే నిన్ను విడిచి స్వతంత్రుడగును. వాడు ఒంటిగా వచ్చిన యెడల ఒంటిగానే వెళ్ళవచ్చును. వానికి భార్య యుండిన యెడల వాని భార్య వానితో కూడ వెళ్ళవచ్చును. వాని యజమానుడు వానికి భార్యనిచ్చిన తరువాత ఆమె వానివలన కుమారులనైనను కుమార్తెలనైనను కనిన ఎడల ఆ భార్యయు ఆమె పిల్లలును ఆమె యజమానుని సొత్తగుదురు కాని వాడు ఒంటిగానే పోవలెను." – ఇది పా.ని: నిర్గమకాండము(21/2-4) లోనిది.

బానిసలను కొనవచ్చు; అమ్మవచ్చు – తమ సంతానంపైన కూడా బానిసలకు హక్కు లేదు. ఇక మానవత్వం ఎక్కడుంది!? ఇదంతా ధర్మ శాస్త్రమే!! ధర్మ శాస్త్ర సమ్మతమే!!

'ప్రేమ' అంటే స్వజనుల మధ్యనే!!

"మిమ్మును ప్రేమించువారినే మీరు ప్రేమించిన యెడల మీకేమి మెప్పుకలుగును? పాపులును తమ్మును ప్రేమించు వారిని ప్రేమింతురు గదా! మీకు మేలు చేసిన వారికే మేలు చేసిన యెడల మీకేమి మెప్పు కలుగును? పాపులును అలాగే చేతురు గదా?" – అని యేసు (లూకా 6/32,33) ప్రేమ గురించి వ్యాఖ్యానించాడు.

పై వాక్యములోని 'పాపులు' ఎవరు? యూదేతర అన్యజనులే కదా? పైవాక్యాలలో యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, కరుణ, సహనం కేవలం యూదుల మధ్య (విశ్వాసుల మధ్య) సంబంధాల విషయంలోనే చెప్పడమైనది.

శత్రువును ఎవ్వరూ ప్రేమించరు. ఒకసారి మనం శత్రువును ప్రేమిస్తే, వారు శత్రువులెలా అవుతారు? యేసు చెప్పిన – 'పొరుగు వారిని ప్రేమించడం' – 'శత్రువును ప్రేమించడం' – 'హింసించు వారి కొరకు ప్రార్థించడం' – ఈ నీతులన్నీ విశ్వాసులకే పరిమితం కాదా? ఆయన బోధనలన్నీ 'For the believers, by the believers, of the believers' విశ్వాసుల యొక్క సమాజంలో, విశ్వాసులకొరకు, విశ్వాసులు

చేయవలసిన విషయాలు – కాదా?

యేసు, యూదేతరులపట్ల ద్వేషపూరితుడేగా!?

చెప్పేది నీతులు – చేసేది . . . .!?

యేసు – శత్రువులను ప్రేమించమని . . . వారి కొరకు ప్రార్థన చేయమని చెప్పాడు (మత్తయి 5/44,45; లూకా 6/27,28).

యేసు – ఎవ్వరిని కూడా 'వ్యర్థుడా' అని పిలువకూడదని . . . . 'ద్రోహి' అని పిలువ కూడదని, అలా అంటే 'నరకాగ్నికి లోనైతారని' అన్నాడు (మత్తయి 5/22,23).

యేసు మాటలకు విలువ ఉందా? ఆయన తన మాటలకు తగినట్లు ప్రవర్తించాడా?

యేసు– కోపముతో ఊగిపోతూ, తన శత్రువులను, తనను విశ్వసించని వారిని – 'అవివేకులారా'! 'అంధులారా'! – అని గద్దించలేదా (మత్తయి 23/17)?? 'సర్ప సంతానమా'! 'వెర్రి వారలారా'! – అని దూషించలేదా (మత్తయి 12/34)?? 'సర్పములారా'! 'సర్పసంతానమా'! – అని తూలనాడలేదా (మత్తయి 23/33)?

యేసు నీతులన్నీ ఇతరులకు చెప్పేందుకేనా!? నియమాలకు తాను అతీతుడనని గర్వించడమేగా కారణం!

యేసు, ఇతరులకు నీతులు చెప్పి, తానే ఆ నీతులు ఉల్లంఘించే కపటి (hypocrite) కాదా? ద్వంద్వ ప్రమాణాలతో కూడిన బోధనలు కాదా – ఆయన నీతులు?

అంతా రాజకీయమే!

"తండ్రి యెవనికిని తీర్పు తీర్చడు గాని తండ్రిని ఘనపరచునట్లుగా (గౌరవించునట్లుగా), అందరును కుమారుని ఘనపరచవలెనని తీర్పు తీర్చుటకు సర్వాధికారము కుమారునికి అప్పగించి యున్నాడు; కుమారుని ఘనపరచనివాడు (గౌరవించనివాడు), ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు." – అని యేసు (యోహాను 5/22,23) ప్రకటించాడు।

"He (father) has given his son the full right to judge, so that all will honour the father. Whoever does not honour the Son does not honour the father who sent him." - (John 5/22,23).

తనంతకు తానుగా దేవుడితో సంబంధం కలుపుకుంటూ – దేవుడికి కుమారుడినని చెప్పుకుంటూ – అధికారం తనచేతనే ఉందంటూ! – తనను గౌరవించమని అధికారికంగా ఆదేశించడం . . . యేసు చేసిన రాజకీయం! ఇదంతా తనను ఘనపరచుకొనడానికి (గౌరవింపబడడానికి) ఆడిన రాజకీయ నాటకం.

– ఆ తీర్పు తీర్చే అధికారం తన వద్ద లేకుంటే యేసును ఎవరు లెక్క పెడతారు!?

ప్రజలను భయపెట్టి తమ దాసులుగా ఉంచుకోవడానికి తండ్రి పేరుతో ఆడుతున్న వీధినాటకమేనా క్రీస్తు కార్యకలాపాలు? . . . తర్వాత యేసు శిష్యులు ఈ నాటకాన్ని *కొనసాగించి, – దైవదత్తమైన అధికారాన్ని కొనసాగించారు. క్రీస్తు పేరుమీద సమస్త మానవాళిని తమ పాదములక్రింద ఉంచుకొనే ప్రయత్నం చేశారు.*

"మరి యెవని వలనను రక్షణ కలుగదు; ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము." – అని పేతురు (అపోస్తలులు 4/12) ప్రకటిస్తున్నాడు.

"దేవుడు సమస్తమును క్రీస్తు పాదముల క్రింద లోపరచి యుంచెను . . . . " – అని పౌలు (1.కొరింథీ యులకు 15/27) ప్రకటించాడు.

క్రీస్తు పేరుమీద – సమస్త మానవాళిని తమ పాదముల క్రింద ఉంచుకొని, ఊడిగం చేయించు కొనేందుకు శ్వేతజాతీయులు ఆడే నాటకం పేరే క్రైస్తవం.

పరలోకరాజ్యం. . . నపుంసకులకు సులభ సాధ్యం!?

"తల్లి గర్భము నుండి నపుంసకులుగా పుట్టిన వారు గలరు; మనుష్యుల వలన నపుంసకులుగా చేయబడిన నపుంసకులును గలరు; పరలోకరాజ్యము నిమిత్తము తమ్మును తామే నపుంసకులనుగా చేసికొనిన నపుంసకులును గలరు. . . ." – అని యేసు (మత్తయి సువార్త 19/12) తన అంతరంగములోని మాటను బయట పెట్టాడు.

". . . . . . . for there are eunuchs which have been born thus from (their) mother's womb; and there are eunuchs who have been made eunuchs of men; and there are eunuchs who have made eunuchs of themselves for the sake of the kingdom of the heaven."

పైవాక్యము వలన అర్థమయ్యే విషయం

– పరలోక రాజ్యం నపుంసకులకు చాలా అందుబాటులో ఉన్నది. అందరికంటె వారికే సులభసాధ్యం!

- పుట్టుకతో నపుంసకులుగా పుట్టినా .....
- ఎవరైనా మిమ్ములను నపుంసకులుగా చేసినా - ఫరవాలేదు. మీకు మేలే జరుగుతుంది.
- అలా కాకుంటే మిమ్ములను మీరే నపుంసకులుగా చేసికొంటే - సరిపోతుంది.

పరలోకరాజ్య నిమిత్తం - తమను తాము నపుంసకులుగా చేసుకొనిన వాడికి పరలోకరాజ్య ప్రాప్తి యోగము సిద్ధిస్తుంది.

గమనిక:- అలా తమను తాము నపుంసకులుగా చేసుకొనిన కొందరు క్రైస్తవ మతపెద్దలు చరిత్రలో ఉన్నారు.

''పునరుత్థానమందు ఎవరును పెండ్లిచేసికొనరు, పెండ్లి కియ్యబడరు; వారు పరలోకమందున్న దూతలవలె ఉందురు.'' అని (మత్తయి సువార్త 22/30) యేసు చెప్పాడు. పునరుత్థానమందు అందరు దేవదూతల వలె ఉంటారట!! పెండ్లిళ్ళు ఉండవట!!

పరలోకమందు - ''ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్ళయందు లిఖింపబడియున్న నూటనలువది నాలుగు వేలమంది ఆయనతో కూడ ఉండిరి. .... వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, ... ఆయనను వెంబడింతురు.'' (ప్రకటనల గ్రంథం 14/1-4).

పైన చెప్పిన విషయాలన్నీ ఒక నపుంసకుడి ప్రకటనలలా ఉన్నాయి!! నపుంసక లోకానికి తానే చక్రవర్తి కావాలనుకున్నాడేమో యేసుక్రీస్తు!!

విత్తనాలన్నింటిలో ఆవగింజ అతి చిన్నదా?

దేవుడి రాజ్యము - ''ఆవగింజను పోలి ఉన్నది. ఆవగింజ భూమిలో విత్తబడిన, భూమిమీదనున్న విత్తనములన్నింటి కంటె చిన్నదేగాని, విత్తబడిన తర్వాత అది మొలిచి యెదిగి కూర మొక్కలన్నింటికంటె పెద్దదై గొప్ప కొమ్మలు వేయును, గనుక ఆకాశ పక్షులు దానినీడన నివసింపగలవు.'' - అని యేసు వివరణ. మార్కు (4/30,31) సువార్త.

''అది (దేవుడి రాజ్యము) విత్తనములన్నింటిలో చిన్నదే గాని పెరిగినపుడు కూరమొక్కలన్నింటిలో పెద్దదై, ఆకాశ పక్షులు వచ్చి దాని కొమ్మల యందు నివసించునంత చెట్టగును.'' - అని యేసు ఉవాచ. మత్తయి (13/32) సువార్త.

"It is the smallest of all seeds, but when it grows up, it is the biggest of all plants. It becomes a tree, so that birds come and make their nests in its branches." - told Jesus (Matt 13/32).

దేవుడి రాజ్యము - ''ఒక మనుష్యుడు తీసికొనిపోయి తన తోటలో వేసిన ఆవగింజను పోలియున్నది. అది పెరిగి వృక్షమాయెను; ఆకాశ పక్షులు దాని కొమ్మలయందు నివసించెను.'' - అని యేసు ఉవాచ. లూకా (13/19) సువార్త.

"A man takes up a mustard seed and sows it in his field. The plant grows and becomes a tree, and the birds make their nests in its branches." - told Jesus (Luke 13/19).

యేసు యొక్క పై మాటల వలన అర్థమయ్యే విషయం

- భూమిమీద నున్న విత్తనములన్నింటికంటె ఆవగింజ చిన్నది!?
- మొక్కలన్నింటికంటె ఆవమొక్క పెద్దదవుతుంది!?
- పెద్ద కొమ్మలు వేస్తుంది!?
- పక్షులు కూడా ఆ చెట్టుపై కొమ్మల నీడన గూళ్ళు కట్టుకొని ఆశ్రయం పొందవచ్చు!? అంత పెద్ద కొమ్మలు ఉంటాయి.

విశ్వాసులైన వ్యవసాయదారులను అడగండి!! క్రీస్తు చెప్పింది నిజమో - కాదో!?

భూమి మీద నున్న విత్తనములన్నింటికంటె చిన్న విత్తనమేది?

పరలోకమేమోగాని!! ఇహలోకం గురించి కూడా యేసుక్రీస్తుకు తెలియదు అనేందుకు ఈ ఉపమానమే ఉదాహరణ.

ఉప్పు నిస్సారమైపోతుంది!? - యేసు నీతుల్లో సారం!

''ఉప్పు మంచిదేగాని ఉప్పు నిస్సారమైతే దేనివలన దానికి సారము కలుగును? అది భూమికైనను ఎరువుకైనను పనికిరాదు గనుక పారవేయుదురు. వినుటకు చెవులు గలవాడు వినును గాక.'' అని యేసు ఉవాచ. లూకా (14/34,35) సువార్త. (మత్తయి 5/13; మార్కు 9/50; కూడా చూడవచ్చు).

"Salt is good, but if it loses its saltiness, there is no way to make it salty again. It is no good for the soil or for the manure heap; it is thrown away. Listen, then, if you have ears!." - (Luke 14/34,35). {And also Matt. 5/13; Mark 9/50}.

యేసు యొక్క పైమాటలలో అర్థమయ్యే విషయం ఏమిటి?

- ఉప్పు నిస్సారమైతుందా? సారము కోల్పేతుందా?
- ఉప్పులో నుండి ఉప్పదనాన్ని వేరుచేయగలరా?
- సారము పోయాక పారవేయడానికి మిగిలే పదార్థమేది?
- ఉప్పును వ్యవసాయంలో ఎరువుగా వినియోగిస్తారా?
- ఉప్పు నిస్సారమవడం – ఈ లోకంలోనా? లేక – పరలోకంలోనా?

పై ప్రశ్నలకు జవాబేమిటి?

పై ఉపమానాలను జాగ్రత్తగా గమనిస్తే . . . . .!! యేసు బోధనల్లో ఎంత సారముందో విచక్షణ గలవారికి ఎవ్వరికయినా అవగతమవుతుంది. లౌకిక జ్ఞానమే లేని యేసు పరలోకం గురించి మాట్లాడడం . . .!?

''శాస్త్రులను గూర్చి జాగ్రత్తపడుడి'' (ఎవరీ శాస్త్రులు?)

క్రీస్తు నోట వెలువడిన మాటలు ఇవి!

''శాస్త్రులను గూర్చి జాగ్రత్త పడుడి. వారు నిలువుటంగీలు ధరించుకొని తిరుగుటను, సంతవీధులలో వందనములను, సమాజమందిరములలో అగ్రపీఠములను, విందులలో అగ్రస్థానములను కోరుచు, విధవరాండ్రయిండ్లు దిగమ్రింగుచు, మాయవేషముగా దీర్ఘప్రార్థనలు చేయుదురు.'' – అని యేసు (మార్కు 13/38-40), బోధకుల విషయమై హెచ్చరించాడు.

- ఈనాటి పాదర్‌లు, బిషప్‌లు నిలువుటంగీలు ధరించడం లేదా?
- మిషనరీ ప్రచారకులు వీధులలో మోకరించి ప్రార్థనలు చేయడం లేదా?
- పాదర్‌లు, బిషప్‌లు చర్చిలలో అగ్రపీఠములు, విందులలో అగ్రస్థానములు కోరడంలేదా?
- విధవరాండ్ర యిండ్లు దిగమింగడం . . . . . నగ్న సత్యం కాదా?
- ఇన్నీ చేస్తూ మాయ వేషముగా దీర్ఘప్రార్థనలు చేయడంలేదా?

వీళ్లను గూర్చి జాగ్రత్త పడవలసింది హిందువులేగా!?

క్రీస్తు మరణం దేవుని చిత్తమా ? లేక తన ఇష్టానుసారమా?

క్రైస్తవలోకం – 'క్రీస్తు మనకొరకు మరణించాడు' – అని నమ్ముతున్నది. దేవుని చిత్తము వలన మరణించాడా? తన ఇష్టానుసారంగా, తనంతట తానే మనకొరకు మరణించాడా?

దేవుని చిత్తంప్రకారం మరణించడం, క్రొత్త విషయమేమీ కాదు. అందులో వింతగాని, విడ్డూరం గాని లేదు. ఎందుకంటే, ప్రపంచంలోని జీవులన్నీ దేవుని చిత్తము ప్రకారమే మరణిస్తాయి. అలాంటపుడు – మనపాపం కొరకు క్రీస్తు మరణించడం – లో అర్థంలేదు. క్రీస్తు మరణం దేవుని చిత్తం అయితే, అందులో యూదా ద్రోహం చేసిందేముంది? యూదా ద్రోహం కూడా దేవుని చిత్తమే!

క్రీస్తు మరణశిక్ష – ధర్మశాస్త్ర సమ్మతమే

ధర్మశాస్త్రాన్ని నెరవేర్చడానికే నేను వచ్చానని చెప్పుకున్న యేసుక్రీస్తు తన మాట తప్పాడు. ధర్మశాస్త్రానికి వ్యతిరేకంగా నడుచుకొనడం, యేసు చేసిన నేరం. చేయకూడనిది చేశాడు. విశ్రాంతి దినమును అతిక్రమించాడు (మత్తయి 12/1-3; యోహాను 5/16-18). అందుకే యేసు మరణశిక్షకు గురి అయ్యాడు.

''ఆరు దినములు పని చేయవచ్చును; ఏడవదినము యెహోవాకు ప్రతిష్ఠితమైన విశ్రాంతిదినము. ఆ విశ్రాంతి దినమున పనిచేయు ప్రతివాడును తప్పక మరణ శిక్ష నొందును.'' – (పా.ని: నిర్గమ కాండము 31/15).

పా.ని: సంఖ్యాకాండము (15/32-36) నందు, – 'విశ్రాంతి దినమున కట్టెలు కొట్టిన వానిని, రాళ్లతో కొట్టి మరణశిక్ష విధించవలసినదిగా' – యెహోవా మోషేను ఆజ్ఞాపించాడు.

పైన పేర్కొన్న ధర్మశాస్త్ర నియమాల ప్రకారమే యేసుకు మరణశిక్ష విధించడమైనది. ఇతర మానవులకు వర్తించే విధంగానే యేసుకు కూడా ధర్మశాస్త్రము నందలి శిక్షను వర్తింపజేశారు.

యేసు మళ్లీ ఎప్పుడు వస్తాడు?

- ''నేను త్వరగా వచ్చుచున్నాను.'' (ప్రకటన 3/11) – అని యేసు చెప్పడంవల్లనేగా అనుయాయులు ఎదురుచూస్తున్నారు.
- ''ఇవన్నీ జరుగుటకు ఈ తరం గతింపదని నిశ్చయంగా మీతో చెప్పుచున్నాను – ఆకాశమును భూమియు గతించును గాని నా

మాటలేమాత్రమూ గతించవు.'' – అని యేసు ఉవాచ, మత్తయి (24/35), లూకా (21/32) సువార్తలు.

ఏసు ఇంత ఖచ్చితంగా చెప్పడంవలనేగా, గత 2000 సంవత్సరాల నుండి విశ్వాసులు ఎదురుచూశారు!?

తొందరగా అంటే 2000 ఏళ్లా? ఆ సమయం కూడా దాటిపోయెనే!?

– ''ఇవన్నీ జరుగు వరకు ఈ తరం గతింపదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను.''– అని యేసు శిష్యులకు, అనుయాయిలకు హామీ ఇచ్చాడు; మత్తయి(24/34) సువార్త.

– ''ఇక్కడ ఉన్న వారిలో కొందరు మనుష్యకుమారుడు తన రాజ్యములో వచ్చుట చూచువరకు మరణం రుచి చూడరని నిశ్చయంగా మీతో చెప్పుచున్నాను.'' – అని క్రీస్తు వాగ్దానం. మత్తయి(16/28), మార్కు (9/1), లూకా (9/27) సువార్తలు.

యేసు మాటలకు అర్థమేమిటి?

ఇప్పటి వరకూ యేసు తిరిగిరాలేదు. . . . . . అప్పటి వారిలో, యేసు తనరాజ్యములోకి వచ్చుట చూచి సాక్ష్యమివ్వడానికి ఇప్పుడు ఇంకా ఎంతమంది బ్రతికిఉన్నారు? ఇప్పటికే క్రైస్తవ పెద్దలు చాలా తేదీలు ఇచ్చారు. అన్నీ గడిచి పోయాయి. అందరూ గతించి పోయారు. ఎన్నాళ్లీ ఎదురుచూపులు?

ఇంత ఖచ్చితంగా చెప్పిన తర్వాత యేసు మాట మార్చాడేమిటి? '' ఆదినము గూర్చియు ఆగడియ గూర్చియు తండ్రి తప్ప ఏ మనుష్యుడైనను, పరలోకమందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగరు.'' అని యేసు మాట మార్చాడు. మార్కు (13/32) సువార్త.

ఇంత అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా మాట్లాడడం వెనుక కారణమేమి? మానసిక బలహీనత కాదా!?

ఎప్పుడొస్తాడు క్రీస్తు?

చార్లెస్ రస్సెల్ (Charles Russell) క్రీస్తు పునరాగమనము (invisible return) 1874 లో జరుగుతుందని ప్రకటించాడు. ఆ పుణ్యకాలం కాస్త గడిచాక 1914 లో వస్తాడు – అంటూ ప్లేటు ఫిరాయించాడు. అదే సమయంలోనే బ్రెదరన్ ఆప్ క్రీస్త్ (bretheran of christ) అని పిలవబడే (John Thomas) జాన్ థామస్ 1910 లో క్రీస్తు వస్తాడని చెప్పడం జరిగింది. తర్వాత మిషనరీలన్నీ 2000 సంవత్సరంలో క్రీస్తు వస్తాడని ఎదురు చూశాయి! ఆ పుణ్య కాలం గడచిపోయె! ఇంకెప్పుడొస్తాడో?

త్వరలో వచ్చుచున్నాను – అని చెప్పిన క్రీస్తు ఇంకెప్పుడొస్తాడో?

క్రీస్తు రాక ఎందుకు ఆలస్యం అవుతున్నది?

ఎన్నాళ్లీ ఎదురు చూపులు?

''కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు, ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు. యెవడును నశింపవలెనని యిచ్ఛగింపక, అందరు మారుమనస్సు పొందవలెనని కోరుచు, మీ యెడల దీర్ఘశాంతము గలవాడై యున్నాడు.'' – అని – యేసు రాక ఆలస్యమైనందులకు పేతురు (2.పేతురు 3/9) విశ్వాసులకు సంజాయిషీ ఇచ్చుకుంటున్నాడు.

"The Lord is not slow to do what he has promised, as some think, instead, he is patient with you, because he doesnot want anyone to be destroyed but wants all to turn away from their sins." - (2.Peter 3/9).

ఎవరినీ అవిశ్వాసియని నరకానికి పంపడం ఇష్టంలేదట!! అందువలన అందరూ మారు మనస్సు పొందువరకు (క్రైస్తవులుగా మారేవరకు) వేచి ఉన్నాడట!! పేతురుకు ఈ విషయం ఎప్పుడు చెప్పాడో యేసుక్రీస్తు?

అందుకే హిందువులు, కమ్యునిష్టులు, ముస్లింలు . . . . తొందరగా మతం మారడం మంచిది! క్రీస్తు తొందరగా వస్తాడు! అందరినీ స్వర్గానికి తీసుకెళతాడు!!

మరి యేసు – ''త్వరలో వచ్చుచున్నాను.'' – అని అన్నాడే!! త్వరలో ప్రపంచం అంతా తన విశ్వాసులుగా మారిపోతారని భావించాడేమో!!

సామ్రాజ్యవాదుల మాటలు ఇలానే ఉంటాయి.

లోకాంతమునకు సూచనలేవి?

లోకాంతము (మనుష్య కుమారుడు ప్రత్యక్షమగు దినము; second coming), అనేక గొప్ప సూచక క్రియలతో కూడి ఉంటుందట!!

''ఆ దినముల శ్రమ ముగిసిన వెంటనే చీకటి సూర్యుని కమ్మును; చంద్రుడు కాంతిని ఇయ్యడు; ఆకాశమునుండి నక్షత్రములు రాలును; ఆకాశమందలి శక్తులు కదిలింపబడును.'' – అని యేసు (మత్తయి 24/29, లూకా 17/30-37; 21/10-28, మార్కు 13వ అధ్యాయం) ప్రకటించాడు.

యేసు మాటల్లో నిలకడ లేదు. మళ్ళీ మాట మార్చి, దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు అనడం!!

''దేవుని రాజ్యము ప్రత్యక్షముగా రాదు. ఎందుకనగా ఇదిగో దేవుని రాజ్యము మీమధ్యనే యున్నది గనుక, ఇదిగో యిక్కడనని, అదిగో అక్కడనని చెప్పవీలుపడదు.''

– అని యేసు (లూకా 17/20,21) శిష్యుల సందేహానికి ఉత్తరమిచ్చాడు.

పైపలుకులు, ఆమాటలు చెప్పిన వ్యక్తి యొక్క మతిభ్రమించడానికి సూచనలు!

((సువార్త ప్రకటన – మతవ్యాప్తి (మతోన్మాద) ప్రేరణ!!))

సత్యం ఎక్కడైనా ఒక్కటిగానే ఉంటుంది. సూర్యుని అమెరికాలోకి వెళ్లి చూసినా గుండ్రంగానే ఉంటాడు. భారత్‌లో చూసినా గుండ్రంగానే కనిపిస్తాడు. అదే విధంగా ప్రపంచంలో ఎక్కడకు వెళ్ళి చూసినా సూర్యుడు గుండ్రంగానే కనిపిస్తాడు.

ఒక క్రైస్తవుడి యొక్క ప్రవర్తన (మిషనరీల యొక్క ప్రవర్తన) ప్రపంచంలోని క్రైస్తవులు కాని ఎవరి పట్లనయినా ఒకేవిధంగా ఉంటుంది. ఇది సత్యం. ఎందుకంటే వీరు అనుసరిస్తున్నది తాము పరిశుద్ధ గ్రంథంగా భావిస్తున్న బైబిల్‌లోని సత్యాన్ని. బైబిల్‌లో మతవ్యాప్తే ప్రధానాంశము. వీరి మతోన్మాదము అక్కడే జనిస్తున్నది. వీరి ప్రవర్తనకు బైబిలే కారణం. అందువల్లే ఆ గ్రంథాన్ని అనుసరిస్తున్న క్రైస్తవులలో ఇంకొక విధమైన ప్రవర్తన ఆశించడం అంటే సూర్యుని త్రిభుజాకారంగా ఉండాలని కోరుకున్నట్లే!!

క్రైస్తవులలోని మతోన్మాదాన్ని గురించి పరిశోధించాలంటే, ఆ మతోన్మాద మూలాలు ఉన్న బైబిల్‌లోనే అన్వేషించాలి. క్రొత్తనిబంధనలోని మతోన్మాద మూలాలను అన్వేషించకుండా ఈ నాటి మిషనరీల ప్రవర్తనను అర్థం చేసుకొనడం అసాధ్యము. అలాగే యెహోవా (దేవుడు)ను అర్థం చేసుకొనకుండా (పాతనిబంధన యందు) యేసు యొక్క మతవ్యాప్తితత్వాన్ని, ఇతరులపట్ల అసహనాన్ని అర్థం చేసుకొనడం కూడా అసంభవం.

ఈ అధ్యాయంలోని విషయాలను పరిశీలించండి. పాఠకులే న్యాయనిర్ణేతలు.

క్రైస్తవుల సువార్త ప్రచారము (మత వ్యాప్తి) గురించి –
నూతన నిబంధన ఏమంటున్నది? యేసు ఏమంటున్నాడు?

"వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాస పడుము; సంపూర్ణమైన దీర్ఘ శాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దింపుము, బుద్ధిచెప్పుము." అని పౌలు (2.తిమోతి 4/2) తిమోతికి సందేశం పంపాడు.

"I solemnly urge you to preach the message, to insist upon proclaiming it, whether the time is right or not, to convince, reproach and encourage, as you teach with all patience." - (2.Timothy 4/2)

". . . . పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడినది. కాబట్టి మీరు వెళ్ళి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొన వలెనని వారికి బోధింపుడి." – అని యేసు (మత్తయి సువార్త 28/18-20) తన శిష్యులతో ఆజ్ఞాపించెను.

యేసుక్రీస్తు ఆదేశిస్తుండగా క్రైస్తవులు మతవ్యాప్తికి చేసే ప్రయత్నాలు, నేరాలు, ఘోరాలు, మోసాలు- వ్యక్తిగత ప్రవర్తన ఎలా అవుతుంది!? ఈ నేరాలకు యేసే బాధ్యుడు.

అంతే కాదు –

". . . . . మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వ సృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును." – అని యేసు (మార్కు సువార్త 16/15,16) తన శిష్యులకు ఆజ్ఞాపించెను.

రక్షించే హక్కు శిక్షించే హక్కు యేసు మిషనరీలకు ఇచ్చాడు. మత ప్రచార బాధ్యత మిషనరీలదే! నమ్మనివారిని శిక్షించే బాధ్యత వారిది కాదా!? క్రైస్తవులు కాని వారిని శిక్షించడం జగద్విదితమేగా!!

పై వాక్యములను పరిశీలించి నట్లయితే!!

- మిషనరీలు సువార్త ప్రకటించడానికి విశ్వాసులు కాని వారి వద్దకు వస్తారు!
- వారు చెప్పిన మాటలు విని మతం మారాలి! క్రైస్తవం పుచ్చుకోవాలి! బాప్తిస్మం పొందాలి!
- నమ్మి బాప్తిస్మం పొందిన వారు మాత్రమే రక్షింప బడుదురు!
- నమ్మని వారికి శిక్ష విధించ బడును!
- పరలోకమందును భూమిమీదను యేసుకే సర్వాధికారము ఇయ్యబడినది!!
- మిషనరీలు వస్తారు! యేసును నమ్మమని ఆజ్ఞాపిస్తారు!
- మిషనరీలు మనలను గద్దిస్తారు; ఖండిస్తారు; బుద్ధి చెబుతారు!!

ఇది మతోన్మాదం కాదా? సువార్త పేరుమీద మారణహోమాలు జరగలేదా!?

ఈ బోధనల ఆధారంగానే మిషనరీలు భారతదేశంలోని హిందువులను మతం మార్చడానికి, తమ మత వ్యాప్తికి కృషి చేస్తున్నారు. తమ దేవుళ్ను, ఆరాధనా పద్ధతులను వదులుకోమని హిందువులను గద్దిస్తున్నారు. అంతేకాదు, పాపులారా! అని తిడుతున్నారు. విద్య దగ్గర, వైద్యము దగ్గర, సేవ విషయంలో కూడా బలవంతంగా తమ సువార్తలను వారికి నూరి పోస్తున్నారు. అమాయకులను తమ సంస్కృతి నుండి దూరం చేస్తున్నారు. సహోదరుల మధ్య పూజా పద్ధతి గురించి చిచ్చు రేపి కుటుంబాలను విడదీస్తున్నారు.

సర్వ సృష్టికి సువార్త ప్రకటించాలట!?

''మీరు సర్వలోకమునకు వెళ్ళి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి.'' - అని యేసు తన శిష్యులను ఆదేశించాడు. (మార్కు సువార్త 16/15). అందుకొరకై వారికి క్రొత్త భాషలు మాట్లాడే కృపావరము కూడా ఇచ్చాడు. అందువలన వారు సర్వలోకమునకు వెళ్ళ వచ్చు! సర్వ సృష్టిలోని అన్ని భాషలను మాట్లాడేవారి వద్దకు వెళ్ళవచ్చు! అంతేగాక జంతువుల వద్దకు, పక్షుల వద్దకు, జలచరముల వద్దకు, క్రిములు కీటకాల వద్దకు కూడా వెళ్లి వాటి భాషలలో ఆయా జీవులకు సువార్త ప్రకటించవచ్చు!! అందుకే యేసు - ''.......నా నామమున క్రొత్త భాషలు మాట్లాడుదురు.'' - అని యేసు తన శిష్యులకు కృపావరము ఇచ్చాడు. (మార్కు సువార్త 16/17).

లోకము అంటే ఏమిటి? ఈ భూమి మాత్రమేనా!?

సర్వసృష్టికి అంటే ఏమిటి? జంతువులు, మృగాలు, పక్షులు, జలచరాలు, క్రిములు, కీటకాలు, రోగకారక క్రిములు ..... అన్నీ కూడా సృష్టిలో భాగమేగా? సర్వసృష్టి అంటే సర్వప్రాణులూ కూడా కదా? అంతేగాక సృష్టిలో రాళ్ళు, కొండలు, నదులు, కాలువలు, చెట్లు అన్నీ కూడా సృష్టిలో భాగమేగా?

క్రైస్తవ ప్రచారకులు యేసుక్రీస్తు కృపావరము వలన సృష్టి యందలి జీవులన్నింటి భాషలు మాట్లాడ గలగాలి!! కనీసం మానవులందరి భాషలైనా మాట్లాడ గలగాలి!! అలాంటి క్రైస్తవ విశ్వాసి ఎవరైనా ప్రపంచంలో ఉన్నారా? అలాంటి ఫాదర్‌లు బిషప్పులు పోప్‌లు ఎవరైనా ఉన్నారా?

భారతదేశంలో హిందువుల మతమార్పిడి పూర్తి అయ్యాక, వారి పశు పక్ష్యాదులకు కూడా సువార్త బోధించడం మొదలెడుతారేమో!?

శిష్యుల మాట విననని వారిని ఏమి చేయాలో?

శిష్యులకు యేసు సూచన!!

'' మిమ్మును ఎవరు చేర్చుకొనరో ఆ పట్టణములో నుండి బయలుదేరునప్పుడు వారి మీద సాక్ష్యముగా ఉండుటకు మీ పాదధూళి దులిపివేయుడు.'' - అని యేసు (లూకా 9/5) తన శిష్యులకు ఆజ్ఞాపించాడు.

"Whoever people don't welcome you, leave that town and shake the dust off your feet as a warning to them."

అలాగా పాదధూళి దులిపిన తర్వాత ఆ పట్టణము గతి ఎలాగుంటుందో? యేసు మాటల్లో . . . .

''ఆ పట్టణపు గతికంటె సొదొమ పట్టణపు గతి ఆ దినమున ఓర్వతగినదై యుండునని మీతో చెప్పుచున్నాను.'' - అని యేసు (లూకా 10/12; మత్తయి 11/24; 10/15), తీర్పుదినమున ఆపట్టణము యొక్క గతి గురించి తెలియ జేస్తున్నాడు. "I assure you that on Judgement Day God will show more mercy to Sodom than to that town."

నమ్మని వారిపైన, తమ మాట వినని వారిపైన ఇలా చేస్తే అది శత్రువులను ప్రేమించడమవుతుందా?

ఇతరులు నశనం కావాలనే ఉద్దేశ్యాన్ని 'ప్రేమించడం' అని అంటారా? మరి, 'ద్వేషించడం' అని దేనిని అంటారు? ఇతరుల మేలు కోరుకోవడం, ఇతరుల క్షేమం కోరుకోవడం వంటి చర్యలను 'ద్వేషించడం' అని అంటారా?

ప్రచారకులను పరిశుద్ధాత్మ అడ్డగించుతుందా?

''ఆసియలో వాక్యము చెప్పకూడదని పరిశుద్ధాత్మ వారి నాటంకపరచినందున, వారు ఫ్రుగియ గలతీయ ప్రదేశముల ద్వారా వెళ్లిరి. ముసియ దగ్గరకు వచ్చి బితూనియకు వెళ్లుటకు ప్రయత్నము చేసిరి గాని । యేసు యొక్క ఆత్మ వారిని వెళ్లనియ్యలేదు.'' – అని, పౌలు బృందాన్ని ప్రచారానికి వెళ్లకుండా, పరిశుద్ధాత్మ మరియు యేసు యొక్క ఆత్మ అడ్డగించడాన్ని, లూకా (అపోస్తలుల కార్యములు 16/6,7), వివరించాడు.

భారతదేశములో మిషనరీలను పరిశుద్ధాత్మ మరియు యేసు ఆత్మ ఎందుకు అడ్డగించలేదో!? ఇప్పుడు పరిశుద్ధాత్మ మరియు యేసు యొక్క ఆత్మ ప్రభావం నశించిందా? పరిశుద్ధాత్మకు మిషనరీవారు లంచమిచ్చి నోరు మూయించారా?

మత మార్పిళ్ళకు ప్రేరణ బైబిల్

ఇహలోకంలో ఒక్క అవిశ్వాసిని మతం మార్చండి. . . . మీజన్మ ధన్యం – అని అంటున్నాడు యేసుక్రీస్తు.

'' . . . . . మారు మనస్సు అక్కరలేని తొంబది తొమ్మిది మంది నీతిమంతుల (విశ్వాసుల) విషయమై కలుగు సంతోషము కంటె మారు మనస్సు పొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును.'' – అని యేసు (లూకా15/7) ప్రకటించాడు.

''పాపిని (అవిశ్వాసిని) వాని తప్పుమార్గము నుండి మళ్ళించు వాడు మరణము నుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసికొనవలెను.'' – అని యాకోబు (యాకోబు వ్రాసిన పత్రిక 5/20) నమ్మకం.

వీళ్ళు చేసే నేరాలు, ఘోరాలు, అకృత్యాలు, అమానుషచేష్టలు ఇతరుల ఆత్మల రక్షించడానికట!! ఆత్మల రక్షించే పనిలో భాగంగానే వీరు గ్రీకు సంస్కృతిని మ్రింగి వేశారు. రెడ్‌ఇండియన్లను (అమెరికాలో) తుదముట్టించారు. నీగ్రోలను బానిసలను చేశారు. హిందువులను, హిందూ సంస్కృతిని నాశనం చేసే ప్రక్రియ కొనసాగుతున్నది. ఇది రక్షించడమా? లేక – బక్షించడమా?

పరలోకమందు సంతోషించేది ఎవరు? పరలోకమందు సంతోషం కలగాలంటే – హిందువులను మతం మార్చాలి!? ఇదే మిషనరీల ధ్యేయం!!

యేసును నమ్మాలంటే ఏమిచేయాలి?

''నేను పాపిని.'' – అని మొదట ఒప్పుకొనాలి!!

'నేను పాపిని' – అని నమ్మేవాడే ఏసును నమ్ముతాడు!!

–''మనం పాపంలేని వారమని చెప్పుకొనిన యెడల మనలను మనమే మోసపుచ్చు కొందుము; మరియు మనలో సత్యముండదు.'' – అని యోహాను (1.యోహాను వ్రాసిన పత్రిక 1/8) చెబుతున్నాడు.

పాపం లేని వారమని చెప్పుకొన కూడదట!! అలా 'పాపిని', అని నమ్మితే – – –

''. . . . . . యేసు రక్తము ప్రతిపాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును.'' – అని యోహాను (1.యోహాను వ్రాసిన పత్రిక 1/7) విశ్వాసులకు భరోసా ఇస్తున్నాడు. "The blood of Jesus purifies us from every sin."

నమ్మిన తర్వాత పాపంచేస్తే బాధ్యత . . . . . ?

'' . . . . ఎవడైనను పాపము చేసిన యెడల నీతిమంతుడైన యేసుక్రీస్తు అను ఉత్తరవాది (బాధ్యుడు), తండ్రి యొద్ద మనకున్నాడు. ఆయనే మన పాపములకు శాంతికరమై యున్నాడు. . . '' – అని యోహాను (1.యోహాను వ్రాసిన పత్రిక 2/1,2) విశ్వాసులకు హామీ ఇస్తున్నాడు.

ఇంతగా హామీ ఉంటే పాపాలు చేయడానికి ఎవడైతే జంకుతాడు!?

చిన్నపిల్లలకు కూడా పాపాలు ఉంటాయట!

''చిన్నపిల్లలారా, ఆయన నామమును బట్టి మీ పాపములు క్షమింపబడినవి . . . '' – అని యోహాను (1.యోహాను వ్రాసిన పత్రిక 2/12) పిల్లలతో చెపుతున్నాడు.

పిల్లల పాపాలు ఎటువంటివో? చిన్న పిల్లలు ఏమి పాపం చేశారో?

తండ్రిని అంగీకరించి . . . . కుమారుని అంగీకరించకపోతే!?

తండ్రిని (దేవుని) అంగీకరించినప్పటికీ, కుమారుని అంగీకరించకుంటే 'అబద్ధికుడే' (సాతాను సంతానమే)!

''యేసు, క్రీస్తు కాడని చెప్పువాడు తప్ప. . . ఎవడబద్ధికుడు? తండ్రిని, కుమారుని ఒప్పుకొనని వీడే అబద్ధికుడు. కుమారుని ఒప్పుకొనని ప్రతివాడును తండ్రిని అంగీకరించువాడు కాడు. కుమారుని ఒప్పుకొనువాడు తండ్రిని అంగీకరించువాడు.'' – అని యోహాను (1.యోహాను వ్రాసిన పత్రిక 2/22,23) వివరణ ఇస్తున్నాడు.

యోహాను వివరణప్రకారం –

– యేసును క్రీస్తు – అని ఒప్పుకోనాలి. లేకుంటే ఒప్పుకోనని వాడు సాతాను సంతానమే!

– యేసును దేవుని కుమారుడు – అని ఒప్పుకోనాలి. లేకుంటే ఒప్పుకోనని వాడు సాతాను సంతానమే!

– కుమారుని (యేసును) అంగీకరించకుంటే, తండ్రిని (దేవుని) అంగీకరించినట్లుకాదు!

– దేవునికి ఒక కుమారుడు ఉన్నాడు అని అంగీకరించాలి! తర్వాతే దేవుడి గురించి ఆలోచించాలి!

ఇది రౌడీయిజమా లేక బ్లాక్‌మెయిలింగా!?

యెహూవాను (దేవుని) అంగీకరించే ముస్లింలు, యూదులు – కుమారుని (యేసును) అంగీకరించరు. వారు కూడా అబద్ధీకులేనా?

దేవుని నమ్మితే చాలదు; కుమారుని కూడా నమ్మాలి!?

దేవునికి ఒక కుమారుడు (యేసు) ఉన్నాడు – అని నమ్మడం తప్పనిసరి!

" కుమారుని యందు విశ్వాసముంచు వాడే నిత్యజీవము గలవాడు, కుమారునికి విధేయుడు కానివాడు జీవము చూడడు గాని దేవుని ఉగ్రత వానిమీద నిలిచి యుండును." – అని యేసు (యోహాను 3/36) స్వయంగా చెప్పాడు.

యేసును నమ్మనివారిపై దేవుని ఉగ్రత ఉంటుందట!! గత 2000 ల సంవత్సరాలుగా క్రైస్తవుల ఉగ్రత (మతోన్మాదం) క్రైస్తవులు కాని వారిపై ఉండడం జగమెరిగిన సత్యమేగా!!

" కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నాతండ్రి చిత్తము; అంత్య దినమున నేను వానిని లేపుదును." – అని యేసు (యోహాను 6/40) స్వీయ సాక్షము.

" పునరుత్థానమును జీవమును నేనే; నాయందు విశ్వాసముంచు వాడు చనిపోయినను బ్రతుకును; బ్రతికి నాయందు విశ్వాసముంచు ప్రాతివాడును ఎన్నటికి చనిపోడు."– అని యేసు (యోహాను 11/25,26) పునరుద్ఘాటించాడు.

ఆయన శిష్యులైన వారు ఏమంటున్నారో !

" యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు." – అని పౌలు (రోమా 10/9) దృఢ విశ్వాసము.

యేసు మరియు యేసు శిష్యులు చీటికీ మాటికీ "రక్షింపబడుదువు", "శిక్షింపబడుదువు", అని మాట్లాడడంలో అర్థమేమిటి!? వీరు వీధిరౌడీలా లేక రౌడీషీటర్లా?

కుమారుని నమ్మడమే ముఖ్యమైతే, కుమారుని మాత్రమే నమ్మితే చాలదా? జీవుల పాపాలపై దేవుడికి బాధ కలిగితే తన కుమారునే బలి యిచ్చాడా!? దేవుడిని ఊహించుకొనే ప్రతిసారి, ఒక కుమారుని కూడా దేవునితోపాటు ఊహించుకోవాల్సిందేనా!! తన కుమారుని దేవుడు బలి ఇవ్వడం కూడా నమ్మాల్సిందేనా!? అవును మరి! అటువంటి నమ్మకం లేకుండా నిత్యజీవము సాధ్యం కాదట! అంతేకాదు; అలా నమ్మక పోవడం 'పాపం'!

పాప విముక్తికి మతం మారాలి! "పాపిని" అని ఒప్పుకొనాలి!

పాప విముక్తికి మారుమనస్సు పొందడం; పాపిని అని ఒప్పుకొనడం తప్పనిసరి.

" మీరు మారుమనస్సు పొందని యెడల మీరందరును అలాగే నశింతురు."– అని యేసు (లూకా 13/3-5) ఉవాచ.

మాట మాట్లాడితే 'శిక్షింపబడుదురు', 'నశింతురు', 'కాల్చివేయుదురు',–అని మాట్లాడతాడేమిటి!? కరుణామయుడి మాటలు ఇలాగే ఉంటాయా?

చెయ్యని పాపాలను ఒప్పుకోవాలా?

మరు మనస్సు పొందడం – అంటే మతం మారడమే గాదా!

అయినా క్రీస్తు శిలువ ద్వారా పాపాలకు అలనాడే మూల్యం చెల్లించాక మళ్ళీ ఇవన్నీ ఎందుకు? ఇంతలో సంబరానికి దేవుడు తన కుమారుని బలి ఇవ్వడమెందుకు? ఇంకా పాపము అలాసే ఉందా?

పాపానికి మూల్యం చావు. The wages of sin is death.

" ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధతయే మీకు ఫలము; దాని అంతము నిత్యజీవము. ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము. అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము." – అని పౌలు (రోమా 6/22,23) భాష్యము; పౌలు

విశ్వాసము.

పాపానికి మూల్యం చావు . . . . . క్రీస్తు ద్వారా నిత్యజీవము విశ్వాసులకు ఒక బహుమానం!! ఇప్పటికీ క్రైస్తవులు మరణిస్తూనే ఉన్నారు. వారి మరణాలకు కారణమేమి? వారికి క్రీస్తు నిత్యజీవము నిరాకరించాడా?

చావుకు పాపం కారణమయితే – క్రీస్తు శిలువ ఆ పాపానికి పరిష్కారం అయితే – ఇప్పటికీ క్రైస్తవులెందుకు మరణించడం!?

ఇదెక్కడి న్యాయం?

ఈ పైన పేర్కొన్న సిద్ధాంతం నిజమనుకుంటే – ।ఒక చిన్న పిల్లవాడు పసితనంలో తెలియని తనంలో పాపం చేస్తాడు (పుట్టడమే పాపంతో పుడతారటగా!); మారు మనస్సు (repent) పొందే అవకాశం లేకుండా చనిపోవడం వలన నరకానికి వెళతాడు. కానీ వృద్ధావస్థ వరకు బ్రతికిన వాడు ఒకడు, జీవితకాలం పాపంచేసి కడనిముషంలో మారుమనస్సు పొంది స్వర్గం అనుభవిస్తాడు। ఇదెక్కడి న్యాయం?

ప్రార్థన ఎలా చేయాలి? ఏమని చేయాలి?

క్రీస్తు తన శిష్యులకు ప్రార్థన చేయడం ఇలా – నేర్పించాడు.

"...... తండ్రీ, నీ నామము పరిశుద్ధ పరచబడును గాక; నీరాజ్యము వచ్చును గాక; మాకు కావలసిన అనుదినాహారము దినదినము మాకు దయచేయుము ...." – అని యేసుక్రీస్తు (లూకా 11/2,3) తన శిష్యులకు ప్రార్థనచేయడం బోధించాడు.

Jesus said to them ,"When you pray, say this; Father; May your holy name be honoured; May your kingdom come; Give us day by day the food we need . . . "

దేవుని ప్రార్థించేది అనుదినాహారము కొరకేనా!? జ్ఞానము వద్దా?

జ్ఞానము కోరితే ఆదాముకు పట్టిన గతే పడుతుంది!!

జ్ఞానము కోరితే – కోరినవాడు అపవాది (సాతాను) పక్షంవాడు అయిపోతాడు!!

తండ్రి జ్ఞానానికి విరోధి – అని, తెలిశాక, కుమారుడు మాత్రం శిష్యులను తప్పుదోవ పట్టిస్తాడా!? జ్ఞానం కోరమని బోధిస్తాడా!? అందుకే అనుదినాహారం మాత్రమే కోరుతూ ప్రార్థన చేయమని బోధించాడు.

పరలోకరాజ్యం. . . నపుంసకులకు సులభ సాధ్యం!?

"తల్లి గర్భము నుండి నపుంసకులుగా పుట్టిన వారు గలరు; మనుష్యుల వలన నపుంసకులుగా చేయబడిన నపుంసకులును గలరు; పరలోకరాజ్యము నిమిత్తము తమ్మును తామే నపుంసకులనుగా చేసికొనిన నపుంసకులును గలరు ...." – అని యేసు (మత్తయి సువార్త 19/12) తన అంతరంగములోని మాటను బయట పెట్టాడు.

"....... for there are eunuchs which have been born thus from (their) mother's womb; and there are eunuchs who have been made eunuchs of men; and there are eunuchs who have made eunuchs of themselves for the sake of the kingdom of the heaven."

పైవాక్యము వలన అర్థమయ్యే విషయం

– పరలోక రాజ్యం నపుంసకులకు చాలా అందుబాటులో ఉన్నది. అందరికంటె వారికే సులభసాధ్యం!

– పుట్టుకతో నపుంసకులుగా పుట్టినా .....

– ఎవరైనా మిమ్ములను నపుంసకులుగా చేసినా – ఫరవాలేదు. మీకు మేలే జరుగుతుంది.

– అలా కాకుంటే మిమ్ములను మీరే నపుంసకులుగా చేసికొంటే – సరిపోతుంది.

పరలోకరాజ్య నిమిత్తం – తమను తాము నపుంసకులుగా చేసుకొనిన వాడికి పరలోకరాజ్య ప్రాప్తి యోగము సిద్ధిస్తుంది.

గమనిక:– అలా తమను తాము నపుంసకులుగా చేసుకొనిన కొందరు క్రైస్తవ మతపెద్దలు చరిత్రలో ఉన్నారు.

"పునరుత్థానమందు ఎవరును పెండ్లిచేసికొనరు, పెండ్లి కియ్యబడరు; వారు పరలోకమందున్న దూతలవలె ఉందురు." అని (మత్తయి సువార్త 22/30) యేసు చెప్పాడు. పునరుత్థానమందు అందరు దేవదూతల వలె ఉంటారట!! వివాహాలు ఉండవట!!

పరలోకమందు – "ఆయన నామమును ఆయన తండ్రి నామమును నొసళ్ళయందు లిఖింపబడియున్న నూటనలువది నాలుగు వేలమంది ఆయనతో కూడ ఉండిరి. .... వీరు స్త్రీ సాంగత్యమున అపవిత్రులు కానివారును, స్త్రీ సాంగత్యము ఎరుగని వారునైయుండి, ... ఆయనను వెంబడింతురు." (ప్రకటనల గ్రంథం 14/1-4).

పైన చెప్పిన విషయాలన్నీ ఒక నపుంసకుడి ప్రకటనలలా ఉన్నాయి!! బహుశా దేవుడి రాజ్యం నపుంసకుల రాజ్యం అయి ఉంటుందేమో!!

ఈ రాజ్యములోనికి వెళ్ళడానికి భోగలాలసులైన ఫాదర్‌లు బిషప్‌లు అంగీకరిస్తారా!?

దేవుడి రాజ్యానికి దగ్గర కావాలంటే!?

దేవుడి రాజ్యానికి దగ్గర కావాలంటే! . . . క్రీస్తు విశ్వాసం పొందాలంటే! . . . ఒక నిజమైన క్రైస్తవుడు ఏమి చెయ్యాలి?

– తనకు తానే, తన శరీరాన్ని బాగా కొట్టి హింసించుకోవాలట! – ఇది పౌలు సూచన (1.కొరింథీయులకు 9/27).

– తల్లిదండ్రులను, భార్యాబిడ్డలను, కుటుంబ సభ్యులను ద్వేషించాలట! – ఇది యేసు ఆదేశ సూత్రం (లూకా 14/26-33; మత్తయి 19/29; మత్తయి 8/21,22).

– నీకు నువ్వే నపుంసకుడిగా చేసుకోవాలట! – ఇది కూడా యేసు ఆదేశ సూత్రం (మత్తయి 19/12).

బైబిల్ విషయాలపై సందేహాలు లేవనెత్తరాదా?

లేఖనములను (scriptures) పరిశోధించమని క్రీస్తే ప్రోత్సాహమిచ్చాడే!?

"లేఖనములయందు మీకు నిత్యజీవము కలదని తలంచుచు వాటిని పరిశోధించుచున్నారు. అవే నన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నవి. అయితే మీకు జీవము కలుగునట్లు మీరు నాయొద్దకు రానొల్లరు." – అని యేసు (5/39,40) ప్రోత్సహించలేదా!! "You study the scriptures, because you think that in them you will find eternal life. And these very scriptures speak about me. Yet you are not willing to come to me in order to have life."

గమనిక:– యేసును గూర్చి సాక్ష్యము కొరకే నేను కూడా లేఖనములయందు పరిశోధించాను. ఈ పుస్తకంలో ఇచ్చినవి అన్నీ లేఖనములలోని సాక్ష్యాలే!! ఇందులో దురుద్దేశ్యం ఏముంది? యేసు చెప్పిన పనే నేనూ చేశాను. పరిశోధించాను.

యేసు చెప్పిన విషయాన్ని నిర్లక్ష్యం చేసి, మిషనరీలు బైబిల్ విషయాలకు తమకు నచ్చిన భాష్యమే చెపుతూ, దానినే అంగీకరించమని అంటున్నారు. సందేహాలను లేవనెత్తవద్దని అంటూ, గ్రుడ్డిగా నమ్మమంటారెందుకు!?

ప్రథమంలో క్రైస్తవులు లేఖనములను (scriptures) పరిశోధించేవారు.

బెరయలో వారు – "ఆసక్తితో వాక్యమును అంగీకరించి, పౌలును , సీలయును చెప్పిన సంగతులు అలాగున్నవో లేవో అని ప్రతిదినము లేఖనములు పరిశోధించుచువచ్చిరి." – అని లూకా (అపోస్తలుల 17/11) సాక్ష్యమిచ్చాడు! "They (the people of Berea) listened to the message with great eagerness and everyday they studied the scriptures to see if what Paul said was really true."

మరి, ఇప్పుడు బైబిల్ విషయాలపై సందేహాలు లేవనెత్తితే తప్పేముంది. బైబిల్‌లోని లేఖనములు, – ఇప్పటి ఫాదర్‌లు, బిషప్పులు, పోప్‌ల వాక్యాలు . . . . ఒకటేనా? కాదా? – అని పరిశోధించడంలో తప్పేముంది?

విశ్వాసమే ముఖ్యమా? మంచి పనులు చేయాల్సిన పనిలేదా!?

ఒక పాపి క్రీస్తుపై విశ్వాసం కారణంగా, తన పాపాలను ఒప్పుకొనినంత మాత్రాననే రక్షింపబడితే, ఇక మంచిపనులు చేయాల్సిన అవసరమేముంది? విశ్వాసము మూలంగానే – రక్షణ మరియు స్వర్గం లబ్బితే, దేవుని పేరు (యేసుక్రీస్తు పేరు) ఇప్పటివరకు వినలేక పోయిన చెవిటి వారి విషయమేమిటి? వారికి శిక్ష తప్పదా? వారికి శాశ్వత నరకం తప్పదా?

విశ్వాసము వలననే రక్షణ లభిస్తుంది – అని పౌలు అభిప్రాయం. కాదు కాదు, చేసే పని వలననే రక్షణ లభిస్తుంది – అని యాకోబు వాదన. ఎవరిని నమ్మాలి?

విశ్వాసం వలననే రక్షణ, కృప సాధ్యం – అని పౌలు (రోమీయులకు 4/13-22) అభిప్రాయం.

క్రియలు లేని విశ్వాసం నిష్ఫలము – అని యాకోబు (యాకోబు రాసిన పత్రిక 2/18-26) అభిప్రాయం. క్రియలు లేని కేవలం విశ్వాసం వలన ఫలితం లేదని యాకోబు విశ్వాసం.

యాకోబు మాటల్లోని క్రియలు జగమెరిగినవే!! కేవలం క్రైస్తవుల పట్ల క్రైస్తవులు చేసే పనులకు మాత్రమే ఆ సత్(క్రియలు) వర్తిస్తాయి! బైబిల్‌లో 'పితా పుత్రులు' (యెహోవా, యేసుక్రీస్తు) చెప్పిన నీతి సూత్రాలు ఇటువంటివేగా!!

కేవలం విశ్వాసమే చాలదు –

రక్షింప బడాలంటే చాలా పనులు చెయ్యాలి!

రక్షణ పొందవలెనన్న, కేవలం దేవుని మరియు దేవుని కుమారుని నమ్మడమో, మారుమనస్సు పొందడమో లేక మంచిపనులు చేయడమో మాత్రమే చాలదు!!

" ఒకడు నీటి మూలంగానూ, ఆత్మ మూలంగాను జన్మించితేనే గాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను."– అని

యేసుక్రీస్తు (యోహాను 3/5) నిశ్చయంగా చెప్పాడు.

రక్షింపబడాలంటే యేసు శరీరం తిని ఆయన రక్తం త్రాగాలట!!

" మీరు మనుష్యకుమారుని శరీరము తిని ఆయన రక్తము త్రాగితేనే కాని, మీలో మీరు జీవము గలవారు కాదు. నా శరీరము తిని నారక్తము త్రాగువాడే నిత్యజీవము గలవాడు; అంత్య దినమున నేను వానిని లేపుదును." - అని యేసు క్రీస్తు (యోహాను 6/53,54) తన శిష్యులకు నిశ్చయంగా చెప్పాడు.

చిన్న బిడ్డవలె దేవుని రాజ్యమును అంగీకరించవలెనట!!

" చిన్న బిడ్డవలె దేవుని రాజ్యమును అంగీకరింపనివాడు, అందులో నెంతమాత్రము ప్రవేశింపడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను." - అని యేసుక్రీస్తు (మార్కు 10/15) తన శిష్యులకు చెప్పాడు.

దీని అర్థం - వివక్షణ కోల్పోవాలి; గొర్రెల్లాగా నమ్మాలి - అని చెప్పడమే!! అందుకే 'మీరు గొర్రెలు నేను గొర్రెలకాపరిని' - అని అంటాడు యేసుక్రీస్తు.

విగ్రహారాధన పోకిరీచేష్టయట!!

"....... దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి." - అని పౌలు (రోమా 1/25) ఆవేదన వ్యక్తం చేశాడు.

సృష్టము అంటే - మనుష్యులు, పక్షులు, జంతువులు, పురుగులు - మొదలగువాటి ప్రతిమా రూపాలట!

యేసుక్రీస్తుది మనిషి రూపంకాదా!? ఆయన సృష్టించబడిన వాడు (సృష్టము) కాదా?

మరియమ్మ సృష్టము కాదా? సృష్టము నుండి ఆవిర్భవిస్తే సృష్టముగాక ఏమవుతుంది?

ప్రపంచమంతా వెలసిన సిలువలు - 'క్రీస్తు సిలువ వేసిన సిలువకు' ప్రతిమా రూపాలు కాదా? భారత దేశపు మిషనరీలు - మరియమ్మ విగ్రహాలకు పట్టుచీరలు, జాకెట్లు ధరింపజేయడం, పూలమాలలు వేయడం ఏమిటి!? విగ్రహారాధన కాదా? ఏసుక్రీస్తు నిలువెత్తు విగ్రహాలు (సిమెంటుతో చేసినవే కావచ్చు), వాటికి గోచీ ధరింపజేయడం? విగ్రహారాధన కాదా? మరియమ్మ బిడ్డను (బాలయేసును) ఎత్తుకొని ఉన్నట్లుగా చర్చిలముందు వెలసిన విగ్రహాలు, విగ్రహాలు కాదా? అది విగ్రహారాధన కాదా?

మిషనరీలు చేసే ఈ విగ్రహారాధన పోకిరీచేష్ట కాదా?

క్రొత్త నిబంధన విగ్రహారాధన విషయంలో ఏమంటున్నది?

(అపోస్తలులు 15/19-20; 17/16) - విగ్రహ సంబంధమైనది అపవిత్రమట!!

(అపోస్తలులు 17/18) - అన్య దేవతలు దెయ్యాలట!!

(అపోస్తలులు 10/14-22) - విగ్రహారాధనకు దూరంగా పారిపోవాలట!!

(ఎఫెసీయులకు పత్రిక 5/5) - విగ్రహారాధి క్రీస్తురాజ్యానికి హక్కుదారుడు కాడట!!

(1.పేతురు 4/3,4) - విగ్రహారాధన పోకిరీ చేష్టయట!!

(1.యోహాను 5/21) - "చిన్నపిల్లలారా విగ్రహముల జోలికి పోకుండా జాగ్రత్తగా ఉండుడి."!!

(కొరింథీయులకు 8/1-13) - విగ్రహములకు అర్పించిన వాటిని తినవద్దట!!

(యోహాను ప్రకటనల గ్రంథం 9/20-21) - విగ్రహారాధకులపై కక్ష!!

మతోన్మాదానికి ఇంకా సాక్ష్యాలు ఎందుకు!?

విగ్రహారాధన గురించి ఇంతగా అసహ్యించుకుంటున్న క్రైస్తవులు చేసేదేమిటి?. . . ఇక్కడి క్రైస్తవులు తింటున్నది ఈదేశములో పండిన ఆహారధాన్యాలు కాదా! ఇక్కడి వ్యవసాయదారులు హిందువులు కాదా? పొలంలో ప్రతిపనినీ మొదలు పెట్టే ముందు వారు భూమాతకు పూజచేసిగానీ మొదలుపెట్టరు!! పంట పండిన తర్వాతకూడా, పండిన పంటను దేవతలకు అర్పించనిదే ఆ ధాన్యాన్ని వాడుకొనరు!! ముఖ్యగా సంక్రాంతి పండుగ రోజు - క్రొత్తపంటను దేవతలకు నైవేద్యంగా అర్పించి, వ్యవసాయంలో తమకు తోడ్పడిన పశువులకు కూడా తినిపించడం - ఆనవాయితీ!!

ఈదేశంలో క్రైస్తవులు తింటున్నది విగ్రహాలకు, ఇతరదేవతలకు అర్పించిన ఆహారంకాదా?

విగ్రహారాధన నిర్మూలించండి!! యెహోవా పిలుపు!!

(పాత నిబంధన సాక్షాలు)

"మీరు స్వాధీనపరచుకొనుటకు నీపితరుల దేవుడైన యెహోవా నీకిచ్చిన దేశమున మీరు భూమిమీద బ్రదుకు దినములన్నిటను మీరు అనుసరించి గైకొనవలసిన కట్టడలును, విధులును ఇవి। మీరు స్వాధీన పరచుకొనబోవు జనములు గొప్ప పర్వతముల మీదనేమి మెట్టల మీదనేమి పచ్చని చెట్లన్నిటి క్రింద నేమి, యెక్కడెక్కడనైతే తమ దేవతలను పూజించెనో, ఆ స్థలములన్నింటిని మీరు బొత్తిగా పాడు చేయవలెను. వారి బలి పీఠములను పడద్రోసి, వారి విగ్రహములను పడగొట్టి, వారి దేవతా స్తంభములను అగ్నితో కాల్చి, వారి దేవతల ప్రతిమలను కూలద్రోసి వాటి పేరులు అచ్చట లేకుండా నశింప జేయవలెను. వారు తమ దేవతలకు చేసినట్టు మీరు మీ దేవుడైన యెహోవాను గూర్చి చేయకూడదు." (పా.ని:ద్వితీయోపదేశ కాండము 12/1-4).

"మీరు విగ్రహములను చేసికొనకూడదు. చెక్కిన ప్రతిమను గాని బొమ్మను గాని నిలువబెట్ట కూడదు. మీరు వాటికి సాగిల పడకూడదు." (పా.ని: లేవీయకాండము 26/1).

"మీరు వ్యర్థమైన దేవతల తిట్టు తిరగకూడదు. మీరు పోత విగ్రహములను చేసికొనకూడదు." (పా.ని: లేవీయకాండము 19/4).

యే స్వరూపము కలిగిన విగ్రహమును చేసికొన కూడదట!! ఆకాశము వైపున ఉన్న సూర్య చంద్ర నక్షత్రాల వలన ఆకర్షితులయి వాటిని పూజింపకూడదట!! (పా.ని:ద్వితీయోపదేశకాండము 4/15-29).

అలా పూజించకూడదు. - "ఏలననగా నీ దేవుడైన యెహోవా దహించు అగ్నియు, రోషము గల దేవుడునై యున్నాడు." (పా.ని:ద్వితీయోపదేశకాండము 4/24).

విగ్రహమును నిర్మించు వారందరు - "మాయ వంటి వారు; వారి కిష్టమైన (విగ్రహములు) నిష్ప్రయోజనములు; తామే అందుకు సాక్షులు; వారు గ్రహించువారు కారు; ఎరుగు వారు కారు, కనుక సిగ్గు పడరు; ఎందుకనగా పనికిరాని విగ్రహమును పోతపోసి దానిని దేవునిగా నిరూపించు వాడెవడు." (పా.ని: యెషయా 44/9-10)

విగ్రహారాధకులపై యెహోవా దేవుడు మోషేకు ఇచ్చిన వాక్కు -" . . . . ఇదిగో నేను నిజముగా మీ మీదికి ఖడ్గమును రప్పించి మీ ఉన్నత స్థలములను నాశనం చేసెదను. మీ బలిపీఠములు పాడైపోవును; సూర్యదేవతకు నిలిపిన స్థంభములు ఛిన్నాభిన్నములవును. మీ బొమ్మల యెదుట మీ జనములను నేను హతము చేసెదను." (పా.ని: యెహెజ్కేలు 6/3,4). "ఈ కీడు వారికి చేసెదనని నేను చెప్పిన మాట వ్యర్థము కాదు." (యెహెజ్కేలు 6/10).

ఒక్కొక్క సారి యెహోవా దేవుడే స్వయంగా విగ్రహారాధకుల విగ్రహాలను ఆరాధనాలయాలను ధ్వంసము చేస్తే; కొన్ని సార్లు మోషే వంటి తన ప్రవక్తల ద్వారా ఆదేశాలు ఇచ్చి ఆ పని చేయించాడు. ఇది విగ్రహారాధన విషయంలో యెహోవాదేవుడి (బైబిల్ దేవుడి) ప్రవర్తన!!

ఇతర దేవతలను పూజించేవారిని వెంటనే చంపాలి!!

(పా.ని.ద్వితీయోపదేశకాండము 13/6-11) -" నీ తల్లి కుమారుడేగాని నీ సహోదరుడేగాని నీ కుమారుడేగాని నీ కుమార్తెయేగాని నీ కౌగిటి భార్యయేగాని నీ ప్రాణ స్నేహితుడేగాని, ...నీ చుట్టునుండు జనముల దేవతలలో నీవును నీ పితరులును ఎరుగని యితర దేవతలను పూజింతము రమ్మని రహస్యముగా నిన్ను ప్రేరేపించినయెడల. . . . . అవశ్యముగా వారిని చంపవలెను. చంపుటకు . . . . నీ చెయ్యి మొదట వారిమీద పడవలెను. రాళ్ళతో వారిని చావగొట్టవలెను." అని సాక్షాత్తు యెహోవా (దేవుడు) తన ప్రజలకు నియమము విధించడమైనది.

క్రైస్తవుల దేవుడే తన ప్రజలకు, తనను తప్ప ఇంకెవరినైనా పూజించేవారిని 'అన్నదమ్ములనైనా అక్కచెల్లెండ్రనైనా భార్యనైనా కుమారులనైనా కుమార్తెలనైనా ప్రాణస్నేహితులనైనా' రాళ్ళతో కొట్టి చంపమని ఆదేశిస్తుంటే! ఇక ఆ ఆదేశాలను పాటించే క్రైస్తవులను నిందించడం సమంజసం కాదు.

మోషే దావీదు, అబ్రహాము మొదలగువారు దేవుడి ఆజ్ఞను నెరవేర్చినవారే!

గమనిక:- (విగ్రహారాధకులపై వీరు చేసిన చారిత్రక నేరాలను ఘోరాలను వీరి చరిత్రలలో చూడవచ్చును. పా.ని. ఎవరిని ఆదర్శంగా తీసుకోవాలి అనే అంశాన్ని చూడండి.)

హిందువులు పాపులా? క్రైస్తవుడికి సహోదరులు కాలేరా?

ఒకేతల్లికి పుట్టినా క్రైస్తవుడిగా మారిన వాడికి తన అన్నదమ్ములు . . సహోదరులు కారా!?

" . . . . సహోదరులారా. . . మీరు అన్యజనులై యున్నప్పుడు మూగవిగ్రహములను ఆరాధించుటకు ఎటుపడిన అటు నడిపింపబడితిరని మీకు తెలియును." – అని పౌలు (1.కొరింథీయులకు 12/1,2), గతంలో విగ్రహారాధకులుగా ఉండి క్రైస్తవములోనికి మారిన వారితో అంటున్నాడు.

పై వాక్యాన్ని గమనిస్తే :-

- 'సహోదరులు వేరు; అన్యజనులు వేరు'
- సహోదరులు కానివారంతా అన్యజనులు.
- అన్యజనులు . . . విశ్వాసులుగా (క్రైస్తవులుగా) మారిన తర్వాతనే సహోదరులు అవుతారు.
- అన్యజనులు (విశ్వాసులు కానివారు/క్రైస్తవులు కానివారు) సహోదరులు కాలేరు.
- విశ్వాసులు మాత్రమే (క్రైస్తవులు) సహోదరులు.

'సహోదరులు' ఎలాగో వివరించబడినది!

"ఎలాగైనను, యూదులమైనను, గ్రీసుదేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. . . . శరీరమొక్కటే అవయవముగా ఉండక, అనేకమైన అవయవములుగా ఉన్నది." – అని పౌలు (2.కొరింథీయులకు 12/4-11), 'సహోదరులు' అనే పదానికి వివరణ ఇస్తున్నాడు.

పౌలు చెప్పినట్లుగా – హిందువులు మరియు క్రైస్తవులు (ఒకే తల్లికి జన్మించినప్పటికీ) సహోదరులుగా ఉండే అవకాశం లేదు. అందుకేనేమో! హిందువుల వీధుల్లో మైకులు పెట్టి, హిందువులను 'పాపులారా!' అని ఎలుగెత్తి సంబోధిస్తుంటారు। కయ్యానికి (క్రూసేడులకు) కాలుదువ్వడమేగా!?

సహోదరులకు ఆత్మ సంబంధమైన వరములు (మహిమలు) ఉంటాయట!!

(1.కొరింథీయులకు 12/4-11) – సహోదరులకు లభించెడి కృపావరములు! . . .

- 1)ఒకనికి ఆత్మ ప్రత్యక్షత.
- 2) మరియొకనికి స్వస్థపరచు వరములు.
- 3) మరియొకనికి అద్భుత కార్యములను చేయు శక్తి.
- 4) మరియొకనికి నానా విధ భాషలు మాట్లాడే వరము.

ఇవి ఏవైనా . . . ఏ క్రైస్తవుడిలో ఉన్నాయో?

ఒక విశ్వాసికి (క్రైస్తవుడికి) రోగంవస్తే ఏమి చెయ్యాలి?

ఒకటవ మార్గం!

" . . . . అతడు సంఘపు పెద్దలను పిలిపింపవలెను. వారు ప్రభువు నామమున అతనికి నూనె రాచి అతని కొరకు ప్రార్థన చేయవలెను. విశ్వాస సహితమైన ప్రార్థన ఆరోగిని స్వస్థపరచును; ప్రభువు అతని లేపును; అతడు పాపములు చేసిన వాడైతే పాపక్షమాపణ నొందును." – అని యాకోబు (యాకోబు వ్రాసిన పత్రిక 5/14,15) ఉద్ఘాటిస్తున్నాడు.

రెండవ మార్గం! కూడా యాకోబు సూచిస్తున్నాడు.

"మీ పాపములను ఒకనితో ఒకడు ఒప్పుకొనుడి, మీరు స్వస్థత పొందునట్లు ఒకని కొరకు ఒకడు ప్రార్థన చేయుడి." – (యాకోబు 5/16).

నిన్నమొన్నటి పోప్ జాన్‌పాల్‌కు, మదర్ థెరిస్సాకు కూడా ఇలాగే నూనె రాచి ప్రార్థనలు చేయించారా? మిషనరీ ఆసుపత్రుల్లో ఇలాగే నూనెరాచి ప్రార్థనలు చేస్తున్నారా? మామూలు క్రైస్తవుల విషయం అలా ఉంచితే. . . . . ఫాదర్‌లు, బిషప్‌లు ఇలానే వైద్యం చేయించుకుంటున్నారా?

డాలర్లకు ప్రార్థనలు!!

"మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చియైనను భూమిమీద ఏకీభవించినయెడల అది పరలోకమందున్న నా తండ్రి వలన వారికి దొరకునని మీతో చెప్పుచున్నాను. ఏలయనగా ఇద్దరు ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని

చెప్పెను.'' - అని యేసు (మత్తయి సువార్త 18/19,20) హామీ ఇస్తున్నాడు.

పైన తెలిపిన వాక్యము కారణంగానే ప్రార్థనలు కూడా చర్చి యొక్క వ్యాపారంలో భాగం అయిపోయాయి!

ఇద్దరు ముగ్గరు కలిసి వేడుకుంటేనే యెహోవా కోర్కెలు తీర్చితే! విదేశీ మిషనరీలు భారతదేశమునకు రావడమెందుకు? ఇక్కడి హిందువులను మతం మార్చడానికి అంతటి ప్రయాస పడడమెందుకు? వాటికన్‌సిటి లోనే ప్రార్థనలు జరిపి తమ దేవుణ్ణి కోరుకుంటే హిందువుల నందరినీ క్రైస్తవులుగా మార్చే పని ఆ దేవుడే చూసుకుంటాడుగా?

15-06-2004 నాడు ఆంధ్రభూమి దినపత్రికలో ప్రచురించ బడిన వార్త :- (దైవ ప్రార్థనలు సైతం గ్లోబల్ యుగంలో వ్యాపారమై పోయాయి. దైవప్రార్థనల అంతర్జాతీయ వాణిజ్యంలో భారత్ వంటి వర్ధమాన దేశాల్లోని చర్చిలు అమెరికా, యూరప్ నుండి ప్రార్థనలకు ఆర్డర్లు తీసుకుని సప్లయి చేసే సంస్థలుగా మారిపోయాయి. అమెరికా బ్రిటన్ వంటి దేశాలు భారత్‌లోని చర్చిలకు దైవప్రార్థనలకై ఆర్డర్లు ఇస్తున్నాయి. ఆర్డర్లు ఇ-మెయిల్‌లోగానీ, టెలిఫోన్లో గానీ వస్తున్నాయి. భారత్‌కు ఐటి సర్వీసుల అవుట్ సోర్సింగ్ పట్ల అమెరికా, బ్రిటన్‌లో తలెత్తిన వివాదం ఇపుడు ప్రార్థనలు, కర్మకాండ అవుట్ సోర్సింగ్ మీదకు మళ్లింది. అమెరికా, యూరప్ దేశాల్లోని చర్చిల్లో పూజారుల కొరతే 'మత సర్వీసుల అవుట్ సోర్సింగ్‌కు' కారణమని న్యూయార్క్‌లోని ఒక పత్రిక ప్రముఖంగా వార్త ప్రచురించింది. పైపెచ్చు ఈ అవుట్ సోర్సింగ్ అమెరికా, కెనడా, యూరప్ దేశాల్లోని పీఠాధిపతుల ద్వారా సాగుతోందని కూడా ఆ పత్రిక రాసింది. ఎక్కువ ఆర్డర్లు కేరళలోని చర్చిలకు దక్కుతున్నాయట! 'స్థానికులకోసం ప్రార్థనలు చేస్తే ఏభైరూపాయలు కూడా రాదు. అదే విదేశీ ఆర్డర్ అయితే ఒక్క ప్రార్థనకు ఐదు డాలర్లు (240 రూపాయలు) వస్తాయి' అని కేరళకు చెందిన చర్చి పూజారి ఒకరు అన్నారు. కొచ్చిన్‌లోని ఎర్నాకులం అంగమలే డయోసీస్ బిషప్‌ను ఈ విషయమై ప్రశ్నించినప్పుడు, తమ చర్చికి సగటున నెలకు 350 ఆర్డర్లు వస్తున్నాయని బిషప్ సెబాస్టియన్ అడయాంత్రథ్ చెప్పారు. అయితే ఇలా విదేశీయుల కోసం ప్రార్థనలు చేయడాన్ని స్థానికుల కంటే అమెరికా, బ్రిటన్‌లోని వారే గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. 'ప్రార్థనలు కూడా అవుట్ సోర్సింగ్‌కి పంపించడం పశ్చిమ దేశాల్లో జీవితం పట్ల నెలకొన్న చులకన భావానికి దాఖలా. 'జాతీయ జీవితమే తారు మారైపోతోంది. భవిష్యత్తులో విలువలు ఎలా ఉంటాయో ఊహించడానికి భయం వేస్తోంది' అని అమెరికన్ ఫైనాన్స్ కార్యదర్శి డేవిడ్ ప్లేమింగ్ అన్నారు.)

తమ దేశంలో క్రైస్తవ పద్ధతిలో ప్రార్థనలు చేయడానికి పూజారులే కరువైన పరిస్థితి!! చర్చికి వెళ్లేవారి సంఖ్య గణనీయంగా పడిపోయింది. చర్చిలను మూసివేయవలసిన పరిస్థితి దాపురించింది. మూసివేయబడిన చర్చిల భవనాలను వ్యాపారసంస్థలకు అద్దెకు ఇస్తున్నారు. తమకు విశ్వాసం సన్నగిల్లిన క్రైస్తవాన్ని భారత దేశంలో హిందువులపై రుద్దాలని మిషనరీల ప్రయత్నం!!

తమకు పనికిరాని మందులు, తమకు పనికిరాని ఆయుధాలు మాత్రమే గాక తమకు పనికిరాని విశ్వాసాన్ని (క్రైస్తవాన్ని) కూడా భారతీయులకు అంటగట్టి తన భారం దించుకోవాలనుకుంటున్నారు శ్వేతజాతి వారు!! అటువంటి పనికి గాను కమీషన్‌లు తిని, దేశద్రోహంకు పాల్పడడానికి సిద్ధంగా ఉన్న భారతీయ విశ్వాసఘాతకులను చూసి నవ్వుకోరా తెల్లవాళ్లు!?

వివాహం చేసికొనుట మేలా? చేసికొనకుండుట మేలా?

వివాహం చేసికొనకుండుటకన్నా (1.కొరిథీయులకు 7/1-9) చేసికొనుటేమేలా ?

...లేక... లోకపునటన గతించు దినములు [Judgement day] దగ్గర పడుతున్నవి కనుక (1.కొరింథీయులకు 7/25-40) సమయము తక్కువగా ఉన్నందున పెండ్లి చేసుకొనక పోవడమే ఉత్తమమా?

యేసుక్రీస్తు మాత్రము నపుంసకులుగా అయిపోవడమే అన్నింటికన్నా మంచిది!! అని - అంటున్నాడు.

ఒకే అధ్యాయములో పౌలు వెలిబుచ్చిన రెండు పరస్పర విరుద్ధమైన అభిప్రాయాలలో ఏది పాటించాలి? యేసు చెప్పిన నపుంసక పద్ధతి ఈయనకు నచ్చలేదా!?

స్త్రీలు చర్చిలో మాట్లాడరాదా?

(1.కొరింథీయులకు 14/34,35) - ''స్త్రీలు సంఘములో మౌనముగా ఉండవలెను; వారు లోబడి యుండవలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవులేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది. వారు ఏమైనను నేర్చుకొనగోరినయెడల, ఇంట తమ తమ భర్తల నడుగవలెను; సంఘములో స్త్రీ మాటలాడుట అవమానము.''

((1.తిమోతికి 2/11,12) -''స్త్రీలు మౌనముగా ఉండి, సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. స్త్రీ మౌనముగాఉండవలసినదేగాని, ఉపదేశించుటకైనను, పురుషుని మీద అధికారము చెలాయించుట కైనను, ఆమెకు సెలవియ్యను.'' ......కాని.........

పౌలు (1.కొరింథీయులకు 11/5) నందు - స్త్రీలు తలమీద ముసుగు వేసికొనకుండా ప్రవచింపరాదు, ఉపదేశింపరాదు - అని చెప్పెను. ....ఈ వాక్యము అర్థము...... తలమీద ముసుగు వేసికొని ప్రవచింప వచ్చును, ఉపదేశింపవచ్చును.

ఉన్నది కనడానికేనట!!'

బైబిల్ విశ్వాసుల దృష్టిలో మాతృత్వం ఒక శాపం!! కన్న తల్లి అయినా, ఒక విశ్వాసి అయిన కుమారుడి దృష్టిలో శాపగ్రస్తురాలే!! స్త్రీ మగవాడికి సంబంధించిన ఆస్తిగా భావించబడ్డది!!

క్రైస్తవ స్త్రీలు ఈనాడు అనుభవిస్తున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు గాను బైబిల్‌ను క్రైస్తవ విశ్వాసాలను ఎదిరించి పోరాడిన వారికి ఋణపడి ఉన్నారు గాని . . . . చర్చికి, బైబిల్‌కు కాదు.

జారత్వ పరీక్ష ఎలా చేయాలో చెప్పబడింది. (పా.ని: సంఖ్యాకాండము 5/13-31).

కన్యత్వ పరీక్ష ఎలా చేయాలో చెప్పబడింది. (పా.ని: ద్వితీయోపదేశకాండము 22/13-21).

ఒక స్త్రీపై పురుషుడు అత్యాచారానికి పాల్పడితే ఆస్త్రీ ఆ రేపిస్టునే (అత్యాచారము చేసిన వ్యక్తినే) పెళ్ళి చేసుకోవాలట. (పా.ని: ద్వితీయోపదేశకాండము 22/28,29).

స్త్రీల పట్ల బైబిల్ దృక్పదం గురించి తెలియజేసే సందర్భాలు, వాక్యాలు బైబిల్‌లో అనేకం ఉన్నాయి. స్త్రీలు గాని, స్త్రీలను గౌరవించెడు పురుషులు గాని స్త్రీ అణచివేతను ప్రోత్సహిస్తున్న ఇటువంటి మతాలను గౌరవించడం మానుకోవాలి!! లేకుంటే మాత్రుత్వాన్ని దూషించిన వారవుతారు।

ప్రేమ = ద్వేషం

ఒకవేళ శత్రువులైనా, ఇతరులను ప్రేమించితే . . . . దాని ఉద్దేశ్యం ఏమయి ఉంటుందో!? గమనించండి :-

''అలాగు చేయుటవలన అతని తలమీద నిప్పులు కుప్పగా పోయుదురు.'' - అని పౌలు (రోమా 12/20) అంటున్నాడు.

ఇదేనా శత్రువును ప్రేమించే ఉద్దేశ్యం!! శత్రువును ప్రేమిస్తూ కూడా, ఆ ప్రేమలో అర్థం (ద్వేషం) ఉద్దేశ్య పూర్వకంగా, సర్వనాశనం కమ్మని శపించడమేనా!?

'' ప్రియులారా, మీకు మీరే పగ తీర్చుకొనక దేవుని ఉగ్రతకు చోటియ్యుడి - పగతీర్చుట నాపని; నేనే ప్రతిఫలము నిత్తును; అని ప్రభువు చెప్పుచున్నాడని - వ్రాయబడియున్నది.'' - అని పౌలు (రోమా 13/19) వ్యాఖ్యానించాడు.

'ద్వేషం' అనే పదానికి బదులు 'ప్రేమ' అని పదం చెబితే, 'ప్రేమను' ఏమని పిలవాలి? క్రైస్తవంలో 'ప్రేమ' అంటే 'ద్వేషం' అని అర్థం చేసుకోవాలా!!

ప్రేమకు స్వార్థం ఉండకూడకు. కానీ క్రైస్తవ ప్రేమలో ఉద్దేశ్యం ఉంది. ఉద్దేశ్య పూర్వకంగా ప్రేమించేది ప్రేమ కాదు - వ్యాపారం. తమకు పరలోక ప్రాప్తి కొరకో, లేక ఇతరుల తలమీద దేవుడి యొక్క ఉగ్రత వచ్చేట్లుగా చేయడమో, వారి తల మీద నిప్పులు కుప్పగా పోయడమో !(రోమా 12/20; 13/19) వారి ఉద్దేశ్యం. యేసుక్రీస్తు స్వయంగా 'శిక్షింపబడుదురు!' 'నశింతురు!' అని చెపుతుండగా! ఇక ప్రేమకు అర్థమేమిటి?

మేలు = యేసును నమ్మడం. కీడు = యేసును నమ్మకపోవడం.

'' ఒక కాలము వచ్చుచున్నది; ఆకాలమున సమాధులలో నున్న వారందరు ఆయన శబ్దము విని, మేలు చేసినవారు (కుమారుని గౌరవించిన వారు; నమ్మినవారు) జీవపునరుత్థానమునకును, కీడు చేసిన వారు (కుమారుని గౌరవింపనివారు; నమ్మనివారు) తీర్పు పునారుత్థానమునకును బయటికి వచ్చెదరు.'' - అని యేసు (యోహాను 5/28,29) ప్రకటించాడు.

"The time will come when all the dead will hear his voice and come out of their graves; those who have done good (*honour the son*) will rise and live, and those who have done evil rise and be condemned." - (John 5/28,29).

''కుమారుని ఘనపరచనివాడు ఆయనను పంపిన తండ్రిని ఘనపరచడు.'' - అని యేసు (యోహాను 5/23), తనను ఘనపరచమని (గౌరవించమని) నిర్దేశిస్తున్నాడు.

''ఎవడైనను ప్రభువును ప్రేమింపకుంటే వాడు శపింపబడును గాక; . . . . '' - అని పౌలు (1.కొరింథీయులకు 16/22) అభీష్టం.

అసలు తిరకాసు ఇక్కడే ఉంది. పైవాక్యాలను గమనిస్తే . . . . . . తెలిసే విషయమేమిటంటే - కుమారుని గౌరవించకుండా (యేసును దేవుడి కుమారుడిగా గుర్తించకుండా), తండ్రిని (దేవుడిని) గౌరవించినా, వేడుకున్నా లాభంలేదు.

మేలు - కీడు. . . అనే పదాలకు క్రైస్తవంలో అర్థాలే వేరు!!

మేలు చేయడం అనగా. . . . కుమారుని (యేసును) గౌరవించడం; కుమారుని విశ్వసించడం: అందుకు ఫలితం జీవ పునరుత్థానము 'శాశ్వత

స్వర్గము'.

కీడు చేయడం అనగా. . . . . కుమారుని (యేసును) గౌరవించకపోవడం; కుమారుని విశ్వసించకపోవడం: అందుకు ఫలితం తీర్పు పునరుత్థానము 'శాశ్వత నరకం'.

విశ్రాంతి దినం ఎప్పుడు? పాటించాలా - వద్దా?

ఆదివారం విశ్రాంతి దినంగా (sabbath day) క్రైస్తవులు పాటిస్తున్నారు. క్రొత్తనిబంధన గ్రంథంలో 59 సార్లు విశ్రాంతి దినం యొక్క ప్రస్తావన వచ్చింది. ప్రతిసారి, విశ్రాంతిదినాన్ని గౌరవించే విధంగానే ఉటంకించారు. విశ్రాంతిదినాన్ని మార్చినట్లుగాని, రద్దు చేసినట్లుగాని, ఎలాంటి ప్రస్తావనా క్రొత్త నిబంధనలో చెప్పబడలేదు. అంతేగాక క్రైస్తవులెవరూ - క్రీస్తు శిలువనుండి లేచాక కూడా - విశ్రాంతిదినమున ఎలాంటి మామూలు పనులు చేయలేదు.

నిజంగా విశ్రాంతి దినం ఏది? విశ్రాంతి దినం ఉద్దేశ్యం ఏమిటి? విశ్రాంతి దినం ఎవరికొరకు? వారంలో మొదటి రోజైన, ఆదివారాన్ని విశ్రాంతి దినంగా పాటించమని - బైబిల్‌లో ఎక్కడైనా ఉందా?

బైబిల్‌లో చెప్పబడిన వారంలోని కడపటి దినమైన - విశ్రాంతి దినము . . . శనివారము. క్రైస్తవులు విశ్రాంతిదినాన్ని ఆదివారంగా ఎందుకు మార్చుకున్నారు? విశ్రాంతి దినాన్ని పాటించనవసరంలేదా?

విశ్రాంతి దినము పాటించనవసరము లేదని కూడా చెప్పబడింది. ఉదాహరణ:-

విశ్రాంతి దినమును పాటించనవసరము లేదట!

- 'అమావాస్య, విశ్రాంతి దినమును, సమాజ ప్రకటనమును జరుగుచున్నవి; పాపుల గుంపు కూడిన ఉత్సవ సమాజంను నేనోర్చజాలను; మీ అమావాస్య ఉత్సవములును, నియామక కాలములును నాకు హేయములు' - అని ప్రభువు (పా.ని: యెషయా 1/13,14) ఉవాచ.
- 'ఒకడు ఒక దినంకంటే మరియొక దినం మంచి దినమని యెంచుచున్నాడు. మరియొకడు ప్రతిదినమును సమానముగా ఎంచుచున్నాడు; ప్రతివాడును తనమనస్సులో తానే రూఢి పరచుకొనవలెను' - అని పౌలు (రోమా 14/5) ప్రతిపాదన.
-'పండుగ, అమావాస్య, విశ్రాంతిదినము అనువాటి విషయంలోనైనను, మీకు తీర్పుతీర్చ నెవనికిని అవకాశమియ్యకుడి' - అని పౌలు (కొలస్సీయులకు 2/16) బోధన.

పైన ఉదహరించిన వాక్యాలు - విశ్రాంతిదినమును పాటించనవసరం లేదు . . . . అంటున్నాయి. మరి ఎందుకు పాటిస్తున్నారు?

విశ్రాంతి దినమును పాటించ వలెనట!

-"విశ్రాంతి దినమును పరిశుద్ధముగా ఆచరించుటకు జ్ఞాపకముంచుకొనుము. ఆరు దినములు నీవు కష్టపడి నీపని అంతయు చేయవలెను. ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతిదినము. దానిలో నీవైనను, నీ కుమారుడైనను, నీ కుమార్తె యైనను, నీ దాసుడైనను, నీ దాసియైనను, నీ పశువైనను, నీ యిండ్లలోనున్న పరదేశియైనను ఏపనియు చేయకూడదు." - అని (పా.ని: నిర్గమ కాండము 20/8-10) శాసించడమైనది.

ఏది పాటించాలి? ఏది పాటించకూడదు?

- ఒకవేళ పాటించాల్సి వస్తే, సమస్య ఉత్పన్నమైతుంది!! రెండు ఆదివారాలు పాటించాల్సి ఉంటుంది. పడమటి 'west' దేశాలలో ఒక ఆదివారం (ఎందుకంటే వారికి రాత్రి మనకు పగలవుతుంది) - తూర్పు 'east' దేశాలలో ఇంకొక ఆదివారం!! ఏ ఆదివారాన్ని మనం పాటించాలి?
- ఒకసారి ఏడవదినం విశ్రాంతి దినంగా పాటించాలని శాసించాక - దానిని వారంలో మొదటి దినానికి (ఆదివారానికి) ఎలా మార్చగలడు!? చర్చి తప్పు చేస్తున్నదా? లేక - దేవుడు అబద్ధీకుడని చర్చి నమ్మకమా?
- పాత నిబంధనలో (ఆదికాండము 2/2,3) - దేవుడు సృష్టిని ముగించాక .... ఏడవరోజు విశ్రాంతి దినంగా చెప్పబడింది. అలాగే పా.ని: (నిర్గమకాండము 16/23) లో ఏడవదినం విశ్రాంతిదినంగా పాటించడం ఒక శాసనంగా మారింది. ధర్మ శాస్త్రంలో ఒక ధర్మం (law) గా అయింది.

యేసుక్రీస్తు సమయానికి (sabbath) విశ్రాంతిదినం మరీ కట్టుబాట్లు, నియమాలు, నిబంధనలు ఎక్కువ కావడంవలన, దానిని ఉల్లంఘించాడు. విశ్రాంతి దినాన్ని ఉల్లంఘించాడని (sabbath breaker) ఆయన పైన నింద వేయడం జరిగింది!!

అయినా యేసు జెరూసలేము నుండి శత్రువులకు చిక్కకుండా పారిపోవలసిన దినం - " చలికాలమం దైనను, విశ్రాంతి దినమందైనను సంభవింపకుండవలెనని ప్రార్థించుడి." - అని యేసు తన శిష్యులను కోరుకుంటాడు. (మత్తయి సువార్త 24/20). బహుశా అది ఆనాటి యూదులను ఉద్దేశించి చెప్పబడింది. అప్పుడప్పుడే తన అనుయాయులుగా మారిన కొద్దిమందిని (యూదులను) ఉద్దేశించి యేసు ఆవిధంగా చెప్పి ఉంటాడు!!

పాటించదలచుకుంటే - శనివారాన్ని (వారంలో కడపటిదినం) విశ్రాంతి దినంగా పాటించాలి. ప్రపంచంలోని క్రైస్తవులంతా ఆదివారాన్ని (సెలవు) విశ్రాంతిదినంగా పాటించడం, దైవ శాసనాన్ని ఉల్లంఘించడం కాదా!?

వారంలో మొదటి రోజును (ఆదివారం) గుర్తుంచుకోవాలా?

బైబిల్‌లో ఎక్కడైనా, వారంలో మొదటి రోజును (ఆదివారం) క్రీస్తు శిలువనుండి లేచిన దినంగా పాటించాలని చెప్పబడిందా? బాప్తిస్మమంటే - క్రీస్తును సమాధిలో

ఉంచడం – అని చెప్పబడిందా? సమాధిలోనుండి సజీవుడై లేయడాన్ని – గుర్తుంచుకోవలసిన దినము . . . . అని చెప్పబడిందా?

"క్రీస్తు యేసులోనికి బాప్తిస్మం పొందిన మనందరం ఆయన మరణములోనికి బాప్తిస్మం పొందితిరని మీరెరుగరా! కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి ఎలాగు లేపబడెనో, అలాగే . . . మనమును నూతన జీవనము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మం వలన మరణములో పాలు పొందుటకు ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి." – అని పౌలు (రోమా 6/3,4) అభిప్రాయము.

బాప్తిస్మమంటే . . . అలా అర్థంచేసుకుంటే!! – ఎవరి మరణము గురించి క్రీస్తుకే బాప్తిస్మమిచ్చుయోహాను బాప్తిస్మమిచ్చాడు? యోహాను అనేకులకు బాప్తిస్మమిచ్చాడు. క్రీస్తు కూడా ఎంతోమందికి అలాగే బాప్తిస్మం ఇచ్చాడు.

ఇప్పటి క్రైస్తవులు బాప్తిస్మాన్ని క్రీస్తుకు ముడిపెట్టడం ధర్మశాస్త్రానికి (law of God) వ్యతిరేకం గాదా?

యేసుక్రీస్తు (మత్తయి 15/9), యెషయా ప్రవచనాలను –"మనుష్యులు కల్పించిన పద్ధతులు దైవోపదేశములని బోధించుచు వారు నన్ను వ్యర్థముగా ఆరాధించుచున్నారు." – ఉటంకించలేదా? " It is no use for them to worship me because they teach man made rules as though they were my laws."

మరి – బాప్తిస్మం పద్ధతిని యేసు సమాధికి, సమాధిలో నుండి లేవడానికి ఆపాదించడం దేవుది చట్టాన్ని (ధర్మశాస్త్రాన్ని) ఉల్లంఘించడం కాదా!? ఇది మనుష్యులు కల్పించుకొన్న వ్యర్థపద్ధతి కాదా!?

"ఫాదర్" అనడం తప్పు కాదా?

మీరు మీ ప్రీస్టును (priest), ఫాదర్ (father) అని ఎందుకు పిలుస్తారు?

ఫాదర్ అని అనకూడదని –"భూమిమీద ఎవనినైనను తండ్రి అని పేరు పెట్టవద్దు; ఒక్కడే మీ తండ్రి; ఆయన పరలోకమందున్నాడు." అని యేసు (మత్తయి 23/9) చెప్పలేదా!? "And you must not call anyone here on earth 'Father', because you have only the one Father in heaven."

చర్చి ప్రీస్టులను 'ఫాదర్' – అని అనడం ద్వారా క్రైస్తవులు యేసుకు ఇష్టములేని విధంగా ప్రవర్తించడం లేదా?

పై వాక్యము ప్రకారము, 'అందరికీ తండ్రి ఆ దేవుడే!' అనుకున్నట్లయిన ! . . . . క్రీస్తును మాత్రమే, 'దేవుని కుమారుడు' – అని అనడంలో క్రైస్తవుల ఉద్దేశ్యం . . . .?

విశ్వాసులారా! స్థిరాస్తులు అన్నీ అమ్మి, నగదు రూపంలో చర్చికి సమర్పించండి!? లేకుంటే – –

" భూములైనను ఇండ్లయినను కలిగిన వారందరు వాటిని అమ్మి, అమ్మిన వాటి వెల తెచ్చి అపోస్తలుల పాదముల యొద్ద పెట్టుచు వచ్చిరి."

– అని లూకా (అపోస్తలుల కార్యములు 4/34) సాక్షమిస్తున్నాడు.

ఇలా ఆస్తులమ్మి విశ్వాసులందరూ చర్చికి అప్పజెప్పాల్సిందేనా!? – – – – అలా అప్పజెప్పకుంటే –? ఏమైతుందంటే . . . . . . !

– (అపోస్తలుల కార్యములు 5/1-6) అననీయ అనే వ్యక్తి మరియు అతని భార్య, చెప్పిన విధంగా ఆస్తులు అమ్మి మొత్తం సొమ్ము అపోస్తలుల పాదముల వద్ద ఉంచలేదు. కొంత దాచుకొనిరి. అందువలన పేతురు వాడిని ప్రశ్నించగా – వెంటనే వాడు చచ్చాడట! తర్వాత (అపోస్తలులు 5/10) అదే విధంగా అతని భార్య కూడా చచ్చిందట!!

చచ్చారా? లేక – చంపబడ్డారా? ఏది సత్యం!? :- అమెరికాలో రెడ్ ఇండియన్లు వారంతట వారే చచ్చారా – లేక – చంపబడ్డారా ? దక్షణాఫ్రికాలో నీగ్రోలు శ్వేతజాతులవారికి వారంతట వారే బానిసలయ్యారా? లేక – బలవంతంగా బానిసలుగా చేయబడ్డారా?

((వివిధ విషయాలు))

యేసు ఎప్పుడు జన్మించాడు?

యేసు నిజంగా డిసెంబరు 25వ తేదీనాడే జన్మించాడా?

దేవదూత గొర్రెల కాపరులకు యేసు జననం గురించి చెప్పినపుడు వారు తమ గొర్రెల్ను పొలాల మైదానాల్లో మేపుకొంటున్నారు - అని లూకా (2/6-8) సువార్త. డిసెంబరు నుండి ఫిబ్రవరి వరకు, జెరూసలేం ప్రాంతం, భూమిమీద దట్టంగా మంచు ఉండే సమయం. ఆరుబయట గొర్రెల మేపుకోవడం సాధ్యంకాదు. --- రోమనుల నెల అయిన జనవరి నెల ఒకటవ తేదీ నాటికి ఎనిమిదవ రోజు వచ్చేవిధంగా, సున్నతి మరియు నామకరణం (లూకా సువార్త 2/21) కార్యక్రమం ఉద్దేశ్య పూర్వకంగా ఎంచుకున్నదే - డిసెంబరు 25 క్రీస్తు జననంకథ.

X mas అంటే క్రిస్టమస్ ఎలా అవుతుంది? x అంటే రోమనుల సంఖ్య 10 అని అర్థము. mas అంటే మాసము అనే (సంస్కృత మూలం) అర్థము సూచించబడుతుంది. ఆ నెల రోమనులకు పవిత్రమైనది కావున రోమనులతో క్రైస్తవుల ఒప్పందము ప్రకారమే రోమనుల పవిత్రదినాలల్లోనే యేసు జన్మదినం వచ్చేవిధంగా డిసెంబరు (దశ'పది' అంబర్)నెలను ఎంచుకున్నారు.

క్రీస్తు పుట్టినది డిసెంబరు 25తేదీనాడే అని ఏ సువార్తలో ఉంది? ఏ సువార్తలో వ్రాయబడి ఉంది? ఏ చరిత్రలో వ్రాయబడి ఉంది?

క్రీస్తుకు ఆరేండ్ల పూర్వమే క్రీస్తు పుట్టాడట!!

ది బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి Good News Bible (Today's English Version) యందు Bible History అనే Table క్రింద " The present Era was calculated to begin with the birth of Jesus Christ, that is, in A.D.1 (A.D. standing for *Anno Domini* 'in the year of the Lord'). However, the original calculation was later found to be wrong by a few years, so that in fact the birth of Christ took place about six years 'before Christ'." - అని క్రీస్తు జనన కాలం గురించి వివరణ ఇచ్చారు.

పైన ఇచ్చిన వివరణ ప్రకారం - ఇప్పుడు క్రైస్తవులు క్రీస్తు పుట్టినట్లుగా భావిస్తున్న సమయం కన్నా ఆరు సంవత్సరాలు ముందే క్రీస్తు పుట్టాడట!! గతంలో క్రీస్తు కాలగణన చేసినవారు తప్పు చేశారట!! లెక్కించడంలో తప్పు జరిగిందట!! ఇంకా ఆరేండ్ల ముందే క్రీస్తు పుట్టాడట!!

ఈ తప్పును సరిదిద్దుకోలేదెందుకు? హాస్యాస్పదంగా ఉంటుందనా!! నిజంగా క్రీస్తుశకం అంటే ఇప్పుడు మనం లెక్కించుచున్న సంవత్సరానికి ఇంకా ఆరు సంవత్సరాలు కలుపుకోవాలి.

కల్పిత వ్యక్తిని, 'యేసుక్రీస్తును' చారిత్రక వ్యక్తులైన హేరోదు, పిలాతు వంటి వారి చరిత్రలతో ముడిపెట్టి కథలల్లితే ఇలాంటి పొరపాట్లు జరుగుతూనే ఉంటాయి. ఒక అసత్యాన్ని దాచిపెట్టడానికి మరీ మరీ అబద్ధాలాడవలసిందే!! ఇది నిజజీవితంలో అందరూ చూస్తున్న సత్యమే! ఇదే క్రీస్తు కట్టుకథలో జరుగుతున్నది.

జన్మకాలానికి సంబంధించిన ఈ ఒక్క తప్పును సరిదిద్దుకున్నా కూడా, సువార్తలలో చోటుచేసుకున్న వందలాది విషయవిరోధాలు సరిదిద్దుకోవడం సాధ్యమా!? అలాంటప్పుడు సువార్తలను కట్టిపెట్టి క్రొత్తగా యేసు చరిత్ర రాసుకోవడమే ఉత్తమం!!

యేసు దేవుని యొక్క ఒక్కగానొక్క కుమారుడా?

దేవుడు Solomon ను కూడా తన కుమారుడిగా అంగీకరించాడు! - ''నేనతనికి తండ్రినై యుందును. అతడు నాకు కుమారుడై యుండును.''- (పా.ని.2 సామియేలు 7/14).

''మీరు దైవములనియు, మీరందరు సర్వోన్నతుని కుమారులనియు నేను సెలవిచ్చియున్నాను.'' (పా.ని. కీర్తనలు 82/6).

అలాంటప్పుడు - 'దేవుని కుమారుడు' - అనే మాట యేసుకు మాత్రమే ప్రత్యేకంగా ఎందుకు అన్వయించాలి? అందుకు తగిన పదం 'మనుష్య కుమారుడు'. అందుకే 'మనుష్య కుమారుడు' అనే పదాన్ని యేసుకు అన్వయించి - మత్తయి 17 సార్లు, మార్కు 12 సార్లు, లూకా 21 సార్లు, యోహాను 11 సార్లు - ఉపయోగించారు.

యేసు దేవుని కుమారుడనని నిరూపించుకోలేకపోయాడు. అందుకే శిలువ వేయబడ్డాడు.

తండ్రి సృష్టి తనయునికి తెలియదా?

''సృజించిన వాడు ఆదినుండి వారిని పురుషునిగాను, స్త్రీనిగాను సృజించెను.'' - అని (మత్తయి 19/4) యేసు ఉవాచ.

ఆదాము, హవ్వలు ఆదియందు ఒకేసారి సృష్టించబడ్డారా? సృష్టిని గూర్చి యేసు చెప్పిన మాటలు క్రైస్తవులంతా నమ్ముతారా?

క్రైస్తవులు నమ్మే సృష్టి పేరు!

'దేవుడు ముందుగా ఆదామును ''పురుషుని'' సృష్టించాడు' - (పా.ని: ఆదికాండము 2/7). ఆదాము ఒంటరిగ ఉండడం మంచిది కాదని - ఆదామును గాఢ నిద్రలోకి పంపించి (డాక్టర్లు మత్తు ఇచ్చినట్లు), ఆదాముయొక్క ప్రక్కటెముక ఊడదీసి దాని ద్వారా హవ్వను ''స్త్రీని'' (Eve) రూపొందించాడు (ఆదికాండము 2/19-22).

ఈ విధమైన సృష్టి గురించి క్రీస్తుకు తన తండ్రి (దేవుడు) చెప్పలేదేమో!?

స్త్రీకి జన్మించినందున యేసు పాపి కాదా?

- అందరిలాగానే, యేసు కూడా స్త్రీ అయిన మరియకు జన్మించలేదా? (గలతీయ 4/4,5)

- పాపి కాకుంటే యేసుకు సున్నతి ఎందుకు చేశారు? (లూకా సువార్త 2/21). అబ్రహాంకు దేవునికి మధ్య జరిగిన ఒప్పందం ప్రకారంగానే వారిసంతానం కావున యేసుకు కూడా సున్నతి జరిపించారు.

- పాపి కాకుంటే బాప్తిస్మమెందుకు? (మత్తయి సువార్త 3/15).

యేసుకు జన్మనిచ్చిన మరియకు కూడా శుద్ధీకరణ 'ధర్మశాస్త్రం ప్రకారం' చేశారు. ఆమెకూడా పాపి అయినందునేగా శుద్ధీకరణ చేశారు? అలాగైతే యేసు పుట్టింది కూడా ఒక పాపికేనా? పాపి కాకుంటే, యేసు జననం తర్వాత మరియకు శుద్ధీకరణ (ritual purification) ఎందుకు? (లూకా 2/22).

యేసు సున్నతి, బాప్తిస్మం, మరియు శుద్ధీకరణ - కార్యక్రమాలు మోషే ధర్మశాస్త్రం (పాతనిబంధన) ప్రకారం కాదా జరిపించబడినది? స్వయంగా యేసుకు, యేసు తల్లికి - మోషే ధర్మశాస్త్రం అన్వయించుకున్నాక, ఇప్పటి క్రైస్తవులకు ఆ ధర్మశాస్త్రం ఎందుకు వర్తించదు?

పాతనిబంధనలో చెప్పబడిన ఇమ్మానుయేలు యేసుక్రీస్తేనా?

". . . . . . .కన్యక గర్భవతియై కుమారుని కని అతనికి ఇమ్మానుయేలను పేరు పెట్టును.'' - అని (పా.ని: యెషయా 7/14) పేర్కొనబడింది. " . . . . . .a young woman who is pregnant will have a son and will name him Immanual."

Young woman అంటే 'యువతి' అని అర్థము. 'కన్య' ఎలా అవుతుంది?

ఆ పుట్టిన మగశిషువుకు ఇమ్మానుయేలని పేరు పెట్టాలి. అలా జరగలేదు. అంతే కాదు - ఆయన తనజీవితకాలంలో ఇమ్మానుయేలని ఎన్నడూ పిలవబడలేదు.

దేవదూత యోసేపుతో 'యేసు' అని పేరు పెట్టుదువు - అని చెప్పడమేమిటి!? ఇమ్మానుయేలు అని పేరు పెట్టమని చెప్పబడలేదే!!:-

''ఆమె యొక కుమారుని కనును; ....ఆయనకు యేసు అను పేరు పెట్టుదువు.'' - అని దేవదూత మరియ భర్తయైన యోసేపుతో చెప్పిందట! ఇది మత్తయి (1/21) సువార్త.

దేవదూత, యోసేపుతో -ఆబిడ్డకు 'ఇమ్మానుయేలు' అని పేరు పెట్టమని ఎందుకు చెప్పలేదో!? దేవదూతకు హెబ్రూ భాష తెలియదా!?

దేవుడే వస్తాడా? లేక - కుమారుని పంపిస్తాడా?

ధర్మ శాస్త్రం (పాతనిబంధన) ఏమంటున్నది?

''ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధ పరచుటకై నేను నాదూతను పంపుతున్నాను.'' - (పా.ని: మలాకీ 3/1). "I will send my messenger to prepare the way for me . . .."

పాతనిబంధన (ధర్మ శాస్త్రము) యందలి పై వాక్యము ప్రకారం . . . రాబోయేది దేవుని కుమారుడు కాదు. దేవుడే స్వయంగా తాను రావడానికి మార్గం సిద్ధం చేసుకునేందుకు దూతను పంపిస్తాడు.

క్రొత్త నిబంధన ఏమంటున్నది?

''ఇదిగో నేను నా దూతను నీకు ముందుగా పంపుచున్నాను. అతడు నీ ముందర నీ మార్గమును సిద్ధ పరచును - అని యెవని గూర్చి వ్రాయబడెనో అతడే ఈ యోహాను.'' - (మత్తయి సువార్త 11/10).

దేవుడు తన నిర్ణయమును మార్చుకున్నాడా? మార్చుకొని తనకుబదులుగా తన కుమారుని పంపించు చున్నాడా? ఆ విధంగా పాత నిబంధనలో చెప్పబడలేదు. అంతేకాదు -

''మీరు వెదకుచున్న ప్రభువు, సైన్యములకు అధిపతియైన యెహూవా, తన ఆలయమునకు హటాత్తుగా వచ్చును.'' (మలాకీ 3/1) అని

చెప్పబడినది. యెహూవా, స్వయంగా తానే వస్తానని చెప్పాడు.

– యెహూవానే యేసుక్రీస్తు రూపంలో వచ్చాడని అనుకొనడానికి, యేసు హటాత్తుగా రాలేదే!

– తన ఆలయమునకు . . . అని చెప్పబడింది. 'తన' అంటే దేవుడే వస్తున్నట్లు కాదా!?

ఇలా పాత నిబంధనను తప్పుగా యేసుక్రీస్తుకు ఆపాదించడం, రెండు గాడిదలమీద సవారీ లాంటిదే!! ఇటువంటి విషయాలు – "నమ్మని వానికి శిక్ష విధించబడును." – (మార్కు సువార్త 16/16). జాగ్రత్త!!

యేసుకు తమ్ముళ్ళు, చెల్లెళ్లు కూడా ఉన్నారు!!

మరియకు ఒక్క యేసుక్రీస్తు మాత్రమే కాదు!! ఇంకా కొంతమంది కుమారులు కుమార్తెలు కూడా ఉన్నారు.

యేసు బోధింపనారంభించగానే చుట్టుపట్ల వారు – "ఇదేమి? ఇతడు మరియ కుమరుడు కాడా? ఇతడు యాకోబు, యోసే, యూదా, సీమోను అనువారి సహోదరుడగు వడ్లవాడు కాడా? ఇతని అక్క చెల్లెండ్రందరు మనతో నున్నారు కారా? అని చెప్పుకొనుచు ఆయన విషయమై అభ్యంతర పడిరి." (మార్కు సువార్త 6/3: మత్తయి సువార్త 13/53-57).

యేసుక్రీస్తు బోధన మొదలు పెట్టనంతవరకు యేసు మామూలు మనిషే!! ప్రజలు ఆయనను ప్రత్యేకంగా ఎంచలేదు. మరియకు కన్యగా ఉండగా పుట్టినట్లుగా కూడా ఎవరూ భావించలేదు! దీనిని బట్టి చూస్తే కన్య గర్భాన జననం ఒట్టి కట్టుకథగా అర్థంచేసుకోవచ్చు.

జ్ఞానులు దర్శించడానికి వచ్చిన యేసు అయితే! ప్రజలకు ఆ విషయం 30 ఏళ్ళకాలం తెలియదా!? రాజైన హేరోదు చంపించ ప్రయత్నించిన యేసు అయితే! ఈ విషయం కూడా ప్రజలకు తెలియదా?

పద్దెనిమిది సంవత్సరాల కాలం యేసు ఏమి చేశాడు?

(లూకా సువార్త 2/42) – 12 ఏళ్ళ వయసులో పస్కా పండుగకు ఆయన తల్లిదండ్రులతో కలిసి యెరూషలేమునకు వెల్లారట!!

(లూకా 3/23) – "ఆయన బోధింప మొదలు పెట్టినపుడు ఆయన దాదాపు ముప్పది ఏండ్ల యీడు వాడు." – అని లూకా ఉవాచ. "When Jesus began his work, he was about thirty years old." - Luke 3/23.

పండ్రెండేళ్ళ తర్వాత, ముప్పది యేండ్ల వయసు వరకు (దాదాపు పద్దెనిమిది ఏళ్ళు), యేసు క్రీస్తు ఎక్కడ ఉండెను? ఏమి చేస్తుండెను?

అంత గొప్ప వ్యక్తి యొక్క యుక్త వయస్సుకు సంబంధించిన పద్దెనిమిదేళ్ళ జీవితకాలం గురించి సమాచారమే లేదా? ఇక ఇది చరిత్ర ఎలా అవుతుంది? యేసు నిజంగా చారిత్రక పురుషుడు అయిఉంటే, సమకాలీన చరిత్రలలో ఎక్కడా ఆయన పేరుకూడా పేర్కొనబడలేదే?

యేసును సిలువవేశారా? – లేక –

మ్రానున వ్రేలాడదేసి చంపారా!?

"మీరు మ్రానున వ్రేలాడవేసి సంహరించిన యేసును మన పితరుల దేవుడు లేపెను." – అని లూకా (అపోస్తలుల కార్యములు 5/30), పేతురును ఉటంకిస్తూ చెప్పాడు.

". . . . . . ఆయనను వారు మ్రానున వ్రేలాడదీసి చంపిరి." – అని లూకా (అపోస్తలుల కార్యములు 10/39), పేతురును ఉటంకించాడు.

గమనిక:– (సిలువ మ్రానుకు చీలలు కొట్టి చంపినట్లు భావిస్తున్నా. . . . అపోస్తలుల కార్యములు (Acts) లో మాత్రం, వ్రేలాడదీసి (ఉరివేసి) చంపినట్లు చెప్ప బడింది.)

Authorised version of the Bible లో tree అనే పదమును తర్వాత gibbet లేక cross గా మార్చడం జరిగింది.

గమనిక:– నేరస్థుని, మొదట ఒక స్థంబానికి కట్టివేసి కొరడాలతో కొట్టడం – తర్వాత రాళ్ళతో కొట్టి చంపడం – ఆతర్వాత చెట్టుకు వ్రేలాడదీయడం . . . యూదు శిక్షా విధానము. ఈ పద్ధతిలోనే (యూదు శిక్షాపద్ధతి) యేసును శిక్షించినట్లు తెలుస్తున్నది.

యేసును శిలువవేశారా? పొడిచి చంపారా? చచ్చాక పొడిచారా?

పాత నిబంధన ఏమి చెబుతూంది?

"వారు తాము పొడిచిన నా మీద దృష్టియుంచి, యొకడు తన యేక కుమారుని విషయమై దుఃఖించునట్లు దుఃఖింతురు . . . . " అని ధర్మశాస్త్రములో (పా.ని: జెకర్యా 12/10) వ్రాయబడిందట! " . . . . . They will look at the one whom they stabbed to death and they will mourn for him like those who mourn for an only child."

అందువలన ధర్మ శాస్త్రం నెరవేరుటకే ఆయనను ఈటెతో పొడిచారట!! stabbed to death - అంటే, పొడిచి చంపబడిన – అని అర్థం. యేసుక్రీస్తును పొడిచి చంపారా? పొడిచింది – బ్రతికినవాడినా? లేక – చచ్చిన వాడినా?

క్రొత్త నిబంధన ఏమి చెబుతూంది?

మృతినొందిన తర్వాతనే (యోహాను 20/33) పొడిచారట!

"సైనికులలో ఒకడు ఈటెతో ఆయన ప్రక్కను పొడిచెను; వెంటనే రక్తము, నీళ్ళు కారెను." - అని యోహాను (20/34) సువార్త సాక్షము.

ఇదెక్కడి వింత!! - మృతినొందిన వాడిని పొడిస్తే రక్తము నీళ్ళు కారాయట!!

ఇదే బైబిల్ పాఠం; బైబిల్ విజ్ఞానం: నేర్చుకోండి జనవిజ్ఞాన వైద్యులారా - - - - - - ! 'బ్రతికిన వాడిని పొడిస్తే రక్తం కారదు! కాని, చచ్చిన వాడిని పొడిస్తే రక్తం కారుతుంది! రక్తం కారితే చనిపోయినట్లు గుర్తు! రక్తం కారకుంటే బ్రతికినట్లు గుర్తు!'

- ధర్మ శాస్త్రంలో చెప్పింది "stabbed to death". పొడిచి చంపడం। చచ్చాక పొడవడం కాదు। ఏదో ఒక విధంగా ధర్మశాస్త్రం నెరవేరాలి - కాబట్టి చచ్చాక పొడిచారు!

యేక కుమారుని విషయమై దుఃఖించినట్లు దుఃఖిస్తారట! 'will mourn for him like those who mourn for an only child'! ఇది ధర్మ శాస్త్రం ప్రకటన.

- ఇలా దుఃఖించనే లేదే!? దుఃఖించడమలా ఉంచితే! - - - ఇరువైపులా శిలువ వేయబడిన దొంగలు కూడా ఎగతాళి చేశారు. ఆ దారిలో వెళ్ళే ప్రజలు కూడా ఆయనను (మార్కు 15/29-32) దూషించారు. ప్రధాన యాజకులు కూడా అపహాస్యం చేశారు.

"ఆహా దేవాలయమును పడగొట్టి మూడు దినములలో కట్టువాడా, సిలువ మీదనుండి దిగి, నిన్ను నీవు రక్షించుకో." - అనియు - "వీడు ఇతరులను రక్షించెను, తన్ను తాను రక్షించుకోలేదు." - అనియు (మార్కు 15/29-32) అపహాస్యం చేశారు. "సిలువమీద నుండి దిగిరా! మేము నమ్మెదము." - అంటూ తన కిరువైపులా సిలువ వేయబదిన దొంగలు కూడా అపహాస్యం చేశారు.

ఇక దుఃఖించిందెవరు?? ధర్మ శాస్త్రం నెరవేరడానికైనా వారు దుఃఖించి ఉండాల్సింది!

యేసు కాళ్ళు విరగగొట్టబడలేదు! (ధర్మ శాస్త్రంప్రకారం)

యేసుకు ఇరువైపులా ఇద్దరు దొంగలను కూడా శిలువ వేశారు. శిలువ మీద నుండి దింపాక, సాంప్ర దాయం ప్రకారం వారి కాళ్ళను విరగగొట్టారట! కానీ యేసు కాళ్ళు విరగగొట్టబడలేదట! ఎందుకంటే?

"అతని యెముకలలో ఒకటైనను విరుపబడదు - అను లేఖనము నెరవేరబడునట్లు ఇది జరిగెను." - అని (యోహాను 19/36), పాతనిబంధనలో చెప్పబడిందట!

పాతనిబంధనలో ఏమి చెప్పబడింది?

"ఆయన వాని యెముకలన్నిటిని కాపాడును, వాటిలో ఒక్కటియైనను విరిగిపోదు." - అని (పా.ని: కీర్తనలు 34/20) చెప్పబడింది.

ధర్మశాస్త్రములోని పైవాక్యము నెరవేరడానికే యేసు కాళ్ళు విరగగొట్టబడలేదట!!

దీనిని బట్టి చూస్తే - యేసు చరిత్రే ధర్మశాస్త్రానుగుణంగా ఆడిన ఒక నాటకము అయి ఉండాలి!?

పుత్రుని చంపిన తండ్రి! క్రీస్తును దేవుడే చంపేస్తాడట!

"గొర్రెల కాపరిని కొట్టుదురు. మందలోని గొర్రెలు చెదరి పోవును అని వ్రాయబడి ఉన్నది కదా." - అని యేసు (మత్తయి 26/31; మార్కు 14/27) స్వయంగా ధర్మశాస్త్రాన్ని ఉటంకించాడు. ". . . . God will kill the shepherd and the sheep of the flock will be scattered."

ధర్మ శాస్త్రము ఏమంటున్నది?

"ఖడ్గమా, నాగొర్రెల కాపరి మీదను, నాసహకారి మీదను పడుము; ఇదే సైన్యముల కధిపతియగు యెహూవా వాక్కు - గొర్రెలు చెదరి పోవునట్లు కాపరిని హతము చేయుము. . . . ." - (పా.ని: జెకర్యా 13/7). "The Lord Almighty says, 'Wake up, sword, and attack the shepherd who works for me! kill him, and the sheep will be scattered. . . . ."

తండ్రి కొడుకునే చంపడం!? చంపించడం!?

ఇందులో కారణమేమి? ఏమి తప్పు చేశాడు. . . కుమారుడు?

తండ్రులైనా, పుత్రులైనా - ఇందులో గ్రహించాల్సిన నీతి ఏమిటి?

క్రీస్తును తన తండ్రి (ఇష్టంగా) చంపాడు - లేక - చంపించాడు. ఇక క్రీస్తు మరణానికి యూదులపై నిందలెందుకు? చచ్చేటపుడు యేసు తండ్రినే (యెహోవాను) వేడుకొనడమెందుకు? అంతా అయోమయం.

దేవుడు లోకాన్ని ప్రేమించాడా? ఆపిల్ పండును ప్రేమించాడా!?

" దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవాని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము

పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.'' – అని యోహాను (3/16), తన సువార్తలో ప్రముఖంగా చెప్పాడు।

పై వాక్యము యొక్క అర్థము ఇంకొక కోణములో చూసినచో:–

' దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వాని యందు విశ్వాసముంచని ప్రతివాడును రక్షింపబడక శాశ్వత నరకము పొందునట్లు నరకమును సృష్టించెను.'

<u>పై వాక్యాలను గమనిస్తే అర్థమయ్యే విషయం:–</u>

–దేవుడు లోకమును ప్రేమించెను.

–తన కుమారుని (యేసు) యందు విశ్వాసము ఉంచు వారు నశించ కూడదు. వారికి నిత్యజీవము.

– తన కుమారుని (యేసు) యందు విశ్వాసము ఉంచని వారికి శాశ్వత నరకం.

దేవుడు లోకాన్ని అంతగా ప్రేమించి ఉంటే – ఆదామును, ఆదాము యందలి పరిశోధనా పిపాసను (inquisitive taste) ఎందుకు అర్థం చేసుకోలేదు? ఆదామును ఎందుకు క్షమించలేదు? దేవుడికి తన ఆపిల్‌పండు మీద ఉన్నంత చింత ఆదాముపై లేదే!! ఆపిల్‌పై అనూహ్య ప్రేమే, ఆదాముపై శాపానికి కారణం కాదా?

అంతా దైవేచ్ఛే! ద్రోహమేముంది?

క్రీస్తు మరణమే (మానవులను పాపంనుండి రక్షించుటకు) దేవుని యొక్క ఇచ్ఛ (కోరిక) అయితే, యూదా ద్రోహం చేయడం కూడా దైవేచ్ఛే అయి ఉంటుంది! యూదా యేసును శత్రువులకు అప్పగించకపోయి ఉంటే, శిలువ వేయడం జరిగేది కాదు! శిలువ వేయబడకపోతే పునరుత్థానం లేదు. పునరుత్థానం లేకుండా రక్షణ లేదు.

క్రీస్తుకు మరణ దండన చెప్పిన యూదు ప్రధాన యాజకులు (Jewish priests), ఆ మరణదండన అమలు జరిపిన ఫిలాతు మరియు రోమను సైనికులు, దైవసంకల్పంలో భాగంగా ఆడిన నాటకంలోని పాత్రధారులే కాదా!? ఇందులో భాగంగానే యూదాలో సాతాను ప్రవేశించి ఉంటాడు!!

ఇందులో ఎవరినైనా తప్పు పట్టడం దేనికి?

రక్షణకు బైబిల్ ఒకటే మార్గమా!?

రక్షణ (salvation) కు బైబిలు ఒకటే పుస్తకం అయితే, అన్ని జాతులకు దేశాలకు దేవుడు ఒక్కసారిగా బైబిల్‌ను ఎందుకు ప్రకటించలేదో!? ఏజ్రా (Ezra) లిఖించనంతవరకు యూదులు బైబిలు లేకుండానే గడిపారుగా!! ఆదిమ మానవులయిన ఆదాము, హవ్వలకు (Adam and Eve), దేవుడు బైబిలు ప్రకటించలేదే!?

క్రైస్తవం విజ్ఞానానికి శత్రువు!

చర్చి కోపర్నికస్‌పై ఎందుకు దాడి చేసింది? గెలీలియోను ఎందుకు శిక్షించింది? జియానార్డో బ్రూనోను ఎందుకు మంటల్లో కాల్చి చంపింది?

కేవలం వారు . . . . . . సూర్యుని చుట్టూ భూమి తిరుగుతున్నది – అని అన్నందుకా? భూమి గుండ్రంగా ఉన్నదని అన్నందుకా? అందుకేనా వారు చర్చి చేతిలో శిక్షలకు గురి అయినది?

బిషప్ థియోఫిలస్ క్రీ.శ. 390లో అలెగ్జాండ్రియాలోని గ్రంథాలయాన్ని నాశనంచేయలేదా? ప్రఖ్యాత ఖగోళ శాస్త్రజ్ఞుడైన థియోన్ యొక్క కుమార్తె, గణిత ఆచారిణి (a teacher of mathematics) అయిన హైపటియా (Hypatia) ను క్రీ.శ. 415లో అలెగ్జాండ్రియాలోనే, క్రైస్తవ మతోన్మాదులు హత్య చేయలేదా?

ఎప్పుడో ఎందుకు! మొన్నమొన్ననే . . . . 1948లో స్పెయిన్‌లో బిషప్స్ ఒక ఐక్య ప్రకటన (united declaration) లో, 'మతస్వేచ్ఛ మంచిది కాదు' (freedom of religion is an evil) అని ప్రకటించలేదా?

శాస్త్రవేత్తలను వేదించడం ఏమిటి? వేదించినంతమాత్రాన భూమి గుండ్రంగా ఉండకుండా పోతుందా? –లేక– సూర్యుని చుట్టూ భూమి తిరగకుండా పోతుందా? ఇది ఏమి దైవత్వం? ఇది దైవజ్ఞానమా!! –లేక– శతాబ్దాల క్రిందట జన్మించిన మూర్ఖత్వమా?

క్రైస్తవం ఒక సామ్రాజ్యవాదం – చర్చి ఒక రాజకీయ సంస్థ

చర్చి ఒక రాజకీయ సంస్థ కాకుంటే 1929వ సంవత్సరంలో Pope Pious XI ఫాసిస్టు అయిన ముస్సోలినితో, వాటికన్ నగరం యొక్క గుర్తింపు ఒప్పందం ఎలా చేసుకున్నాడు?

Popeకు హిట్లర్ పట్ల రాజకీయ సహానుభూతి (political sympathies) లేకుంటే, హత్యాయత్నం నుండి తప్పించుకొన్న హిట్లర్‌కు పోప్ శుభాభినందనలు

టెలిగ్రామ్ ఎందుకు పంపించాడు?

హిట్లర్, ముస్సోలినీలతో పోప్ కుమ్మక్కు కాలేదా? వారు తమ కొరకు, రోమన్ క్యాథలిక్ మతం కొరకు, క్రైస్తవుల ప్రపంచాధిపత్యం కొరకు పోప్‌తో పథకరచన చేయలేదా?

ప్రపంచంలో ఎంతోమంది ఫాసిస్టులు. హిట్లరు, ముస్సోలినీ, ఫ్రాన్కు, సాలాజార్ మొదలగువారు. వీరివిషయంలో పోప్‌లు ఒక్క మాట కూడా మాట్లాడలేదెందుకు? మతం పేరుతో సమాంతర ఫాసిస్ట్ సామ్రాజ్యాన్ని నడపాలనుకున్న వారు, ఇక ఇతరులను అనేదేముంది!! వారితో కుమ్మక్కు కావడం తప్పు!!

అంతర్నిహిత క్రూరత్వం కలిగిన క్రైస్తవం!

హిందువులారా ఇంక్విజిషన్‌లకు సిద్ధంగా ఉండండి!

'విశ్వాసం' అనేది వ్యక్తిగత విషయం. తమ విశ్వాసాన్ని బలవంతంగా ఇతరులపై రుద్దాలనుకునే మిషనరీలు గతంలో ఇంక్విజిషన్ (అధికారిక విచారణ) పేరుతో అసంఖ్యాక క్రైస్తవేతరులను చిత్రహింసలకు గురిచేసి, మంటల్లో పడవేసి చంపినది లోకం మరచిపోతుందా?

మిషనరీలు విద్య పేరుతో, మత స్వేచ్ఛ పేరుతో, హిందువులపై తమ విశ్వాసాన్ని రుద్దేందుకు చేసే ప్రయత్నం జగద్విదితం కాదా? అవకాశమొస్తే మళ్లీ ఇంక్విజిషన్ల పేరుతో హిందువులను చిత్రహింసలకు గురిచేసి చంపకుండా ఉంటారా?

అలా చిత్రహింసలకు గురిచేశాక, ఆ అకృత్యాలను. . . . ఆత్మలను రక్షించడం కొరకే! – అని పవిత్రకార్యంగా ప్రచారం చేసుకోరా!?

క్రైస్తవం యొక్క మూలాధారం శాశ్వత నరకం

తనను అనుసరించనివారికి – శాశ్వత నిత్యాగ్ని (మత్తయి 25/41); అగ్ని గుండం (మత్తయి 13/42); ఏడ్పులు, పండ్లు కొరకడాలు (లూకా 13/28); మొదలగు శాశ్వత నరక బాధలు తప్పవా!?

క్రైస్తవుల మనస్సులనుండి ఈ నరకాన్ని తొలగించినట్లయిన, క్రైస్తవం మరియు క్రైస్తవ దేవునియొక్క ఉనికికే ఇబ్బంది వస్తుంది. అలా క్రైస్తవుల మనో ఫలకాల నుండి శాశ్వత నరకాన్ని తీసేస్తే, మొత్తం క్రైస్తవం కుప్ప కూలుతుంది.

నరకంలో మిగిలిన శిక్షలేవి?

ఇహలోకంలో పాపులను శిక్షించడానికి రకరకాల రోగాలు, మహమ్మారిలు పంపిస్తాడు దేవుడు. ఇంకా రాళ్లతోకొట్టి చంపడం, తలనరికివేయడం, శిలువవేయడం, అగ్నిలో పడవేసి కాల్చి చంపడం . . వంటి శిక్షలు పాపులపై (అవిశ్వాసుపై) విధించాలని చెప్పబడ్డాయి. ఇవన్నీ ఈ భూమి మీదే!

మళ్లీ తీర్పు దినమునాడు (judgement day) పాపులు నరకానికి పంపించబడతారట! ఇంక నరకానికి ఎందుకు పంపించడము? అక్కడ అమలు జరుపడానికి ఇక ఇహలోకములో చెప్పబడని, విధించబడని శిక్షలు ఏమి ఉన్నాయి?

తీర్పు దినమునకు ముందే క్రైస్తవులకు కష్టాలెందుకు వస్తున్నాయి?

తీర్పుదినము (judgement day) నాడు విశ్వాసులకు బహుమానం (స్వర్గము), పాపులకు శిక్ష (నరకము) – ప్రతిఫలాలుగా (punishment or reward) లభిస్తాయి.

తీర్పు దినము నాడు ఎలాగూ 'శిక్ష లేక బహుమానము' (స్వర్గం లేక నరకం) ఉంటాయి. అంతకు ముందే మానవాళి, 'ముఖ్యంగా క్రైస్తవులు' ఎందుకు కష్టాలు అనుభవిస్తున్నారు? తీర్పు దినానికి ముందే మన కష్టాలకు, దుఃఖాలకు కారణమేమి? కనీసం విశ్వాసులయొక్క కష్టాలకు కారణమేమి!?

రాజభవనాలు; రాచమర్యాదలు: మిషనరీల విలాసాలు!

చర్చి, ఒక్కో క్యాథడ్రల్ మిలియన్ల డాలర్ల వంతున ఖర్చుచేసి నిర్మించడం లేదా? రాజభవనాన్ని మించిన భవనంలో పోప్ ఉండడంలేదా? ఇక ఆయన తాబేదార్ల (బిషప్పులు; పాదర్‌లు) విలాసాలు ఏమి తక్కువ!? అపార ధనాన్ని కూడబెట్టడంలేదా? అట్టహాసంగా కార్యక్రమాలు (స్వస్థత, సువార్త కూటాలు) నిర్వహించడంలేదా? ఆధునిక విలాసాలన్నీ అనుభవించడం లేదా? మామూలు ఫాదర్‌లు కూడా విమానాల్లో తిరగడం లేదా?

యేసుక్రీస్తుకు ఇవేవీ లేవని, ఆయన ఎల్లప్పుడు నడిచే తిరిగేవాడని, – ఈనాటి మిషనరీ బాబులకు తెలియదా?

దేవునికి మనిషికి మధ్యవర్తులు ఎందరు?

పోప్ యొక్క హోదా ఏమిటి?

"దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తు యేసను నరుడు." – అని పౌలు (1.తిమోతి 2/5) అభిప్రాయం, నమ్మకం, విశ్వాసం. " For there is one God, and there is one who brings God and mankind together, the man Christ Jesus."

మరి 'పోప్' (Pope) హోదా ఏమిటి? తరివాత కాలంలో యేసుక్రీస్తు, తనకు నరులకు మధ్యవర్తిగా 'పోప్' రూపంలో ఇంకొకరిని నియమించుకున్నాడా? లేక – ఈయన క్రీస్తుయొక్క ఇహలోక సామ్రాజ్యానికి అధిపతియా!? ఈయనను ఎవరు నియమించారు?

నిష్క్రమన

బైబిల్‌లో కొన్ని మంచి వాక్యాలనూ ఉటంకించవచ్చు!! కాని – ఆ వాక్యాలు చెప్పిన యెహోవా దేవుడు గాని, ప్రవక్తలు గాని, యేసుక్రీస్తు గాని తమ బోధనలకు (మంచి మాటలకు) అనుగుణంగా నడుచుకున్నారా? నీతులు చెప్పే వారు, తమ మాటలకు అనుగుణంగా నడుచుకున్నపుడే ఆ మాటలకు విలువ ఉంటుంది!

అనుబంధం – 1 (ప్రస్తుత పరిస్థితులు – హిందువుల కర్తవ్యం)

దేవుడొక్కడే అని నేను నమ్ముతాను. నేను నమ్మినదాన్నే ఇతరులూ నమ్మాలని ఎన్నడూ కోరుకోను. ఇతరుల నమ్మకాలను ఖండించను. నేను నమ్మినది ఆచరించే స్వేచ్ఛ నాకుండాలని నేను కోరుకున్నట్లే ఇతరులకూ స్వేచ్ఛ ఉండాలి.

ఎవరి నమ్మకాలు వారికి ఉండవచ్చు. నమ్మడంలో లేక నమ్మకపోవడంలో ఇతరులకు ఇబ్బంది లేదు. కాని తాను అంతరంగంలో నమ్మని విషయాన్ని, విశ్వసించని విషయాన్ని ఇతరులను నమ్మమని చెప్పడం, విశ్వసించమని చెప్పడం. . . . ? దానికి తోడు ప్రలోభాలు ఎరగా చూపి నమ్మింపజూడడం! ఇది విషప్రయోగం లాంటిది. ఇది ఒక వ్యాపారంగా సాగుతున్నది. ఈ వ్యాపారులే ఫాదర్లు, బిషప్పులు, పాస్టర్లు, పోపులు మొదలగు వారు. ఇదొక సామ్రాజ్యవాద దేశాల వ్యాపారం.

క్రైస్తవ పెద్దలకు క్రీస్తు పట్ల విశ్వాసం ఉందా!? తాము పెద్ద పెద్ద వైద్యశాలల్లో అధునాతన వైద్యము చేయించుకుంటూ, స్వయంగా మిషనరీ వైద్యశాలలు నడుపుతూ . . . . సామాన్య జనానికి మాత్రం స్వస్థతకూటాలలో ప్రార్థనల ద్వారా వ్యాధులు నయంచేస్తున్నామని నమ్మించడం!? పోప్‌లు మదర్ థెరెస్సాలు బిషప్‌లు మొదలగువారికేమో ఆసుపత్రుల్లో హైటెక్ చికిత్సలు!! సామాన్యులనేమో స్వస్థతా కూటాలను నమ్మమనడం!! తమకు పనికిరానిదాన్ని, తమకు నమ్మకంలేనిదాన్ని ఇతరులను నమ్మమని చెప్పమని చెప్పడంలోనే ఉంది క్రైస్తవ విషప్రయోగం!! తాము ఉత్పత్తి చేసిన సరుకు తమకు మాత్రం పనికిరాదు. కాని – ఇతరులకు కొనిపించడం! ఇతరులను నమ్మమనడం! ఇదే తెల్లవాడి వ్యాపారం. ఇదే గ్లోబలైజేషన్. క్రైస్తవ ప్రపంచీకరణ.

అసహనమే వారి ఊపిరి

యూదు, క్రైస్తవ, ఇస్లాం: ఈ మూడు మతాలకు మూలాలు యెహోవా సృష్టి (పాత నిబంధన) లోనే ఉన్నాయి. ఇవన్నీ పాతనిబంధన ఆధారంగా పుట్టినవే!

ఆదామును సృష్టించిన యెహోవా దేవుడే, మోషేకు అబ్రహాముకు కూడా దర్శనమిచ్చాడు. ఆ యెహోవా దేవుడే యేసుకు తండ్రిగా పేరొందిన దేవుడు. ఆ దేవుడే మహమ్మద్ ప్రవక్తను కడపటి ప్రవక్తగా నియమించి పవిత్ర ఖురాన్‌ను అందించిన అల్లా!! దేవుడి విషయంలో యూదు, క్రైస్తవ, ఇస్లాం మతాల మధ్య ఏకాభిప్రాయం ఉంది. ముగ్గురికీ ఒకే దేవుడు. దేవుడి విషయంలో ఏకాభిప్రాయం ఉండగా వీరి మధ్య వైషమ్యాలెందుకు!? ప్రవక్తలమని దేవుడి కుమారులమని చెప్పుకుంటున్న వారిలోనూ, వారి అనుచరగణంలోనూ 'దైవభక్తి ఆధ్యాత్మికత కంటే వ్యక్తిగత స్వార్థమే ఎక్కువ'!! అందువలననే వీరి మధ్య జిహాదులు క్రూసేడులు మారణహోమాలు! ఇతరుమీద కూడా మత యుద్ధాలు!

రోమన్ క్యాథలిక్ సామ్రాజ్యాధిపతులైన పోప్‌లు, క్రీస్తును కొలిచెడు ప్రొటెస్టంట్ క్రైస్తవులను కూడా క్రైస్తవులుగా గుర్తించలేదే!! కారణం – వీరు పోప్ యొక్క అధికారాన్ని ప్రశ్నించడం కాదా? వ్యక్తిగత అహంకారానికి ఇంతకన్నా ఉదాహరణ ఏముంది? ఇస్లాంలోనే ఒక భాగమయిన షియాలను సున్నీలు ముస్లింలుగా గుర్తించారా?

ఏది మానవ హక్కు!? ఏది దురాక్రమణ!?

ధనం ఒక శక్తి. విదేశీయుల జోక్యం ఒక దురాక్రమణ. పరాన్న జీవులలాగా ఇతర మతాలను, ఇతర సంస్కృతులను మ్రింగివేయడం ద్వారా తమ మతాన్ని వ్యాప్తి చేసుకోవాలనుకోవడం దురాక్రమణ కాక ఇంకేమిటి? అందులోనూ అడుగడుగునా విదేశీ ధన ప్రభావం, విదేశీ మిషనరీల జోక్యం. ఇది విదేశీ దురాక్రమణ కాదా?

ఇతరుల ఉనికి రూపుమాపడం ద్వారా తమ మతం వ్యాప్తి చెందాలనుకుంటే!! అది – మతం కాదు. మారణహోమం సృష్టించే ఒక దుష్క్రియ అవుతుంది. ఎవరికి నచ్చిన మతాన్ని వారు అనుసరించడం మానవ హక్కు అవుతుంది. కాని – వ్యాపార సరళిలో విదేశీ ధనబలంతో, విదేశీ మిషనరీల జోక్యంతో మతమార్పిళ్ళు చేయడం; తమ మతాన్ని ఇతరులపై రుద్దడం మానవహక్కు కాదు. దురాక్రమణ అవుతుంది.

విదేశీయులు మనదేశంలో చర్చిలు కట్టి వ్యాపార సరళిలో ప్రలోభాలను విశ్వాసాన్ని (ప్రస్తుతం కొన్ని వస్తువులకు కొనుగోలుదార్లకు ఆఫర్ ఇచ్చినట్లు) కలిపి ప్రయోగించి, మనిషి బలహీనతలను సొమ్ముచేసుకొని మతమార్పిళ్ళకు పాల్పడడం కూడా విదేశీ దండయాత్ర లాంటిదే!

ఏది వ్యాపారం? ఏది మత స్వేచ్ఛ?

క్రైస్తవులకు లేక ఇంకేదైనా మైనారిటీలకు మతస్వేచ్ఛ లేకపోవడం అనే సమస్య లేదు. వారి విశ్వాసాలకు అనుగుణంగా ఆరాధనా స్వేచ్ఛ వారికి ఉంది. మిషనరీలు పోరాడుతున్నది మత స్వేచ్ఛకట!! 'మత స్వేచ్ఛ అంటే' వీరి దృష్టిలో మత హక్కు!! 'ఇతర మతాలపై దురాక్రమణ హక్కు, ఇతరుల విశ్వాసాలను ఆచారాలను దూషించే హక్కు, ఇతరుల పవిత్ర స్థలాలను అపవిత్రం చేసే హక్కు' మొదలగునవి వీరు కోరుకుంటున్న మతహక్కులు. ఈ హక్కులను మతస్వేచ్ఛ అని పిలుస్తుంటారు.

తమ వలస పాలనాకాలంలో ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో సంస్కృత విభాగాన్ని తెరచారు. క్రైస్తవ మతమార్పిళ్ళకు అనుకూలంగా హిందూ ధర్మాన్ని తిట్టడానికి గాను హిందూ గ్రంథాలను అధ్యయనానికి పని గట్టికున్నారు. అంతే గాకుండా హిందూ సంస్కృతిని బాగా తిట్టి వ్రాసిన సాహిత్యానికి ప్రైజులను, అవార్డులను కూడా ఇచ్చారు. అంటే – హిందువులను అప్రతిష్ట పాలుజేసేందుకు, హిందూ ధర్మం గురించి దుష్ప్రచారం చేసేందుకు ఆర్థిక సహాయం చేయడం!!

విదేశీ వ్యాపారాన్ని నియంత్రించవలసిన అవసరమున్నట్లే, క్రైస్తవ మతవ్యాప్తి వ్యాపారాన్ని కూడా అడ్డుకోవలసిన అవసరం ఉంది. విదేశీ ధనం విదేశీ మిషనరీలు: వీరి కార్యకలాపాలు విదేశీ వ్యాపారం కన్నా ప్రమాదకరం కాదా? మిషనరీలు, పోప్, మదర్ థెరెస్సాలు భారత ప్రజలకు నిజాయితీతో సేవ చేస్తారని

అనుకోవడం పొరపాటు. వీరి అంతిమ ధ్యేయం మాత్రం మతవ్యాప్తి అనేది నిష్ఠుర, కఠోర సత్యం. 'మత వ్యాప్తి క్రీస్తు ప్రేమసందేశంలో భాగమే!' అని మదర్ థెరిస్సా అనడం – వీరి సేవ, వైద్యం, విద్య కార్యక్రమాల వెనుక ఉన్న hidden goal ఏమిటో తెలియడం లేదా!?

ఏది సెక్యులరిజం?

'సెక్యులరిజం' మత స్వేచ్ఛ నిస్తుంది. 'మతస్వేచ్ఛ' అంటే మతాలు ఎన్నైనా ఉండవచ్చు. ప్రజలు ఏ మతాన్నైనా ఎంచుకోవచ్చు. అటువంటపుడు మిషనరీల యొక్క మతవ్యాప్తి (మతమార్పిళ్ళు) ప్రచారమెందుకు? సెక్యులరిజం మనగలగాలంటే మతవ్యాప్తి లక్ష్యంగా పనిచేసే మిషనరీల కార్యకలాపాలు నిలిపివేయాలి. లేకుంటే ఘర్షణలు హింస చెలరేగే అవకాశం ఉంది!!

తమ దేశంలో ఇతర మతాల వారికి ఆరాధనాలయాలు కట్టించి ఇచ్చిన దాతృత్వము, సహనము హిందువులకే ఉంది. హిందువులు మాత్రమే తమ దేశంలో క్రైస్తవులకొరకు చర్చిలు; ముస్లింల కొరకు మసీదులు కట్టించాడు. ఇంకే దేశంలో ఇటువంటి ఉదాహరణ లేదు. ఇప్పటికీ ఈ దేశంలో పన్నుల రూపంలో హిందువులు కట్టిన ధనాన్ని ప్రభుత్వ పరంగా ముస్లింల హజ్ యాత్రలకు సబ్సిడీగా ఖర్చు పెడుతున్నారు. మసీదుల, షాదీఖానాల నిర్మాణానికి ఖర్చు పెడుతున్నారు. చర్చిల నిర్మాణానికి ఖర్చు పెడుతున్నారు. ఇంకా ఎన్నో విధాలుగా పన్నుల రూపంలో కట్టిన హిందువుల ధనం క్రైస్తవుల ముస్లింల మతసంబంధమైన పనులకే కాకుండా, వారి ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ఖర్చు పెడుతున్నారు.

అశాంతి సృష్టిస్తున్న మిషనరీలు

క్రైస్తవసంస్థలు, మిషనరీలు దైవం పేరుమీద ఆర్థిక రాజకీయ కార్యకలాపాలకు ఎక్కువ ప్రాధాన్యత నిస్తున్నాయి. క్రైస్తవం ఒక సామ్రాజ్య వాద ఉద్యమం. దీనికి జాతీయ రాజకీయ ఎల్లలు లేవు. భారతదేశంలో క్రైస్తవ మిషనరీలకు, హిందువులకు మధ్య చెలరేగుతున్న ఘర్షణలను ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవ సమస్యల్లో అంతర్భాగంగానే అర్థం చేసుకోవాలి. కేవలం – భారత్‌ను దృష్టిలో ఉంచుకోరాదు.

భారత్‌లో ఘర్షణలు హిందూ క్రైస్తవుల మధ్య కాదు. క్రైస్తవ మిషనరీ కార్యకలాపాలకు ఆ కార్యకలాపాలను తమ సంస్కృతిపై, తమ ఉనికిపై దురాక్రమణగా భావించే హిందువులకు మధ్య మాత్రమే!

తమ దేశాలలో క్రైస్తవ విశ్వాసాలకు నానాటికీ దూరమవుతున్న ప్రజల స్థానే, హిందూ నాగరికతను, (గ్రీకు నాగరికతవలె) సంస్కృతిని మింగివేసి హిందువులను క్రైస్తవులుగా మార్చి క్రైస్తవాన్ని రక్షించుకొనే ప్రయత్నమే మిషనరీల ప్రస్తుత ధ్యేయం.)

రెండవ పోప్‌జాన్ పాల్ మనీలాలో – "A great new harvest of faith will be reaped in this vast and vital continent." అని నొక్కి చెప్పారు.

అంతే కాదు ఆయన అనుంగుశిష్యుడు ఫాదర్ Monanchin గారు "Christianization of Indian civilization is to all intents and purposes an historical undertaking comparable to the Christianization of Greece." అని వెల్లడించాడు.

1500 ల సంవత్సరాల క్రితం గ్రీకుపై క్రూసేడులకు పాల్పడి గ్రీకు నాగరికతను సంస్కృతిని సర్వ నాశనం చేసిన విధంగానే – వాటికన్ మరియు అనేక అంతర్జాతీయ సంస్థలు హిందూ సంస్కృతిపై మత దురాక్రమణ జరుపుతున్నాయి. ఈ దురాక్రమణను భవిష్యత్తులో తీవ్రతరం చేయనున్నాయి.

సోక్రటీస్, ప్లాటో వంటి తత్వవేత్తలనందించిన గ్రీకు వైభవం; హోమర్, హోసియడ్ వంటి కవులను అందించిన గ్రీకు వైభవం; ఎస్కులస్, సోఫోక్లిస్ వంటి నాటకరచయితలను అందించిన గ్రీకు వైభవం; పైథాగరస్, యూక్లిడ్ వంటి శాస్త్రవేత్తలను అందించిన గ్రీకు వైభవం: ఇంతటి గ్రీకు వైభవం క్రైస్తవ క్రూసేడుల కారణంగా ఉనికి లేకుండా పోయింది. ఇంతటి నాగరికత ఈనాడు మచ్చుకైనా కనిపించదు.

తమ జాతికి తమ సంస్కృతికి ఇటువంటి గతి పట్టాలని ఎవరైనా కోరుకుంటారా!? క్రైస్తవం అనబడే ఈ పరాన్నజీవికి హిందూ ధర్మాన్ని, హిందూ నాగరికతను, హిందూ సంస్కృతిని ఆహారంగా అనుమతించడమా!! లేక సిద్ధాంత పరంగా ఎదుర్కొనడమా!! తేల్చుకోవలసిన సమయం ఆసన్నమయినది!

హిందువుల ప్రస్తుత కర్తవ్యం

మిషనరీలు చేస్తున్న పనులన్నీ వారి వ్యక్తిగత ప్రవర్తనగా భావించడం జరుగుతున్నది. వారిలో అటువంటి ప్రవర్తనను నిర్మాణం చేస్తున్న వారియొక్క మత గ్రంథాలను గురించి గాని, వారి విశ్వాసాలను గురించిగాని హిందువులు పట్టించుకొనలేదు. వారి బాహ్య ప్రవర్తన కారణంగా వారిని ద్వేషిస్తున్నారు. వారిలో ఆ విధమైన మతాంధతను నింపుతున్నటువంటి వారి మత గ్రంథాలలో లిపిబద్ధమై యున్న వారి సిద్ధాంతాలను వదిలి పెడుతున్నాము. యేసుక్రీస్తును గురించి, బైబిల్ గురించి మిషనరీల కంటే మనకే ఎక్కువగా తెలిసినట్లుగా నటిస్తూ మిషనరీలతో 'హిందువుల పట్ల అలా ప్రవర్తించవద్దని; హిందువులను హిందూ దేవుళ్ళను తిట్టవద్దని' సుతిమెత్తగా కోరుకుంటున్నాము. తెలియని క్రీస్తు గురించి, బైబిల్ గురించి హిందువు అలా మాట్లాడితే మిషనరీలు నవ్వుకోరా!?

వీరిని ఎదుర్కొనాలంటే వీరి సిద్ధాంతాలను అధ్యయనం చెయ్యాలి. తమ బలహీనతలు ఇతరులకు తెలియవనుకుంటూ వీధుల్లోకి వచ్చి హిందువులను, తూలనాడుతున్న మిషనరీలను. . . వారి సిద్ధాంతాన్ని వారి మూలాలను తెలుసుకొనడం ద్వారా సిద్ధాంత పరంగా ఎదుర్కొనాలి. వీరిని సిద్ధాంత పరంగా ఎదుర్కొనక పోవడం వల్లనే మతమార్పిళ్ళు ఆగడం లేదు. తదనంతర వేర్పాటువాద సమస్యలు పుట్టుకొస్తున్నాయి. సిద్ధాంతాన్ని సిద్ధాంతంతో ఎదుర్కోవడం తప్ప హిందువులకు మరో మార్గము లేదు.

★★★★★

అనుబంధం – 2 (క్రీస్తు, క్రైస్తవం, బైబిల్ పుట్టుపూర్వోత్తరాలు)

ప్రపంచంలో దైవీ (పవిత్ర) గ్రంథాలుగా చెప్పబడుతున్నవి దాదాపు 30 ఉన్నాయి. కాని – బైబిల్ ఒక్కటే దైవవాక్యమట! బైబిల్ ఒక్కటే పవిత్రమైనదట! బైబిల్ ఒక్కటే దైవ వాక్కుయట! కాని – ఇక మిగిలిన వేవీ దైవ వాక్యములు కాదట! పవిత్రములు కాదట! దైవీ గ్రంథాలు కాదట! ఇది క్రైస్తవుల వాదం.

క్రీస్తు తర్వాత 150 సంవత్సరాల కాలం క్రైస్తవులు అనుసరించింది పాతనిబంధనే! రెండవ శతాబ్దంలో క్రొత్త నిబంధన రూపుదిద్దుకుంది. అంతకు మునుపు క్రీస్తు ఉటంకించింది – బోధించింది కూడా పాతనిబంధనే. పాత నిబంధనలోని ధర్మాన్ని నెరవేర్చడానికి వచ్చాను అని చెప్పాడు.

39 పుస్తకాలు గల పాతనిబంధన మరియు 27 పుస్తకాలు గల క్రొత్త నిబంధన – మొత్తం కలిపి 66 పుస్తకాలు. ఇది పరిశుద్ధ గ్రంథం అయిన బైబిల్. 40 తరాల పాటు 32 మంది రచయితల (ప్రవక్తల) చే 1500 సంవత్సరాల కాలంగా వ్రాయబడినది ఇది.

బైబిల్ ఇప్పుడున్న రూపంలోకి రావడానికి కృషి చేసిన వారిలో ఏ ఒక్కరూ అన్ని పుస్తకాలనూ ఆమోదించలేదు. బైబిల్‌కు ఆ పేరు పెట్టిన Chrysostom కూడా ఆరు పుస్తకాలను తిరస్కరించాడు. అవి పాతనిబంధనలోని ఎస్తేరు మరియు యోనా. క్రొత్త నిబంధనలోని హెబ్రీయులకు, యాకోబు, యూదా, ప్రకటనలు. 66 పుస్తకాలతో కూడియున్న ప్రస్తుత బైబిల్ 1647లో West Minister Assembly ఆమోదించినది. కాబట్టి దీని వయసు ఇప్పటికి దాదాపు 350 ఏళ్ళే!!

బైబిల్ సత్యమైతే, దైవవాక్కులైతే మానవతా దృక్పదం కలిగి ఉండాలి. నైతికంగా ప్రేరణా దాయకంగా ఉండాలి. అస్థిరచిత్తుల మాటల వలె, పరస్పర విరుద్ధ విషయాలు ఉండకూడదు. దివ్యమైన, ఔదార్యమైన భావనలు ఉండాలి. మహనీయమైన సత్యాలు ఉండాలి. గొప్ప న్యాయ సూత్రాలు ఉండాలి. గొప్ప నైతిక విలువలు ప్రతిపాదించబడి ఉండాలి. ఆదర్శ సమాజ నిర్మాణానికి మానవుల యొక్క బాధ్యతలు తెలియజేస్తూ ధర్మ సూత్రాలు ఉండాలి.

కాని – బైబిల్‌లో పరస్పర విరుద్ధ విషయాలు, అబద్ధాలు, క్రూర అసభ్యకర అశ్లీల సంఘటనలు చోటు చేసుకున్నాయి. సగం బైబిల్ అంతా ఇటువంటి విషయాలే! ఇటువంటి గ్రంథాన్ని 'దైవీ వాక్యము' Word Of God అనడం కన్నా దైవ దూషణ ఇంకేదీ ఉండదు. ఇందులో మంచి వ్యక్తులు అతి కొద్ది మందే!! మనిషిని పశుత్వంలోనికి, క్రూరత్వంలోనికి నడిపించి మనిషి యొక్క నైతిక పతనానికి నాంది పలికింది ఈ గ్రంథమే! ఇందులోని ఒకటి రెండు పుస్తకాలు (కీర్తనలు; యోబు) దేవుడి గురించి చెప్పినా దైవభక్తి గురించి తెలిపే ఇతర భక్తి వేదాంతాలతో పోల్చితే వీటి ఆధ్యాత్మిక స్థాయి అతి తక్కువే!

బైబిల్ చదివేవారు చర్చిలో ఉన్నత స్థానాలనుండి ఉటంకించబడిన వాక్యాలను అండర్‌లైన్ చేసికొని అవి మాత్రమే వల్లె వేస్తుంటారు. అది వారికి సులభమైన విషయం. బైబిల్ వాక్యాలను ఉదహరించడం, ఉటంకించడం సులభమే కాని, వివరణ ఇవ్వడం కష్టమైన విషయం. సాతాను కూడా అవసరమైతే బైబిల్‌ను తనకు అనుకూలంగా, తన పక్షాన ఉటంకించుకోగలడు. యేసు కూడా పాతనిబంధనలోని వాక్యాలను తనకు అనుకూలంగా చెప్పుకున్నాడు. అనుకూలం లేనిచోట వాటిని ఉల్లంఘించాడు. 'నేనే రక్షకుడను' అని చెప్పుకున్నాడు. విశ్రాంతి దినాన్ని ఉల్లంఘించాడు. పౌలుకూడా సువార్తలనుండి కొన్ని వాక్యాలను ఉటంకించి వాటికి సొంత పైత్యం జోడించి తన అనుచర గణాన్ని కూడగట్టి క్రీస్తు పేరు మీద ఒక మతాన్నే ఏర్పరచాడు.

ప్రపంచంలో అతి ఎక్కువ ప్రచురణలకు నోచుకున్నది బైబిల్. అతి ఎక్కువ ప్రతులు అమ్ముడు పోయింది కూడా బైబిల్. అతి ఎక్కువ మందికి ఉచితంగా పంచిపెట్టబడినది కూడా బైబిల్. కాని – ప్రచురణలతోనూ ప్రచారంతోనూ పోల్చుకుంటే ప్రపంచంలో అతి తక్కువ చదువబడేది కూడా బైబిల్. బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా మరియు గిడియన్స్ ఇంటర్‌నేషనల్ వారు ఇంటింటా బైబిల్ నినాదంతో మిలియన్ల కొద్దీ క్రొత్త నిబంధనలు ఉచితంగా పంచి పెడుతున్నారు. ప్రభుత్వ ప్రయివేటు పాఠశాలల్లో ఉచితంగా పంచుతున్నారు. మిషనరీ విద్యాసంస్థల్లో బలవంతంగా విద్యార్థులచేత పట్టిస్తున్నారు. ఎందుకంటే – 'ప్రజలందరు యేసుక్రీస్తు ప్రభువును తమ స్వంత రక్షకునిగా అంగీకరించవలెననే ఉద్దేశ్యమట'! దీని అర్థం మతవ్యాప్తి.

ఎక్కడిదీ క్రైస్తవం?

(మెసపుటోమియాలోని ఉర్ అనే ప్రదేశం నుండి పడమటి వైపున పాలస్తీనా ప్రాంతమునకు అబ్రహాం అనబడే సంరక్షకుడి నాయకత్వాన క్రీస్తు పూర్వము 1900 సంవత్సరం కాలంలో వలస వెళ్లిన ఒక ప్రజా సమూహం కథ బైబిల్. తర్వత కాలంలో కరువు కాటకాలకు గురై, ఆకలితో అలమటిస్తూ ప్రాణాలు రక్షించుకొనుటకై అక్కడినుండి ఐగుప్తుకు (ఈజిప్టు) వెళ్లారు. అక్కడి పాలకుడైన ఫరో పాలనలో సేవకులుగా బ్రతుకు గడిపారు. ఐగుప్తులోనే పుట్టిన ఒక హిబ్రూ అయిన మోషే (Moses) ఆధ్వర్యంలో ఆ ప్రజలు అక్కడినుండి ఇంకొక దారిన కానాను (పాలస్తీనా) కు చేరుకున్నారు. తమ జాతి నిర్మాణానికి పూనుకున్నారు. జాతి నిర్మాణంలో మోషే యహోషువ, న్యాధిపతులు, సౌలు మరియు దావీదు ముఖ్య పాత్ర పోషించారు. అందుకే వీరు యూదుజాతికి జాతీయ నాయకులు అయ్యారు.

దేవుడు ఎంచుకున్న ఆ ప్రజలు ప్రపంచంలోకెల్లా దరిద్రులు, ధీనులు. కరువు కాటకాల వల్ల నానా కష్టాలు పడి పొరాయివారికి బానిసలుగా గడిపారు. క్రీస్తు సమయానికి రోమనుల బానిసత్వం క్రింద బ్రతుకు గడుపుతున్న యూదులు, 'తమలోనుండే రక్షకుడు వస్తాడని, తమను పరాయిపాలన నుండి రక్షిస్తాడని' నమ్మేవారు. కాని – రోమనుల బానిసత్వం నుండి తమను రక్షించడానికి తమలోనుండే ముందుకు వచ్చిన అభ్యుదయవాది, జాతీయవాది అయిన 'యేసు' అనేడి ఆయన మీద నమ్మకంలేక ఆయనను శిలువవేశారు. రోమనులకు అనుకూలంగా నడుచుకున్నారు. 'నేను దేవుని కుమారుని' అని చెప్పినా కూడా యేసును వదిలిపెట్టలేదు.)

ఇన్ని పుస్తకాల, రచయితల సమాహారమైన బైబిల్ సర్వజనులకు ఉద్దేశించింది కాదు. క్రొత్తనిబంధన మరియు పాతనిబంధన రెండూకూడా యూదుజాతికి సంబంధించినవే! యూదుజీవన విధానాలకు సంబంధించినవే!

చరిత్రలో క్రైస్తవం ఎక్కడుంది?

“మీ రాముడు కృష్ణుడు బుద్ధుడిలాగా యేసుక్రీస్తు కట్టుకథ కాదు! కాల్పనిక వ్యక్తి కాదు! చారిత్రక పురుషుడు! యదార్థ దేవుడు! ఆయన చేసిన అద్భుతాలు అందరూ ప్రత్యక్షంగా చూశారు!” అని మిషనరీ వారు నిరంతరమూ చెప్పే మాటే!!

కాని – గత 200 సంవత్సరాలుగా పరిశోధనలు జరిపిన క్రైస్తవదేశాల పరిశోధకులందరూ యేసులో చారిత్రకత ఎక్కడా కనిపించక వారి పరిశోధనలు కట్టిపెట్టేశారు.

యేసు జీవించిన కాలంగా చెప్పబడుతున్న క్రీ.శకం. 1-33 సంవత్సరాల కాలంలోని వారైన యూదు చరిత్రకారులు ఫిలో 'Philo', జస్టస్ 'Justus' లు యేసు పేరు కూడా తమ చరిత్రలలో (వ్రాతలలో) ఉటంకించలేదు. అదే కాలం నాటి గ్రీకు, రోమన్ చరిత్రకారులు అయిన సెనెకా 'Seneca', ప్లిని 'Pliny the Elder', మార్టియల్ 'Martial', ప్లూటార్క్ 'Plutarch', జువెనల్ 'Juvenal' లు యేసు అనే పదాన్ని కూడా వారి చరిత్రలలో ఎక్కడా లిఖించలేదు.

యూదుదేశంలోని (ఇప్పటి ఇజ్రాయిల్) బెత్లెహేము లో యేసు జన్మించాడని నమ్ముతారు. కాని – అక్కడే ఉంటున్న యూదులు ‘యేసు’ అనే వ్యక్తి తమ మధ్య జన్మించినట్లు గుర్తించనే లేదు. ఒక వేళ ‘యేసు’ అనే వ్యక్తి ఉండి ఉన్నా, ఎక్కడో అనామకుడిగా ఉండి ఉండాలి. ఆయనను ఏదో కారణం వలన రోమన్ పాలకులు సంఘ విద్రోహిగా భావించి శిక్షించి ఉండాలి!! ఇదే విషయం క్రొత్తనిబంధనలోని సువార్తలు ధృవపరుస్తున్నాయి. ఈ విషయం ఈ పుస్తకంలోనే వివరించడం జరిగింది.

మొట్టమొదటి క్రైస్తవరాజ్యం స్థాపించుకున్న ఆర్మేనియన్లతో సహా ఆస్ట్రియన్‌లు బెల్జియన్‌లు మొదలైన దేశాలు డిసెంబర్ 25న క్రిస్టమస్ జరుపుకుంటారు. జనవరి 6వ తేదీన ఈ పండుగ జరుపుకునే వారు కూడా కొంతమంది ఉన్నారట!! క్రీస్తు ఎప్పుడు పుట్టాడో బైబిల్‌లో ఎక్కడ చెప్పారో!?

మొదటి రెండు శతాబ్దాలలో క్రైస్తవులంటే ఎవ్వరో చరిత్రకారులకు తెలియదు. అప్పటి రోమను పాలకులైన వివిధ రాజులు చక్రవర్తుల గురించి చుట్టుపట్ల దేశాల చరిత్రకారులు కూడా విస్తారంగా వ్రాశారు. క్రీస్తు గురించి క్రైస్తవం గురించి వారికి వ్రాయదగ్గ విషయంగా అనిపించలేదా! లేక – ఇది మధ్యలో సృష్టించిన కట్టుకథా!?

★★★★★

అనుబంధం – 3 (క్రైస్తవ మూలాలు)

ఒకప్పుడు సాతాను దేవదూతల్లో ఒకడైన సామాన్య దేవదూత. దేవుడి మీదనే తిరుగుబాటు చేశాడు. ఆ ఘోర పోరాటంలో సాతాను ఓడిపోయాడు. (పోరాటంలో ఎవ్వరూ చావలేదు; గాయపడలేదు) తిరుగుబాటు నాయకుడైన సాతానును ఇనుప గొలుసులతో బంధించి ఒక అంధకారమైన అగాధంలో బంధించి ఉంచాడు.

క్రైస్తవ శాస్త్రులు (రచయితలు; ప్రవక్తలు) సాతానును అగాధములో కట్టి ఉంచిన తర్వాత తమ కథ సాగాలంటే సాతానును వదిలిపెట్టాల్సి వచ్చింది!! ఎలా విడిపించుకున్నాడో....!? ఆ సాతానే దేవుడి సృష్టియైన ఏదేను తోటలో ప్రత్యక్షమయ్యాడు. సర్ప రూపంలో హవ్వ (స్త్రీ) తో సంభాషించాడు. 'సర్పం ఏమిటి! మాట్లాడడం ఏమిటి!?' – అనే అనుమానం కూడా హవ్వకు రాలేదు. ఆ సంభాషణ ద్వారానే సాతాను హవ్వను ఆపిల్‌పండు (జ్ఞానాన్ని ఇచ్చే పండు) తినేందుకు ప్రేరేపించాడు. ఇది నిషిద్ధ ఫలమట! దీనిని తినవద్దని దేవుడు చెప్పాడు దేవుడు!! కాని – సాతాను మాటలు విని హవ్వ ఆపిల్ పండు తిన్నది. ఆదాముకు (పురుషుడు) తినిపించింది. ఇది మానవాళి పతనానికి కారణమట!!

దేవుడిపై తిరుగుబాటు చేసిన సాతాను – ఒక విధంగా దేవుడి సృష్టిపై విజయం సాధించినట్లే!! దేవుడి శక్తిని అపహాస్యంచేసినట్లే!! క్రైస్తవ కథాకారులు తర్వాతనైనా సాతానును మళ్ళీ అగాధంలో బంధింపజేసి ఉంటే సరిపోయేది. లేకుంటే కనీసం సాతాను మీద ఒక కొండనో లేక పర్వతాన్నో పెట్టి ఉంటే సరిపోయేది!! ("మీకు ఆవగింజంత విశ్వాసముండిన యెడల ఈ కొండను చూచి – ఇక్కడ నుండి అక్కడికి పొమ్మనగానే అది పోవును; మీకు అసాధ్యమైనది ఏదియు నుండదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను." – అని యేసు (మత్తయి 17/20,21) విశ్వాసులతో పలికెను.) మళ్ళీ స్త్రీలలోకి వచ్చి దుష్కార్యాలకు పాల్పడకుండా ఉండేవాడు!!

అలా చేయకుండా సాతానును విచ్చలవిడిగా వదిలేశారు. సాతానుపై ఎవ్వరికీ అజమాయిషీ లేదు. అసలు రహస్యం ఏమిటంటే సాతాను లేకుంటే వీరి పని సాగదు! సాతాను అగాధంలోకి మళ్ళీ వెళతానన్నా కూడా వీరు ఒప్పుకోరు కాబోలు! సాతానుకు లంచం ఇచ్చి అయినా బయటనే ఉండమంటారేమో!!

తన శత్రువైన సాతానును కూడా ఏమీ అనకుండా వదిలేసినందుకేనేమో! – క్రైస్తవులు తమ దేవుణ్ణి కరుణామయుడు అని అనేది!?

దేవుడు తన శత్రువైన సాతానును అగాధంలోనుండి ఎందుకు వదిలిపెట్టాడో!? మళ్ళీ తన సృష్టి పైనే విజయం సాధించి తన సృష్టిని పాడు చేసేందుకు సాతానును ఎందుకు అనుమతినిచ్చాడో!? దేవుడి నిర్లక్ష్యం వలననే సాతాను హవ్వను ప్రేరేపించాడు. నిషేధ ఫలం తినిపించాడు. ఆ కారణానానే మనుష్య జాతి పతనం సంభవించింది!?

ఈ పతనం నుండి మనిషిని రక్షించడానికే యేసు వచ్చాడట!! వచ్చాడో లేక రప్పించారో!! ఈయన ఒకేసారి మనిషిగాను, దేవుడిగాను, దేవుడి కుమారుడిగాను: ఇన్ని అవతారాలు!!

హవ్వ ఆపిల్ పండు తిన్నందుకు దేవుడే ఇలా అవతారమెత్తి బలి అయ్యాడు!! హవ్వ చేసిన పనికి ప్రాయశ్చిత్తంగా!! తన పొరపాటుకు, భంగపాటుకు ప్రాయశ్చిత్తంగా తానే భూమిమీదకు వచ్చి మానవరూపంలో (యేసు) శిలువనెక్కాడు!! అలా కాకుంటే సృష్టినంతా సాతాను యొక్క ప్రభుత్వానికి అప్పగించినట్లయ్యేది!!

ఈ కథను అల్లేవారు – 'సాతాను తప్పుడు పనికి గాను దెవుడే సాతానును శిలువనెక్కించినట్లు' చెప్పి ఉంటే బాగుండేదేమో!! శిక్షించినట్లయ్యేది! కథకు పొంతన కుదిరేది.

అందుకు భిన్నంగా సాతాను గెలిచాడు. దేవుడే తన ఓటమికి, మనిషి పతనానికి బాధ్యత వహించి ప్రాయశ్చిత్తం చేసుకున్నాడు. శిలువనెక్కాడు!!

పతనంకన్నా ముందు సామాన్య దేవదూతయైన సాతాను అగాధము నుండి విడిపించుకున్నాడు. అంతేకాదు – సాతాను శక్తి అనంతం, విశ్వవ్యాపితం అయ్యింది. సర్వవ్యాపిగా రూపొందాడు.

ఈ కథను నమ్మించేందుకు ఎంతో మందికి బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. నమ్మడం నేరం కాదు. క్రైస్తవ దేశాల ప్రజలకు ఇంటా బయటా కూడా సంస్కారం అలాగే లభించింది. దేవుడంటే – శిలువనెక్కకుండా వారు దేవుని ఊహించుకోలేరు. అందుకే హిందువులను 'మీ రాముడు కృష్ణుడు దేవుళ్ళు అయితే శిలువనెక్కలేదే'? – అని అడగడం పరిపాటి!! కాని – దేవుడు శిలువనెక్కడం 'మనిషి పట్ల దేవుడికున్న ప్రేమగా' భావించి తన్మయత్వం చెందేవారూ ఉన్నారు.

'దేవుడు కుమారుని మరణం ద్వారా ప్రపంచ పాపాలకు ప్రాయశ్చిత్తం' చేశాడని విశ్వాసుల నమ్మకం. సాతానుపై ప్రతీకారం తీర్చుకోలేక (రోషము గల దేవుడు) భావుకతతో ఒక మానసిక వ్యాధి గలవాడి లాగా 'Psycho' తన కుమారునే చంపడం లేక చంపించడం!?

ఇలాంటి పనికి ఏ దేశంలోనైనా ఏ తండ్రికైనా ఉరిశిక్ష తప్పదేమో!! ఇంకా కొన్ని ఉదాహరణలు –

దావీదు కుమారుని (బెత్షెబకు పుట్టిన) దేవుడే బలి తీసుకున్నాడు. (2.సమూయేలు 12/16)

దావీదు సౌలు యొక్క ఇద్దరు కుమారులను బలి ఇచ్చాడు. (2.సమూయేలు 21/1-14)

యెఫ్తా తన కూతురును బలి ఇచ్చాడు. (న్యాయాధిపతులు 11వ అధ్యాయము)

అబ్రహాము తన కుమారుని బలి ఇయ్యబోయాడు. (ఆదికాండము 22/2)

చరిత్రలో క్రైస్తవం ఎక్కడుంది?

"మీ రాముడు కృష్ణుడు బుద్ధుడిలాగా యేసుక్రీస్తు కట్టుకథ కాదు! కాల్పనిక వ్యక్తి కాదు! చారిత్రక పురుషుడు! యదార్థ దేవుడు! ఆయన చేసిన అద్భుతాలు అందరూ ప్రత్యక్షంగా చూశారు!" అని మిషనరీ వారు నిరంతరమూ చెప్పే మాటే!!

కాని - గత 200 సంవత్సరాలుగా పరిశోధనలు జరిపిన క్రైస్తవదేశాల పరిశోధకులందరూ యేసులో చారిత్రకత ఎక్కడా కనిపించక వారి పరిశోధనలు కట్టిపెట్టేశారు.

యేసు జీవించిన కాలంగా చెప్పబడుతున్న క్రీ.శకం. 1-33 సంవత్సరాల కాలంలోని వారైన యూదు చరిత్రకారులు ఫిలో 'Philo', జస్టస్ 'Justus' లు యేసు పేరు కూడా తమ చరిత్రలలో (వ్రాతలలో) ఉటంకించలేదు. అదే కాలం నాటి గ్రీకు, రోమన్ చరిత్రకారులు అయిన సెనెకా 'Seneca', ప్లిని 'Pliny the Elder', మార్షియల్ 'Martial', ప్లూటార్క్ 'Plutarch', జువెనల్ 'Juvenal' లు యేసు అనే పదాన్ని కూడా వారి చరిత్రలలో ఎక్కడా లిఖించలేదు.

యూదుదేశంలోని (ఇప్పటి ఇజ్రాయిల్) బెత్లెహేము లో యేసు జన్మించాడని నమ్ముతారు. కాని - అక్కడే ఉంటున్న యూదులు 'యేసు' అనే వ్యక్తి తమ మధ్య జన్మించినట్లు గుర్తించనే లేదు. ఒక వేళ 'యేసు' అనే వ్యక్తి ఉండి ఉన్నా, ఎక్కడో అనామకుడిగా ఉండి ఉండాలి. ఆయనను ఏదో కారణం వలన రోమన్ పాలకులు సంఘ విద్రోహిగా భావించి శిక్షించి ఉండాలి!! ఇదే విషయం క్రొత్తనిబంధనలోని సువార్తలు ధృవపరుస్తున్నాయి. ఈ విషయం ఈ పుస్తకంలోనే వివరించడం జరిగింది.

మొట్టమొదటి క్రైస్తవరాజ్యం స్థాపించుకున్న ఆర్మీనియన్లతో సహా ఆస్ట్రియన్‌లు బెల్జియన్‌లు మొదలైన దేశాలు డిసెంబర్ 25న క్రిస్టమస్ జరుపుకుంటారు. జనవరి 6వ తేదీన ఈ పండుగ జరుపుకునే వారు కూడా కొంతమంది ఉన్నారట!! క్రీస్తు ఎప్పుడు పుట్టాడో బైబిల్‌లో ఎక్కడ చెప్పారో!?

మొదటి రెండు శతాబ్దాలలో క్రైస్తవులంటే ఎవ్వరో చరిత్రకారులకు తెలియదు. అప్పటి రోమను పాలకులైన వివిధ రాజులు చక్రవర్తుల గురించి చుట్టుపట్ల దేశాల చరిత్రకారులు కూడా విస్తారంగా వ్రాశారు. క్రీస్తు గురించి క్రైస్తవం గురించి వారికి వ్రాయదగ్గ విషయంగా అనిపించలేదా! లేక - ఇది మధ్యలో సృష్టించిన కట్టుకథా!?

★★★★★

తల్లి తండ్రులు తమ పిల్లలకు తమ మతములోని మూల సిద్ధాంతమైన ఈ విషయాన్ని ఎలా బోధిస్తారు!?

అనుబంధము – 4

(ఎవరెవరు ఏమంటున్నారు?)

"Rome, When in minority, is as gentle as a lamb, when in equality is as clever as a fox, when in majority is as fierce as a tiger, willing to kill and maim to extend her reach" - Jack T Chic.

"It has served us well, this myth of Christ." - Pope Leo X.

"It has often been said, that anything may be proved from the Bible, but before anything can be admitted as proved by the Bible, the Bible itself must be proved to be true. . . . . " - Thomas Paine.

"People whose education is derived from the Bible are absurdly mis-informed as to be unfit for public employment, parental responsibility or the franchise." - George Bernard Shaw.

"I know of no other book (barring the Bible) that so fully teaches the subjection and degradation of woman." -Elizabeth Cady Stanton.

"The bible is a barbarous book, written in a barbarous age for barbarous people." -Dean Farrar.

"The basis of your Christian religion is injustice. The son of God, the pure, the immaculate, the innocent, is sacrificed for, the guilty." - Lord Byron.

"One may write words what have no sense, but one cannot believe what has no sense - one cannot believe that God is, at the same time, both One and Three. . . " -Leo Tolstoy

"It seems to me that the people who have held to the idea that we should all be wicked if we did not hold to the Christian religion, have been for the most part extremely wicked." -Bertrand Russel, Nobel Laureate.

"Of all the creeds of Europe and Asia, that of Brahmanistic India seems to me the one which embraces the most of the universe. I do not speak against the others. I see in them moments of exceptional sublimity, giddy heights, spiritual fire. What makes me love Brhman concept above all is that it seems to me to contain them all. Better than the faith of Europe, it could harmonise itself with the vast hypothesis of modern science." -Romain Rolland.

* * * * *